PV02C422

ప్రజాశక్తి

కాలచక్రగమనంలో మరో కొత్త వత్సరం!
కలసి మెలసి మంచి కొరకు కదలాలిక అందరం!!

మిక్సీల ప్రపంచంలో 'సంచలనం'
మహిళా లోకంలో 'సంతోషం'
2 సంవత్సరములు గ్యారంటీ
MIGHTY PURNAA MACHINE
3 జార్స్
600 వాట్స్
600wts.
PURNAA
ఆంధ్రప్రదేశ్ విక్రయదార్లు
PHONE: 73468
శ్రీ గీతా ఏజెన్సీస్
28-19-16, జండా వీధి
అరండల్‌పేట, విజయవాడ-2
S.S.UDAY..
Authorised Dealers: J.P. Brothers, Vijayawada-1; Subrahmanyeswara Stainless Steel, Vijayawada-1; Srikanth Enterprises, Vijayawada-1; Preethi Emporium, Ongole; Sri Ravi Steel Centre, Main Road, Bhimavaram.

ప్రపంచ ఆరోగ్య సంస్థచే గుర్తించబడిన వేప+లవంగ+పిప్పరమెంటుల దివ్య ఔషధ సమ్మేళనము.
Choice
TOOTH POWDER
ధగ ధగా మెరిసే ఆ పాలరాతి కట్టడం...
బిర్లా సృష్టి!
మిల మిలా మెరిసే మీదంత సౌభాగ్యం
ఛాయిస్ సృష్టి!!
ఛాయిస్
టూత్ పౌడర్ టూత్ పేస్ట్
Choice
TOOTH POWDER
For "Sparkling" white teeth & healthy gums
Choice
TOOTH PASTE
FOR SPARKLING WHITE TEETH & HEALTHY GUMS
TOOTH PASTE
Choice

2

మృదువుగా అందంగా వుండే నా జుట్టు రహస్యం!

అశ్విని సిజాలు

నేను గత 6 నెలలుగా అశ్విని హోమియో హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నాను. వాడక ముందు జుట్టు బాగా రాలుతూ ఉండేది మరియు పల్చగా ఉండేది. ఇప్పుడు జుట్టు బాగా పెరిగి దట్టముగా అయినది. మా స్నేహితుడు మల్లేష్ (నైస్ సిండికేట్) గారికి తెల్ల జుట్టు నల్లబడుట గుర్తించడమైనది.

కె. శంకర్ యాదవ్
గోకుల్ థియేటర్, ఎర్రగడ్డ, హైదరాబాద్-18.

ఇది నిజముగా అశ్విని దేవతల చేత పంపబడిన దివ్యఔషధము. ఎందుకనగా దీనిని నా మనవడి (కూతురు కొడుకు) తల పైన వాడి చూశాను. బాబు పుట్టుక తోటే బట్టతల కలిగియున్నాడు. రెండు సీసాలు వాడి చూసిన తరువాత, నిజంగా గొప్పగుణము కనబడినది. ఇంకా వాడి చూసిన తరువాత జుట్టు నిండుగా, దండిగా, మెండుగా, మెత్తగా పెరిగినది.

కాబట్టి జుట్టు పెరుగుటకు తెల్లజుట్టు నల్లబడుటకు బట్టతల పోగొట్టుకొనుటకు ఈ అశ్విని హోమియో హెయిర్ ఆయిల్ వాడి చూడవలయును.

ఐ. పుల్లన్న ఐ.పి.ఎస్, అడిషినల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,
అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్.

నేను అశ్విని హోమియో తైలము వాడిన కొద్ది రోజులలోనే మొదట వెంట్రుకలు రాలిపోవుట తగ్గినది. తర్వాత కొలది దినములకు నల్లబడుట ప్రారంభమైనది. ముంద్రు కూడ తగ్గినది. నాకు అశ్విని హోమియో తైలము అన్నివిధాల ఉపయోగకారిగా నున్నది. హృదయ పూర్వక అభినందనలు.

డా.టి.ఎస్. ప్రకాష్ గుప్త
రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్,
ప్రసాద్ సినిమాహాలు ప్రక్కన,
చీరాల-523 155.

అశ్విని హోమియో హెయిర్ ఆయిల్

ఎన్నో విభిన్న రీతులలో స్వచ్ఛ మైన కొబ్బరి నూనెతో తయారైనది.

- జుట్టు తెల్లబడటాన్ని, రాలిపోవడాన్ని అరికడుతుంది.
- జుట్టు ఒత్తుగా మృదువుగా ఆరోగ్యంగా పెరిగేందుకు సహకరిస్తుంది.
- జిడ్డులేనిది. మెదడును చల్లబరిచేది.
- వేలాది మందిచే ఉపయోగించబడి, ప్రశంశలు పొందినది. ఇంటిల్లిపాది వాడేది.

ఈరోజే మీరు ప్రయత్నించండి.

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ప్రజా మార్కెటింగ్ అసోసియేట్స్

అశ్విని హోమియో ఫార్మసి
మూసాపేట, హైదరాబాదు-500 018.
ఫోన్ : 263430 / 263607

"ప్రతిఒక్కరి మదిలో నిలిచే పేరు"

MAC/A/915

3 PV02C422

'కంచి'వారి

Ph:66606 P.P

మురుగన్ సిల్క్స్

100% ప్యూర్ కంచిపట్టుచీరల షోరూమ్

మసీదు వీధి, ఏలూరురోడ్, విజయవాడ-2

షాపునెం.3

100% గ్యారంటీ నెపోలియన్ వెండి జరీతో తయారైన అసలు కంచిపట్టుచీరెలు కంచి ధరలకే లభించు ప్రత్యేక షోరూమ్

మినాపేటు విత్‌బ్లౌజ్‌శారీస్, కాంట్రాస్ట్‌పల్లుశారీస్ సరికొత్త డిజైన్లలో మీరు మెచ్చే, మీకు నచ్చే అనేక రంగుల్లో సరికొత్త స్టాకు వచ్చినది.

Ph:66606 P.P

శ్రీవరదరాజస్వామి సిల్కువీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

H.O.కాంచీపురం

G.2105

100% గ్యారంటీ వెండిజరీ

కంచి పట్టుచీరెలు లంగాలు

కంచి ధరలకేలభించును.

★ ప్రత్యేక కంచి పట్టుచీరెల A/C షోరూమ్

స్పెషల్ వెడ్డింగ్ శారీస్ మాప్రత్యేకత

సరికొత్తస్టాకు వచ్చినది.

S.S.UDAY

బ్రాంచి: మసీదువీధి, షాపునెం.4, అరండల్‌పేట, విజయవాడ-2

With best compliments from

Phones: 2182, 2183, 2184

SRI HANUMAN CO-OPERATIVE SUGARS LIMITED

Seri Narasanna Palem (Village) **HANUMAN JUNCTION-521 105**

Manufacturers of: **BEST QUALITY OF WHITE CRYSTAL SUGAR**

Cane Crushing capacity - 1250 T.C.D. - No. of Share Holders about - 7401

Managed by the Committee of Persons-in-Change crushing of

I Sarvasri

1. **Rajiv Sarma, I.A.S.** District Collector, Krishna Chilakalapudi — Chairman
2. **S. Babu Rao** Jont. Directory Agriculture Krishna District of Machilipatnam — Person
3. **D.S.N.V. Prasad** District coop Officer Krishna District Machilipatnam — Person
4. **A. Lakshmana Rao** Managing Director - Sri Hanuman Co-op Sugars Ltd., Hanuman Junction — Person

II Nominees of Financial Institutions

1. **Sri R. Raja Gopalam** Deputy Manager, IDBI 203, Babukhan Estate Basheer Bag Huderabad — IDBI Nominee
2. **Sri V.R. Govindam** Ram Raj 861/66 6th Cross, 14th main BSR, Ist Stage Bangalore — IFCI Nominee

MANAGING DIRECTOR

With Best Complments From

నవజీవన్ టైర్స్

Phone: 8077

టైర్ రీ ట్రేడర్స్

ట్రంక్‌రోడ్, ఖమ్మం.



ప్రో. కె. ప్రభాకరరావు

With Best Complments From

☎ 3779

STAMBHADRI

CHIT FUNDS (P) Ltd.,

WYRA ROAD, KHAMMAM-507 002



జనవరి

ఆది		5	12	19	26
సోమ		6	13	20	27
మంగళ		7	14	21	28
బుధ	1	8	15	22	29
గురు	2	9	16	23	30
శుక్ర	3	10	17	24	31
శని	4	11	18	25	

ఫిబ్రవరి

ఆది		2	9	16	23
సోమ		3	10	17	24
మంగళ		4	11	18	25
బుధ		5	12	19	26
గురు		6	13	20	27
శుక్ర		7	14	21	28
శని	1	8	15	22	29

మార్చి

ఆది	1	8	15	22	29
సోమ	2	9	16	23	30
మంగళ	3	10	17	24	31
బుధ	4	11	18	25	
గురు	5	12	19	26	
శుక్ర	6	13	20	27	
శని	7	14	21	28	

ఏప్రిల్

ఆది		5	12	19	26
సోమ		6	13	20	27
మంగళ		7	14	21	28
బుధ	1	8	15	22	29
గురు	2	9	16	23	30
శుక్ర	3	10	17	24	
శని	4	11	18	25	

మే

ఆది	31	3	10	17	24
సోమ		4	11	18	25
మంగళ		5	12	19	26
బుధ		6	13	20	27
గురు		7	14	21	28
శుక్ర	1	8	15	22	29
శని	2	9	16	23	30

జూన్

ఆది		7	14	21	28
సోమ	1	8	15	22	29
మంగళ	2	9	16	23	30
బుధ	3	10	17	24	
గురు	4	11	18	25	
శుక్ర	5	12	19	26	
శని	6	13	20	27	

1992 [illegible]

జనవరి
15 సంక్రాంతి
26 రిపబ్లిక్ దినోత్సవం
మార్చి
2 మహాశివరాత్రి
19 హోలి
ఏప్రిల్
4 ఉగాది
14 అంబేద్కర్ జయంతి
17 గుడ్‌ఫ్రైడే
మే
1 మేడే
16 బుద్ధపూర్ణిమ
జూన్
12 బక్రీద్
జూలై
11 మొహరం
ఆగస్టు
15 స్వాతంత్ర్యం
21 జన్మాష్టమి
వినాయక చతుర్ధి

అక్టోబరు
2 గాంధీజయంతి
5 విజయదశమి
25 దీపావళి
నవంబరు
1 ఆంధ్రప్రదేశ్ అవతరణ
7 అక్టోబర్ విప్లవదినోత్సవం
14 నెహ్రూజయంతి
డిసెంబర్
25 క్రిస్మస్

జూలై

ఆది		5	12	19	26
సోమ		6	13	20	27
మంగళ		7	14	21	28
బుధ	1	8	15	22	29
గురు	2	9	16	23	30
శుక్ర	3	10	17	24	31
శని	4	11	18	25	

ఆగస్టు

ఆది	30	2	9	16	23
సోమ	31	3	10	17	24
మంగళ		4	11	18	25
బుధ		5	12	19	26
గురు		6	13	20	27
శుక్ర		7	14	21	28
శని	1	8	15	22	29

సెప్టెంబరు

ఆది		6	13	29	27
సోమ		7	14	21	28
మంగళ	1	[illegible]	15	22	29
బుధ	2	9	16	23	30
గురు	3	10	17	24	
శుక్ర	4	11	18	25	
శని	5	12	19	26	

అక్టోబరు

ఆది		4	11	18	25
సోమ		5	12	19	26
మంగళ		6	13	20	27
బుధ		7	14	21	28
గురు	1	8	15	22	29
శుక్ర	2	9	16	23	30
శని	3	10	17	24	31

నవంబరు

ఆది	1	8	15	22	29
సోమ	2	9	16	23	30
మంగళ	3	10	17	24	
బుధ	4	11	18	25	
గురు	5	12	19	26	
శుక్ర	6	13	20	27	
శని	7	14	21	28	

డిసెంబరు

ఆది		6	13	29	27
సోమ		7	14	21	28
మంగళ	1	8	15	22	29
బుధ	2	9	16	23	30
గురు	3	10	17	24	31
శుక్ర	4	11	18	25	
శని	5	12	19	26	

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక

సంపాదకుడు : మోటూరు హనుమంతరావు

విషయసూచిక

1.	షేర్ల వ్యాపారంపై మోజు	9
2.	జపాన్ షాపుల్లో వినూత్న పద్ధతులు	15
3.	విస్తరిస్తున్న స్పోర్ట్స్ స్పాన్సర్‌షిప్	17
4.	భారత్‌లో స్థిరపడ్డ విదేశీయులు	21
5.	ప్లాస్టిక్ మనీ	23
6.	ఆ సైకిళ్ళ దూకుడుకు బ్రేక్ లేదు	27
7.	గ్రామీణ రంగంపై మార్కెట్ యుద్ధం	29
8.	మధ్యతరగతి ప్రజలకు దూరంగా....	33
9.	క్యాలెండర్ పుట్టు పూర్వోత్తరాలు	35
10.	స్టేటస్ సింబల్‌గా మారిన వాచీ	40
11.	అదుపు తప్పిన ధరలు	42
12.	దేశ సమైక్యతకు ముప్పు	47
13.	ఢిల్లీలో షాపింగ్	53
14.	తెలుగు కవులూ – కాలం	59
15.	చప్పగ నడిచిన సినిమా	63
16.	మ్యూచువల్ ఫండ్స్	66
17.	ఆరోగ్యమా నీ ఖరీదెంత?	70
18.	భారతశాస్త్ర సాంకేతిక రంగం	76
19.	ప్రకృతి వైపరీత్యాలు – సహకార రుణాలు	81
20.	జీవంపోస్తున్న ఆటోనగర్లు	87
21.	తిరోగమన దిశలో వీడియో పరిశ్రమ	90
22.	ఫ్యాషన్ల ప్రపంచంలో భారతీయుడు	93
23.	ఆంధ్రలోనే పైరసీ ఎక్కువ	96
24.	సొంత ఇంటికై ఆరాటం	99
25.	ఎగ్జిబిషన్స్ – ఓ మార్కెట్ రూపం	102
26.	రాష్ట్రంలో పరిశ్రమలకు గ్రహణం	106
27.	ప్రచురణరంగం తీరుతెన్నులు	112
28.	రూపు మారుతున్న టి.వి. ప్రసారాలు	114
29.	కాలుష్య భూతం	118
30.	కొలెస్టరాల్ – కొన్ని అపోహలు	120
31.	రాష్ట్రంలో 1991 ఘటనల సింహావలోకనం	124
32.	1991 జాతీయ ఘటనల సింహావలోకనం	129
33.	సమస్యల వలయంలో కోళ్ళ పరిశ్రమ	132
34.	పగటి నిద్రకు రాత్రి నిద్రకు తేడా	136
35.	మొక్క జొన్న ఉపయోగాలు	138
36.	నేతల ప్రాణాలు తీసే హంతక ముఠాలు	142

గతంచేస్తున్న హెచ్చరికలు
భవిష్యత్ పరిణామాల సూచికలు

సంపాదకీయం

ఇరవయ్యో శతాబ్దపు చివరిపాదంలో మరో సంవత్సరం నేటితో ముగిసిపోయింది. కొత్త క్యాలెండర్ గోడలను అలంకరించింది. కొత్త సంవత్సరం అంటే కేకులు కోసుకోవడం మాత్రమే కాదు. గడచిపోయిన ఏడాదిని సింహావలోకనం చేసుకోవాలి. తగిన పాఠాలు తీసుకోవాలి.

ఒకవిధంగా 1991 ప్రపంచ చరిత్రలో అత్యంత సంచలనాత్మక సంవత్సరం. ఈ ఏడాది జరిగిన పరిణామాలు అంతర్జాతీయ వ్యవస్థ తీరుతెన్నులను మార్చేశాయి. గల్ఫ్ యుద్ధంతో అది ప్రారంభమైంది. ఇరాక్ కువైట్‌ను ఆక్రమించిందనే సాకుతో దానిపైకి అమెరికా నాయకత్వంలో 18 దేశాల కూటమి పైశాచిక దాడి జరిపింది. ఐక్యరాజ్య సమితి అమెరికాకు పూర్తిగా లోబడిపోయింది.

ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాద కూటమి పెత్తనం ప్రబలుతోందని స్పష్టమైంది.

అంతకన్నా ముఖ్యమైంది ప్రథమ సోషలిస్టు రాజ్యమైన సోవియట్ యూనియన్ పతనం. ఈ ఏడాదితో అది అంతర్జాతీయ చిత్రపటం నుంచి అదృశ్యమైంది. గోర్బచెవ్ నాయకత్వంలో సోషలిజానికి సంస్కరణల పేర ప్రారంభమైన తతంగం చివరకు సోషలిస్టు శిబిరాన్ని కూల్చివేసింది. 1989లో తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు వరుసగా కూలిపోయాయి. గోర్బచెవ్ అందుకు అన్నివిధాల ప్రోద్బలమిచ్చి, సామ్రాజ్యవాదుల నోబుల్ బహుమానం కూడా అందుకున్నారు. ప్రపంచంలో ఒక అగ్రరాజ్యంగా, శాంతికి పెట్టని కోటగా, అలీన దేశాల ఆప్తమిత్రులుగా నిలిచిన సోవియట్ సోషలిజానికి ఆయన క్రమంగా సమాధి గట్టడం సహించలేని పలువురు "సోవియట్ కమ్యూనిస్టు నాయకులు" ఆగస్టు 19 న తిరుగుబాటు జరిపారు. అయితే అమెరికా కూటమి వత్తాసుతో ఎల్సిన్ ముఠా ఆ తిరుగుబాటుని విఫలం చేసింది. క్రమంగా గోర్బచెవ్‌ను దిష్టిబొమ్మగా మార్చి, అధికారం హస్తగతం చేసుకుంది. సోషలిజం మాట అటుంచి, సోవియట్ సమాఖ్యనే విచ్ఛిన్నం చేసి 11 స్వతంత్ర రాజ్యాల కామన్వెల్త్‌గా ఏర్పాటుచేసి అమెరికా ఆశీస్సులతో ఎల్సిన్ చక్రం తిప్పుతున్నాడు. కూచున్న కొమ్మనే నరుక్కున్న అవివేకిలా గోర్బచెవ్ గద్దె దిగిపోవాల్సివచ్చింది. పోతూ పోతూ తనసంస్కరణలు చాలా గొప్పవని గోర్బచెవ్ చెప్పుకోవడం హాస్యాస్పదమేకాదు, జుగుప్సాకరం కూడా. ఏమైనా అది ముగిసిపోయిన అధ్యాయం. సోవియట్ పతనమైంది. గనుక సోషలిజమే విఫలమైందని పెట్టుబడిదారులు కేరింతలు కొడుతున్నారు. వామపక్ష సిద్ధాంతాలు వల్లించే కొంతమంది వ్యక్తులు, కొన్నిపార్టీలు కూడా పరోక్షంగా ఆ పనే చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం కావాలి, సోషలిజం కాదు అన్నట్లు మాట్లాడుతున్నారు. మనిషికి తిండి, గుడ్డ, ఇల్లు, చదువు, ఉద్యోగం కల్పించలేని ప్రజాస్వామ్యం నేతి బీరకాయలో నెయ్యి లాటిది కాగా, అవన్నీ అందించిన సోషలిజమే నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ. దాంట్లో వున్న లోపాలను తప్పక తొలగించుకోవలసిందే. కాని ప్రస్తుతం సోవియట్‌లో జరిగింది తప్పుల సవరణ కాదు. మొత్తం వ్యవస్థనే కూల్చడం. అందుకే ఇది వినాశకర పరిణామం. ఒక్క సోవియట్‌కు లేదా కమ్యూనిస్టులకు మాత్రమే కాదు. ప్రపంచానికే హాని చేసే ఘటన. అమెరికా అణుశక్తికి సోవియట్ ధీటైన ప్రతిశక్తిగా వుండబట్టే ఈ ప్రపంచం ఇలా నిలబడింది. లేకపోతే సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకుని వుండేవి. యుద్ధాలు తెచ్చి పెట్టి భస్మీపటలం చేసేవి. అలీన ఉద్యమం అనేది ఆవిర్భవించగలిగేది కాదు. మనదేశం విషయమే చూసినా పాకిస్తాన్‌ను అమెరికా మనపైకి ఎగదోలినపుడు ఆదుకున్నది సోవియట్! మనకు అనేక భారీ పరిశ్రమలు నిర్మించి ఇచ్చింది అదే. కనుక ఆ సోవియట్ అదృశ్యంతో అమెరికా పెత్తనానికి అడ్డూ, ఆపూ లేకుండా పోయింది. వర్ధమాన దేశాలకు ముప్పు పెరుగుతోంది. అయితే సోషలిజమే పోతుందన్న కలలుకనే వారికి మాత్రం ఆశాభంగం తప్పదు. సోషలిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం. కోట్లాది ప్రజలతో ముడివడిన ఉద్యమం. నేటికి 110 కోట్ల చైనా, వియత్నాం, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాలు సోషలిస్టు పంథాకు కట్టుబడి వుంటామని గట్టిగా ప్రకటిస్తున్నాయి. మార్క్సిస్టు పార్టీ కూడా సోషలిజంపై సడలని విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. ప్రపంచంలో దోపిడీ, పీడన వున్నంత వరకు విప్లవ

శక్తులు పోరాడుతూనే వుంటాయి.

ఈ అంతర్జాతీయ వాతావరణం భారత దేశాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తోంది. సోషలిస్టు శిబిరం పోయి, అమెరికా ఒత్తిడి పెరిగిన కొద్దీ ప్రభుత్వం దానికి లొంగి పోతున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన గుత్త పెట్టుబడిదారీ, భూస్వామ్య ఆర్థిక విధానాలు దేశాన్ని దివాళా ఎత్తించి రెండు లక్షల కోట్ల రూపాయలకుపైగా అప్పులపాలుచేశాయి. ఇప్పుడు మళ్ళీ అప్పు కోసం సామ్రాజ్యవాదుల ఐ.ఎం.ఎఫ్.నే ఆశ్రయిస్తే, అది మనదేశ ఆర్థిక స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలకే చేటు తెచ్చే షరతులు పెట్టింది. వాటన్నిటికీ తలవూపి పి.వి. నరసింహారావు ప్రభుత్వం ప్రజల జీవితాలను దుర్భరం చేసింది. ధరలు, పన్నుల పెంపు, సబ్సిడీల కోత, ఉద్యోగాల కోత, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విదేశీ కంపెనీలకు తలుపులు బార్లా తెరవడం, గుత్త సంస్థలపై ఆంక్షల తొలగింపు వగైరాలు దాని విధానాలుగా వున్నాయి. ఇవన్నీ అసలే చితికిపోయి వున్న ప్రజలను మరింత చితగ్గొడుతున్నాయి. ఈ విధానాల వల్ల తాత్కాలికంగా మన పరిశ్రమలు, వాణిజ్యం వికసించినట్లు భ్రమ కలగవచ్చు. కాని చిన్న చేపను పెద్ద చేప మింగిన చందంగా ఆచరణలో చిన్న పరిశ్రమలవారిని, వ్యాపారులను దెబ్బతీసి గుత్తాధిపతులు, విదేశీ కంపెనీలు బలపడేందుకు ఇవి దారితీస్తాయి. మనదేశంలో మనం చేయగలిగిన ఉత్పత్తులకు కూడా విదేశాలను ఆశ్రయించడం మన అభివృద్ధిని, పరిశ్రమల సామర్థ్యాన్ని కృంగదీస్తుంది. పైగా అమెరికా చెప్పే పేటెంట్ల చట్టం, మేధోపరమైన హక్కులు వగైరాలను ఆమోదిస్తే ఆ ఉత్పత్తులను మనదేశంలో ఎవరూ చేసే అవకాశాలే వుండవు. ఉదాహరణకు అమెరికా పేటెంట్ల చట్టం ప్రకారం తులసి మొక్కతో ఒక ఔషదం వారు మొదట తయారు చేస్తే మనం దాన్ని ముట్టుకోరాదన్న మాట! భారత ప్రభుత్వం ఈ పేటెంట్ల చట్టాన్ని అంగీకరించేందుకు సుముఖత వ్యక్తం చేస్తోందట! అలాగే చిన్న పరిశ్రమలకు కొద్దిపాటి రక్షణ కూడా లేకుండా, గుత్త సంస్థలు ఎందులోనైనా ప్రవేశించే అవకాశం కల్పించబడింది. అందుకే ఇవన్నీ దేశీయ పరిశ్రమలను, ముఖ్యంగా చిన్న పారిశ్రామికులు, వ్యాపార వేత్తలను దెబ్బతీయడం అనివార్యం.కాగా ఈ నూతనఆర్థికవిధానాలే ఉద్ధరిస్తాయని పాలకులు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారు. కాని ఇవి ప్రజల జీవితాలను సంక్షోభంలోకే నెడతాయి. అధిక ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలను తీవ్రం చేస్తాయి.

ఇక దేశ సమైక్యతకు సవాళ్ళు ఈకాలంలో మరింత పెరిగిపోయాయి. పంజాబ్, కాశ్మీర్, అస్సాం తదితర సమస్యలేవీ పరిష్కారం గాకపోగా తీవ్రమైనాయి. రాజీవ్ గాంధీ దారుణ హత్య విచ్ఛిన్న శక్తుల సవాల్ తీవ్రతను విదితం చేసింది. ఆ సానుభూతి పవనాలతో కూడా కాంగ్రెస్ పూర్తి మెజారిటీ సాధించలేక మైనారిటీ ప్రభుత్వం మాత్రమే ఏర్పరచగలిగింది. ఇది దేశంలో రాజకీయ అస్థిరతకు, బలాబలాల పొందికకు ఒక ప్రతిబింబం. ఏక పార్టీ పెత్తనానికి కాంగీ ఆశ పగటి కల మాత్రమేనని తేలిపోయినా దాని నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలు మారింది లేదు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అధికార దుర్వినియోగం హద్దులు మీరాయి. అత్యాచారాలు, హత్యలు, నిత్యకృత్యమైనాయి. మన రాష్ట్రంలోనే వేల సంఖ్యలో హత్యలు జరుగుతున్నాయి. నగ్జలైట్ల బీభత్సం పరాకాష్టకు చేరింది. శాంతిభద్రతలు కుప్పకూలాయి. సంఘ వ్యతిరేక శక్తులు పాలక వర్గాల ప్రోత్సాహంతో స్వైర విహారం చేస్తున్నాయి. భద్రత లేకుండా పోయింది. మరోవంక భారతీయ జనతా పార్టీ అస్థిర వాతావరణాన్ని తాను బలపడేందుకు వాడుకోవాలని పచ్చి హిందూ మతోన్మాదవెత్తుగడలకు పాల్పడుతోంది. అయోధ్యవివాదంపై రథయాత్రనడిపి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని పడగొట్టిన ఆ పార్టీ ఇప్పుడు కాశ్మీర్‌కు ఏక్తా యాత్ర పేరుతో ఊరేగుతూ మరోసారి చిచ్చుపెడుతున్నది. కాంగీ దీన్ని ఎదుర్కొనకపోగా అవకాశవాదంతో కొంత ప్రోత్సహిస్తుంది. అందువల్ల కాంగ్రెస్ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలను, బి.జె.పి. మతోన్మాదాన్ని, అన్నిరకాల విచ్ఛిన్న శక్తులను తిప్పికొట్టి దేశ సమైక్యతను, ప్రజాస్వామ్యాన్ని, మతసామరస్యాన్ని కాపాడటానికి వామపక్షాలు, లౌకిక పార్టీలు సమైక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఇదివరకెన్నటికన్నా ఇప్పుడు ఎక్కువగా ముందుకొచ్చింది. దురదృష్టవశాత్తూ జనతాదళ్ అంతర్గత కలహాలు ఈ లక్ష్యానికి కొంచెం ఆటంకం కలిగించాయి. అజిత్‌సింగ్ బహిష్కరణ తర్వాతనైనా ఆపార్టీ దృఢంగానిలవగలదని ఆశించాలి. తెలుగుదేశం, డి.ఎం.కె. వంటి బలమైన ప్రాంతీయ పార్టీలు గతంనుంచి తగినగుణపాఠాలు తీసుకుని సరైన వైఖరితో నిలవాల్సిన అవసరముంది. మార్క్సిస్టు పార్టీ వరకు సూత్రబద్ధ విధానాలతో దేశ రాజకీయాలలో విశిష్ట పాత్ర నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. వచ్చేఏడాది ప్రారంభంలో పార్టీ అఖిలభారత మహాసభ మద్రాసులో జరుగబోతున్నది. నేటి అంతర్జాతీయ, జాతీయ వాతావరణంలో వామపక్ష లౌకిక శక్తులు ప్రజాతంత్రవాదులు, ప్రజాస్వామికవాదుల సమిష్టి కార్యాచరణ నేటి ప్రధానావసరంగా వుంది. రాబోయే సంవత్సరంలో ఆవిధమైన సత్ఫలితాలు కలగాలని ఆశించుదాం.

అందుకే ఈ నూతన సంవత్సరాగమన సందర్భంలో "ప్రజాశక్తి" ప్రత్యేక సంచికను మీకందించుతున్నాం. దీన్ని రాజకీయ విషయాలపైగాక ఆర్థిక, వ్యాపార రంగాలలో తీరుతెన్నులు వివరించే దృష్టితో రూపొందించడం జరిగింది. గతంలో మా ప్రయత్నాలన్నింటినీ ప్రోత్సహించిన మీరే దీన్ని కూడా సహృదయంతో ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

మీకివే మా నూతన సంవత్సర శుభాకాంక్షలు

షేర్ల వ్యాపారంపై మోజు

ఇటీవలి కాలంలో షేర్ల అమ్మకాలు, కొనుగోలు పట్ల ఉత్సాహం అధికమయింది. చాలా మంది ముఖ్యంగా మధ్యతరగతి ప్రజానీకం షేర్ల లావాదేవీలపట్ల అధిక ఆసక్తిని కనపరుస్తున్నారు. తమ పొదుపు మొత్తాలను సేవింగ్స్ బ్యాంకులో వేసుకున్న దానికన్నా, సాధారణ వడ్డీ కన్నా, షేర్లను కొనడానికి వినియోగిస్తే అధిక మొత్తం గిట్టుబాటు అవుతుందని భావించడమే దీనికి కారణం. అసలీ షేర్లంటే ఏమిటి? షేర్లను ఎలా కొనుగోలు చేయాలి? ఈ కొనుగోళ్ళు, అమ్మకాల్లో ఎటువంటి మెళకువలను ప్రదర్శించాలి; మొదలైనవి నేడు అధిక ప్రాచుర్యం పొందుతున్న అంశాలు. 'టిస్కో' షేర్లని, రిలయన్స్ షేర్లని, ఎ.సి.సి. షేర్లని ఇలా చెబుతూ ఉంటారు. అంటే ఈ షేర్ల గురించి తెలుసుకోవాలంటే ముందు కంపెనీ అంటే ఏమిటో కొంత తెలుసుకోవాలి.

కంపెనీ అంటే ఏమిటి?

డబ్బును ఆర్జించేందుకు ఆయా సంస్థలు కంపెనీలను స్థాపిస్తాయి. ఈ కంపెనీలు ఏవైనా సరకులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీల రూపంలోకాని, వ్యాపార సంస్థల రూపంలో కాని ఉండవచ్చు. ఉదాహరణకు ఒక ఫ్యాక్టరీని నిర్మించి నడపాలంటే, ముందు స్థలం కావాలి, ఆ స్థలంలో అవసరమైన భవనాలు నిర్మించాలి, వాటిలో యంత్రాలను బిగించాలి. వీటిని పనిచేయించేందుకు కార్మికులను, సిబ్బందిని నియమించాలి. వీటన్నింటికి పెట్టుబడి అవసరమవుతుంది. ఈ పెట్టుబడి మొత్తాన్ని ఒకే సంస్థ భరించకలిగితే తానే భరిస్తుంది. లేదా కొద్ది మంది భాగస్వాములు కలసికాని భరిస్తారు. ఇటువంటి కంపెనీలను ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు అంటారు. లాభాలను కాని నష్టాలను కాని వారే అనుభవిస్తారు. కాని నేడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉన్నత స్థాయికి చేరింది. ఒక ఫ్యాక్టరీని స్థాపించాలంటే అత్యాధునిక యంత్రాలు, భారీ యంత్రాలు అవసరమవుతున్నాయి. అలాగే స్థలాలు, భవనాల ఖర్చు కూడా విపరీతంగా పెరిగిపోయింది. ఈ స్థితిలో ఫ్యాక్టరీ స్థాపనకు పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం. దీనిని ఒకే సంస్థ సమకూర్చుకోవడం కష్టసాధ్యం. అందువల్ల అవసరమైన మొత్తం పెట్టుబడిని రు. 10 లేదా రు. 100 షేర్లుగా విడగొడతారు. వాటిలో కొంత భాగాన్ని కంపెనీ స్థాపించే సంస్థ ఉంచుకొని మిగిలిన షేర్లను బహిరంగ కొనుగోలుకు విడుదల చేస్తారు. ఈ షేర్లనుకొనుగోలు చేసిన వారికి తమ షేర్ల నిష్పత్తి ప్రకారం ఆ కంపెనీపై యాజమాన్య హక్కు లభిస్తుంది. ఇటువంటి కంపెనీలను పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు అంటారు. ఈ షేర్ హోల్డర్లు తమ షేర్లను స్వేచ్ఛగా అమ్ముకునే హక్కు ఉంటుంది.

షేర్లంటే ఏమిటి?

ఉదాహరణకు ఒక కంపెనీకి రు. 1 కోటి పెట్టుబడి ఉంటే ఒక్కొక్కటి రు. 100 విలువైన 100 షేర్లు కలిగిన వ్యక్తికి ఆ కంపెనీపై 0.1 శాతం యాజమాన్యం ఉంటుంది. ఆ కంపెనీ పెట్టుబడిలో సమాన వాటాలు కాబట్టి వీటిని ఈక్విటీ షేర్లు అని అంటారు. ఆ కంపెనీ సాధించే లాభ, నష్టాలను కూడా ఈక్విటీ షేర్ హోల్డర్లు సమానంగా అనుభవించవలసి వుంటుంది. ఒక కంపెనీ ఏడాదిలో అన్ని చెల్లింపులూ పోను సాధించిన మొత్తంలో కొంత భాగాన్ని రిజర్వు నిధిగా ఉంచి మిగిలిన భాగాన్ని డివిడెండ్ల రూపంలో షేర్ హోల్డర్లకు సమానంగా పంచుతుంది. మొత్తం మిగులను రిజర్వు నిధిగాఉంచినా, నష్టాలు వచ్చినా షేర్ హోల్డర్లకు ఏమీ లభించదు. ఒక కంపెనీ దివాళా


దేశంలోకే అతి పెద్దదయిన బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనం

తీస్తే అందరికీ చెల్లించవలసినదంతా చెల్లించి ఏమయినా మిగిలితే దానినే ఈక్విటీ షేర్ హోల్డర్లు సమానంగా పంచుకోవలసి వుంటుంది.

ఈక్విటీ షేర్లు కాకుండా ప్రిఫరెన్స్ షేర్లు అని ఉంటాయి. వీటికి ఆ కంపెనీ గడించే లాభంతో సంబంధం లేకుండా ఏటా కొంత నిర్దిష్ట మొత్తంలో డివిడెండ్ చెల్లించవలసి వుంటుంది. ప్రస్తుతం ప్రిఫెరెన్స్ షేర్లకు 15 శాతం డివిడెండ్ చెల్లిస్తున్నారు. ఒకవేళ కంపెనీకి నష్టం వచ్చి ఆ సంవత్సరం డివిడెండ్లను చెల్లించకపోతే ఆ మొత్తాన్ని తరువాత సంవత్సరంలో లాభం గడిస్తే రెండు సంవత్సరాలకు కలిపి చెల్లిస్తారు. ఇటువంటి షేర్లను క్యుములేటివ్ ప్రిఫరెన్స్ షేర్లు అని అంటారు. ఒకవేళ కంపెనీ మూతపడితే మిగిలిన పెట్టుబడి పంపిణీలో ప్రిఫరెన్స్ షేర్లకు ఈక్విటీ షేర్లకన్నా ప్రాధాన్యతనిస్తారు.

కంపెనీలకు అదనంగా పెట్టుబడి కావలసి వస్తూ వుంటుంది. దీనికోసం అదనంగా షేర్లను బహిరంగంగా విడుదలచేసి ఆ అదనపు షేర్లను కొత్త వ్యక్తులు కొనుగోలు చేస్తే ఆ కంపెనీ యాజమాన్య స్వభావంలో మార్పు వస్తుంది. సాధారంగా దీనికి కంపెనీలు ఇష్టపడవు. అందువల్ల ప్రస్తుతమున్న షేర్ హోల్డర్లకే ఒక నిర్దిష్ట నిష్పత్తిలో అదనపు షేర్లను విడుదల చేస్తాయి. ఈ షేర్లను కొనుగోలు చేసే హక్కు పాత షేర్ హోల్డర్లకు మాత్రమే ఉంటుంది. అది కూడా వారి ఆధీనంలోని షేర్లకు అనుగుణమైన నిర్దిష్ట నిష్పత్తిలోనే లభిస్తాయి. వీటిని రైట్స్ షేర్లు అని పిలుస్తారు.

రైట్ షేర్లను ముఖ విలువకు అంటే రు. 10 షేరు రు. 10లకే విడుదల చేయవచ్చు. లేదా ఆ కంపెనీ ప్రస్తుత షేరు విలువను దృష్టిలో ఉంచుకొని కొంత ప్రీమియంతోనైనా విడుదల చేయవచ్చు. అంటే రు. 10లకే విడుదల చేయవచ్చు అవిదా ఆ కంపెనీ ప్రస్తుత షేరు విలువను దృష్టిలో ఉంచుకొని కొంత ప్రీమియంతోనైనా విడుదల చేయవచ్చు. అంటే రు. 10 షేరును, రు. 40 ప్రీమియంతో విడుదల చేశారని భావిస్తే ఒక్కొక్క షేరుకు రు. 50 చెల్లించవలసి వుంటుంది.

సాధారణంగా కంపెనీలు తమ మొత్తం లాభాలను డివిడెండ్ల రూపంలో పంచిపెట్టకుండా, కొంత భాగాన్ని రిజర్వు నిధిగా కేటాయిస్తాయని చెప్పుకున్నాము. ఈ రిజర్వు నిధి తగినంతగా పెరిగినపుడు కంపెనీలు దీనిని బోనస్ షేర్లుగా పంచివేస్తాయి. అంటే ప్రతి షేర్‌హోల్డర్‌కు తన షేర్ల నిష్పత్తిని బట్టి నిర్దేశిత మొత్తంలో అదనపు షేర్లు ఏమీ చెల్లించకుండానే లభిస్తాయి. ఉదాహరణకు ఒక కంపెనీ 2:1 బోనస్ షేర్లను ప్రకటించిందనుకుంటే అప్పటి వరకు 100 షేర్లు కలిగిన షేర్‌హోల్డరు 150 షేర్లకు యాజమాని అవుతాడన్నమాట.

డిబెంచర్లు

కంపెనీలు తమకు అవసరమైన మొత్తం పెట్టుబడిని పూర్తిగా ఈక్విటీ షేర్ల రూపంలో సమకూర్చుకోవు. ఎక్కువ భాగాన్ని అప్పు చేయడం ద్వారానే సమకూర్చుకుంటాయి. ఉదాహరణకు ఒక కంపెనీకి రు. 10 కోట్ల పెట్టుబడి కావాలంటే రు. 2 కోట్లు ఈక్విటీ షేర్ల రూపంలోను, మిగిలిన రు. 8 కోట్లు రుణం రూపంలోను సంపాదించుకుంటుంది. ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఆ కంపెనీపై యాజమాన్య హక్కు ఉంటుంది. ఆ కంపెనీకి వచ్చే లాభాలకు అనుగుణంగా డివిడెండ్లు లభిస్తాయి. అలాకాకుండా కంపెనీ తాను తీసుకున్న రుణంపై నిర్దిష్టమైన రేటుతో వడ్డీ చెల్లిస్తే సరిపోతుంది. రుణాన్నిచ్చిన వ్యక్తికి లేదా సంస్థకు ఆ కంపెనీపై ఎటువంటి యాజమాన్య హక్కు వుండదు. కంపెనీలు రుణాలను బ్యాంకుల నుండి, ఆర్థిక సంస్థల నుండి తీసుకుంటాయి. అంతేకాకుండా డిబెంచర్ల రూపంలో కూడా సేకరిస్తాయి. కంపెనీలు రు. 100, రు. 500, రు. 1000 అలా నిర్దిష్ట మొత్తాలలో డిబెంచర్లను విడుదల చేస్తాయి. వీటిని ఎవ్వరైనా కొనుగోలు చేయవచ్చు. నిర్ణీత సమయం తరువాత, నిర్దిష్ట వడ్డీతో కలిపి డిబెంచర్లను ఆ కంపెనీ తిరిగి చెల్లిస్తుంది.

డిబెంచర్లలో నాన్ కన్వెర్టిబుల్ డిబెంచర్లు, కన్వెర్టి బుల్ డిబెంచర్లని రెండు రకాలుగా ఉంటాయి. నాన్ కన్వెర్టిబుల్ డిబెంచర్లను ముందుగా ప్రకటించిన విధంగా వడ్డీతో సహా చెల్లించివేస్తారు. ఆ పిమ్మట డిబెంచర్ హోల్డరుకు, కంపెనీకి ఎటువంటి సంబంధం ఉండదు. అలాకాకుండా కన్వెర్టిబుల్ డిబెంచర్లు అంటే నిర్దిష్ట కాలం తరువాత ఈక్విటీ షేర్లుగా మార్పు చెందుతాయి. ఈక్విటీ షేర్లుగా మారడానికి ఆ కంపెనీ, లేదా ప్రభుత్వం కొంత ప్రీమియంను నిర్ణయిస్తాయి. ఉదాహరణకు రు. 100 షేరుకు రు. 400లు ప్రీమియంగా నిర్ణయిస్తే రు. 500 డిబెంచరు రు. 100 షేరుగా మారుతుంది. అంతేకాకుండా పాక్షిక కన్వెర్టిబుల్ డిబెంచర్లు అని పూర్తి కన్వెర్టిబుల్ డిబెంచర్లు అని కూడా రెండు రకాలుంటాయి. అంటే పూర్తి కన్వెర్టిబుల్ డిబెంచర్లు నిర్ణీత ప్రీమియం ప్రకారం మొత్తం ఈక్విటీ షేర్లుగా మారతాయి. పాక్షిక కన్వెర్టిబుల్ డిబెంచర్లలో ముందుగా ప్రకటించిన కొంత మొత్తం మాత్రమే నిర్దిష్ట ప్రీమియం ప్రకారం ఈక్విటీ షేర్లుగా మారుతుంది. మిగిలిన మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లిస్తారు. డిబెంచర్లను కూడా షేర్ల మాదిరిగానే అమ్మడం, కొనడం చేస్తారు.

షేర్లను ఎలా కొనాలి?

కొత్తగా కంపెనీలను స్థాపించదలుచుకున్న సంస్థలు రు. 10 లేదా 100 ముఖ విలువతో షేర్లను విడుదల చేస్తాయి. ఈ షేర్ల కోసం ఎవ్వరైనా బ్యాంకు ద్వారా డబ్బు కట్టి నిర్ణీత ఫారంతో దరఖాస్తు చేయవచ్చు. కావలసిన మొత్తం కన్నా అధికంగా దరఖాస్తుదారులున్నపుడు ప్రాధాన్యత ప్రకారం షేర్లను కేటాయించి మిగిలిన డబ్బును వాపసు చేస్తారు. అలాగే కంపెనీలు విడుదల చేసే డిబెంచర్లు, ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలు విడుదల చేసే బాండ్లను కూడా కొనుగోలు చేయవచ్చు. కంపెనీలు ప్రాథమికంగా విడుదల చేసే ఈ షేర్లు, డిబెంచర్లను ప్రైమరీ మార్కెట్ అంటారు. కేటాయించిన షేర్ల ప్రకారం ఆయా కంపెనీలలో షేర్ హోల్డర్లు నమోదవుతారు. వీరికి షేర్ సర్టిఫికెట్లు జారీ

వేయబడతాయి. ఈ షేర్ హోల్డర్లు తమ షేర్లను స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు. ఎవ్వరైనా కొనుక్కోవచ్చు. ఈ అమ్మకాలు, కొనుగోళ్ళు స్టాక్ మార్కెట్‌లో జరుగుతాయి. కంపెనీ ఒకసారి కేటాయించిన షేర్ల లావాదేవీలు కాబట్టి దీనిని సెకండరీ మార్కెట్ అంటారు.

స్టాక్ మార్కెట్

షేర్ల అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగే ప్రదేశం కాబట్టి దీనిని షేర్ మార్కెట్ లేదా స్టాక్ మార్కెట్ అంటారు. అయితే ఇతర మార్కెట్లలో మాదిరిగా, స్టాక్ మార్కెట్లలో ప్రతి ఒక్కరూ నేరుగా లావాదేవీలు జరిపే వీలుండదు. షేర్లను కొనాలన్నా, అమ్మాలన్నా స్టాక్ మార్కెట్‌లో అధికారయుతంగా నమోదయిన బ్రోకర్ల ద్వారానే చేయాలి. వీరు దీనికి కొంత కమిషన్ తీసుకుంటారు. స్టాక్ మార్కెట్లో ప్రతిరోజు బహిరంగ వేలం ద్వారా షేర్ల అమ్మకాలు, కొనుగోళ్ళు జరుగుతాయి. భారతదేశంలో ప్రభుత్వం గుర్తించిన స్టాక్ మార్కెట్లు 14 వున్నాయి. వీటిలో బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు స్టాక్ మార్కెట్లు ప్రధానమైనవి, మిగిలినవి అహ్మదాబాద్, ఇండోర్, కొచ్చిన్, బెంగుళూరు, హైదరాబాద్, కాన్పూర్, లూథియానా, గౌహతి, పూనా, మంగుళూరులలో వున్నాయి. ఇవిగాక అనధికారంగా ఇంకా అనేకచోట్ల స్టాక్ మార్కెట్‌లు నిర్వహించబడుతున్నాయి.



స్టాక్ మార్కెట్‌లో ఆక్షన్ దృశ్యం

ఆయా కంపెనీలు ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ స్టాక్ మార్కెట్లలో నమోదయి వుంటాయి. ఈ నమోదు అయిన కంపెనీలలో గ్రూపు - ఎ కంపెనీల షేర్ల లావాదేవీల క్లియరెన్స్, స్టాక్ మార్కెట్‌లో ఉండే సెటిల్‌మెంట్ హౌస్ ద్వారానే జరుగుతుంది. ఈ సెటిల్‌మెంట్ 15 రోజులలోకొకసారి జరుగుతుంది. గ్రూపు - బి కంపెనీ షేర్ల లావాదేవీల క్లియరెన్స్, సెటిల్‌మెంట్ హౌస్‌తో సంబంధంలేకుండా జరిగిపోతుంది. గ్రూప్ - ఎ కంపెనీలు పేరున్నవి, పెద్దవి అయివుంటాయి.

స్టాక్ మార్కెట్‌లో బ్లూచిప్ అనే మాట తరచూ వినపడుతూ ఉంటుంది. బ్లూచిప్ కంపెనీ అంటే ఆ కంపెనీ షేరుకొంటే ఏ పరిస్థితిలోనైనా భయపడనవసరంలేదని అర్థం. అలాగే బుల్స్ అనే మాట కూడా వినపడుతూ వుంటుంది. భవిష్యత్‌లో ధర పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇప్పుడు తక్కువ ధరలో ఉన్న షేర్లను కొనేవాడు. బేర్స్ అనే మాట ఒకటుంది. భవిష్యత్తులో ధర తగ్గుతుందన్న ఉద్దేశ్యంతో ఇప్పుడే షేర్లను అమ్ముకొని జాగ్రత్తపడేవాడు. షేర్లు అమ్మడం, కొనడాలలో ఫండమెంటల్ విశ్లేషణ, టెక్నికల్ విశ్లేషణ అని రెండు రకాలుంటాయి. ఆయా కంపెనీలు ఎలా పనిచేస్తున్నాయి. లాభాలు గడిస్తాయాలేదా అని ఆ కంపెనీలను నిశితంగా పరిశీలించి లావాదేవీలు సాగించేది ఫండమెంటల్ విశ్లేషణ. ఆయా కంపెనీల షేర్ల అమ్మకాలు, కొనుగోళ్ళ సరళి ఎలా వున్నదని పరిశీలించి లావాదేవీలు నిర్వహించేది టెక్నికల్ విశ్లేషణ. ఇదే విధంగా మరికొన్ని ముఖ్యమైన సాంకేతిక పదాలున్నాయి.

షేర్ బుక్ వాల్యూ

ఒక కంపెనీ అకౌంట్స్ ప్రకారం ఈ విలువ నిర్ణయించబడుతుంది. ఆ కంపెనీ మొత్తం ఆస్తులెంత, అప్పులెంత, మిగిలిన దెంత అని తెలుసుకోవాలి. ఈ మిగిలిన దానిని షేర్ హోల్డర్ల నిధి అని అంటారు. షేర్ హోల్డర్ల నిధిని, మొత్తం షేర్ల సంఖ్యలో భాగిస్తే వచ్చే విలువ ఆ కంపెనీ షేర్‌బుక్ వాల్యూ అవుతుంది.

షేర్ ఆదాయం

ఒక కంపెనీ నికర లాభాలను షేర్ల సంఖ్యలో భాగిస్తే వచ్చే దానిని షేర్ ఆదాయం అని అంటారు. అయితే ఈ మొత్తం అంతా షేర్ హోల్డర్‌కు అప్పటికప్పుడే లభించక పోవచ్చు. కొంతభాగం మాత్రమే డివిడెండ్ల రూపంలో లభిస్తుంది. మిగిలినది రిజర్వు నిధిరూపంలో కంపెనీ వద్దనే వుంటుంది. అయినప్పటికీ అది చివరకు బోనస్ షేర్ల రూపంలో షేర్ హోల్డర్లకే లభిస్తుంది. అందువల్ల షేర్ ఆదాయాన్ని మొత్తం నికర లాభాల ప్రకారం లెక్కిస్తారు.

ధర/ఆదాయం నిష్పత్తి

ఒక కంపెనీ షేర్ ధర/ఆదాయం నిష్పత్తి (పి/ఇ) షేర్ల లావాదేవీలలో ప్రధానపాత్ర వహిస్తుంది. మార్కెట్లో ఆ కంపెనీ షేర్ ధరకు, షేర్ ఆదాయానికి ఉన్న నిష్పత్తినే పి/ఇ నిష్పత్తి అని అంటారు. ఉదాహరణకు ఒక కంపెనీ పి/ఇ విలువ 5 అని అనుకుంటే, ఆ కంపెనీ షేరు ధర, షేరు ఆదాయం కన్నా 5 రెట్లు అని అర్థం. మొత్తం షేర్ ధర రికవర్

అవ్వాలంటే ఐదేండ్లు పడుతుంది. అయితే బ్లూచిప్ కంపెనీల పి/ఇ విలువలన్నీ 15, 20 వరకు ఉంటాయి. ఇంత ఎక్కువ పి/ఇ విలువ వున్న ఈ షేర్లనే ఎందుకు ఎగబడి కొంటారంటే భవిష్యత్తులో ఈ షేర్ల ధరలు మరింతగా పెరుగుతాయన్న ఆశతోనే.

అత్యధిక షేర్‌ధర (రూపాయల్లో)

కంపెనీ పేరు	1986	1987	1988	1989	1990
బొంబేడై యింగ్	49.00	143.00	159.50	210 50	445 00
రిలయన్స్ ఇండస్ట్రీస్	392.00	277.00	231 00	158 00	245 00
మహేంద్ర అండ్ మహేంద్ర	89 00	58.00	124.00	113 00	130 00
ఎ.సి.సి.	398.00	241.00	425 00	374.00	2625 00
బజాజ్ ఆటోలిమిటెడ్	480.00	585.00	520.00	450 00	770 00
బాటా ఇండియాలిమిటెడ్	129.00	150.00	87 00	90 00	102.00
బ్రిటానియా ఇండస్ట్రీస్	92 50	112.00	125 00	156 00	175.00
క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్	265 00	260 00	215 00	157 00	193 00
మెకడోవెల్ అండ్ కంపెనీ	92.50 .	102.00	98 00	112 00	100 00
షావాలెస్	138 00	164 00	127.00	103 00	109 00

షేర్ ఫలితం

ఒక కంపెనీ షేర్ హోల్డర్లకు డివిడెండ్ రూపంలో లభించే మొత్తాన్ని షేర్ ఫలితం (షేర్ ఇయిల్డ్) అని అంటారు. ఇది షేర్ ధరకు, డివిడెండ్‌కు ఉన్న నిష్పత్తి. షేర్ ధరలు పెరిగినప్పుడు అమ్ముకొని లాభాలు గడిద్దామని భావించేవారు పి/ఇ విలువ ఎక్కువగా ఉన్నప్పటికీ బ్లూచిప్ షేర్లనే కొంటారు. అలా కాకుండా తాను పెట్టిన మొత్తానికి ప్రతి ఏటా కొంత నికరమైన మొత్తాన్ని ఆశించే వారు షేర్ ఇయల్డ్‌ను దృష్టిలో పెట్టుకొని షేర్లను కొంటారు.

ప్రాథమిక జాగ్రత్తలు

షేర్లు కొనడం, అమ్మడంలో కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే అనుకోని ప్రమాదాల బారినపడకుండా తప్పించుకునే అవకాశం వుంటుంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు కాని కంపెనీల షేర్లను ఏ పరిస్థితిలోను కొనకుండా ఉండటం మొట్టమొదటి జాగ్రత్త. భారతదేశంలో షుమారు 14000 కంపెనీలు వుంటే వీటిలో వివిధ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో నమోదైనది 4,000 మాత్రమే. అందువల్ల లావాదేవీలను వీటికి మాత్రమే పరిమితం చెయ్యాలి. అమ్మకాలు, కొనుగోళ్ళు తరచుగా జరుగుతున్న కంపెనీ షేర్లను మాత్రమే కొనడం మరొక జాగ్రత్త. ఒక కంపెనీ లాభసాటిగా నడుస్తున్నప్పుడు చాలామంది ఆ కంపెనీ షేర్లనే కొనాలి అని ఆశపడతారు. అందువల్ల అటువంటి కంపెనీల షేర్లకు గిరాకీ అధికంగా వుంటుంది. షేర్లకు గిరాకీ లేదంటే ఆ కంపెనీ సరిగా పనిచేయడంలేదన్నమాట. అటువంటి కంపెనీల షేర్లను కొనడం మంచిదికాదు. తక్కువ సంఖ్యలో షేర్‌హోల్డర్లున్న క్లోజ్‌లీహెల్డ్ కంపెనీల షేర్లను కొనకుండా ఉండటం మరొక జాగ్రత్త. తక్కువ సంఖ్యలో షేర్ హోల్డర్లుంటే ఒక సమయంలో అమ్మేవారు, కొనేవారు తక్కువగా ఉంటుంటారు. అందువల్ల ఈ కంపెనీల షేర్లకు గిరాకీ తక్కువ. సాధారణంగా 4000 కన్నా తక్కువ షేర్ హోల్డర్లున్న కంపెనీలను ఇటువంటి వాటిగా పరిగణిస్తారు.

షేర్ల అమ్మకం విషయానికొచ్చే సరికి, ధర ఇంకా పెరుగుతుంది. ఇంకా పెరుగుతుంది అని ఆశపడుతూ అత్యధిక స్థాయికి చేరే వరకు వేచి చూడటం మంచిదికాదు. ఆ స్థాయికి చేరిన తరువాత ఒక్కసారిగా పడిపోవచ్చు. అందువల్ల ముందుగానే అమ్ముకోవడం మంచిది. ఏ కంపెనీ షేర్లనయినా కొనేటప్పుడు ఒక లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఆ లక్ష్యాన్ని సాధించిన వెంటనే ఆ షేర్లను అమ్మివేయాలి. ఉదాహరణకు మూడేండ్ల లో రెట్టింపు అవుతాయని ఒక కంపెనీ షేర్లను కొంటే మూడేళ్ళలో ధర రెట్టింపయితే వెంటనే అమ్మివేయాలి. ఒక వేళ అంతకుముందుగానే రెట్టింపుయితే ముందుగానే అమ్మివేయాలి. ఇంకా పెరుగుతుందేమోనని ఉంచుకోకూడదు. ఆ తరువాత ఒక్కసారిగా తగ్గిపోవచ్చు. అంటే అత్యాశ పనికిరాదన్నమాట. ఒక కంపెనీ షేర్లు ముందు ముందు పెరుగుతాయని కొంటే కొన్న తరువాత తాను పొరపాటు నిర్ణయానికొచ్చానని గ్రహిస్తే ఆ షేర్లను తటపటాయించకుండా వెంటనే అమ్మివేయాలి. షేర్లను నిరంతరం అమ్మడం, కొనడం చేస్తుండాలి. ఒక కంపెనీ షేర్లు కొనకూడదు అని నీవు భావించినట్లయితే అటువంటి కంపెనీ షేర్లు నీవద్ద ఉంచుకోవడం కూడా సరికాదు వాటిని అమ్మివేయాలి.

ఇవన్నీ ప్రాథమిక జాగ్రత్తలు మాత్రమే. సేవింగ్స్‌కన్నా, బ్యాంక్ లో డిపాజిట్ చేసిన దాని కన్నా ఎక్కువ రావాలనే షేర్లను కొంటాము. ఆదాయం ఎక్కువ రావాలని ఆశించినపుడు రిస్క్ కూడా ఎక్కువగానే ఉంటుంది. పూర్తిగా స్పెక్యులేషన్ పైనే ఆధారపడితే షేర్ల అమ్మకం, కొనడం ఒక విధమైన జూదంగా మారే ప్రమాదం వుంది.

—గుడిపూడి విజయరావు.

***

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

MOHAMMED KHAN *Jewellers*

(1936 నుండి 22 క్యారెట్ల బంగారు ఆభరణాలు తయారు చేస్తున్నవారు)

మొహమ్మద్ ఖాన్ అండ్ సన్స్ జ్యూయలర్స్ (గుంటూరు) శాఖ

స్పెషల్ గ్యారంటీ!



* మా వద్ద బంగారం కొనుగోలు చేసినవారు ఎప్పుడైనా బంగారం నికర బరువులో తగ్గింపు లేకుండా మారిపిడి చేసుకోవచ్చును.



మొహమ్మద్ ఖాన్ జ్యూయలర్స్

మనోరంజకమైన సృజనాత్మకత.

- అత్యధిక నమ్మకం
- విస్తృతమైన రకాలు
- నైపుణ్యాలలో ఉత్కృష్టం
- అద్భుతమైన ఇంటీరియల్
- సాదరమైన సేవలో

22 CARAT GOLD GUARANTEED

హోటల్ హర్ష కాంప్లెక్స్, పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్.

ఫోన్: 203607. గ్రామ్స్: హోటల్ హర్ష

124

WITH BEST COMPLIMENTS FROM

KHAMMAM DISTRICT RICE MILLER'S ASSOCIATION

(Regd.No.278 of 1970)

Door No.3-2-57, Kinnerasani Theatre Road, KHAMMAM-507003 (A.P.)

President:	Genl. Secretary:	Treasurer:
Bellamkonda Sree Hari	Jugal Kishore Pancharia	Devatha Raja Rao
KHAMMAM.	KOTHAGUDEM-507 101,	KHAMMAM,
Phones: Offi.8983, Resi.8059	Phones: Offi.8115, 3415, 3416 Resi.3033	Phones: Offi.2861, Resi.2261

VICE PRESIDENTS :

Kancharla Chandra sekhar Rao
Kotha gudem,
Phones: Mill 2748, Resi. 220 2

Karnati Veerabhadra Rao
Khammam
Phones: Mill 3414, 3147, Resi 3314

Secretaries :

Sangapu Prabhakar Rao B.Sc.
Khammam
Phones: Offi. 8656, Resi 8805

Gurram Umamaheswar Rao M.B.A.
Khammam
Phones: Offi. 8181, 3457, Resi 8857

M. Venkata narayana (Babu)
Wyra
Phones { Mill 55, Resi 25

జపాన్ షాపుల్లో వినూత్న పద్ధతులు

కొంజీ హమడా అనే 32 సంవత్సరాల కంప్యూటర్ నిపుణుడు టోక్యో శివార్లలో నివసిస్తున్నాడు. 1985లో కొన్న తన కారు పాతబడిపోయిందని మరో కొత్త మోడల్ కొనాలని భావించాడు. అయితే ఏ మోడల్ సెలెక్ట్ చేసుకోవడమన్నదే ఆయనకు సమస్యగా పరిణమించింది. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులుగాంచిన టాయోటా, నిస్సాన్, హోండా, మజ్దా, సుజుకి, సుబరు, మెర్సిడెస్ బెంజ్, బి.ఎం.డబ్లు లాంటి ఎనిమిది బ్రాండ్లు మార్కెట్‌లో వున్నాయి. ఇవిగాకుండా ఇసుజు, డయహట్సు, మిత్సుబిషి, వోల్క్స్ వేగన్‌లు కూడా వున్నాయి. అంతేకాదు ప్రతి బ్రాండు అనేక మోడల్స్‌ను రంగంలోకి తెచ్చింది. అందువల్ల హమడా కొత్త కారును ఎంపిక చేసుకోవడం ఎంతో కష్టమయిపోయింది.



ఇది సంగీత కచేరీ కాదు, టోక్యోలోని ఒక షాపులో కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఏర్పాటు

కార్లలాంటి ఖరీదైన వాటికే అపారమైన మోడల్స్ పరిమితంకాలేదు. కెమెరాలు, వాచీలు, స్పోర్ట్స్, ఆఫీసు సామాగ్రిలాంటి గృహ వినియోగ వస్తువులలో కూడా లెక్కలేనన్ని మోడల్స్ ఉంటున్నాయి. అంతేకాదు ప్రతి కంపెనీ పోటీని తట్టుకునేందుకు మోడల్స్‌ను విపరీత వేగంతో మారుస్తున్నది. ఉదాహరణకు జపాన్‌లో ప్రతి మూడు రోజులకు ఒక కొత్త రకం ఫాక్స్‌మిషన్ మార్కెట్‌లోకి విడుదలవుతున్నది. మీరు ఫాక్స్ మిషన్‌ను కొనదలుచుకుంటే ఏ సమయంలోనైనా కనీసం 115 మోడల్స్ అందుబాటులో ఉంటాయి. వాటిలో ఎంచుకోవడానికే మీరు నానాతంటాలు పడాలి.

ప్రతి వస్తువులోను అసంఖ్యాకమైన బ్రాండ్లు ఉండటమే కాకుండా, వీటిని అమ్మే దుకాణాలు కూడా పెద్ద సంఖ్యలోనే వుంటాయి. ప్రతి దుకాణదారుడు కొనుగోలుదారులు తమ దుకాణానికే రావాలని కోరుకుంటూ వారిని ఆకర్షించే అనేక పద్ధతులను అనుసరిస్తున్నారు. ఉదాహరణకు టోక్యోలోని హకిహబరా వాణిజ్య ప్రాంతంలో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ గృహోపకరణాలు అమ్మే వేలాది రిటైల్ దుకాణాలు క్రిక్కిరిసి వుంటాయి. కొనుగోలుదారుని ఆకట్టుకొని, పదేపదే తమ వద్దకే వచ్చేలా చేసేందుకు ప్రతి దుకాణదారుడు అనేక విధాలుగా ప్రయత్నిస్తుంటాడు. ఎన్నోకొత్త పద్ధతులను అనుసరిస్తుంటారు.

ఒక్క హకిహరా ప్రాంతంలోనేకాదు, మొత్తం జపాన్‌లోని మాన్యుఫ్యాక్చరర్లు, రిటైల్ దుకాణదారులు ఈ పద్ధతులను అనుసరిస్తున్నారు. పెద్ద సైజు డిపార్ట్‌మెంట్ స్టోర్స్‌ను మెట్రో స్టేషన్ల ప్రక్కనే ఏర్పాటు చేయడం ఒక పద్ధతి. ఆఫీసుల నుండి వచ్చే వారు షాపింగ్ కోసం ప్రత్యేకంగా ఎటూ వెళ్ళకుండా దారిలోనే కొనుగోలు చేసుకొని ఇళ్ళకు

వెళ్ళడానికి ఇది వీలుకల్పిస్తున్నది. అంతేకాకుండా మెట్రో మార్గాలను సైతం షాపింగ్ కేంద్రాలుకు దాపుగా మళ్ళించడం కూడా జరుగుతుంది. హిన్క్యూ మెట్రో స్టేషన్ భవనానికి ఐదు ప్రధాన డిపార్ట్‌మెంట్ స్టోర్లు కలిసిఉంటాయి.

కొనుగోలుదారుడు విశ్రాంతిగా తిరుగుతూ, వస్తువులను చక్కగా చూసి కొనుగోలు చేయడానికి వీలుగా దుకాణాలు ఉంటున్నాయి. కౌంటర్ల మాదిరి పాత పద్ధతులను ఎవ్వరూ అనుసరించడంలేదు. అటువంటి దుకాణాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి.

విదేశీ వస్తువులను విక్రయించే దుకాణాలు ఆయా వస్తువుల వద్ద సంబంధిత దేశాల జాతీయ పతాకాలను కూడా ప్రదర్శిస్తూ వాటికి అనుగుణమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. అంతేకాదు పాశ్చాత్యదేశాల వస్తువులను విక్రయించే కొందరు దుకాణదారులు తమ దుకాణాలలో పాశ్చాత్య సంగీతాన్ని ప్రత్యక్షంగా ఏర్పాటు చేస్తున్నారు. ఒడకియు డిపార్ట్‌మెంట్ స్టోర్ మెన్స్‌వేర్‌ను విక్రయిస్తుంది. ఆ షాపులో పాశ్చాత్య వాద్య సంగీతాన్ని ఏర్పాటు చేశారు.

షిన్‌జుకు వద్ద లుమైన్ అనే ప్రముఖ డిపార్ట్‌మెంట్ స్టోర్ ఉంది. అక్కడ ఫ్రెంచి దుస్తులు అమ్మబడతాయి. ఫ్రెంచి దుస్తుల ఫ్యాషన్ షోలు నిర్వహించడంతో పాటు ఆ స్టోర్స్‌లో ఫ్రెంచి వైన్‌ను కూడా నిరంతరం సరఫరా చేస్తుంటారు.

యువతీ యువకులకే కాకుండా, చిన్న పిల్లలను సైతం ఆకర్షించేందుకు దుకాణదారులు అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఐరోపాకు చెందిన ఆట బొమ్మల తయారీ కంపెనీ లోగో. ఈ కంపెనీ ఆట వస్తువులు విక్రయించే దుకాణాలలో పిల్లలను ఆకర్షించేందుకు రాజులు, ఇతర జానపద గాధలకు సంబంధించిన బొమ్మలు, చిత్రాలతో కథలను ప్రత్యక్షంగా చూసేలా చేస్తున్నారు.

జపాన్‌లో ప్రతి వినియోగదారుడు తనకు అవసరమైన వస్తువులను దాదాపు ఇప్పటికే సమకూర్చుకున్నాడు. అందువల్ల వినియోగ వస్తువుల ఉత్పత్తిదారులు అనేక కొత్త కొత్త మోడల్స్ ద్వారాను, ఇతర పద్ధతుల ద్వారాను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. తోషిబా లాంటి పేరున్న కంపెనీలు సైతం తమ ఉత్పత్తులను వీధుల్లో పెట్టి ప్రదర్శిస్తున్నాయి. జపాన్ కంపెనీలు ఇదే రకమైన రిటైల్ పద్ధతులను తాము ఇతర దేశాలలో నిర్వహించే దుకాణాలలో కూడా అనుసరిస్తున్నాయి. అయితే ఈ కంపెనీలు కేవలం మోడల్స్ మార్చడం, ఇతరత్రా ఆకర్షించడం లాంటి వాటిపైనే కాకుండా అధునాతన శాస్త్ర పరిశోధనల ఫలితాలను అమలుపరచడంపై కూడా శ్రద్ధవహిస్తున్నాయి.



WITH BEST COMPLIMENTS FROM

Estd : 1974 Office : 25209 NLR Ex.
Telex No. 484-210 : 471 Kovur Ex.
Grams : "PINAKINI" : 229 "
Resi. : 351 "

THE KOVUR CO.OP. SUGAR FACTORY LIMITED
NELLORE (A.P.)

Manufacturers of:

BEST QUALITY WHITE CRYSTAL SUGAR

S. SUBBA REDDY
CHAIRMAN/PERSON.

K.SURYANARAYANA RAO B.E., (Mech.)
MANAGING DIRECTOR.

విస్తరిస్తున్న స్పోర్ట్స్ స్పాన్సర్‌షిప్

ఏ వస్తువునయినా, ఎంత పెద్ద కంపెనీ ఉత్పత్తుల కయినా ప్రచారం అనేది నేడు ఒక తప్పనిసరి అంశంగా తయారైంది. ఒక్క వస్తువులకేకాదు, వివిధ రకాల దుకాణాలు, హొటల్స్, కాఫీ క్లబ్బులు మొదలుకొని చివరకు విమాన సంస్థలు వంటివి సైతం ప్రచారంలేనిదే రాణించని పరిస్థితి ఈనాడుంది. 'ఎయిర్ ఇండియా' వారు మహరాజా బొమ్మతో చేసే ప్రచారం ప్రతి ఒక్కరి దృష్టికీ వచ్చే వుంటుంది. 'మంచి వస్తువుకు ప్రచారం అక్కర్లేదు' అనే అర్థం వచ్చే ఇంగ్లీషు సామెత ఒకటి వున్నప్పటికీ ఈనాటి పరిస్థితులకు అది సరిపడదు. అందుకే చిన్న, పెద్ద కంపెనీలు, సంస్థలు తరతమ స్థాయిల్లో ప్రచార రంగంలోకి అడుగుపెట్టి వినూత్న పోకడలకు దారి చూపాయి.

ఒకనాడు ఇంటింటికీ కనిపించే గొల్లభామ పాల డబ్బాలు, వుడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్, రీటా తలనూనె సన్ లైట్ సబ్బు వంటి ఉత్పత్తులకు ఈనాడు ఆదరణ లోపించడానికి కారణం తగు ప్రచారంలేపోవడమే. అలాగే ఒకప్పుడు కేవలం పత్రికా ప్రకటనలు, సినిమా స్లైడ్స్, హోర్డింగ్‌లకు మాత్రమే పరిమితమైన ప్రచారం ఈనాడు యాడ్‌ఫిల్మ్స్ వంటి నూతన పుంతలు తొక్కుతోంది. 'లిరిల్', 'నిర్మా' వంటి కొన్ని యాడ్ ఫిల్మ్ ఆ వస్తువులకు అత్యంత ఆదరణ లభించడానికి దోహదపడ్డాయి.

అలాగే ఈనాడు వివిధ క్రీడలకు స్పాన్సర్‌షిప్ చేయడం ద్వారా కొన్ని సంస్థలు అత్యంత ప్రచారాన్ని పొందుతున్నాయి. ఇటీవల భారత్-పాకిస్తాన్‌లు సంయుక్తంగా నిర్వహించిన వరల్డ్‌కప్ క్రికెట్ సందర్భంగా స్పాన్సర్ అయిన 'రిలయెన్స్' పేరుమారు మ్రోగిపోయింది. తద్వారా 'రిలయెన్స్' వస్త్రాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడిందని, అమ్మకాలు గణనీయంగా పెరిగాయని ఆ సంస్థ అధినేత ధీరూబాయ్ అంబాని స్వయంగా ప్రకటించారు కూడా. అదేబాటలో వి.ఎస్.టి., ఎం.ఆర్.ఎఫ్. వంటి సంస్థలు స్పాన్సర్స్ రంగంలోని దూకాయి. నేడు దేశవాళీ క్రికెట్ పోటీలన్నింటినీ వి.ఎస్.టి. స్పాన్సర్ చేసే విధంగా భారత క్రికెట్ బోర్డుతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. 'చార్మినార్ ఛాలెంజ్' పేరుతో రంజీ పోటీలను అది స్పాన్సర్ చేస్తోంది. ఈ పోటీల సందర్భంగా క్రీడాకారులు 'చార్మినార్ ఛాలెంజ్' లోగోలు ధరించడం, గ్రౌండ్‌లో ఆ కంపెనీ హోర్డింగ్‌లు పెట్టడం దూరదర్శన్‌లో అనుకూలంగా కనిపించడం ద్వారా ఈ సంస్థకు విశేష ప్రచారం లభించింది.

పెప్సీకప్ విజేతలు

ఐ.టి.సి. సంస్థ పర్మిట్‌మిట్, క్లాసిక్ ట్రోఫీ టోర్నమెంట్, పోలో వంటి క్రీడలకు, పర్బ్మీట్‌ను యునైటెడ్ బ్రేవరీస్ సంస్థ, సూపర్‌సాకర్ మ్యాచ్‌లను టాటా, ఫిలిప్స్ సంస్థలు, ఫోర్‌స్క్వేర్ సాటిలైట్ టెన్నిస్ పోటీలను గాడ్‌ఫ్రే ఫిలిప్స్ సంస్థ, ప్యూమా కలోనా స్క్వాష్ ఛాంపియన్ షిప్స్‌ను, ప్రొఫెషనల్ బిలియర్డ్స్ టోర్నమెంటును ఎస్కార్ట్స్ సంస్థ, లెహర్‌పెప్సీ డబుల్ వికెట్ క్రికెట్ టోర్నమెంటును పెప్సీఫుడ్స్, హిమాలయన్ ర్యాలీని జె.కె.టైర్స్ ఇలా పలు సంస్థలు స్పాన్సర్స్ రంగంలో పోటీ పడుతున్నాయి.

బొంబాయిలో జరిగిన డబుల్ వికెట్ టోర్నమెంటులో పెప్సీఫుడ్స్ సంస్థ అంతర్జాతీయంగా ప్రముఖ క్రికెట్ ఆటగాళ్ళను ఆహ్వానించి 12 వేల పౌండ్లు బహుమతిగా అందించింది. డిస్మండ్‌హేన్స్, ఇమ్రాన్‌ఖాన్, మాల్కం మార్షల్, రిచర్డ్ హాడ్లీల వంటి వారితో పాటు

కపిల్‌దేవ్, టెండూల్కర్‌లు పాల్గొనడం జరిగింది. ఆ టోర్నమెంటులో కపిల్, టెండూల్కర్‌ల జంట విజయం సాధించి 12 వేల పౌండ్లను గెలుచుకొంది. ఇక వి.ఎస్.టి. (వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ, హైదరాబాద్) సంస్థ విషయానికొస్తే అది క్రీడల స్పాన్సర్ షిప్ కోసం ఒక విభాగాన్ని ఏర్పరచింది. అది క్రికెట్, గోల్ఫ్, ఈక్విస్ట్రియన్

ఎం.ఆర్.ఎఫ్.స్పాన్సర్‌చేసిన హిమాలయన్ కార్ ర్యాలీ

వంటి క్రీడలపై ఏటా కోటి రూపాయలు ఖర్చు పెడుతోంది. ఆ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ ఫిరోజ్ షా దీనిపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, క్రీడల స్పాన్సర్ షిప్ ద్వారా తమ సంస్థ పట్ల ప్రజల్లో సానుకూల భావం పెరుగుతోందని, దానికి తగిన ఫలితాన్ని తాము పొందుతున్నామని ఆయన అన్నారు. 1989లో నెహ్రూ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఐ.టి.సి. సంస్థ ఢిల్లీలో పర్మిట్ మీట్‌ను స్పాన్సర్ చేసింది. కార్ల్ లూయిస్ వంటి ప్రముఖ అథ్లెట్లు పాల్గొన్న ఆ టోర్నమెంటును చూడడానికి క్రీడాభిమానులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఐ.టి.సి. లోగోలు, హర్డింగ్‌ల ద్వారా ఐ.టి.సి. సంస్థ పెద్ద ప్రచారం పొందింది. ఇందు కోసం ఎంత ఖర్చయినా భరించడానికి ఆ సంస్థ వెనుదీయలేదు. అలాగే ఎం.ఆర్.ఎఫ్. సంస్థ బాక్సింగ్ టోర్నమెంటులో 60 లక్షల రూపాయలు స్పాన్సర్ షిప్ క్రింద ఖర్చు పెట్టింది. తద్వారా ఆ సంస్థ తన టైర్ల అమ్మకాలను గణనీయంగా పెంచుకోగలిగింది. మరో టైర్ల కంపెనీ అయిన జె.కె.టైర్స్ హిమాలయన్ కార్ ర్యాలీకి ప్రధాన స్పాన్సర్‌గా వుంటూ, ఏటా రు. 35 లక్షల ఖర్చు పెడుతోంది. ఆ సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ వి.సి.విశ్వనాథన్ దానిపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, మా సంస్థ యొక్క టైర్ల నాణ్యతను గురించి ప్రచారం చేసుకోవడానికి ఇదొక మంచి మార్గం. దాని ద్వారా కార్ల యజమానులను ఆకర్షించగలిగాం. మా అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి అని పేర్కొన్నారు. అలాగే మరో ప్రధాన టోర్నమెంటు అయిన వరల్డ్ క్రికెట్ కప్ టోర్నమెంటుకు రిలయెన్స్ సంస్థ 10 లక్షల డాలర్లు ఖర్చు పెట్టి వుంటుందని భావిస్తున్నారు. తద్వారా వచ్చిన ప్రచారంతో మఫత్‌లాల్ వంటి సంస్థలను అధిగమించి రిలయెన్స్ తన అమ్మకాలను గణనీయంగా పెంచుకోగలిగింది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరగబోయే బిలియర్డ్స్ టోర్నమెంటుకు లక్ష పౌండ్లు ఖర్చు పెట్టేందుకు 'రేడియంట్ స్పోర్ట్ మేనేజిమెంట్' సంస్థ సిద్ధంగా వుంది. చివరికి చిన్న పట్టణాలలో సైతం తక్కువ ఖర్చుతో క్రీడలను స్పాన్సర్ చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. పంజాబ్‌లోని రోహతక్‌లో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌కు వి.సి.టి. సంస్థ స్పాన్సర్ చేసింది. స్థానిక ప్రజలపై తమ సంస్థ బాగా ప్రభావం చూపించగలిగిందని, ఇది వాణిజ్యపరంగా తమకు ఎంతో ప్రయోజనకరమని ఆ సంస్థ అధికారి శ్రీ షా తెలిపారు. ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌కు చెందిన శ్రీ సుమిరేష్ షా మాట్లాడుతూ స్పాన్సర్‌షిప్ విషయంలో స్పాన్సరర్ కొంచెం తెలివిగా వ్యవహరిస్తే మంచి ప్రయోజనం పొందగలుగుతాడని పేర్కొన్నారు. గోవా సమీపంలోని చిన్న గ్రామాలలో కేవలం రు. 5 వేల ఖర్చుతో అక్కడి ప్రజలు ఆదరణ చూపే ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను స్పాన్సర్ చేయడం ద్వారా గోవాకు చెందిన ఒక పరిశ్రమాధిపతి మంచి ఫలితాన్ని పొందారు. ప్రజలలో అంతులేని ఆదరణ చూరగొన్నారు. అతను చేసిన ఈ చిన్న ఖర్చు భవిష్యత్తులో మంచి పెట్టుబడిగా మారడానికి అవకాశం కలిగింది. పెప్సి ఫుడ్స్ జనరల్ మేనేజర్ శ్రీ సంజీవ్ ఛద్దా మాట్లాడుతూ నేడు టెలివిజన్, తదితర ప్రసార సాధనాల ద్వారా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ఎంతో ప్రాముఖ్యత గల అంశమని, అయితే డిమాండ్‌కు అనుగుణంగా వస్తువులను మార్కెటింగ్ చేయగలుగుతున్నామా అనే దాని మీద విజయం ఆధారపడి వుంటుందని ఈ రెంటినీ సమన్వయపర్చగలిగితే అంతా సక్సెసేనని వ్యాఖ్యానించారు.

ఈ విధంగా క్రీడలకు స్పాన్సర్ చేయడం అనేది నేడు ప్రపంచవ్యాప్తంగానే ఒక పెద్ద పరిశ్రమగా తయారయింది. అంతేకాదు ప్రభుత్వరంగ సంస్థలైన బ్యాంకులు వంటివి కూడా తమ ప్రతిష్టను పెంచుకునేందుకు వివిధ క్రీడాంశాలకు చెందిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఆ సంస్థల తరఫున ఆ క్రీడాకారులు విజయాలు సాధిస్తే తమ ప్రతిష్ట పెరిగి వ్యాపారం వృద్ధి చెందుతుందనే ఆశతోనే అవి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నవి. ఒకరకంగా ఇది కూడా ఒక వ్యాపార ఎత్తుగడేనని చెప్పుకోవచ్చు. ముమ్ముందురాబోయే కాలంలో ఈ వాణిజ్య ప్రకటనలు, ప్రచారం మరిన్ని కొత్త పుంతలు తొక్కే అవకాశాలు లేకపోలేదు.

–ఎన్. హరికిషన్


నూతన సంవత్సర
శుభాకాంక్షలు!
SRTA
శివరామ
టైర్ రిట్రేడింగ్ కంపెనీ
వైరా రోడ్
ఖమ్మం
టైర్ వల్కనైజింగ్ &
పాచ్ వర్క్
మా ప్రత్యేకత.....!
మా వద్ద
స్కూటర్లు,
ఆటో, కార్లు,
వ్యాన్లు, జీపులు
ట్రాక్టర్లు, ట్రక్కుల టైర్లు
గ్యారంటీగా రీబటన్
చేయబడును
S.S.UDAY

ఖమ్మం చిట్‌ఫండ్ (ప్రై) లిమిటెడ్

8-2-163/3, వైరా రోడ్, ఖమ్మం - 507 001 (ఏ.పి.) ఫోన్ : 3427





మా సంస్థ పొదుపు విధానాలు మీ బంగారు భవిష్యత్తుకు చక్కని సోపానాలు!

మా **"ఖమ్మం చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్"**ను ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు మాతో సహకరించిన ఖమ్మం జిల్లా ప్రజలకు **"నూతన సంవత్సర శుభాకాంక్షలు"** తెలుపుతూ ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేవిధంగా వివిధ గ్రూపులను మా సంస్థ ప్రారంభించిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.

సభ్యులు&నెలలు	చిట్ విలువ	నెలవారీ చందా
50	1,00,000	2,000
50	2,00,000	4,000
50	50,000	1,000
50	25,000	500
25	1,00,000	4,000
25	50,000	2,000
25	25,000	1,000

చెరుకూరి కృష్ణమూర్తి,

మేనేజింగ్ డైరెక్టర్.

భారత్‌లో స్థిరపడ్డ విదేశీయులు

ఫలానా ఆయన అమెరికాలో డాక్టరుగా పనిచేస్తున్నాడని, ఫలానా ఆయన ఇంగ్లాండ్‌లో ఇంజనీరుగా పనిచేస్తున్నాడని చెప్పుకుంటూ ఉంటాము. భారతదేశం నుండి వెళ్ళి విదేశాలలో స్థిరపడ్డ వాళ్ళంటే ఎంతో గొప్పగా భావిస్తాము. కాని అమెరికా, ఇంగ్లాండు లాంటి సంపన్న దేశాల నుండి సైతం భారతదేశానికి ఉద్యోగాల కోసం, వ్యాపారాల కోసం వచ్చి స్థిరపడ్డవారున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. అలా వచ్చినవారు సంఖ్యరీత్యా తక్కువే అయినప్పటికీ అది ఎంతో ఆసక్తి రేకెత్తించేది వాస్తవం.

మీర్జాపూర్‌కు, ఇంగ్లాండ్‌కు దూరం ఎంతో మనకు తెలియందికాదు. ఎకౌంటెంట్‌గా వృత్తిని ప్రారంభించి, కార్పెట్ మ్యాను ఫాక్చరర్‌గానూ, ఎగుమతిదారునిగానూ మారిన ఎడ్వర్డ్‌ఓక్లేకు మీర్జాపూర్ స్వగృహం. ఏటా రు.12.50కోట్ల వ్యాపారం చేసే బబీటో కార్పెట్స్‌కు ఆయన యజమాని, గత ఏడాది ఈ కంపెనీ రు.10కోట్ల విలువైన కార్పెట్లను ఎగుమతి చేసింది. 650 మంది ఉద్యోగులు ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. రాజధాని ఢిల్లీ నగరంలో ఈ కంపెనీకి చెందిన రిటైల్ దుకాణం కూడా ఉంది. 5000మగ్గాలు ఆ కంపెనీ పై ఆధారపడి వున్నాయి. జాన్‌బిస్సెల్ ఢిల్లీ నగరంలో చాలా మందికి పరిచితమయిన వ్యక్తి. ఎత్తుగా వుండే బిస్సెల్ అమెరికా నుండి వచ్చి ఇక్కడ స్థిరపడ్డాడు. మాన్యు ఫాక్చరింగ్

జాన్ కాలింగ్టన్

అండ్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ ఫాబిండియాకు ఆయన యజమాని. 30 సంవత్సరాలకు పైగా ఆయన భారతదేశంలోనే నివసిస్తున్నాడు. ఆయన కంపెనీ గత ఏడాది రు.6కోట్లు ఆర్జించింది. 90మంది ఆయన వద్ద పనిచేస్తున్నారు. 59 సంవత్సరాల బిస్సెల్ తన వ్యాపారం అభివృద్ధికి భారతదేశంలో ఎంతో అవకాశమున్నదని చెబుతున్నారు.

ఓక్లే, బిస్సెల్‌ల మాదిరిగానే జాన్ కాలింగ్టన్ కూడా ఇండియాలో స్థిరపడ్డాడు. ఈయన ఎడ్వర్టైజింగ్, మార్కెటింగ్ కన్సల్టెంట్‌గా గత ఐదేళ్ళుగా భారతదేశంలో ఉంటున్నారు. ఎక్స్‌పోర్టు, రిటైల్ బిజినెస్ చేసే అనోఖి, గార్మెంట్ కంపెనీకి చెందిన ఫయిత్‌సింగ్ కూడా విదేశాల నుండి వచ్చిన వారే. క్రాఫ్ట్ అనే ఇండియన్ ఇంటీరియర్, ఫర్నిచర్ కంపెనీకి చెందిన జానీస్ కూడా విదేశాల నుండే వచ్చారు. కెనడాకు చెందిన ఆండ్రిపోలియాట్ నాయర్ తన భర్తతో కలిసి జైపూర్‌లో ఒక ఎక్స్‌పోర్ట్ కంపెనీని నడుపుతున్నారు. ఆండ్రూ స్టీవెన్స్ అనే అమెరికాకు చెందిన ఫొటో గ్రాఫర్ బొంబాయిలో స్థిరపడ్డాడు. జేమ్స్ పిన్లేండ్ కంపెనీ అనే టీఫర్మ్‌కు గత 15ఏళ్ళుగా పనిచేస్తూ భారతదేశంలోనే స్థిరపడాలని నిర్ణయించుకున్నాడు.

వీరంతా భారతదేశంలో డబ్బు సంపాదించుకొని

తిరిగి తమ దేశంకి వెళ్ళిపోవాలనుకునే వారు కాదు. ఇదే తమ దేశమని భావిస్తున్నవారు. ఉదాహరణకు ఓక్లే కుటుంబం బబీలో కంపెనీని 1920 నుండి నడుపుతున్నారు. ఓక్లే 1966 నుండి భారత దేశంలో నివసిస్తున్నారు. అలాగే బిస్సెల్ ఫోర్డ్‌ఫౌండేషన్‌కు హ్యాండీ క్రాఫ్ట్ సలహాదారుగా 1956లో ఇండియా వచ్చారు. ఇక్కడ వివాహం చేసుకొని స్థిరపడి పోయారు. ఆంద్రీనాయర్ 12 సంవత్సరాల క్రితం నుండి భారతదేశం వస్తూపోతూ ఉన్నారు. భారతీయుని వివాహం చేసుకున్న తర్వాత ఇక్కడ స్థిరపడిపోయారు.

ఎడ్వర్డ్ ఓక్లే

పాశ్చాత్య దేశాలలో పుట్టిపెరిగి, అక్కడి ఆచారాలు, సంప్రదాయాలకు అలవాటుపడిన వీరంతా భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా తయారవడం అంత తేలికైన విషయం కాదు. అయినప్పటికీ వారు ఇక్కడి ప్రజలతో కలిసిపోయి జీవించడం ఎంతోవిశేషం. 1920 నుండి భారత దేశంతో సంబంధాలున్న ఓక్లేలాంటివారికి ఇది అంత కష్టమేమీ కాదు. ఆయన ఇక్కడే జన్మించారు. ఇగ్లాండ్‌లో చార్టెర్డ్ ఎకౌంటెంట్ పరీక్షప్యాసయ్యారు. 1966లో తిరిగి భారతదేశం వచ్చారు. అప్పటికి ఆయనకుటుంబం నడుపుతున్న వ్యాపారం అంత పెద్దదేమీ కాదు. తాను చేపట్టిన తర్వాతనే అది రు.12.5కోట్ల వ్యాపారం చేయగల స్థాయికి ఎదిగింది.

అయితే భారతదేశానికి రాకముందే తమ దేశాల్లో వృత్తిలో, వ్యాపారంలో అనుభవం గడించిన కాలింగ్టన్‌లాంటి వారికి ఇక్కడ స్థిరపడటం అంత తేలికైంది కాదు. 43 సంవత్సరాల కాలింగ్టన్ ఇక్కడికి వచ్చే సమయానికే ఇంగ్లాండులో 55మంది పనిచేసే ఒక డిజైనింగ్ ఏజెన్సీకి అధిపతిగా పనిచేస్తున్నారు. ఒక ఎన్.ఆర్.ఐ.టి.వి. కంపెనీకి సలహాదారుగా ఆయన తొలుత భారతదేశం వచ్చారు. ఇగ్లాండ్‌లో ఉద్యోగాన్ని వదులుకొని ఆయన ఇక్కడ రు.75000లుతో ఒకే కన్సల్టెన్సీ ఫర్మ్‌ను స్థాపించారు. అనేక ప్రముఖ సంస్థలకు ఆయన ఇప్పుడు కన్‌సెల్టెంట్‌గా పనిచేస్తున్నారు. భారతదేశం వచ్చిన మొదట్లో ఆయన తన రాబడిని పౌండ్లలో లెక్కించుకుంటూ ఉండేవారు. కాని భారతదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్న తర్వాత ఇప్పుడు అలా లెక్కించుకోవడాన్ని మానివేశారు.

అమెరికా నుండి వచ్చిన స్టీవెన్స్ కొంత తేలిగ్గానే బొంబాయిలో ఇమడగలిగారు. ఎడ్వర్‌టైజ్‌మెంటు ఫిల్ముల తయారీపై ఆసక్తి ఉన్న ఆయన స్టిల్ ఫొటోగ్రాఫర్‌గా స్థిరపడవలసి వచ్చింది.

భారతీయుని వివాహం చేసుకున్న ఆంద్రీనాయర్ సోనా అనే ఎక్స్‌పోర్ట్ ఫర్మ్‌ను స్థాపించారు. కాని అది అంత లాభసాటిగా లేకపోవడంతో భర్తతో కలిసి కెనడా వెళ్ళిపోయారు. అయితే మరో రెండేళ్ళ తర్వాత భారతదేశం తిరిగి వచ్చారు. రెండవసారి ప్రయత్నించి బిజినెస్‌లో విజయం సాధించకలిగారు.

ఈ విధంగా భారతదేశంలో స్థిరపడ్డ విదేశీయులు తమ భార్యల నుండి, కుటుంబాల నుండి వచ్చిన వత్తిళ్ళు, లేదా ప్రోత్సాహాల వల్ల కూడా ఎంతో ప్రభావితులయ్యారు. బిస్సెల్ బిమ్ అనే భారతీయ యువతిని వివాహం చేసుకున్నాడు. అందువల్ల భారతదేశంలో స్థిరపడటం ఆయనకు తేలికయింది. అయితే కేవలం తన భార్య భారతదేశానికి చెందినదవటం వల్లనే తానిక్కడ స్థిరపడాలని నిర్ణయం గైకొనలేదని ఆయన చెబుతున్నారు. ఓక్లేకు భారతదేశం రావడానికి ఇటువంటి అనుకూల పరిస్థితి లేదు. ఇగ్లాండులో ఆయన తన ప్రేయసిని విడిచిపెట్టి రావలసి వచ్చింది. భారతదేశం వచ్చి ఉండటానికి ఆమె ససేమిరా ఇష్టపడలేదు. వ్యాపారమే ముఖ్యమని భావించిన ఓక్లే భారతదేశానికి ఒంటరిగానే వచ్చేశారు.

సంస్కృతి పరంగా, పద్ధతులపరంగా భారతదేశంలో వీరిలో కొందరు తేలికగా సర్దుకుపోగలిగారు. మరికొందరు కొన్ని ఇబ్బందులను కూడా ఎదుర్కొన్నారు. భారతదేశంలో తనకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వ లేదని బిస్సెల్ చెబుతున్నారు. వ్యాపారంలో విశ్వాసం ప్రధాన మైందని, భారతీయులు తోటిదేశస్థుల కన్నా విదేశస్థులనే ఎక్కువగా విశ్వసిస్తారని, అందువల్ల తనకు అదనపు ప్రోత్సాహమే లభించిందని భావిస్తున్నానని ఆయన చెప్పారు. వీరిలో ఓక్లే లాంటి వారు తాము భారతదేశంలో భాగమేనని పూర్తిగా భావిస్తూ మాతృదేశంలోని వారితో సంబంధాలు అంతగా కొనసాగించడం లేదు. మరికొందరు తమ పిల్లలను చదువులకోసం స్వదేశాలకే పంపుతున్నారు. ప్రతి సంవత్సరం తమ దేశాలకు వెళ్ళి బంధువులతోనూ, మిత్రులతోనూ గడిపి వస్తుంటారు.


జాన్ బిస్సెల్

ఏదేమైనప్పటికీ విదేశాలపై వ్యామోహంతో ఇతర దేశాలకు ఎగబడిపోయే భారతీయుల గురించే కాకుండా, విదేశాల నుండి భారతదేశానికి వచ్చి స్థిరపడిపోయిన ఇటువంటి వారి గురించి తెలుసుకుంటే మంచిది.

***

ప్లాస్టిక్ మనీ!



ఇప్పటివరకూ చరిత్రలో మనం అనేక రకాలయిన డబ్బును చూశాం. నాణేలగురించి తెలుసు, పేపర్ మనీ అంటే నోట్ల గురించి తెలుసు. కాని ఈ ప్లాస్టిక్ మనీ ఏమిటి? ప్లాస్టిక్ మనీ అంటే క్రెడిట్ కార్డ్స్. వీటిని ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు కాబట్టి అలా కూడా పిలుస్తుంటారు.

జేబులో పైసాలేకుండానే నీవు ఏ ఖర్చైనా పెట్టవచ్చు. హోటల్‌కెళ్ళవచ్చు, షాపింగ్ చేయవచ్చు, టి.వి., ఫ్రిజ్. వి.సి.ఆర్.లాంటి ఖరీదైన వస్తువులను సైతం కొనుగోలు చేయవచ్చు. నీవద్ద ఒక క్రెడిట్ కార్డు ఉంటే సరిపోతుంది. ఈ క్రెడిట్ కార్డును ఎవరిస్తారు? ఆయా బ్యాంకులు వ్యక్తులకు వారి ఆదాయవనరులను దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట కాలపరిమితితో, కొంత గరిష్ట పరిమితికి లోబడి ఈ కార్డులను జారీ చేస్తాయి. ఆమేరకు క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు. అమెరికా, ఇంగ్లండు, జర్మనీ. జపాన్‌లాంటి దేశాలలో అధికప్రాచుర్యంలో ఉన్న ఈ క్రెడిట్ కార్డుల పద్ధతి భారతదేశంలో ఇప్పుడిప్పుడే వ్యాపిస్తున్నది.

ఏ దుకాణాదారుడైనా తన సరుకులకు నగదు చెల్లించి తీసుకుపోతేనే బాగుంటుందని కోరుకుంటాడు. కొనుగోలుదారునిపై విశ్వాసం ఉంటే చెక్కులను కూడా అంగీకరిస్తాడు. ఈ క్రెడిట్ కార్డు హోల్డరు దుకాణాదారునికి నేరుగా తెలియనవసరం లేదు. ఆ దుకాణాదారుడి విశ్వాసమంతా ఆ కార్డును జారీ చేసిన బ్యాంకుపైనే. కార్డు హోల్డరు వద్ద నుండి వోచరు తీసుకొని, దానిని బ్యాంకుకు తీసుకువెళ్ళి నగదు చేసుకోవలసి ఉంటుంది.

మధ్యతరగతి వర్గాలు ముఖ్యంగా జీతాల పై ఆధారపడే వారు, ఏదైనా ఖరీదైన వస్తువును లేదా ఇంటినైనా కొనుక్కోవాలంటే ముందు పొదుపు చేయడం ఆరంభిస్తారు. సంవత్సరాల తరబడి పొదుపు చేసి ఆ తర్వాత మాత్రమే తాము ఆశపడ్డదానిని స్వంతం చేసుకోగలుగుతారు. అలా కాకుండా బ్యాంకుల వద్దకు వెళ్ళి పెద్ద మొత్తంలో ఋణాన్ని తీసుకొని, ఆ వస్తువులను కొనుగోలు చేసి ఆ తర్వాత తాము చేసే పొదుపుతో అంచెలంచెలుగా ఋణాన్ని తీరుస్తూ ఉంటారు. ఈ పద్ధతి ఇటు కొనుగోలుదారునికి, వస్తువు త్వరగా అందటంతో పాటు, ఉత్పత్తి పెరుగుదల వేగం పుంజుకొని ఉత్పత్తిదారునికి కూడా లాభదాయకంగా ఉంటుంది. ఈ విధమైన ఋణ సదుపాయంకన్నా సులువైనది ఈ క్రెడిట్ కార్డుల పద్ధతి. ప్రతిసారీ తాను కొనుగోలు చేస్తున్న వస్తువుల గురించి బ్యాంకుకు తెలియచేసి, ఋణాన్ని మంజూరు చేయించుకొని ఆ తర్వాత మాత్రమే కొనుగోలు చేయవలసిన అవసరం లేదు. ఏ వస్తువును కొనవలసిందీ నిర్ణయించుకోకముందే బ్యాంకు ఋణాన్ని మంజూరు చేస్తుందన్నమాట. అంతే కాకుండా రెస్టారెంట్లు, ట్రావెల్ ఏజంట్లు, రోజువారీ షాపింగ్ చేసే దుకాణాలు కూడా క్రెడిట్ కార్డులను అంగీకరించడంతో జేబులో నగదు వేసుకునే అవసరం లేకుండా పోతుంది. దీనివల్ల బ్యాంకులు తమ డిపాజిటర్లకు నగదును అందించడం, దానిని ఖర్చు చేసినతర్వాత దుకాణాదారులు ఆ మొత్తాన్ని మళ్ళీ బ్యాంకుల వద్దకే తీసుకువచ్చి డిపాజిట్ చేయడం ఉండదు. కేవలం

ఎకౌంట్స్‌ను బ్యాలన్స్ చేసుకోవడం ద్వారానే లావాదేవీలు నిర్వహించబడతాయి. చెలామణీలో ఉండే నగదు కూడా తగ్గిపోతుంది. క్రెడిట్ కార్డుల వల్ల ఇంత సౌలభ్యం ఉన్నప్పటికీ, వీటిపట్ల విశ్వాసం నెలకొనడం ద్వారానే అధికప్రాచుర్యం పొందగలుగుతాయి.

అసలీ క్రెడిట్ కార్డు పద్ధతి ఎక్కడ ఆవిర్భవించింది? 1950వ దశకంలో అమెరికాలో ఈ క్రెడిట్ కార్డులు మొదలయ్యాయి. వీటి ఆవిర్భావం వెనుక ఒక ఆసక్తికరమైన కథ కూడా ఒకటి వుంది. అమెరికాలో ఫ్రాంక్‌మెక్‌నమారా అనే ప్రముఖ వాణిజ్యవేత్త ఉన్నాడు. ఆయన ఒకసారి న్యూయార్క్ నగరంలోని ఒక రెస్టారెంటులో భోజనం చేశాడు. కాని ఆయన జేబులో డబ్బు లేదు. కోట్లకు అధిపతి అయినప్పటికీ హోటల్ బిల్లు చెల్లించడానికి డబ్బులేదు. న్యూయార్క్ నగర శివార్లలో ఉన్న తన ఇంటికి ఫోన్ చేస్తే భార్య వచ్చి డబ్బు చెల్లించే వరకు ఆయన అక్కడే ఉండి పోవలసి వచ్చింది. దీనితో ఆయన బాగా చికాకుపడిపోయి ఇటువంటి పరిస్థితికి పరిష్కారం ఏమిటా అని ఆలోచించసాగాడు. ఇదే విషయాన్ని తన మిత్రునికి కూడా తెలియచేశారు. ఇద్దరికీ ఒక ఐడియా తట్టింది. వారు డైనర్స్ క్లబ్బును స్థాపించారు. ఆ క్లబ్బులో మెంబరు అయిన ప్రతి ఒక్కరూ న్యూయార్క్ నగరంలోని ఏ హోటల్‌కయినా వెళ్ళవచ్చు. క్లబ్బు ఇచ్చే కార్డు చూపిస్తే సరిపోతుంది. ఆ క్లబ్బు డబ్బును చెల్లించి తర్వాత సభ్యుల వద్ద నుండి వసూలు చేసుకొంటుంది. అలా మొదలయ్యాయి ఈ క్రెడిట్ కార్డులు. ఈ కార్డులను డైనర్స్ క్లబ్ కార్డులు అని పిలిచేవారు. 1952లో ఫ్రాంక్లిన్ నేషనల్ బ్యాంక్ మొట్టమొదటి బ్యాంకు క్రెడిట్ కార్డును జారీ చేసింది. 1960వ దశకం మధ్యకల్లా క్రెడిట్ కార్డుల పద్ధతి పాశ్చాత్యాదేశాల్లో బాగా ప్రచారం పొందింది. అయితే క్రెడిట్ కార్డులు ప్రవేశపెట్టబడి ఇంతకాలమయినప్పటికీ అవి ప్రధానంగా ఉన్నత ఆదాయవర్గాలవారికే పరిమితమవుతున్నాయి. మధ్య తరగతి వారికి కూడా వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

క్రెడిట్ కార్డుల పద్ధతి భారతదేశంలో ఇప్పుడిప్పుడే వ్యాపిస్తున్నది. నేడు మనదేశంలో ఏటా రు.180 కోట్ల విలువైన క్రెడిట్ కార్డులు విడుదల చేయబడుతున్నాయి. సిటీ బ్యాంకు రు.10 కోట్ల విలువైన క్రెడిట్ కార్డుల వ్యాపారం చేస్తున్నది. 50 వేల కార్డులను విడుదల చేస్తున్నది. తాజ్‌గ్రూపు కొద్దికాలం క్రితమే తన రు.15 కోట్ల క్రెడిట్ కార్డుల వ్యాపారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బదిలీ చేసింది. దీనితో బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశంలోనే క్రెడిట్ కార్డుల విడుదలలో ప్రథమ స్థానం సంపాదించుకోగలిగింది. సిటీ బ్యాంకు డైనర్స్ కార్డులను, కెనరా బ్యాంక్ కాన్ కార్డులను, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సెంట్రల్ కార్డులను, ఆంధ్రాబ్యాంకు ఆంధ్రాబ్యాంక్ కార్డులను విడుదల చేస్తున్నాయి. వీటితో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్‌పవరు కూడా కల్గిన 90 వేల క్రెడిట్ కార్డులను విడుదల చేసింది. వీటికి మామూలు క్రెడిట్ కార్డుల కన్నా ఎక్కువ పరపతి ఉంటుంది. కాగా క్రెడిట్ కార్డులు తీసుకున్నవారు అంతా కూడా వీటిని ఉపయోగించడం లేదు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.టి.పన్నీర్‌సెల్వమ్, భారతదేశంలో క్రెడిట్ కార్డుల వ్యాపారం గురించి ఇలా చెప్పారుః **“భారతదేశంలో క్రెడిట్ కార్డుల వ్యాపారం నేడు, అభివృద్ధిచెందే అవకాశాలను దృష్టిలో ఉంచుకున్నప్పుడు అతి తక్కువ స్థాయిలో ఉంది. మధ్య తరగతి ప్రజానీకంలో 15 నుండి 20 కోట్ల వరకు క్రెడిట్ కార్డులను పొందకలిగిన స్థితిలో ఉన్నారు కాని నేడు 1.5 లక్షల కార్డులు మాత్రమే వినియోగించబడుతున్నాయి. అంటే మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు వాస్తవంగా చెలామణి అవుతున్న కార్డులు 1 శాతం మాత్రమే. అవకాశాలన్నింటినీ ఉపయోగించుకుంటే శతాబ్దాంతానికి భారతదేశం ప్రపంచంలోనే అమెరికా తర్వాత రెండవ అతిపెద్ద క్రెడిట్ కార్డుహోల్డర్‌గా మారగలదు”.**

With Best Compliments from

BROADWAY
READY MADE GARMENTS
Station Road, KHAMMAM
Visit Once
All Shirts and Pants Avialable hear

25

With the best compliments from

VIDYASRI NIKETAN RESIDENTIAL COLLEGE

Kamayyathopu, vijayawada-7
Phones : 53179, 52039

BEST COACHING OFFERED FOR :

Inter M.P.C. & Bi.P.C. English & Telugu Media Under the able guidence of Experienced Teaching faculty

MATHEMATICS :

Sri. M.Kasi visweswara Rao M.Sc.,
Former Principal, A.G. & S.G. College Vuyyaru & P.B. Sidhartha College, Vijayawada.
A.P. State Best Teacher Awardee &
Sri S. Haripurushottam, M.Sc.,
Retd. Head of the Dept. Mathematics.
Andhra Loyola College.

PHYSICS :

K. Gangadhara Rao M.Sc.
Retd. Lecturer in Physics
Andhra Loyola College

CHEMISTRY :

D. Krishna Prasad M.Sc.,
Retd. Lecturer in Chemistry
Andhra Loyola College

M. Kasi visweswara Rao,
Principal & Director.

With the Best compliments from

 

CALL AT VISAKHAPATNAM PORT

* For quick turn round of ships
* For better labour productivity
* For cost effective cargo handling
* For fast clearance of cargoes
* For better Industrial Relations
* For exemption of levy on export cargoes, and
* For regular container traffic feeder service.
* The leading Port on the East Coast of India
* Crossed 21 million tonne in total traffic
* Poised to handle 45.6 million tonnes by the turn of the century.

A GROWTH ORIENTED PORT

VISAKHAPATNAM PORT TRUST
VISAKHAPATNAM

ఆ సైకిళ్ళ దూకుడుకు 'బ్రేకే' లేదు

యువతరం అభిరుచులకు తగ్గట్లే నవశకం సైకిళ్ళు శరవేగంతో దూసుకు వస్తున్నాయి. పాత తరం సైకిళ్ళు అధిక బరువు, మందకొడి నడకతో వెనుకబడిపోతుండగా, ఈ క్రొత్త రకం సైకిళ్ళు తక్కువ బరువు, మంచి డిజైన్‌లతో అధునాతనంగా రోడ్లు మీదకు పరుగులెడుతున్నాయి. వేగాన్ని పెంచే గేర్ సిస్టం, క్లచ్, సన్నని రిమ్ములు, వంగిన హాండిల్‌బార్, చూడ ముచ్చటైన డిజైన్‌లతో మ్యాచ్, కాంకర్డ్, హ్యాక్, ఛాలెంజిక్ అనే పేర్లతో భారతీయ రోడ్లను నింపివేయనున్నాయి. మూడేళ్ళ క్రితం మద్రాసుకు చెందిన టి.ఐ. సైకిల్స్ కంపెనీ సైకిల్ రేస్‌లకు ఉపయోగపడే సైకిళ్ళను మ్యాచ్ అనే బ్రాండ్‌తో విడుదల చేయడంతో ఈ నూతన రకం సైకిళ్ళకు శ్రీకారం చుట్టినట్లయింది. అదిమొదలు ఇక వెనుక చూపు లేకుండా సైకిల్ పరిశ్రమ అంతకంతకూ అధునాతన మోడల్స్‌తో సైకిళ్ళ ఉత్పత్తికి నూతన మార్గాలను అన్వేషిస్తూనే వుంది. ముఖ్యంగా టీనేజ్ యువకులను ఇవి విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అత్యంత వేగంగా నడిచే ఈ సైకిళ్ళ పట్ల టీనేజ్ యువతలో ఒక రకమైన క్రేజ్ ప్రారంభమైంది. మ్యాచ్ మోడల్ సృష్టించిన సంచలనం గమనించిన ఇతర ప్రముఖ సైకిల్ కంపెనీలు వివిధ బ్రాండ్‌లతో తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి దించాయి. అట్లాస్‌కంపెనీ కాంకర్డ్ అనే పేరుతో, హీరో హ్వాక్ మోడల్‌ను 1988లో మార్కెట్లోకి దించగా, ఎవాన్ కంపెనీ గత ఏడాది ఛాలెంజర్ పేరుతో మరో ఆధునిక మోడల్ సైకిల్‌ను రంగంలోకి దించింది.



వివిధ మోడల్స్ రంగంలోకి రావడంతో మార్కెట్‌లో పోటీ పెరిగిపోయింది. దీనిని తట్టుకొనేందుకు ఆయా కంపెనీలు తమ సైకిళ్ళ మోడల్స్‌ను పలుసార్లు ఆధునీకరిస్తున్నాయి. ఉదాహరణకు 1988లో రంగంలోకి వచ్చిన హీరో కంపెనీ వారి హ్వాక్ మోడల్‌లో 17 సార్లు మార్పులు చేయడం జరిగింది. ఎయిర్ పంప్, స్పీడో మీటర్, రిఫ్లెక్టర్స్ తదితర నూతన హంగులతో ముస్తాబుచేస్తూ వస్తోంది. మరికొన్ని కంపెనీలు సైకిళ్ళతో పాటుగా ఉచితంగా మంచినీటి సీసాలు, చిన్న బ్యాగ్‌లు వంటివి బోనస్‌గా అందిస్తున్నాయి. మార్కెట్ ఈ నూతన రకం సైకిళ్ళ ధర రు. 1000 నుండి 1700 వరకు వుంది. అయితే ఇవి అవసరమైన వస్తువులుగా గాక ఫ్యాన్సీ వస్తువుల క్రిందనే పరిగణించబడుతున్నాయి. ప్రత్యేకించి టీనేజ్ యువకులు ఈ సైకిళ్ళపై కూర్చొని "హీరో"ల్లా ఫోజు పెడుతుంటారు. బొంబాయికి చెందిన 18 సంవత్సరాల రోమిత జైన్ దర్జాగా మ్యాచ్ మోడల్ సైకిల్‌పై కూర్చొని నా "మ్యాచ్"పై కూర్చొంటే ప్రపంచంలో నేనే నెంబర్ వన్ అన్న ఫీలింగ్ కలుగుతోందని అంటున్నాడు. అలాగే పలువురు యువకులు

వీటిపై కూర్చొని 'మహారాజుల్లా' ఫీలయిపో[illegible]రు. మార్కెట్‌లో వీటి ధర ఎంత వున్నా తల్లితండ్రుల్ని పీడించి అయినా సరే కొనేదాకా నిద్రపోవడంలేదు. ఆ సైకిళ్ళ పట్ల వీరు పెంచుకొన్న వ్యామోహమే ఈ కంపెనీల పాలిట వరప్రసాదంలా మారింది. అట్లాస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ అరుణ్ కపూర్ మార్కెట్‌పై తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, ఈ నూతన రకం సైకిళ్ళకు 15 నుండి 18 సంవత్సరాల యువకుల నుండే డిమాండ్ వుందని, పెద్దవారిలో వీటి పట్ల ఇంకా మక్కువ ఏర్పడలేదని" అంటూ, అయితే త్వరలోనే పెద్ద వారి మనస్సులో కూడా ఈ నూతన రకాలు స్థానం సంపాదించుకొంటాయని, దీనితోపాటుగా మంచి ఎగుమతి అవకాశాలు లభిస్తాయన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఇదిలా ఉండగా, హీరో కంపెనీ గుజరాత్ ప్రభుత్వంతో కలిసి సంయుక్త రంగంలో ఈ న్యూ మోడల్ సైకిళ్ళ ఉత్పత్తి ప్రారంభించింది. త్వరలోనే తమ ఉత్పత్తులు అగ్రశ్రేణి ఎగుమతులస్థాయి పొందితే తాను ఎంత మాత్రం ఆశ్చర్యపడనని హీరో కంపెనీ షహీరాబాద్ యూనిట్ జనరల్ మేనేజర్ శ్రీ హెచ్.ఎస్. చంద్రశేఖర్ అంటున్నారు. ఢిల్లీ సైకిల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సి.ఎల్.జెనా మాట్లాడుతూ, 'సాంప్రదాయంగా వున్న సైకిళ్ళ ప్రధాన లక్ష్యం కేవలం రవాణా మాత్రమేనని, అయితే ఈ కొత్త రకం సైకిళ్ళ లక్ష్యం మాత్రం రవాణాకే పరిమితం కాక, యువతలో ఒక విధమైన ఉల్లాసాన్నీ, ఆనందాన్ని కలుగజేయడం కూడానని అన్నారు. పై పెచ్చు సైకిల్ రేసులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, ఎంతో వేగంగావెళ్తున్న సమయంలో సైతం గేర్లు మార్చుకొనడానికి వీలవుతుందని అన్నారు.

అయితే స్వదేశీ సైకిళ్ళ పరిశ్రమ ఆశిస్తున్నట్లుగా ప్రపంచ ఎగుమతి మార్కెట్‌లో స్థానం సంపాదించాలంటే అంత తేలికైన విషయమేమీ కాదు. ప్రపంచ మార్కెట్‌కు ప్రధానంగా సైకిళ్ళను అందించే జపాన్, తైవాన్‌లతో పోల్చుకొంటే భారత సైకిళ్ళ మోడల్స్, స్టాండర్డ్స్ చాలా వెనుకబడే వున్నాయని చెప్పాల్సి వుంటుంది. చైనా, సోవియట్ యూనియన్, జపాన్, అమెరికా, తైవానేల తర్వాత భారత్ సైకిళ్ళ ఉత్పత్తిలో ప్రపంచంలో ఆరవ స్థానం ఆక్రమించినప్పటికీ, ప్రపంచ దిగుమతులలో మాత్రం ఒక్కశాతం స్థానాన్నే సంపాదించింది. అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు కోరుకునే ఆధునిక మోడల్స్‌ను తయారు చేయడానికి భారతీయ పరిశ్రమలకు సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన ఆటంకంగా ఉంది. టి.ఐ. సైకిల్స్ సేల్స్ మేనేజర్ శ్రీ ఉదయ్ మాధుర్ ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, 'జపాన్, అమెరికా సైకిళ్ళ మోడల్స్, స్టాండర్డ్స్‌కన్నా మన సైకిళ్ళ పరిశ్రమ 15 సంవత్సరాలు వెనుకబడి వుంది' అని పేర్కొన్నారు. ఇటీవల భారతీయ సైకిల్ పరిశ్రమ ప్రతినిధి బృందమొకటి అత్యధికంగా సైకిళ్ళనుత్పత్తి చేసే దేశాలను సందర్శించి, వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించడం జరిగింది. భారతీయ సైకిళ్ళు ఇప్పటికీ 'స్టీల్ ఫ్రేమ్'తో తయారవుతుండగా, జపాన్‌లో ఎప్పటి నుండో అల్యూమినియం ఫ్రేమ్‌లను వాడుతున్నారు. ఇటీవలి కాలంలో మరింత గట్టిగా, తేలికగా వుండేందుకుగాను కార్బన్-ఫైబర్ ఫ్రేమ్‌లను వినియోగించడం ప్రారంభించారు. దీన్ని పరిశీలించిన అనంతరం భారతీయ ఉత్పత్తిదార్లు తేలికైన విడిభాగాలను తయారు చేయడంపై కృషిని కేంద్రీకరించారు. "హీరో" కంపెనీ క్రొత్తగా కంప్యూటర్ డిజైన్ విధానాన్ని అభివృద్ధి చేసింది. జపాన్‌కన్నా ఆర్థిక పటిష్టత, తైవాన్‌లో వలె చౌకగా కార్మికశక్తి లభిస్తే ఇంతకన్నా మెరుగైన సైకిళ్ళను ఉత్పత్తి చేయగలమని, ప్రపంచ మార్కెట్‌లో సముచితమైన స్థానాన్ని పొందగలమని భారతీయ పరిశ్రమల వర్గాలు పేర్కొంటున్నాయి. ఏమైనా వున్న పరిమితులలోనే భారతీయ సైకిల్ పరిశ్రమ తన నూతన మోడల్స్‌తో దేశవాళీ మార్కెట్‌తోపాటు, ప్రపంచ మార్కెట్‌లో కూడా సముచిత స్థానాన్ని పొందగలదని ఆశించవచ్చు.

—హరి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

డా॥ బుగ్గవీటి భాస్కర్‌రావు

ఎం.బి.బి.ఎస్.



వందన మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్

ప్రొ : వనం కళ్యాణ్

పొట్ల వెంకట రమణ

గ్రామీణ రంగంపై మార్కెట్ యుద్ధం

వినియోగ వస్తువులను తయారు చేస్తున్న ప్రతి కంపెనీ గ్రామీణ ప్రాంతంపై కేంద్రీకరించడం యిటీవలి కాలంలో అధికం అయింది. పట్టణ ప్రాంతాలలో వినియోగ వస్తువుల కొనుగోలు పెరుగుదల కన్నా, గ్రామీణ ప్రాంతంలో వినియోగ వస్తువుల కొనుగోలు పెరుగుదల ఎక్కువగా వుంటున్నది. అందువల్లనే బహుళజాతి కంపెనీల మొదలు, చిన్నతరహా సంస్థల వరకు గ్రామీణ మార్కెట్లపైకి ఎగబడుతున్నాయి. ప్రోక్టర్ అండ్ గాంబుల్ హిందుస్థాన్ లీవర్ గోద్రెజ్, నిర్మా లాంటి కంపెనీ అన్ని గ్రామీణ రంగంలో పోటీ పడుతున్నాయి. మార్కెట్ యుద్ధం గ్రామీణ ప్రాంతాలకు బదిలీ అయిందని ఒక విధంగా చెప్పవచ్చు.

ఆపరేషన్ రీసెర్చి గ్రూప్ (ఓ.ఆర్.జి.) అనే సంస్థ జరిపిన అధ్యయనం, నేడు గ్రామీణ ప్రాంతాల మార్కెట్, పట్టణ ప్రాంత మార్కెట్ సమానంగానే ఉన్నాయని తెలియచేసింది. ప్యాకేజీ కన్స్యూమర్ ఉత్పత్తుల గ్రామీణ మార్కెట్ 1984లో రు.730 కోట్లు ఉండగా, 1989నాటికి రు.2080 కోట్లకు పెరిగింది. అంటే ఈ ఐదేండ్లలో దాదాపు మూడింతలు పెరిగింది. మొత్తం మార్కెట్‌లో గ్రామీణ ప్రాంతం ఏటా ఇదే కాలంలో 26శాతం నుండి 37శాతానికి పెరిగింది.

ఇది స్థూలంగా చూసినప్పుడు మాత్రమే కొన్నింటి విషయంలో గ్రామీణ ప్రాంతంలోనే పట్టణ ప్రాంతంలోకన్నా అధిక కొనుగోలు జరుగుతున్నది. గ్రామీణ ప్రాంత మార్కెట్ వాటా సబ్బులు, బార్‌ల విషయంలో 60.9శాతం, బ్యాటరీల విషయంలో 55.9 శాతం, తక్కువ ఖరీదు టాయిలెట్ సబ్బులలో 53శాతం, అనాల్జిక్ ఉత్పత్తులలో 54.3 శాతం ఉంది.

అంతేకాదు గ్రామీణ మార్కెట్ పెరుగుదల రేటు, పట్టణ ప్రాంతంలో కన్నా ఎక్కువగా ఉంటున్నది. ఉదాహరణకు టాయిలెట్ సబ్బుల కొనుగోలు గత ఐదేళ్ళలో గ్రామీణ ప్రాంతాలలో ఏడాదికి 14.7 శాతం చొప్పున పెరుగుతుండగా, పట్టణ ప్రాంతాలలో పెరగటానికి బదులు -0.6శాతం చొప్పున తగ్గుతూ వచ్చింది. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ వస్తువుల మార్కెట్ పెరుగుదల ఇటీవల కాలం మరింత వేగం పుంజుకొంది.

గ్రామాలలో కాల్గేట్ ఉత్పత్తుల ప్రదర్శన

1987వ సంవత్సరంలో గ్రామీణ మార్కెట్ 17శాతం చొప్పున పెరగగా, 1989లో ఇది 4.1 శాతానికి పెరిగింది.

అందువల్లనే ప్రతి కంపెనీ గ్రామీణ మార్కెట్ కోసం పోటీ పడుతున్నది. ఈ పోరాటం స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. తాము పట్టణ ప్రాంతం వైపుకు మొగ్గను విడనాడి, గ్రామీణ ప్రాంతంపై కేంద్రీకరిస్తున్నామని బహుళజాతి కంపెనీ కాల్గేట్-పామోలివ్ సీనియర్ ప్రోడక్ట్ మేనేజర్ పార్థముఖర్జీ చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో ప్రవేశించడంలో తాము ఇప్పటికే ఆలశ్యం చేశామని, ఇంకా ఆలశ్యం చేస్తే మరింత కష్టమవుతుందని కూడా ఆయన అన్నారు.

కాల్గేట్ ఒక్కటేకాదు, అతిపెద్ద బహుళజాతి కంపెనీ హిందుస్థాన్ లీవర్ కూడ మత్తును వదిలించుకొని గ్రామీణ ప్రాంతంపై దృష్టిని సారించింది. నిర్మాతో పోటీ పడి వీల్ అనే ఉత్పత్తిని విడుదల చేయడం ఈ ప్రయత్నంలో భాగమే. గ్రామీణ మార్కెట్ ప్రాధాన్యతను బహుళజాతి కంపెనీలు



సైతం గుర్తించినప్పటికీ వాటిని హస్తగతం చేసుకోవడంలో డిటర్జెంట్లకు సంబంధించి నిర్మా కంపెనీ అన్నింటికన్నా ముందున్నదని చెప్పుకోవాలి. మొత్తం డిటర్జెంట్ల మార్కెట్ 30000 టన్నులున్న 1970వ దశకం చివరిలో కర్సన్‌భాయ్ పటేల్ 'నిర్మా' ఉత్పత్తులతో మార్కెట్‌లోకి తుఫాన్‌లా చొచ్చుకువచ్చారు. 1989 చివరినాటికల్లా డిటర్జెంట్ల మార్కెట్ 12లక్షల టన్నులకు పెరిగింది. దీనిలో 5లక్షల టన్నులు 'నిర్మా' వాటాయే. నిర్మా విజృంభణ సర్ఫ్, రిన్ తదితర ఉత్పత్తులతో అప్పటివరకు ఈ రంగంలో ప్రధానశక్తిగా ఉన్న హిందూస్థాన్ లీవర్‌లో వణుకు పుట్టించింది. నిర్మాతో పాటు తాను కూడా వీల్ పేరుతో చౌక రకం డిటర్జెంట్‌ను రంగంలోకి తెచ్చింది. ఆ ఉత్పత్తిని ప్యాకింగ్ సైతం నిర్మా మాదిరిగానే చేయవలసి వచ్చింది.

గ్రామీణ ప్రాంత మార్కెటును బహుళజాతి కంపెనీలు సైతం పట్టించుకోకతప్పని పరిస్థితి ఏర్పడిందనడానికి వీల్ ఒక చక్కని ఉదాహరణ. నిర్మాకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత మార్కెట్‌లో తాను చేపట్టిన పథకానికి హిందూస్థాన్ లీవర్ 'ఆపరేషన్ హార్వెస్టు' అని పేరు పెట్టింది. ఆ కంపెనీకి చెందిన వ్యాన్‌లు కేవలం 4మాసాలలోనే 5,500 గ్రామాలలో తిరిగి తమ ఉత్పత్తుల గురించి ప్రదర్శన లిచ్చాయి. తమ ఉత్పత్తులయిన సర్ఫ్, రిన్, వీల్ మాత్రమే బాగా ఉతికేవని ప్రయోగాత్మకంగా గ్రామాలలో చూపించారు. రిటైల్ దుకాణాలలోను, వినియోగదారులకు ఉచితంగా శాంపిల్స్ పంచిపెట్టారు. గ్రామీణ ప్రాంత మార్కెట్‌ను సంపాదించాలంటే చెమటోడ్చాలి అని హిందూస్థాన్ లీవర్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ కె.అనౌజా చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో విస్తరించిన మరొక కంపెనీ ప్రోక్టర్ అండ్ గాంబుల్ ఈ కంపెనీ విక్స్‌ను తయారు చేస్తుంది. తొలుత సేల్స్ రిప్రజెంటేటివ్‌లు, రిటైల్ దుకాణాలు, ఉత్పత్తి విశిష్టత గురించి స్వయంగా ప్రదర్శించడం లాంటి సాధారణ పద్ధతులను అనుసరించింది. కాని 5గ్రాముల డబ్బాను విడుదల చేయడం 'విక్స్' అమ్మకాలను విపరీతంగా పెంచివేసింది. గ్రామీణ ప్రాంతంలో విస్తరించాలంటే చౌకగా లభించే విధంగా యూనిట్లను రూపొందించుకోవడం ఒకప్రధాన మార్గం. ఇదే మార్గాన్ని అనేక కంపెనీలు అనుసరిస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతంలో విడుదల చేసే వస్తువు యూనిట్ ధర ఎక్కువమందికి అందుబాటులో ఉండాలన్న విషయాన్ని నేషనల్‌కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్.సి.ఎ.ఆర్.) పరిశీలన కూడా ధృవపరిచింది. ప్రజా వినియోగవస్తువులలో అత్యధిక భాగాన్ని తక్కువ ఆదాయవర్గాల వారే కొంటున్నారని ఎన్.సి.ఎ.ఆర్. తెలిపింది. 90శాతం ప్రజా వినియోగవస్తువులు ఏడాదికి రు.18000 కన్నా తక్కువ ఆదాయం లభించేవారే కొంటున్నారని ఆ సంస్థ పరిశోధనలో తేలింది.

ఇటువంటి మార్కెట్ విధానాన్ని గోద్రెజ్ కంపెనీ కూడా అమలుపరిచి విజయవంతమయింది. వెల్వెట్ షాంపూను రు.1.25లు చొప్పున సాచె పాకెట్లలో విడుదల చేసింది. ఆతర్వాత ఇటీవలనే 500మి.లీ. ప్యాకెట్లను రంగంలోకి తెచ్చింది. అదేవిధంగా కాల్గేట్ 10గ్రా॥ సాచె పాకెట్లను తెచ్చింది. కొఠారి పాన్‌పరాగ్ సాచెలను విడుదల చేసింది.

ప్రచార పద్ధతుల్లో కూడా ఇటీవల కాలంలో ఎంతో మార్పు వచ్చింది. కాల్గేట్ కంపెనీ ఇంతవరకు పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమయి ఎప్పటి నుండో వస్తున్న 'విశ్వాసం' ఆధారంగానే కొనసాగుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో అది



పనిచేయదు అందువల్ల ప్రత్యేకంగా 27నిముషాల పాటు కొనసాగే సినిమానే ప్రచారం కోసం రూపొందించి గ్రామీణ

(మిగతా 34వ పేజీలో)

నూతన సంవత్సర శుభాకాంక్షలతో!

త్రివేణి ఎడ్యుకేషనల్ అకాడమీవారి

త్రివేణి

రెసిడెన్షియల్ కాలేజి

విశ్వరూపటాకీసు ఎదుట, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా

★ ఇంటర్
M.P. & Bi.P.
(తెలుగు & ఇంగ్లీషు మీడియం)

★ అనుభవం గల అధ్యాపకులచే విద్యాబోధన

★ ప్రారంభము నుండే EAMCET, IIT దృష్టితో శిక్షణ

★ విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ వసతి.

ప్రిన్సిపాల్	కరస్పాండెంట్	డైరక్టర్
వై.వెంకటేశ్వరరావు M.Sc	యం.కోటేశ్వరరావు M.Sc	జి.జగదీశ్ M.A.

బేబీమూన్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

గత 13 సంవత్సరాల నుండి విద్యారంగంలో
మేధావుల, నిష్ణాతుల పర్యవేక్షణలో......
దినదినాభివృద్ధి చెందుతున్న మా విద్యాసంస్థలు!

స్థాపితం: 1979

బేబీమూన్
ఉన్నత పాఠశాల

చర్చిరోడ్, ఖమ్మం (E.M & T.M)

బేబీమూన్
రెసిడెన్షియల్ హైస్కూల్

శాంతి నగర్, ఖమ్మం (E.M & T.M)

బేబీమూన్
జూనియర్ కాలేజి

స్థాపితం: 1989 జూన్

శాంతి నగర్, ఖమ్మం (సహకార)

బేబీమూన్
రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

స్థాపితం: 1990 జూన్

నాగులవంచ రోడ్, ఖమ్మం

ఖమ్మం జిల్లాలో ప్రాథమిక స్థాయి నుండి రెసిడెన్షియల్ కాలేజీ స్థాయి వరకు ఎదిగి అతి పెద్ద సంస్థగా రూపొంది సుమారు (2300) విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

డైరెక్టర్: **కె. వీరన్న**

ఫోన్: 3572

3 ఎకరాల ప్రశాంత ప్రకృతి వాతావరణంలో మా రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి నడుపబడుచున్నది.

మధ్యతరగతి ప్రజలకు దూరంగా

నేడు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు మరింతగా పెరిగిపోతున్నాయి. మధ్య తరగతి ప్రజానీకం తమ ఆదాయాలను రోజువారీ అవసరాలకే అత్యధికంగా వినియోగించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. బ్లాక్ అండ్ వైట్ టి.వి.ని మార్చి కలర్ టి.వి. కొనాలని, కలర్ టి.వి. ఉన్నవాళ్ళు వి.సి.ఆర్. కొనాలని, వాషింగ్ మెషిన్‌లు, ఫ్రిజ్‌లు, మోటార్ సైకిళ్ళ కోసం మధ్యతరగతి ప్రజలు కనేకలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. తమ ఆదాయాలలో అత్య వసర ఖర్చులకు పోగ మిగిలేది చాలా స్వల్పం గా ఉండటమొక్కటే కాకుండా వీటి ధరలు కూడా విపరీతంగా పెరిగిపోవడం కూడా దీనికి ప్రధాన కారణం. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల కారుగా ప్రవేశ పెట్టబడిన మారుతి నేడు మధ్య తరగతి ప్రజలకే కాదు, ఉన్నత వర్గాలలో అత్యధికులకు సైతం అందుబాటులో లేనంత దూరం వెళ్ళిపోయింది.



కొద్ది సంవత్సరాలుగా మారుతీ కార్లకు గిరాకీ విపరీతంగా పెరిగిపోవడం మనకు తెలుసు. కాని ఇటీవలనే ఆ కారు ధరను రు. 14,000 లు తగ్గించారు. గిరాకీ తగ్గిందనడానికి ఇది నిదర్శనం. మారుతిని ఆరంభించిన తర్వాత ధరను తగ్గించడం ఇదే ప్రథమం. అయినప్పటికీ గత బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మారుతి కార్ల ధరలు 25 శాతం పెరిగాయి. మారుతి 800 ఖరీదు ఇతర ఖర్చు లేమీ కలపకుండానే నేడు రు. 1,06,628 లు ఉన్నది. ఈ "పీపుల్స్ కారు" ధర ఏడు సంవత్సరాల క్రితంతో పోల్చుకుంటే 3.7 రెట్లు అధికమయింది. కార్లను కొత్తగా కొనలేకపోవడమే కాక, కార్లు కలిగిన మధ్య తరగతి ప్రజలు పెట్రోలు ధరలు విపరీతంగా పెరగటంతో వాటిని ఇంట్లో పెట్టి బస్సులో వెళ్ళి వస్తున్నారు. కార్లతో పాటు, కలర్ టి.వి.లు, వి.సి.ఆర్.లు, మోటారు సైకిళ్ళు లాంటివి కూడా మధ్య తరగతి ప్రజలకు అందనంత దూరం వెళ్ళిపోయాయి. వీటి అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. బొంబాయి, ఢిల్లీ లాంటి నగరాలలో కొన్ని డ్యూరబుల్ వినియోగ వస్తువుల అమ్మకాలు 30 శాతం వరకు పడిపోయాయి.

ఈ వస్తువుల పట్ల ఆశ లేకపోవడం వల్ల కాకుండా, ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం వల్లనే వీటి గిరాకి పడిపోతున్నది. కొనుగోలు శక్తి పడిపోవడంతో వారికి లభించే రుణ సదుపాయాలు కూడా తగ్గిపోయాయి. వాయిదాల పద్ధతిన కొనుగోళ్ళు, బ్యాంకు రుణాలతో కొనుగోళ్ళు గత ఏడాది నుండి బాగా మందగించాయి. గత అక్టోబరు 8 వ తేదీన రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులకు ఒక ఉత్తర్వును జారీ చేసింది. డ్యూరబుల్ వినియోగ వస్తువులకు ఇచ్చిన రుణాలపై రావలసిన బకాయిల మొత్తం పెరగకుండా చూసుకోవాలన్నది ఆ ఉత్తర్వు సారాంశం.

రుణ సదుపాయం అందకపోవడంతో పాటు, వీటి ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. 20 అంగుళాల కలర్ టి.వి. ధర 1985-86 లో రు. 8000 ఉండేది. ఇప్పుడు ధర రు.14750లుకు పెరిగింది. కాగా ఈ పెరిగిన రు.6750లులో ప్రభుత్వానికి చేరే పన్నుల వాటా రు.4000లు ఉండటం విశేషం. కలర్ టి.వి.లు, వి.సి.ఆర్.లలాంటి వస్తువులను షోరూంలలో చూసి సంతృప్తిపడటం తప్ప వాటిని కొనుగోలు చేయడంతమకు సాధ్యం కానిదని బొంబాయికి చెందిన ఒక గృహిణి చెప్పారు. గత కొద్ది సంవత్సరాలుగా తన బ్లాక్ అండ్ టి.వి.ని మార్చి కలర్ టి.వి.ని కొనాలని ఆశపడుతున్నానని, ఇప్పుడు అలా

ఆశపడటం కూడా మానివేశానని ఆమె అన్నారు. అలాగే ఢిల్లీకి చెందిన ఒక చార్టర్డ్ అకౌంటెంట్ మాట్లాడుతూ, తాను రెండేళ్ళ క్రితం కైనెటిక్ హొండాను కొన్నానని, ఇప్పుడయితే దానిని తాను ఏ పరిస్థితులలోను కొనజాలనని చెప్పారు. ఇప్పుడు అన్ని ఖర్చులతో కలిపి కైనెటిక్ హొండాఖరీదు రు.31000 ఉన్నదని ఆయన తెలిపారు.



ఉత్తర బొంబాయికి చెందిన ఒక రిటైల్ వ్యాపారస్తుడు మాట్లాడుతూ, మధ్యతరగతి ప్రజల్లో సొరవేమీ మిగల్లేదని వ్యాఖ్యానించారు:

ధరలు విపరీతంగా పెరిగిన వాటి గిరాకీ పడిపోవడం సహజమే. ధరల్లో అంతగా మార్పులేని ఫ్రిజ్‌ల లాంటి వస్తువుల అమ్మకాల్లో ఇప్పుడు ఎదుగూ బొదుగూలేదు. 165 లీటర్ల ఫ్రిజ్ ధర సుమారు రు.6500లుగానే ఉంది. కాని వాటి అమ్మకాలు ఈ ఏడాది కూడా 12 లక్షలు మాత్రమే. వీటి అమ్మకాలు అంతకు ముందు ఏడు సంవత్సరాలలో ఏడాదికి 15 శాతం చొప్పున పెరుగుతూ వచ్చాయి. కాని ఈ ఏడాది మాత్రం స్తంభించిపోయాయి.

వాహనాల ధరలతోపాటు, పెట్రోలు ధర కూడా విపరీతంగా పెరగడంతో ద్విచక్ర వాహనాల అమ్మకాలు విపరీతంగా పడిపోయాయి. 'హమారా బజాజ్' అంటూ ఎంతో ప్రచారం చేసుకున్నప్పటికీ అత్యధిక గిరాకీ కల్గిన బజాజ్ స్కూటర్ల అమ్మకాలు ఈ ఏడాది ఒక శాతం మాత్రమే పెరిగాయి. గత ఏడాది వీటి అమ్మకాల పెరుగుదల 7 శాతం. ఎస్కార్ట్స్ మోటారు సైకిళ్ళ అమ్మకాలు గత ఏడాది 4 శాతం పెరగగా ఈ ఏడాది 25 శాతం పడిపోయాయి. ఎల్.ఎం.ఎల్. అమ్మకాలు ఈ ఏడాది 42 శాతం పడిపోయాయి. గుజరాత్ నర్మద అమ్మకాలు 80 శాతం పడిపోయి మార్కెట్‌లో దాదాపు కనుమరుగై పోయింది. కాగా సుజుకి అమ్మకాలు 14 శాతం, కైనెటిక్ హొండా అమ్మకాలు 23 శాతం పెరిగాయి.

కలర్ టి.వి.ల అమ్మకాలు గత అనేక సంవత్సరాలుగా పెరుగుతూ వస్తున్నాయి. 1989లో 13 లక్షల అమ్మకాలు జరగగా, 1990లో ఇది 12 లక్షలకు తగ్గింది. ఆ తర్వాత ఈ ఏడాది కలర్ టి.వి. అమ్మకాలు బాగాపడిపోయాయి. మొత్తం అమ్మకాలు 9 లక్షలకు మించవని భావించారు. అంతేకాదు బ్లాక్ అండ్ వైట్ టి.వి.ల అమ్మకాలు కూడా పడిపోతున్నాయి. గత రెండేళ్ళుగా 40 లక్షలుగా వున్న ఈ అమ్మకాలు 1990లో 36 లక్షలకు పడిపోయాయి. ఈ ఏడాది 30 లక్షలకు మించవని అంచనా. వి.సి.ఆర్.ల ధరలు ఒక్కసారిగా రు.21000కు పెరగడంతో వాటిని కొనేనాథుడే కరువయ్యాడు. అయితే కంప్యూటర్ల అమ్మకాలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి.



మనదేశంలో డ్యూరబుల్ వినియోగ వస్తువుల వాడకం 80వ దశకంలో బాగానే పెరిగింది. అయినప్పటికీ కొన్ని ఇతర దేశాలతో పోల్చుకున్నప్పుడు వీటిలో మనం ఎంత వెనుకబడి ఉన్నదీ అర్థమవుతుంది. సగటున దేశంలో వున్న కార్లకు, జనాభాకు నిష్పత్తిని లెక్కిస్తే ఇది ఈజిప్టులో భారత్ కన్నా 10 రెట్లు అధికంగా వుంది. అదే విధంగా సగటున జనాభా రీత్యా టి.వి.ల విస్తరణ మనకన్నా పాకిస్తాన్‌లో 4 రెట్లు, దక్షిణకొరియాలో 41 రెట్లు, ఇంగ్లండ్, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో 125 రెట్లు అధికంగా ఉంది. ఇంత వెనుకబడి వున్న మన మార్కెట్‌లో ఇప్పటి వరకు నత్తనడక నడుస్తున్న డ్యూరబుల్ వినియోగ వస్తువుల అమ్మకాలు ఇప్పుడు స్తంభించిపోయాయి.

(30వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో విస్తృతంగా ప్రదర్శిస్తున్నది. అదేవిధంగా 'ఎస్కార్ట్స్' కంపెనీ రాజ్‌దూత్ మోటారు సైకిల్ అమ్మకాలను పెంచుకోవడానికి, ఎటువంటి గతుకుల రోడ్డుపైనైనా ప్రయాణించగలదని చెప్పడానికి, సినీనటుడు ధర్మేంద్రతో ఒక ఎడ్వర్‌టైజింగ్ సినిమాను రూపొందించింది. గోద్రెజ్ కంపెనీ 'లైమ్‌లైట్' సబ్బును విడుదల చేసి ప్రచారం కోసం దానితో పాటు హిందీ పాప్ సింగర్ అలిషాచినాయ్ పాటలతో కూడిన సినిమాను కూడా విడుదల చేసింది.

ప్యాకేజి, డిజైనింగ్ తదితర అంశాలతో పాటు, ఇటీవల కాలంలో ఉత్పత్తుల ప్రచారానికి టి.వి. కూడా పెద్ద ఎత్తున వినియోగించుకోబడుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో విస్తరించడానికి టి.వి. ఒక గొప్ప సాధనమని ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్‌కు చెందిన చోగ్లే చెబుతున్నారు. టి.వి.తో పాటు వినియోగదారుల వద్దకు నేరుగా వెళ్ళి ఆవస్తువుల విశిష్టతను ప్రచారం చేయడం, ప్రత్యక్షంగా చూపించడం, ప్రచారఫిల్ములను ప్రదర్శించడంపై కూడా కంపెనీలు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాలలో మార్కెట్ పెరిగినప్పటికీ అక్కడ ఏ సెక్షన్‌కు చెందిన వారి కొనుగోలు శక్తి పెరిగింది వారి అవసరాలు అభిరుచులు ఏమిటి అన్న అంశాలపై పరిశోధన జరుగుతూనే వుంది.

క్యాలెండర్ పుట్టు పూర్వోత్తరాలు

ప్రస్తుతం మనం వాడుకుంటున్న కేలండర్‌ను పరిశీలిస్తే అసలు కాలెండర్ మనిషికి ఎందుకు అవసరమైంది అనే ప్రశ్న ఉదయించక మానదు. ఆదిమ మానవులు తన చుట్టూ వుండే ప్రకృతిలో గమనంలో అనేక మార్పులు, ఒడిదుడుకులు గమనించడం, ఆమార్పులు కొన్ని రోజుల కొకసారి మళ్ళీ దాదాపు అదే క్రమంలో ప్రారంభం కావడం వంటి వాటిని గమనించిన తరువాత సూర్య, చంద్రుల గమనాల ఆధారంగా కాలగమనాన్ని నిర్ణయించుకొనడం ప్రారంభించారు. ప్రాచీన కాలంలోనే నక్షత్రాల గమనాన్ని బట్టి కూడా ఆయా ఋతువులను నిర్ణయించేవారు. ఆదిమ జాతులలో నక్షత్ర పరిజ్ఞానం చాలా హెచ్చుగా కన్పిస్తుంది. ఇప్పటికి కూడా పల్లెటూళ్ళలో చాలా మంది రైతులు రాత్రివేళ నక్షత్రాలను గమనించి టైంచెప్పగలరు.

సుమారు 10-12 వేల సంవత్సరాల క్రితం సంవత్సరం కాలాన్ని కొలవడానికి తొలి ప్రయత్నాలు జరిగాయి. ఋతు చక్రక్రమంలో ప్రస్ఫుటంగా కన్పించే ఏదో ఒక మార్పును గుర్తుపెట్టుకొని మళ్ళీ అదే మార్పు ఎన్ని రోజుల తరువాత వస్తుందో లెక్కపెట్టడం సులభపద్ధతి కనుక తొలుత అదే పద్ధతిని అవలంబించాడు ఆనాటి మానవుడు. అదే విధంగా చంద్రకళల ఆధారంగా మాసం అనే విభజనను చేయగలిగాడు. రాత్రి పగలు క్రమం తప్పకుండా వస్తుండటంతో ఒక పగలు, రాత్రి కలిపి ఒకరోజు అని గుర్తించగలిగారు. ఇదే అన్నిటికన్నా ముందు గుర్తించిన కాల విభజన. రోజు, తరువాత నెల, ఆ తరువాత సంవత్సరం అనే కాల విభజన క్రమంగా అర్థమయ్యాయి. చాంద్రమానం ప్రకారం 30రోజులు ఒక నెలఅని, 12నెలలు ఒక సంవత్సరం అని ఆనాడే కనుగొన్నారు. ఆ పన్నెండు మాసాలకు 12పేర్లు కూడా పెట్టుకున్నారు. అయితే కొద్ది సంవత్సరాలు గడిచేసరికి తాము ప్రామాణికంగా వాడుకుంటున్న మాసాలకీ, ఋతువులకీ భేదం కనిపించసాగింది. 33సంవత్సరాల తరువాత తాము తొలుత అనుసరిస్తున్న నెలల్లోనే ప్రకృతిలో మార్పులు రావడాన్ని కూడా నాటి మానవుడు గమనించాడు. ఈమార్పులను గమనించిన మీదట తాము ఇప్పటి వరకు అనుసరిస్తూ వచ్చినట్లు ఋతు చక్రం మార్పులకు కారణం చంద్రుడు కాదని సూర్యుడని మానవుడు గుర్తించాడు. ఇప్పుడు సూర్యునిపై తన దృష్టిని కేంద్రీకరించడంతో సూర్యోదయ స్థానం క్రమంగా ఉత్తరంనుండి దక్షిణం వైపు, దక్షిణం నుండి



ఉత్తరంవైపు కదలడాన్ని గుర్తించాడు. సూర్యుడు దక్షిణపు కొసనుండి ఉత్తరానికి రావడానికి సుమారు 365రోజులు పడుతున్నట్లు తెలుసుకున్నాడు.

ఇప్పుడు ప్రపంచమంతటా ఉపయోగించబడుతున్న కేలండరు ఈజిప్టులు కనిపెట్టిందే. అక్కడ క్రీస్తు పూర్వం 7వేల సంవత్సరాల క్రితమే పంచాంగం నిర్మాణానికి ప్రయత్నాలు జరిగాయి. ఋతుచక్ర క్రమాన్ని బట్టి, తరువాత సూర్యోదయ స్థానాన్ని బట్టి సంవత్సరం పొడవు 360రోజులని క్రీస్తు పూర్వం 4700-4500 సంవత్సరాల మధ్య తెలుసుకున్నారు. సంవత్సరానికి 12మాసాలు నిర్ణయించింది కూడా ఈజిప్షియనులే. అయితే రెండు సూర్యాసహోదయాల మధ్యకాలం 365రోజులని వారు త్వరలోనే గ్రహించారు. సంవత్సరం పొడవును మొట్టమొదట ఇంత నిర్దుష్టంగా కొలిచిన వారు వీరే. అయితే నెలకు 30రోజులని, అటువంటి 12నెలలు ఒక సంవత్సరమని అలవాటుగా వస్తున్న విషయాన్ని అంత త్వరగా వదులుకోలేకపోయారు. కనుక ఈ 360 రోజులు కాక మిగిలిన 5రోజులను సంవత్సరం చివర చేర్చి వాటిని అశుభ దినాలుగా భావించే వారు. ఈవిధంగా సౌరమానం ఈజిప్టులో తొలిసారిగా మొదలయింది. అంతేకాక వారికి మరో చమత్కారం కూడా గోచరించింది. వారు అత్యంత ప్రీతిపాత్రంగా భావిస్తున్న సిరియస్ నక్షత్రపు సూర్యసహోదయం ఈ 365రోజుల పంచాంగంలో నాలుగేసి సంవత్సరాలకొకసారి కన్పిస్తూ వచ్చింది. అయితే తాము ఇప్పటి వరకూ భావిస్తూ వచ్చినట్లు సంవత్సరానికి 365రోజులు కాదని 365 1/4 రోజులని గ్రహించారు. అతిముఖ్యమైన ఈవిషయాన్ని కూడా మొట్ట మొదట గ్రహించిన వారు ఈజిప్షియనులే.

ఈ క్రమంలో బాబిలోనియన్ విద్వాంసులు కూడా సంవత్సరం పొడవును కొలిచేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. క్రీస్తు పూర్వం 540లో నాబునేమన్న అనే బాబిలోనియన్ విద్వాంసుడు సంవత్సరం పొడవు 365.259618 రోజులని నిర్ణయించాడు. ప్రస్తుత మనం ఉపయోగిస్తున్న కొలతకన్నా ఇది 0.003258 రోజులు(అంటే 7నిముషాల, 2.2సెకన్లు మాత్రమే అధికం. సూర్యుడు నడిచేదారిలోగల ముఖ్యమైన నక్షత్రాలను 12రాశులుగా మొట్టమొదట విభజించింది వీరే. ఆయారాశులకు తాము చేసే పనులతో లంకె పెట్టి పేర్లు కూడా పెట్టారు.


ఢిల్లీలోని జంతర్‌మంతర్

వారానికి ఏడు రోజులు అనే విభజన ఎవరు చేశారో చెప్పడం కష్టం. కాని వీరు 7రోజుల వారాన్ని ఉపయోగించేవారు. నెలలో 1నుండి 28వ రోజువరకు గల నాలుగు వారాలు పూర్తి అయ్యాక మాసాంతంలోని ఒకటి, రెండు రోజులను వార రహితంగా వదిలేసే వారు. తరువాత నెల మొదటి రోజు నుంచి మళ్ళా కొత్త వారం ప్రారంభించేవారు. వారంలో ఒకరోజును దేవుడికి అర్పించి, ఆరోజున ఏపనీచేయకుండా వుండటం, ఉపవాసం చేయడం కూడా వీరితోనే మొదలయింది. ఏడు వారాలకూ అప్పటికి తెలిసిన ఏడు గ్రహాల పేర్లు పెట్టింది కూడా వీరే.

గణిత, ఖగోళ శాస్త్రాలలో గ్రీకులు సాధించిన ఘనవిజయాలు ప్రఖ్యాతమైనవి. శాస్త్రీయ దృక్పథం అంటే ఏమిటో, శాస్త్రీయ పరిశోధన ఏవిధంగా జరపాలో, అతివ్యాప్తి అవ్యాప్తిలేని సూత్రనిర్వచనం, ఏదైనా ప్రవచనానికి రుజువు చూపడం, తర్కంతో విజ్ఞాన శాస్త్ర సౌధాన్నినిర్మించడం ప్రపంచానికి నేర్పింది గ్రీకులే. ప్రస్తుతం మనం అధ్యయనం చేస్తున్న గణిత, ఖగోళ, జంతువృక్ష, రాజ్యాంగ నిర్వహణ అర్థశాస్త్రాదులన్నింటికీ ప్రాతిపదిక గ్రీకులు చేసిందే. కేలండర్ నిర్మాణంలో మానవజాతిని వేధిస్తున్న సమస్యలు సాధించడంలో గ్రీకులు ఎంతో కృషి చేశారు. అప్పట్లో ఏథెన్స్ నగరపు కేలండరు ప్రసిద్ధమైనది.

క్రీ.శ.1150లో భాస్కరాచార్యుడు తన సిద్ధాంత శిరోమణి అనే ఖగోళ గ్రంథంలో సంవత్సరం పొడవు 365రోజుల 15 ఘడియల, 30విఘడియల, 22పరఘడియల, 30సూక్ష్మఘడియలు అని వ్రాశాడు. అంటే సంవత్సరం పొడవు 365.258438 రోజులు. క్రీ.శ499లో ఆర్యభట్టు నక్షత్ర సంవత్సరం పొడవు 365.25.68 రోజులని నిర్ణయించాడు. ఏడురోజుల వారం అనేది బాబిలోనియా నుండి మనదేశానికి వచ్చినట్లు తోస్తోంది. ఇది మనదేశంలో క్రీ.శ. 5వ శతాబ్దికి పూర్వమే ఏర్పడ్డట్లు మధ్యప్రదేశ్‌లోని సంగూర్ జిల్లాలో దొరికిన క్రీ.శ.484 నాటి శాసనాన్ని

With Best Compliments from:-

THE KURNOOL OIL MILLERS ASSOCIATION

(Regd.No. 85/73 Under the Sections Registration XXI of 1860)

Market Office :
Shop No. 45, Market Yard,
KURNOOL - 518 003
Phone : 20598

Postel Address:
18/195, Nehru Road,
KURNOOL - 518 001
Phone : 21438, 20038

PRESIDENT :
Chandrakant. H.Shah

SECRETARY :
S. Lakshminarayana

VICE PRESIDENT :
K.R.Pulla Reddy
Dr. B.R.Reddy
G. Sivadevaiah

JT. SECRETARY :
K. Ranga Swamy

TREASURER:
K. Narayan Gowd

COMMITTEE MEMBERS:
Jutur Subramanyam
Grandhe Narasimaiah
G. Ramdas
Y. Ramesh Babu
Maka Pullaiah

నూతన సంవత్సర శుభాకాంక్షలు! Ph:3060

గార్లపాటి వెంకటేశ్వర్లు & కో.

ఆథరైజ్డ్ డీలర్స్:

మిక్సర్స్: సుమిత్, సునంద ప్రీతి, విజయ్, మహారాజ ఉషా

△ ప్రెషర్ కుక్కర్స్: ప్రెస్టీజ్, మెజెస్టిక్, బటర్‌ఫ్లై

△ వాటర్ ఫిల్టర్స్: కృష్ణా, గంగా, రామా పిజా

విజయ్ ఎలక్ట్రికల్ అప్లియన్సెస్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్రాస్, కాపర్ అల్యూమినియం & జనరల్ గూడ్స్

S.S.UDAY-

కమాన్ బజార్ ఖమ్మం-1

పూర్తి పంటరక్షణకు, అధిక దిగుబడులకు వాడండి!

నాణ్యమైన టాటా -ర్యాలీస్ ఉత్పాదనలు

ఎస్.నం.	కీటకనాశని	నివారించబడు కీటకాలు	పంటలు	మోతాదు
1.	రోగార్ 30ఇ.సి. (డైమిథోయేట్)	అన్నిరకాల రసం పీల్చుపురుగులు	ప్రత్తి, మిరప, పండ్ల మరియు కూరగాయతోటలు	2.మి.లీ/లీటరు నీటికి
2.	టాపథియాన్ 50 ఇ.సి. (ఇథియాన్)	ఎర్రనల్లి	మిరప, ప్రత్తి, వంగ, బెండ	2.మి.లీ/లీటరు నీటికి
3.	సుమిసిడిన్ 20 ఇ.సి. (ఫెన్‌వాలరేట్)	పచ్చపురుగు, లద్దెపురుగు కాయతొల్చు పురుగులు	ప్రత్తి, మిరప, పండ్ల మరియు కూరగాయ తోటలు	1–1.5మి.లీ/లీటరు నీటికి
4.	రాలోథ్రిన్ 10 ఇ.సి. (సైపర్ మిథ్రిన్)	〃	〃	2–3 మి.లీ/ 〃
5.	రాలోథ్రిన్ 25 ఇ.సి.	〃	〃	0.5–1.0 మి.లీ/ 〃
6.	అసటాఫ్ 75 ఎస్.పి. (అసిఫేట్)	రసం పీల్చే పురుగులు మరియు పచ్చపురుగు లద్దెపురుగులు	〃	1–1.5 గ్రా/ 〃
7.	బలవాన్ 36 ఎస్.ఎల్. (మోనోక్రోటోపాస్)	〃	వరి మరియు అన్ని ఇతర పంటలు	1.5–2.0 మి.లీ/ 〃
8.	ఫ్యూరడాన్ 3 జి (కార్బోఫ్యూరాన్ గుళికలు)	రసంపీల్చే పురుగులు, కాండంతొల్చు పురుగులు, వేరుకాయ పురుగులు	వరి, జొన్న, మొక్క జొన్న, చెరకు, కూరగాయలు	4–10 కెజి/ఎకరాకు
9.	బైటాక్స్/కాప్టాన్ 50	అన్ని రకాల తెగుళ్ళు	వరి, మిరప, ప్రత్తి, పొగాకు, పండ్లు, కూరగాయతోటలు	2–4గ్రా/ ××

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కార్గిల్‌సీడ్స్, అమెరికా వారి పొద్దు తిరుగుడు విత్తనాలు మరియు హైబ్రిడ్ కూరగాయ విత్తనాలు ప్రస్తుతం మాచే పంపిణీ చేయబడుచున్నవి.

R

వివరాలకు సంప్రదించండి:

ర్యాలీస్ ఇండియా లిమిటెడ్,
1-7-241/11, సరోజిని దేవిరోడ్,
సికింద్రాబాద్–3.

బట్టి తెలుస్తోంది.

ప్రస్తుతం మనం వాడుకుం టున్న చైత్రంనుండి ఫాల్గుణం వరకు గల తెలుగునెలలు పూర్ణిమనాడు చంద్రుడు ఏనక్షత్రంలో వుంటే ఆనక్షత్ర సంబంధమైన పేర్లుపెట్టారు. ఉదాహరణకు చంద్రుడు పూర్ణిమనాడు చిత్రా నక్షత్రంలో వుంటే చైత్రం అని, విశాఖ నక్షత్రంలో వుంటే వైశాఖమని, ఇలాగే నెలలన్నింటికీ పేర్లు పెట్టారు. మన దేశంలో బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు కేరళ రాష్ట్రాలలో సౌరాయనం, మిగిలిన అన్నిచోట్ల చంద్ర-సౌర పంచాంగం విస్తరించివుంది. అదే విధంగా భారత దేశంలో ఏకకాలంలో వేరువేరు ప్రాంతాలలో వేరువేరు శకాలు అమలులో వున్నాయి. దక్షిణ భారత దేశంలో శాలివాహన శకం, ఉత్తర భారత దేశమంతటా విక్రమశకం అమలులో వున్నాయి. శాలివాహన శకం క్రీ.శ.78వ సంవత్సరంలో ప్రారంభమయింది. ఉదాహరణకు డిసెంబర్ 3,1991 అంటే శాలివాహన శకకాలం ప్రకారం మార్గశిర మాసం 12వ తేదీ 1913వ సంవత్సరం అవుతుంది. మన దేశంలో వివిధ రాష్ట్రాల వారికి వేరు వేరు కేలండర్లు ఉన్నట్లుగానే ప్రపంచంలోకూడా వివిధ దేశాలకు వేరు వేరు క్యాలండర్లు వున్నాయి. ఉదాహరణకు రష్యా విప్లవం 1917 అక్టోబర్ 25న జరిగింది. కానీ ఆ విప్లవ దినోత్సవాన్ని మాత్రం నవంబర్7న జరుపుతారు. కారణమేమిటంటే విప్లవం నాటికి వున్న రష్యా కేలండర్ ప్రకారం విప్లవం అక్టోబర్‌లో జరిగింది. అయితే ప్రపంచమంతా వాడుతున్న కేలండర్ ప్రకారం అది నవంబర్ 7 అవుతుంది.

కేలండర్ అనే మాటను మొట్ట మొదట ఉపయోగించింది రోమనులు. ఈ పదం లాటిన్ పదం కేలరే నుండి ఉద్భవించింది. నెలమొదటి రోజును కాలెండ్ అనేవారు. కేలండర్లు రెండు రకాలు ముఖ్యంగా విశేష ప్రచారంలో వున్నాయి. అవి గ్రిగోరియన్ కేలండర్, జూలియన్ కేలండర్. జూలియన్ కేలండర్ గ్రిగోరియన్ కేలండర్‌కు తల్లిలాంటిది. ప్రఖ్యాత రోమన్ చక్రవర్తి జూలియస్ సీజర్ పేరుతో జూలియన్ కేలండర్ అమలులోకి వచ్చింది. మొదట రోమన్‌లు రోమ్యులస్ చక్రవర్తి కాలంలో మార్చినుండి డిసెంబర్ వరకు 10నెలలున్న కేలండర్‌ను వినియోగించెడివారు. తరువాత అనంతరం వచ్చిన చక్రవర్తులు జనవరి, ఫిబ్రవరిని చివర చేర్చి (11,12నెలలుగా) 12నెలల కేలండర్‌ను ఉపయోగించారు. జూలియస్ సీజర్ హత్యానంతరం రాజ్యానికి వచ్చిన ఆగస్టస్ జనవరి, ఫిబ్రవరి నెలలను ముందుకు తెచ్చి ప్రస్తుతం మనం వాడుతున్న (జనవరినుండి డిసెంబర్) కేలండర్‌ను రూపొందించాడు.

-సరోజిని



స్టేటస్ సింబల్‌గా మారిన వాచీ

చేతి గడియారాల వ్యాపారంలో అనూహ్యమైన మార్పులు వస్తున్నాయి. వినూత్న ధోరణులు తలెత్తుతున్నాయి. ఉత్పత్తిదారులు పై తరగతి ప్రజలను తమ లక్ష్యంగా ఎంచుకొని ప్రచారసాధనాల ద్వారా చేస్తున్న ఆకర్షణీయమైన తళుకు బెళుకుల అడ్వర్‌టైజింగ్ వలన చేతి గడియారం సమయాన్ని సూచించే వస్తువు నుండి ఒక ఫ్యాషన్‌గా, స్టేటస్ తెలియచేసే ఆభరణంగా మారిపోయింది. టాటావారి టైటాన్ రంగ ప్రవేశంతో ఈ ధోరణి ఊపందుకొని మిగతావారు కూడా అనుసరించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

జపాన్‌కు చెందిన సిటిజన్ కంపెనీ కొలాబరేషన్‌తో స్థాపించబడి, మధ్య తరగతి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి సాగిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ హెచ్.ఎం.టి. కూడా మార్కెట్‌లో పోటీని తట్టుకొని నిలబడేందుకు క్రొత్త పుంతలు త్రొక్కింది. నిన్న మొన్నటివరకు మెయిన్‌స్ప్రింగ్ వలన తిరిగే యాంత్రిక గడియారాల తయారీకే పరిమితమైన హెచ్.ఎం.టి. క్వార్ట్జ్ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. రు.1000-3500 ధరల రేంజ్‌లో బంగారం వన్నె మోడల్స్‌ను ప్రవేశపెట్టింది. టైటాన్, బైఫోరా తదితర ప్రైవేటు ఉత్పత్తిదారులు ప్రారంభించిన రంగురంగుల ప్రచార యుద్ధంలో తానూ దీటుగా నిలిచేందుకు 'క్లారియన్', 'రి-డిఫ్యూజన్' అడ్వర్‌టైజింగ్ సంస్థలను వినియోగించింది. 89లో ఈ ఖర్చు 4.6 కోట్ల రూపాయలయితే అది ప్రస్తుతం మరింత పెరిగి ఈ ఏడాది జూన్ మాసానికే 5 కోట్లకు చేరింది. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరచుకొని 1.5 కోట్ల రూపాయలు వ్యయంతో 30 కేంద్రాలలో షోరూమ్‌లను తెరిచింది. గత ఏడాది 30 లక్షల గడియారాలను ఉత్పత్తి చేసి 224 కోట్ల రూపాయల టర్నోవర్‌ను సాధించింది. మరో ప్రభుత్వరంగ సంస్థ హైదరాబాద్ ఆల్విన్ విషయానికొస్తే ఆల్విన్, టైటాన్ సవాలుకు స్పందించి పై తరగతి మార్కెట్‌ను ఆకర్షించేందుకు కొంత ప్రయత్నం చేసింది. 'ట్రెండీ సిరీస్'తో యువతీ యువకులను విపరీతంగా ఆకర్షించి ప్లాస్టిక్, ఫైబర్ కేసులతో గడియారాలను ఉత్పత్తి చేయడంలో 'ట్రెండ్‌సెట్టర్' అనిపించుకొంది. ఇటీవల ఆల్విన్ విడుదల చేసిన పారదర్శకమైన డయల్‌తో లోపలి భాగాలు కనిపించే క్రొత్త మోడల్ కూడా అంతే సంచలనం సృష్టించింది. టైటాన్‌కు దీటుగా బంగారం, వెండి మెరుగులతో, నగిషీల స్ట్రాప్స్‌తో అందమైన మోడల్స్‌ను రూపొందించింది. అయితే దురదృష్టవశాత్తూ యాజమాన్యం తప్పుడు విధానాల వలన ఈ రోజు ఆ సంస్థ 30 కోట్ల రూపాయలకు పైగా నష్టాలలో కూరుకుపోయింది. సీకో కంపెనీ కొలాబరేషన్‌తో స్థాపించబడినప్పుడు ఈ సంస్థ 20 లక్షల గడియారాలు తయారు చేయగలదని ఆశించారు. కానిపోయిన ఏడాది దాని ఉత్పాదక సామర్థ్యం 9 లక్షల గడియారాలే. 90-91 సంవత్సరంలో ఆల్విన్ అమ్మకాలు మొత్తం కేవలం 7 లక్షల రూపాయలంటే నమ్మడం కష్టమే. ఈ సంక్షోభం నుండి బయటపడవేయడానికి ఆల్విన్‌ను హెచ్.ఎం. టి.కి అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. నాణ్యత రీత్యా ఆల్విన్ ఉత్పత్తులకున్న అంతర్జాతీయ ఖ్యాతి హెచ్.ఎం.టి. సంస్థ వినియోగించుకుంటుందని తద్వారా మార్కెట్ పోటీలో ముందుంటుందని ఆశించవచ్చు.

గడియారం మార్కెట్‌లో ఇంతటి మార్పులు తెచ్చిన టైటాన్ సంచలనాత్మకమైన ప్రచారార్భాటాలతో ప్రవేశించి 400 నుండి 850 రూపాయల ధరల రేంజ్‌లో 40 మోడల్స్‌ను ప్రవేశపెట్టింది. ఇవన్నీ క్వార్ట్జ్ తరహాయే. ప్రస్తుతం 350 నుండి రు.3000 వరకు ఉన్న ధరల రేంజ్‌ను 5000 రూపాయల వరకు విస్తరించే ప్రయత్నంలో వుంది. తన గడియారాలలో చవకైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్లను ఉపయోగిస్తూ హెచ్.ఎం.టి., ఆల్విన్‌ల కంటే హెచ్చు ధరలకు విక్రయిస్తోంది. మార్కెటింగ్‌లో సైతం క్రొత్త పోకడలను అనుసరించింది. ఖరీదైన రెస్టారెంట్లలో

స్టూడియోలలో, బట్టలదుకాణాలలో తన సేల్స్ కౌంటర్లను తెరిచింది. డిస్ట్రిబ్యూటర్స్ పాత్రను గణనీయంగా తగ్గించి రిటైలర్‌కు చేరువగా వెళ్ళింది. ఆధునికమైన షోరూమ్‌లను ప్రారంభించి శిక్షణ పొందిన సేల్స్‌మెన్‌లను నలుదిశలకూ



పంపుతోంది. ఇంతా చేస్తే టైటాన్ ఉత్పత్తి చేస్తున్న గడియారాలు మొత్తం మార్కెట్‌లో 6 శాతానికే పరిమితం. మార్కెట్‌లో తన ఉత్పత్తుల శాతాన్ని పెంచాలని కూడా టైటాన్ ఆశించదు. దానికి కారణం ఎన్ని గడియారాలు ఉత్పత్తి చేశాం? లేదా ఎంత మందికి మన గడియారాలు అందించాం? అన్న ప్రశ్నను తన అభివృద్ధికి గీటురాయిగా టైటాన్ ఎంచుకోదు. మొత్తం టర్నోవర్, లాభం ఎంతన్నదే టైటాన్‌కు గీటురాయి. కనుకనే ఆ సంస్థ సంఖ్యారీత్యా ఉత్పత్తి పెంచడంపై కాక ఉత్పత్తుల ధరల రేంజ్‌ని అంతకంతకూ పెంచడంపైనే దృష్టికేంద్రీకరించింది. ప్రైవేటు, ప్రభుత్వ రంగాల నడుమ భేదాన్ని ఇది విశదం చేస్తోంది. హెచ్.ఎం.టి., ఆల్విన్‌ల నాణ్యత కలిగిన గడియారాలను ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి చేయడంపై కేంద్రీకరించాయి. కనుకనే హెచ్.ఎం.టి. మొత్తం మార్కెట్‌లో 40 శాతం సరఫరా చేస్తూ ఉత్పాదక సామర్థ్యాన్ని 7.5 మిలియన్లకు పెంచుకొంది. తప్పని పరిస్థితిలో పోటీను తట్టుకొనేందుకు క్వార్ట్జ్ గడియారాల తయారీని చేపట్టినా దీనిలో అనవసర వ్యయం ఇమిడివుందనీ, ఎలక్ట్రానిక్ సర్క్యూట్ల దిగుమతి వలన అధిక మొత్తంలో విదేశీ మారకద్రవ్యం నష్టపోతున్నామని ప్రభుత్వరంగ సంస్థలు హెచ్చరిస్తూనే వున్నాయి. సమయాన్ని కనుగొనేందుకు అవసరమైన భాగాలను అంతకంతకూ తగ్గిస్తూ ఫ్యాషన్ పేరిట లేనిపోని నగిషీలు దిద్ది ప్రజలకనవసరమైన వస్తువును వారిచేత కొనిపిస్తున్నారని గుర్తు చేస్తునే వున్నాయి. దురదృష్టవశాత్తూ ప్రైవేటు ఉత్పత్తిదారులకు ఇవేవీ పట్టవు. కళ్ళు మిరుమిట్లుగొలిపే బంగారు, వెండి పూతల పట్టీలతో విలువైన రాళ్ళు పొదిగిన గడియారాలను, కాదు ఆభరణాలను తయారు చేస్తూనే ఉంటారు. అందువల్లనే దేశంలో సంవత్సరానికి 16 మిలియన్ల గడియారాలు అవసరమయితే అన్ని సంస్థలూ కలిసి 9 నుండి 11 మిలియన్ల గడియారాలే ఉత్పత్తి చేయగలుగుతున్నాయి. మిగతా 40 శాతం డిమాండ్‌ను విదేశాల నుండి దిగుమతయిన సరుకులే భర్తీ చేస్తున్నాయి.

– శ్రీనివాస్

దారితప్పిన విధానాలతో అదుపుతప్పిన ధరలు

గత నెలలో వెచ్చించిన మొత్తాన్నే తీసుకొని గత నెల మోతాదు సరుకుల్నే ఈనెలలో కొనుగోలు చేయాలని కిరాణా కొట్టుకెళితే జేబులో డబ్బులు చాలక భంగపడే పరిస్థితి నేడు మార్కెట్‌లో నెలకొని వుంది. ధరల పెరుగుదల తీరు చూస్తుంటే భవిష్యత్ భయంకరంగా తోస్తోంది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జూలైకి, జూలై నుంచి నవంబర్‌కు ధరలు ఎలా పెరిగాయో చూడండి. కె.జి. తక్కువ రకం బియ్యం రూ. 3-50లనుంచి రూ. 4-75, రూ. 6-00కు పెరిగాయి. కె.జి కందిపప్పు రూ. 11ల నుండి రూ. 16-50కి, రూ. 18-00కి ఎగబాకాయి. కె.జి ఎండు మిర్చి ధర రూ. 12 నుండి రూ. 35లకు, రూ 50లకు పరుగు తీసింది. కెజి శనగనూనె రూ. 32లనుండి రూ. 35లకు, రూ. 39-10కి పెరిగింది. ఈ రకంగా ధరలు గుర్రాల మీద పరుగులు తీస్తుంటే ఆదాయాలు గాడిదలమీద కూడా ప్రయాణించడంలేదు.

పెరిగిన ధరలకు కిరాణా కొట్టు వాళ్ళను నిందించడం సహజంగా వెలువడే తొలి స్పందన. వాస్తవానికి వాళ్ళ పాత్ర నామమాత్రం. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక విధానమే ధరలను ప్రభావితం చేసే ప్రధానాంశం. ఎగుమతి, దిగుమతుల విధానం, ఆదాయాన్ని రాబట్టే విధానం, వివిధ పద్దుల క్రింద ఖర్చు చేసే విధానం, వాణిజ్య విధానం తదితరాలు ధరలపై ప్రభావాన్ని చూపుతాయి.

భారాలు పెంచే దిగుమతి, ఎగుమతుల విధానం

ముందుగా ఎగుమతి, దిగుమతి విధానాన్నే చూద్దాము. ఈ సంవత్సరం బడ్జెట్‌నే పరిశీలిస్తే విదేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే పన్నును తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం ఈ నిర్ణయం వల్లనే రూ 744కోట్ల ప్రభుత్వ ఆదాయం పడిపోతుంది. దిగుమతుల్లో ప్రజావసరాలను తీర్చే వస్తువులకు ప్రాధాన్యత నివ్వడం కాకుండా ఏ పదిశాతం ప్రజానీకమో ఉపయోగించే విలాసవస్తువులకు పెద్ద పీట వేస్తున్నారు. దుమ్ము దులిపే యంత్రాలు, వాషింగ్ మెషిన్లు,కలర్ టి.వి.లు, కలర్ పిక్చర్ ట్యూబ్‌ల వంటి విలాస వస్తువుల కోసం దిగుమతుల్లో అయ్యే వ్యయం 25శాతంగా వుంది. దిగుమతులు స్వావలంబనకు తోడ్పడేవిగా వుండాలి తప్ప దేశీయ ఉత్పత్తులకు ఉరిత్రాడు తగిలించేవిగా, రుణభారాన్ని పెంచేవిగా వుండరాదు. ఉదాహరణకు ఇప్పటి వరకూ బి.హెచ్.ఇ.ఎల్.కు ఆర్డర్లకు కొరతలేదు. కాని అది ఈ సంవత్సరం దాటితే



చౌక దుకాణం వద్ద నిత్యావసర సరుకుల కోసం త్రొక్కిసలాట



శుభాభినందనలతో

రైతులకు శుభవార్త!

గ్రామ్స్: బ్రాన్ ఆయిల్ ఫోన్స్: ఆఫీసు: 8616, 8986
3329
ఇల్లు:
3129
8719
8683

షిర్డీ ట్రేడర్స్

పోస్ట్ బాక్స్ నెం: 54, ఖమ్మం-507003 (A.P)

మేనేజింగ్ పార్టనర్స్:

శ్రీ వెంపటి లక్ష్మీనారాయణ, శ్రీ వెంపటి సత్యనారాయణ

అధిక దిగుబడికి మావద్ద శ్రేష్ఠమైన వేపపిండి, కీటకనాశని వేపనూనె లభించును

★ వలయువారు పై అడ్రసు వారిని సంప్రదించగలరు.

మా అనుబంధ సంస్థ:

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ట్రేడింగు కంపెనీ

ఖమ్మం-507003 (ఏ.పి).

నూతన సంవత్సర శుభాకాంక్షలు

PHONES:
OFF: 8414
RES: 8834
3077

జయలక్ష్మి లారీ సర్వీసు



ఖమ్మం టౌన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ కాంప్లెక్స్
షాపు నెం: 7, హనుమాన్ టెంపుల్ రోడ్, ఖమ్మం

పార్టనర్స్:

జి. వెంకటేశ్వరరావు. పి. వెంకటేశ్వరరావు

With Best Compliments
from

A WELL WISHER

ఆర్డర్లు లేని పరిస్థితికి పడిపోయింది. తక్కువ ధరలకు వస్తున్నాయనే పేరిట పశ్చిమ జర్మనీ ప్రభుత్వ సబ్సిడీతో సీమెన్స్ కంపెనీ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడంవల్లనే బి.హెచ్.ఇ.ఎల్ ఆర్డర్లు పడిపోయాయి. చమురు విషయంలోనూ ఇంతే. ఒకప్పుడు మన చమురు అవసరాల్లో దేశీయంగా 76శాతం ఉత్పత్తి కాగా దిగుమతులపై ఆధారపడడం ప్రారంభించాక అది 55శాతానికి పడిపోయింది. మరో ఉదాహరణ. దేశ అవసరాల నిమిత్తం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 'పిగ్ ఐరన్‌ను ఉత్పత్తి చేసేది. అయితే లాభసాటిగా వుండే మేలురకం స్టీలును ఉత్పత్తి చేయమని ప్రభుత్వం ఆదేశించింది. లాభాలయితే వచ్చాయిగాని దీనికి ముడి సరుకును సరఫరా చేసే వేలాది చిన్న తరహా పరిశ్రమలు మూత పడ్డాయి. ఇందువల్ల తుక్కు ఇనుము దిగుమతికి రూ 800కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ప్రభుత్వం వెచ్చించాల్సి వచ్చింది. దీనితో మళ్ళీ పిగ్ ఐరన్ ఉత్పత్తినే ప్రారంభించారు.

ఇలాంటి విధానాల వల్ల విదేశీ వాణిజ్యలోటు (ఎగుమతులకు మించి దిగుమతులు పెరగడంవల్ల ఏర్పడే లోటు) పెరిగిపోతోంది. ఇందుకనుగుణంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సమీకరించేందుకు ప్రజావసరాలను కూడా విస్మరించి ప్రభుత్వం సబ్సిడీలనిచ్చి ఎగుమతులను ప్రోత్సహిస్తోంది. దేశంలో ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్న రోజుల్లో కూడా వాటిని ఎగుమతి చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క 1990-91లోనే ప్రభుత్వం విదేశీ వాణిజ్య సబ్సిడీల క్రింద రూ. 2,618 కోట్లు వెచ్చించింది. విలాస వస్తువులు, స్వావలంబనకు విఘాతం కలిగించే దిగుమతులపై పరిమితులు విధిస్తే ఈ సబ్సిడీల వ్యయాన్ని తగ్గించవచ్చు. కాని మన పయనం అటుగా లేదు.



ప్రభుత్వం వనరులను రాబట్టుకోవడానికి ప్రజల మీదనే భారాలు మోపుతున్నది. ప్రత్యక్ష పన్నులను సంపన్న వర్గాల ఆదాయం మీద విధిస్తారు. పరోక్ష పన్నులు ప్రజలమీద విధించేవి. ఇవి ప్రజలు నేరుగా చెల్లించరు. ప్రజలు కొనే వస్తువుల మీద పన్నులు విధించడం ద్వారా భారాలు మోపుతున్నారు. ఉదాహరణ: 30పైసల అగ్గిపెట్టె తయారీ వ్యయం 15పైసలలోపు వుంటుందని అంచనా. మిగిలిన మొత్తం ఆ పెట్టె కంటించిన తోకకు ప్రభుత్వం విధించే పన్ను భారం. స్వాతంత్ర్యం వచ్చే నాటికి సంపన్నుల నుంచి 50శాతం పన్నులు, ప్రజల నుండి 50శాతం పన్నులు వసూలు చేసేవారు. నేడు సంపన్నుల నుంచి 13శాతం మాత్రమే వసూలు చేస్తూ 87శాతం పన్నులను ప్రజలమీద వడ్డిస్తున్నారు. 1991-92 బడ్జెట్‌లో సంపన్నుల మీద విధించిన పన్నులు రూ. 2,139కోట్లు మాత్రమే. ఒక ప్రక్క పన్నుల నుండి సంపన్నులను మినహాయిస్తూ మరో ప్రక్క వారి నుంచే అప్పులు తీసుకుంటోంది. ఈ రకంగా తీసుకొన్న అప్పు ఇప్పటికే రూ. 3లక్షల కోట్ల రూపాయలను దాటిపోయింది. వీటిపై అసలు వడ్డీ చెల్లింపులకే 1990-91 బడ్జెట్‌లో రూ. 20,850కోట్లు. అంటే గత బడ్జెట్‌లో 22శాతం కేటాయించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం వల్ల కూడా వ్యయం పెరిగి ఆదాయానికి గండిపడుతోంది.

ధరలు పెంచుతున్న లోటు విధానం

ఎగుమతి, దిగుమతుల్లో ఉదార విధానం, సంపన్నులకు రాయితీలిచ్చే విధానం మూలంగా పెరిగే భారాన్ని తట్టుకునేందుకు ప్రభుత్వం లోటు బడ్జెట్ విధానాన్ని అనుసరిస్తోంది. 1981-82లో రూ. 1400కోట్లుగా వున్న బడ్జెట్‌లోటు 1985-86కు 5,315కోట్లకు పెరిగింది. 1985-86నుండి 1990-91 మధ్యకాలంలో ఈ లోటు 45,949కోట్లకు పెరిగింది. ఈ లోటును భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వం అదనపు నోట్లను ముద్రిస్తోంది. ప్రజల చేతుల్లో అంటే దేశంలో చెలామణిలో వున్న డబ్బుకన్నా తక్కువ విలువ గల వస్తువులు మార్కెట్లో వుంటే అదనంగా చెలామణిలో వున్న డబ్బు మేరకు ధరలు పెరుగుతాయి. ఉదాహరణకు రూ 80విలువైన వస్తువులే మార్కెట్‌లో వుండి రూ100చెలామణిలో వుంటే తేడాగావున్న రూ.20మేరకు రూ 80విలువైన వస్తువుల ధరలు పెరిగిపోతాయి. అప్రకటితంగారూపాయి విలువ చిక్కిపోవడానికిదే కారణం. ఇందువల్లనే నిజవేతనాలు పాతాళానికి, ధరలు ఆకాశానికి పెరుగుతుంటాయి. ఉత్పత్తులు సమృద్ధిగా వున్నా ఈ లోటు విధానం ధరలను పెంచుతుంది. 1991ఏప్రిల్ 1నుండి సెప్టెంబర్20వరకు ప్రభుత్వం రిజర్వు బ్యాంకునుండి రూ. 8,891కోట్లు అదనంగా తీసుకోవడాన్ని బట్టి, 1991-92 బడ్జెట్‌లో 39,732కోట్లు ద్రవ్యలోటుగా పేర్కొనడాన్ని బట్టి మన పయనం ఎటుగా వున్నదో ఊహించుకోవచ్చు.

ఈ సంవత్సరం బడ్జెట్ కూడా గతాన్ని తలదన్నేదిగా వుంది. రూ. 7,719 కోట్ల లోటును చూపింది. అయితే ఆచరణలో ఈ లోటు మరింత పెరుగుతూ వుంటుంది.

ఇప్పటికే బడ్జెట్‌లోటు రూ.13,854కోట్లకు చేరినట్లు 'ఎకనామిక్ టైమ్స్' తెలిపింది. ఈ సంవత్సర బడ్జెట్ గత బడ్జెట్‌లను తలదన్నేదిగా వుంది కనుకనే ధరలు తారాజువ్వల్లా దూసుకుపోతున్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎడాపెడా పన్నులు విధించారు. పంచదారపై సబ్సిడీ రద్దు మూలంగా బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నాయి. వంట గ్యాస్ ధర 20శాతం పెంచారు. పెట్రోలు ధర 10శాతం పెంచారు. కొన్ని నిత్యావసర వస్తువులకు మినహాయింపులు ఇచ్చినా రైల్వే బడ్జెట్‌లో సరుకుల రవాణా ఛార్జీ 10శాతం పెంచారు. వ్యాపారులు ధరలు పెంచడం ద్వారా ఆభారాన్ని ప్రజల పైనేమోపుతారు.

కొత్తగా తోడైన ఐ.ఎం.ఎఫ్. ఖరాలు

రూ.1,70,000కోట్లకు పెరిగిపోయిన విదేశీ అప్పు చెల్లింపుకు మన ప్రభుత్వం విషమ షరతులకు తలొగ్గి ఐ.ఎం.ఎఫ్. అప్పుకే ఎగబడింది. 'మోకాళ్ళమీదమొక్కరా భక్తుడా కోరుకున్న వరాలనిస్తానంటే, అప్పు ఇవ్వాలేగాని సాష్టాంగపడనా స్వామీ' అన్నట్లుంది ఐ.ఎం.ఎఫ్. షరతులను పి.వి.నరసింహారావు ప్రభుత్వం అమలు పరిచే విధానం. రూపాయి విలువను అమాంతంగా 21శాతానికి తగ్గించివేసింది.గత ఏడాదిమన దేశం రూ. 10,705కోట్ల విలువగల ముడి చమురును దిగుమతి చేసుకొంది. రూపాయి విలువ తగ్గడంతో అదే చమురుకు రూ. 13వేల కోట్లు వెచ్చించాలి. కాని పెరిగిన ధరల్లో ఇప్పటికే మనం దిగుమతి చేసుకున్న చమురు వ్యయం రూ. 17వేల కోట్లను దాటింది. గత ఏడాది దిగుమతి చేసుకున్న ఎరువుల విలువ రూ. 2,700కోట్లు. కాని అదే మోతాదు ఎరువులకు రూపాయి విలువ తగ్గింపువల్ల రూ. 3వేల కోట్లకుపైగా వెచ్చించాలి.

ఐ.ఎం.ఎఫ్. విధించే విషమ షరతుల్లో సబ్సిడీల రద్దు మరొక అంశం. 1990-91 బడ్జెట్‌లో సబ్సిడీలకు కేటాయించిన మొత్తం 9,924కోట్లు. (ఇది బడ్జెట్‌లో 10.4శాతం) అంటే స్వదేశీ రుణాల చెల్లింపుకు కేటాయించిన 22శాతంలో సగం అన్నమాట.పై సబ్సిడీల్లో ఎరువుల సబ్సిడీలు 400కోట్లు కాగా, ఆహార సబ్సిడీలు 2,200కోట్లు.. ఈ సబ్సిడీలపై కోత విధించమని ఐ.ఎం.ఎఫ్. ఆదేశిస్తోంది. ఐ.ఎం.ఎఫ్. షరతులకు తలొగ్గి సబ్సిడీలపై కోత విధించడం లేదని ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ బుకాయిస్తున్నారు. ఆహార సబ్సిడీలు గత బడ్జెట్‌తో పోలిస్తే రూ. 400కోట్లు అంటే రూ. 2,600కోట్లకు పెంచామనీ, ప్రజాసంక్షేమాన్ని తాము విస్మరించడంలేదని వాదిస్తున్నారు. కాని రూపాయి విలువ తగ్గింపును బేరీజు వేసి చూస్తే ఈ సంవత్సరం రూ. 2,720కోట్లు కటాయిస్తే గాని గత ఏడాది సబ్సిడీతో సమానం కాదు.పెరిగే ధరలతో పోల్చిచూస్తే ఈ ఆహార సబ్సిడీ నిజవిలువ రూ. 11వందల కోట్లకు తగ్గుతుంది. కనుక ఆర్థిక మంత్రి చూపుతున్నది. అంకెల గారడీ మాత్రమే.

అదుపు తప్పిన టోకు ధరలు

1981-82ను 100గా తీసుకుంటే 1991 మార్చిలో 190.6 పాయింట్లకు పెరిగినటోకు ధరల సూచీ ఏప్రిల్‌నాటికి 192.3 పాయింట్లకు,మే నాటికి 193.5 పాయింట్లకు, జూన్ నాటికి 195 పాయింట్లకు, నవంబర్ 16కు అంతమైన వారానికి 210.4పాయింట్లకు చేరింది. గత ఏడాది ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంతో ఈ ఏడాది అదే కాలాన్ని పోల్చి చూస్తే టోకు ధరల సూచీ 183.3 పాయింట్ల నుంచి 208.9 పాయింట్లకు చేరింది. అంటే 14శాతం టోకు ధరలు పెరిగాయి. 1991-92 ఏప్రిల్ - జూన్ మాసాల మధ్య టోకు ధరల సూచీ పెరుగుదల 11.1 శాతం వుండగా వీటిలో వ్యవసాయ తదితర ప్రాథమిక వస్తువుల ధరలు 14.8 శాతం, పారిశ్రామిక వస్తువుల ధరలు 8.6శాతం, ఇంధనం, విద్యుత్ ధరలు 14.4 శాతం పెరిగాయి. 1989 ఆర్థిక సంవత్సరంలో ఏటా పెరుగుదల వరుసగా 0.8శాతం, 9.0శాతం, 3.7శాతంగా వుందంటే రెండేళ్ళలో ధరలు ఎలా పెరిగాయో ఊహించుకోవచ్చు. ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి సంతృప్తికరంగా వున్నా ఆహార ధాన్యాల ధరలు 20.8శాతం పెరిగాయి. ఈ ఏడాది మొదటి 33వారాల్లో ఆహార ధాన్యాల టోకు ధరల సూచీ 9.7శాతం పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో పెరుగుదల శాతం 8.2గా నమోదయింది.

పై టోకు ధరల సూచీననుసరించే 1991 మార్చి నాటికి ద్రవ్యోల్బణం రేటు 12.3శాతానికి పెరిగింది. ఆగస్టు మాసానికి ఇది 15.2 శాతానికి చేరి నవంబరు 16నాటికి 13.6 శాతం వద్ద నమోదయింది. ఇదిచూపి శ్రీ మన్మోహన్ సింగ్ ధరలకు కళ్ళెం వేయగలిగానని, రాగల కాలంలో అద్భుతాలు సృష్టిస్తానని అంటున్నారు. వచ్చే మార్చి నాటికి ద్రవ్యోల్బణం రేటును 9శాతానికి, ఆపై ఏడాదికి 6శాతానికి తగ్గించి ధరలు తగ్గిస్తానని అంటున్నారు. అయితే ఇటీవల ధరలు కొద్దిగా తగ్గుముఖం పట్టడానికి కారణం మన్మోహన్ మాయాజాలం ఎంత మాత్రం కాదు. పంటలు చేతికొచ్చే ఈ సీజన్‌లో ధరలు కొద్దిగా తగ్గడం ప్రతి ఏడాదీ మామూలే. జనవరి దాటితే బహుశా ఇలాంటి ప్రకటనలు చేసే అవకాశం ఆర్థిక మంత్రికి వుండక పోవచ్చు. ఒక కాలు లోటు బడ్జెట్ రొచ్చు గుంటలో, మరో కాలు ఐ.ఎం.ఎఫ్. మురుగ్గుంట్లో పెట్టి సుగంధ ద్రవ్యాల వాసననే ఆఘ్రాణిస్తున్నానంటే ఆర్థిక విధానాల గురించి అవగాహన వున్న వారెవ్వరూ విశ్వసించలేరు.

-వి. వెంకటేశ్వర్లు.

దేశసమైక్యతా సమగ్రతలకు ముప్పు

భారతదేశ సమైక్యతకు, సమగ్రతకు ముందెన్నడూ లేనంత ముప్పు నేడు ఏర్పడింది. స్వాతంత్ర్య సాధన కోసం సాగించిన పోరాటంలో నిర్మించుకోగలిగిన జాతీయ సమైక్యతా భావం కూలిపోతున్నది. వేర్పాటువాదులు ముందుకొస్తున్నారు. ఇందుకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఏకధాటిగా 40 సంవత్సరాల పాటు అధికారాన్ని చెలాయించిన కాంగ్రెసు పాలక వర్గాలు అనుసరించిన ధనాఢ్య అనుకూల ఆర్థిక విధానాలు, మరో వైపున అధికారం కోసం అనుసరించుతూ వచ్చిన సంకుచిత అవకాశవాద రాజకీయ విధానాలు అంటే ఏమాత్రం అతిశయోక్తి కాజాలదు.

ఈ కారణంగా ఇంతకుముందెన్నడూ ఎరుగని ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడంతో పాటు, అన్ని రకాల మత తత్వ దురాభిమానాలతోనూ, ప్రాంతీయ వేర్పాటు ధోరణులతోనూ నేడు దేశం కొట్టుమిట్టాడుతోంది. ఇందుతో పాటు సంఘ వ్యతిరేక శక్తులు, మాఫియా గ్యాంగులు, కొన్ని రాజకీయపార్టీల గ్రూపుల అండదండంతో గూండా గిరిని సాగించి ప్రజాస్వామ్య, మానవవిలువలన్నింటినీ గంగలో కలపడంతో అనేకచోట్ల ప్రజలు భయాందోళనలతో నిత్యమూ తమ జీవితాలను గడపవలసిన దుస్థితి ఏర్పడింది.

పంజాబ్, కాశ్మీర్, అస్సాం రాష్ట్రాల్లో వేర్పాటు ధోరణులు మిన్నంటుతున్నాయి. భాతృహంతక ఘర్షణలు రెచ్చగొట్టబడుతున్నాయి. ప్రతిరోజూ హత్యలు, ఆస్తుల విధ్వంసన, అపహరణలు పెద్ద సంఖ్యలో జరిగిపోతున్నాయి. ఆంధ్రలో నగ్జలైట్ల హత్యలు, విధ్వంసకాండలు, అపహరణలను ఆపుచేయగల శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేకుండా పోయింది. కావేరి జలాలు సమస్యతో తాజాగా తమిళ-కర్నాటక ప్రజల మధ్య జాతివిద్వేష ప్రచారాన్ని స్వప్రయోజనాల కోసం ఉభయ రాష్ట్రాల్లోని పాలక వర్గాల నాయకులు ఎలాంటి సంకోచం లేకుండా ఉపయోగించుకోవడానికి వెరవడం లేదు.

అరాచక శక్తుల చర్యలు

దేశవిభజన అనంతరం మనది సెక్యులర్ రాజ్యంగా ప్రకటించుకున్నాం. అధికారం కోసం పాలక కాంగ్రెస్ రాజకీయంగా అనుసరించిన అవకాశవాదంతో వివిధ రాష్ట్రాల్లో కులమత శక్తులకు, వేర్పాటు ధోరణులకు ప్రత్యేకంగానూ పరోక్షంగానూ చేయూతనివ్వడంవల్లనే ఈనాటికి ఆదుష్టశక్తులన్నీ ప్రకోపించి నేడీ ప్రమాదకర పరిస్థితి తెచ్చాయి. వారు సృష్టించిన సాంఘిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా అరాచక శక్తులు పెద్ద ఎత్తున ఉద్భవించడానికి అవకాశం ఏర్పడింది. తమ దోపిడిని సాగించుకోవాలని పొంచికూర్చున్న సామ్రాజ్యవాదులు వాటికి ప్రోత్సాహం ఆర్థికంగానూ, సాయుధంగానూ సహాయం చేయడానికి సిద్ధపడటంలో ఆశ్చర్యమేమీలేదు. ఇందుకు అమెరికాకు పావుగా పాకిస్తాన్ పాలకులు ఉపయోగపడుతున్నారు.

దేశం నేడు అరాచక పరిస్థితికి ఆలవాలమై శాంతి భద్రతలు మృగ్యమైనాయనేందుకు ఇటీవలనే జరిగిన సంఘటనలే ప్రబల తార్కాణం. దేశరాజధానిగా ఉన్న ఢిల్లీ నగరంలోనే గత ఆరుమాసాలుగా 327 కిడ్నాపులు జరిగాయి. రైల్వేలలో 24 మంది మృతికి, 48 మంది గాయపడేందుకు కారణమైన పలు బాంబు ప్రేలుడు ఘటనలు జరిగాయి. ఇంక కాశ్మీర్‌లో గత మూడు సంవత్సరాల కాలంలో దాదాపు నాలుగు వేల నాలుగు వందల మంది ప్రాణాలను కోల్పోయారు. ఇంక పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉగ్రవాదులుగాని, పోలీసులు, భద్రతా దళాలుగాని, అమాయక ప్రజలుగాని మొత్తం మీద అధికార లెక్కల ప్రకారమే నాలుగువేల అయిదు వందల మంది మరణించారు. ఆంధ్రలో ఇటీవల వృద్ధ కాంగ్రెస్ నాయకుడైన హయగ్రీవాచారిని నగ్జలైట్లు పట్టపగలే చంపివేయడంతో అందుకు ప్రతీకారంగా పోలీసులే పౌర దుస్తులతో వెళ్ళి పౌరహక్కుల సంఘ నాయకుడు ప్రభాకరరెడ్డిని చంపివేసినట్లు బాహాటంగా తెలియవస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరించుతున్న ఈ అవకాశవాద వైఖరివల్లనే నేడు ఉత్తర తెలంగాణా ప్రాంతంలో నగ్జలైట్ల నుండి సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయింది.

వేర్పాటువాదం, ఉగ్రవాదవాతావరణం ఈరకమైన అరాచకానికి, భీతావాహక పరిస్థితులు కొనసాగుతూ వుండగా మరో వైపున ఈ ఏడాదిలోనే 2,448 వరకట్నం హత్యలు, 5,916 మానభంగాలు, దళితులపై 1,8000 దాడులు జరిగినట్లు లోకసభలో వెల్లడించిన సమాచారాన్ని బట్టే తెలుస్తోంది. అదేరకంగా గత సంవత్సరం రథయాత్రలతో చెలరేగిన మతకలహాల కారణంగా 1,100 మంది అమాయకులు ప్రాణాలను కోల్పోయారు. వారు ఎలాంటి రాజకీయాలకు సంబంధించినవారు కాకపోయినా హిందువులుగానో, ముస్లింలుగానో పుట్టిన కారణంగానే ఈ విధంగా మత దురభిమానానికి గురయ్యారు.

మనదేశ సమైక్యతా సమగ్రతలకూ, మనం కోరుకొన్న ప్రజాస్వామ్యానికీ, లౌకికతత్వానికి నేడీవిధంగా ప్రమాదం ముంచుకొచ్చిందంటే. అందుకు ఇంతకాలంగా దేశాన్ని పాలించిన కాంగ్రెసు నాయకత్వ అవకాశావాద దుష్టపరిపాలనే కారణమనేందుకు కాశ్మీర్, పంజాబ్, అస్సాంలలోనూ మరికొన్ని

ఇతర ప్రాంతాల్లోనూ వేర్పాటువాద, మత దురాభిమాన ధోరణులే పునాది అనేందుకు ఇటీవల చరిత్రే తార్కాణం.

పంజాబు సమస్య

దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడితేనే ప్రజల భాషలో పరిపాలనా–విద్యాబోధన సౌకర్యం ఏర్పడుతుందని వారి భాషా సంస్కృతులు వర్ధిల్లగలవని జాతీయోద్యమ కాలంలోనే గాంధీజీ చేసిన ప్రబోధాన్ని తీరా స్వాతంత్ర్య వచ్చి అధికారాన్ని స్వీకరించిన నెహ్రూ, పటేల్‌తో సహా కాంగ్రెస్ నాయకత్వం త్రోసిపుచ్చగా, పోరాడి సాధించుకోవలసి వచ్చింది. ఆంధ్రతో ప్రారంభమైన భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం సాగిన పోరాటాన్ని పంజాబ్ ప్రజల కూడా సాగించవలసి వచ్చింది. తీరా పంజాబ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ రాష్ట్రంలో ప్రజాబలంగల అకాలీలు అధికారంలోకి రావడం కాంగ్రెసు నాయకత్వానికి గిట్టక తామే ఆ రాష్ట్రాన్ని యేలాలనే దురుద్దేశ్యంతో వారిలో విభేదాలు సృష్టించడానికి చేయని కుతంత్రాలంటూ లేవు. చివరికి భింద్రన్‌వాలే అనే భూతాన్ని కాంగ్రెసు స్వయంగా సృష్టించగా, అతడే పంజాబ్ సిక్కుల్లో మత దురాభిమానాన్నీ, ఏర్పాటుధోరణినీ ప్రేరేపించడం జరిగింది. ఆతరువాత ఇందిరాగాంధీని ఆమె రక్షకభటులే కాల్చి చంపడంతో, ఆ కక్షతో ఢిల్లీలో అనేక మంది సిక్కులను ఊచకోత కోయడానికి కాంగ్రెసు నాయకులే కారణభూతం కావడంతో, పంజాబ్ ప్రజలు కాంగ్రెసు పాలకుల పట్ల, కేంద్రంపట్ల విద్వేషాన్ని పెంచుకోవడం సంభవించింది. ఆ తరువాత రాజీవ్–లోంగోవాల్ మధ్య జరిగిన ఒప్పందాన్ని సహితం అమలు జరవకుండా, హర్యానా ఎన్నికల్లో లబ్ధిపొందాలన్న దుష్టబుద్ధితో ఎన్నికైన బర్నాలా ప్రభుత్వాన్ని రద్దు చేయడం, ఢిల్లీ హత్యలకు కారణభూతులైన వారిని శిక్షించకపోవడం, ఇలా అనేక ఘటనలు పంజాబ్‌ను నేడు కల్లోల పరిస్థితులకు తీసుకొనివచ్చిందనేది పరమ సత్యం.

కాశ్మీర్ సమస్య

అదే విధంగా మత దురభిమానం ఉధృతంగా ప్రజలను ఆవహించి దేశం రెండుగా విభజించబడినప్పుడు సహితం ముస్లిమ్ ఛాందస భావాలతో కొట్టుకొని పోకుండా సెక్యులర్ భారతంలో వుండటానికి సిద్ధపడిన కాశ్మీర్ ప్రజలను కాంగ్రెస్ పాలకులు తమ సంకుచిత రాజకీయాలతో దూరం చేసుకున్నారు. జనతా ప్రభుత్వం అధికారంలో వచ్చేంత వరకూ అక్కడ బూటకపు ఎన్నికలు జరిపి, తన తైనాతీలనే అధికారంలో వుంచారు. మెజార్టీతో డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా ఎన్నికై ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగా, ఆయనను పదవీభ్రష్టుణ్ని చేసి, మత దురభిమానులు గల ఫిరాయింపుదార్ల ప్రభుత్వాన్ని గద్దెనెక్కించినప్పటి నుండి కాశ్మీర్ ప్రజల్లో వేర్పాటు ధోరణులు ప్రబలంగా చోటు చేసుకున్నాయి. అవి ఆనాటికానాటికి పెచ్చరిల్లి నేడు పాకిస్తాన్‌లో చేరిపోదామని, లేదా స్వతంత్ర కాశ్మీర్ రాజ్యాన్ని నెలకొల్పుకొందామనే అభిప్రాయాలు నేడు కాశ్మీరీ ప్రజల్లో బాగా వ్యాపించాయి. కాశ్మీర్ భారత దేశంలో విలీనమైనప్పుడు రాజ్యాంగంలో దానికి పొందుపచబడిన ప్రత్యేక హక్కులను సహితం క్రమక్రమంగా తగ్గించడం కూడా ఆ రాష్ట్ర ప్రజల్లో అనుమానాలకు తావు ఏర్పడింది. ఈ విధంగా గుత్తాధికారం కోసం అనుసరించిన అవకాశవాద దుష్ట విధానాలే కాశ్మీర్ ప్రజలను భారత ప్రధాన స్రవంతి నుండి దూరం చేసుకొన్నదనేది దాచేస్తే దాగని సత్యం.

కుల, మత శక్తులతో పొత్తు

ఇంక ప్రతిపక్షాలను అధికారంలోకి రాకుండా చేసి, అన్ని రాష్ట్రాల్లోనూ తానే కలకాలం గుత్తాధికారాన్ని చెలాయించాలనే ప్రజాస్వామ్య విరుద్ధమైన దుర్బుద్ధితో కులమత శక్తులతో కాంగ్రెస్ పాలకులు పొత్తుపెట్టుకోవడం వారికి మొదటనుండి నైజమైంది. కేరళలో ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయడానికి క్రైస్తవ, నాయర్ సంఘాలతో ఏకమై ఆందోళన సాగించి రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించడం ద్వారా తన లక్ష్యాన్ని సాధించుకున్నారు. ఈ నాటికి ఆ రాష్ట్రంలో ముస్లిమ్ లీగ్‌తో కలిసి అదే విధమైన అవకాశ విధానాన్ని సాగించుతున్నారు. మహారాష్ట్రలో శివసేనతో, అస్సాంలో వేర్పాటువాదులతో, తమిళనాడులో అన్నా డి.ఎం.కె.తో – ఇలా వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాల విచ్ఛిన్నకర శక్తులతో ఏకమై మత దురభిమానాన్ని, వేర్పాటు వాదాన్ని, అరాచకాన్ని పెంచడానికి కాంగ్రెస్ దోహదపడింది.

బి.జె.పి. విశ్వరూపం

ఇంక యిప్పుడు భారతీయ జనతా పార్టీ హిందూ దురభిమానాన్ని రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని కైవశం చేసుకోగలనని ఆశపడుతున్నది. అయోధ్య యాత్ర తనకు లోక్‌సభలో రెండోస్థానాన్ని తెచ్చి పెట్టినందున యిప్పుడు ఏకతా యాత్రతో తన నిజ లక్ష్యమైన హిందూ రాజ్యస్థాపన కనుచూపు మేరలో గలదని కలలు గంటున్నది. అందువల్లనే ఆర్.ఎస్.ఎస్. నాయకత్వంలో తన కార్యక్రమాలను బాహాటంగా కొనసాగించడానికి నేడు పూనుకున్నది. దాని నిజ స్వరూపం ఇటీవలనే ఆర్.ఎస్.ఎస్. పత్రికల్లో ఒకటైన "చిరైవైతి" ప్రచురించిన ఒక వ్యాసంలో స్పష్టంగా బయటపడింది. ఇందుకు ఆ వ్యాసంలో స్పెయిన్ ఇండియాతో పోల్చబడింది. స్పెయిన్‌ను క్రైస్తవులు జయించి ఆక్రమించుకొన్నప్పుడు గ్రెనెడాలోని ముస్లిమ్ రాజ్యాన్ని అంతరింప జేసినప్పుడు ముస్లిమ్‌లకు ఆక్రమణదారులు మూడు షరతులు పెట్టారు. వారు దేశాన్నుండి వైదొలగిపోవాలి. లేదా క్రైస్తవ మతాన్ని స్వీకరించాలి లేనిచో వారందరిని చంపివేస్తామని తెలిపారు. దానితో ముస్లిమ్‌లలో అత్యధికులు క్రైస్తవమతాన్ని స్వీకరించారు. అలాంటి షరతులనే ఇండియాలో ముస్లిమ్‌లకు పెట్టాలని ఆ వ్యాస రచయిత సూచించారు.


Wish you a Happy New Year
THE BOMBAY DYEING SHOP
MAMATA EXTENSION
AT KHAMMAM
Ph: 8643
EX: 2
MAMATA
CLOTH STORES PVT LTD,
MANAGEMENT:
KUNCHAKARRA BHAKTA VATSALA RAO-SONS
• RAMESH
• NAGESH
• SATEESH
SITA SHOPPING COMPLEX
KAMAN BAZAR, KHAMMAM-507001
S.S.UDAY

మన అన్నదాతకు చేయూత నివ్వండి.
మీకు మీరు సాయంచేసుకోండి.

కిసాన్ వికాస పత్రంలో
మదుపు పెట్టండి.

మనకు
ఆహారాన్ని
అందించే

రైతు కృషికి దోహదం
చేయండి.
ఇంకా మీ డిపాజిట్టు
ఐదున్నర సంవత్సరాలలో
రెట్టింపు అవుతుంది-
భద్రత కావాలని
కోరుకునే మీవంటి వారికి
ఇంతకంటే ఏంకావాలి.

కిసాన్ వికాస పత్రం ప్రత్యేకాంశాలు

- పెట్టుబడిపై పరిమితి లేదు
- రెండున్నర సంవత్సరాల గడువు తరువాత
- సొమ్ము తిరిగి తీసుకొన వచ్చు

మీ పెట్టుబడి రైతుకు సాయపడే ప్రణాళిక
ప్రాజెక్టులకు వినియోగించడం జరుగుతుంది.

FRONTLINE



ఇతర వివరాలకు
మీ దగ్గరలో ఉన్న పోస్టాఫీసు.
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తాసిల్దారు
జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు అధికారి.
లేదా అధికారిక ఏజెంటును సంప్రదించండి.

కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు.
పదవీ రీత్యా ప్రభుత్వ కార్యదర్శి
ఆర్థిక, ప్రణాళిక (ఆర్థిక విభాగం) శాఖ.
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్-500 001
ఫోన 232939/234412

మా భద్రతే మా లక్ష్యం

అంటే నేడు బి.జె.పి. అంత బాహాటంగా చెప్పకపోయినా మన దేశంలోని ముస్లిమ్‌లు హిందువుల్లాగా ఆచార వ్యవహారాలను పాటించాలి లేదా పాకిస్తాన్‌కు తరలిపోవాలన్నది ఆర్.ఎస్.ఎస్. ధ్యేయమనేది స్పష్టం. ఇందుకు వారిప్పుడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అయోధ్య రామజన్మభూమి సమస్యను ముందుకు తెచ్చి రాముడి పేరుతో హిందువులను సంఘటితపరచాలని నిర్ణయించుకున్నారు. ఈ సమస్యపై నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి సిద్ధమైన సంగతి మనకు తెలిసింది.

అర్థంలేని విశ్వాసాలు

శ్రీరాముడు జన్మించిన స్థలంలో ముస్లిమ్‌లు బాబ్రీ మసీదును నిర్మించారని ఆర్.ఎస్.ఎస్. సోదర సంస్థ విశ్వ హిందూ పరిషత్ వాదిస్తున్నప్పుడు దానికి బి.జె.పి. వంతపాడుతోంది. కనుక మసీదును కూలదోసి మందిరాన్ని నిర్మించాలని రామజన్మభూమి ముక్తి యజ్ఞ సమితి ప్రయత్నాలను సఫలం చేయడానికి నేడు యు.పి.లో గల బి.జె.పి. ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత నిస్తోంది. శ్రీరాముడు త్రేతాయుగంలో జన్మించాడని ఇతిహాస పురాణాలు చెపుతున్నాయి. అంటే పది లక్షల సంవత్సరాల క్రితం రాముడు జన్మించాడని చెప్పవలసి వస్తుంది. "ఆనాడు భూగోళం మంచు కొండలతో నిండివుంది. ముప్పైవేల ఏళ్ళ క్రితం వరకూ ఆదిమానవులు పుట్టనేలేదు" అని మానవ వికాశ పరిణామ శాస్త్రవేత్తలు చెపుతున్నారు. కనుక పది లక్షల సంవత్సరాల క్రితం శ్రీరాముడు జన్మించాడని ఎలా చెప్పగలం?

ఇది ఎలా సాధ్యమని చరిత్రకారులు, శాస్త్రవేత్తలు ప్రశ్నించితే అది "మా విశ్వాసమని" వారు చెపుతారు. చరిత్రలో మతాల వ్యాప్తి సంబంధంగా ఎన్నో పరిణామాలు జరిగాయి. అనేక బౌద్ధాలయాలు ఆ తరువాత హిందూ దేవాలయాలుగా మార్చబడినట్లు చరిత్ర కారులు సాక్ష్యాధారాలతో తెలుపుతున్నారు. మరి యిప్పుడు వాటిని తిరిగి బౌద్ధారాములుగా మార్చడానికి ఈ హిందూ మతోన్మాదులు అంగీకరించుతారా? అందుకనే యిటీవల మన పార్లమెంటులో 1947 ఆగస్టు 15వ స్వాతంత్ర్యం వచ్చే ముందు ఏ దేవాలయాలు, లేదా ప్రార్థనా మందిరాలు వున్నాయో వాటిని యధాతథంగానే వుంచాలన్న తీర్మానాన్ని చేసింది. ఇకముందు యిలాంటి తగాదాలు లేకుండా నివారించుదామనే భావంతో బి.జె.పి. వ్యతిరేకించినప్పటికి తతిమ్మా అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు ఆ తీర్మానాన్ని ఆమోదించింది.

వాస్తవానికి ఈ రామజన్మ భూమి సమస్య ఎన్నో ఏండ్ల తరబడి మరుగున పడివుండగా, దాన్ని తలుపులు తెరిపించి చిచ్చు రగిల్చింది కాంగ్రెసే. దాన్ని అయోధ్య రథయాత్ర ద్వారా బి.జె.పి. సొమ్ము చేసుకొని హిందూ దురభిమానాన్ని రెచ్చగొట్టి గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాపితంగా ఓట్లను, సీట్లను హెచ్చుగా గడించుకోగలిగింది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగానే కాక నాలుగు హింది రాష్ట్రాల్లో అధికారాన్ని సైతం కైవసం చేసుకోగలిగింది.

ఇంక యిప్పుడు కన్యాకుమారి నుండి శ్రీనగర్ వరకూ 15000 కిలోమీటర్ల దూరం రథయాత్రను సాగించి, మార్గంలో హిందువులంతా ఏకం కావాలనే శ్రీనగర్ లాల్‌చౌక్‌లో జాతీయ జెండాను ఎగరవేస్తామని బి.జె.పి. అధ్యక్షుడు డాక్టర్ మురళీ మనోహర్ జోషి ప్రచారం చేస్తున్నారు. ఈ రథయాత్ర 14 రాష్ట్రాల గుండా సాగుతుంది. దేశ సమైక్యత కోసం ఈ రథయాత్రని చెపుతున్నప్పటికి, హిందూ నినాదాలతో సాగుతుంది గాబట్టి యితర మతాల వారితో ముఖ్యంగా ముస్లిమ్‌లతో సంఘర్షణలు జరిగే ప్రమాదం లేకపోలేదు. కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలు ఈ ప్రమాదాన్ని గురించి హెచ్చరిక చేసినా, పార్లమెంటులో దాని దుష్ఫలితాలను గురించి ఆందోళన వెలిబుచ్చినా బి.జె.పి. ఈ రథయాత్ర కొనసాగింపుకే నిశ్చయించింది.

దేశాన్ని చీల్చే హిందూరాజ్య నినాదం

బి.జె.పి. హిందూ రాజ్య నినాదాన్ని ముస్లిమ్, క్రైస్తవ, సిక్కు మతాలకు చెందినవారే గాక హిందువుల్లోనే వున్న విపరీతమైన వివక్షతకు అత్యాచారాలకు గురవుతున్న హరిజన, గిరిజన, తదితర బడుగు వర్గాలు వ్యతిరేకించి తీరుతాయి. ఇందుకు కారణం అసమానత్వాలను పెంచి పోషించే వర్ణ వ్యవస్థను యధాతథంగా కొనసాగించాలనేదే ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం. అందువల్ల హరిజన గిరిజనులకు కేంద్ర ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న వి.పి.సింగ్ ప్రభుత్వ ప్రతిపాదనకు భిన్నంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఎల్.కె. అద్వాని అయోధ్య యాత్రను సాగించి ఆ ప్రభుత్వ పతనానికి కారకు డయ్యాడనేది అందరికీ తెలిసిందే. కనుక హిందువుల ఐక్యత అనే వారి ప్రచారం కూడా వంచన తప్ప మరేమీకాదు.

ఈనాడు మన దేశంలో మెజార్టీ హిందూ రాష్ట్రాలే గాక ఈశాన్య భారతంలో మూడు క్రైస్తవ మెజార్టీ రాష్ట్రాలు, సిక్కులు మెజార్టీగా వున్న పంజాబు రాష్ట్రం, ముస్లిమ్‌లు అత్యధిక మెజార్టీగా వున్న కాశ్మీర్, క్రైస్తవులు గణనీయ సంఖ్యలో వున్న కేరళరాష్ట్రం వున్న విషయం గమనంలోకి తీసుకోవాలి. కనుక పరోక్షంగానైనా ముందుకు తీసుకొని రాబడుతున్న హిందూ రాజ్య నినాదం మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికే ఉపయోగపడుతుందనేది నిర్వివాదాంశం.

బి.జె.పి. తన ఏక్‌తా యాత్రను హిందూ నినాదాలతో కాషాయి వలంటీర్లతో ముస్లిమ్‌లు అత్యధిక సంఖ్యలో గల కాశ్మీర్‌లో ప్రవేశించి, శ్రీనగర్‌లో జాతీయ పతాకాన్ని ఏకపక్షంగా ఎగరవేసే ప్రయత్నాన్ని నేడున్న పరిస్థితుల్లో కాశ్మీర్ ప్రజలు తమపై దాడిగా భావించినా ఆశ్చర్య పడవలసిన అవసరంలేదు. ఇది మరింతగా వారిని తతిమ్మా దేశంతో

వేరుపరుస్తుంది. అందువల్లనే పత్రికలు, దేశంలో తతిమ్మా అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు బి.జె.పి. యాత్ర వలన కాశ్మీర్‌ను మరింత దూరం చేసుకొనే ప్రమాదం గలదని ఆందోళన వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు.

కాశ్మీర్ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని కాపాడేందుకు మన రాజ్యాంగంలో 370వ అధికరణ వుంది. దానితో పాటు వారి అసంతృప్తిని తొలగించేందుకు భారత దేశంలో కాశ్మీర్ ప్రజల భాషా సంస్కృతులకు, ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి పరిపూర్ణమైన రక్షణ వుండగలదని వారికి పూర్తిగా విశ్వాసాన్ని కల్పించి వేర్పాటు ధోరణులకు వారు మరలకుండా చేయాలని ఒక వైపున ప్రయత్నాలు జరుగుతూ వుండగా, యిప్పుడు వున్న 370 అధికరణనే తొలగించాలని బి.జె.పి. నినాదమిచ్చి కాశ్మీర్ ప్రజలను మనలనుండి దూరం చేయడానికి యత్నించుతున్నది. బి.జె.పి. నేడు అనుసరించుతున్న విధానం మూలంగా 'హిందూ దేశ భక్తి' "సిక్కు జాతీయత", "ముస్లిమ్ ఛాందసత్వం", "క్రైస్తవ పాశ్చాత్య అనుకూలత" పెరిగి మన దేశాన్ని విచ్ఛిన్నంచేసి తీరుతాయి. హిందూ మత తత్వాన్ని రెచ్చగొడితే అందుకు ప్రతికూలంగా యితర మతాలవారు సంఘటితపడి తమ అస్థిత్వాన్ని కాపాడుకొనేందుకు ప్రయత్నించడం అనివార్యమవుతుంది. ఇది అంతర్గత సంఘర్షణలకు దారితీస్తుంది. కనుక దేశ సమైక్యతను వాంచించే దేశ భక్తులంతా బి.జె.పి. విచ్ఛిన్న ప్రయత్నాలను ఏకోన్ముఖంగా ఎదుర్కొనవలసిన అత్యావశ్యకత నేడు ఆసన్నమైంది. నేడు కావలసింది దేశ ప్రజల ఆర్థిక, సాంఘిక అభ్యున్నతిగాని మత దురభిమానం కాదనేది విస్పష్టంగా ప్రజలకు తెలియ చెప్పవలసిన అవసరం వుంది.

తీసుకోవలసిన చర్యలు

దేశ సమైక్యతా సమగ్రతల రక్షణ కోసం, దేశంలో సెక్యులర్, ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడేందుకు సత్వరం ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకోవడం అవసరం.

బాబ్రీ మసీదు - రామజన్మ భూమి వివాదం సంప్రదింపుల ద్వారా శాంతియుత పరిష్కారానికి పునుకోవాలి, లేదా కోర్టు తీర్పుకు అందరూ కట్టుబడాలి. అదే సందర్భంగా యితర దేవాలయాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించి 1947 ఆగస్టు 15 నాటి పరిస్థితిని యథాతథంగా కొనసాగించాలన్న పార్లమెంటు చట్టాన్ని అమలు జరపాలి.

సమాజంలో అసమానతలను తొలగించేందుకు, హేయమైన అస్పృశ్యతను రద్దు చేసేందుకు, వెనుకబడిన కులాల సత్వర అభివృద్ధికి కొంత వరకు దోహదపడే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ప్రతిపాదన ఆధారంగా ఏకాభిప్రాయాన్ని సాధించి అమలు జరపాలి.

ఈనాడున్న మితిమీరిన కేంద్రీకరణకు స్వస్తి చెప్పి అన్ని రాష్ట్రాలకు యితోధికంగా రాజకీయ ఆర్థిక వనరులను, అధికారాలను కల్పించుతూ కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పునర్వ్యవస్థీకరించాలి.

పంజాబు, కాశ్మీర్, అస్సాం రాష్ట్రాల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించి, ఆ ప్రాంతాల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి తొలగించి వారిలో విశ్వాసాన్ని కలిగించి, ఆ రాష్ట్రాల ప్రజలను ప్రధాన జాతీయ స్రవంతిలో తీసుకుని రావడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

అదేవిధంగా నేడు అన్ని రంగాల్లో ప్రమాదకరంగా పరిణమించిన హింసాయుత వాతావరణాన్ని అంతంచేసి, స్త్రీలు, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను కఠిన చర్యల ద్వారా తుద ముట్టించడానికి ప్రభుత్వంతోపాటు అన్ని పార్టీలు కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలి.

మత దురభిమాన శక్తులను, సంఘవ్యతిరేక శక్తులను, మాఫియా గ్యాంగులను అంతం చేసి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో న్యాయంగానూ, స్వేచ్ఛగానూ జరిగేటట్లు అవసరమైన చర్యలను తీసుకోవాలి. ఎన్నికల్లో అవాంఛనీయమైన ధోరణులను అరికట్టేందుకూ, సాధ్యమైనంతవరకు కుల, మత, ధనాఢ్య ప్రభావాలకు తావు లేకుండా నివారించేందుకు, చట్ట సభల్లో నిజమైన ప్రాతినిధ్యం వివిధ రాజకీయ పార్టీలకు లభింపజేసేందుకు దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలి.

ఈ కనీస కర్తవ్యాలను నిర్వహించడం ద్వారా మాత్రమే నేడున్న హింసావాతావరణాన్ని తొలగించి, మన దేశసమైక్యతా, సమగ్రతలను, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలం.

—వి.ఆర్. బొమ్మారెడ్డి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో



సంధ్యా ఆయిల్ & జనరల్ మర్చంట్స్

గాంధీచౌక్, ఖమ్మం-507003

G.N. ఆయిల్ & ఆయిల్

కేక్ వగైరా లభ్యమగును.

ఢిల్లీలో షాపింగ్

ఢిల్లీలోని వివిధ మార్కెట్లలో హోల్‌సేల్ మార్కెట్లు లోపలి సందులలో ఉంటాయి. అక్కడ పరిసర ప్రాంతాలలో ఉత్పత్తి చేసినవి అమ్ముతారు. లోకాలిటీ మార్కెట్లు ప్రతి సందులోనూ వుంటాయి. తాత్కాలిక అవసరాలకు, రవాణా ఖర్చులు తగ్గుతాయి కనుక కొనుక్కోవచ్చు. ధరలు చాలా చౌకగా వుంటాయి. అయితే బ్రాండ్ నేమ్ వున్న వాటి ధర మారదు. అందువలన ఎక్కడైనా బ్రాండ్ నేమ్ ధరలు ఒకటే, మిగతావాటి కొరకు పై మార్కెట్లకు వెళతారు. ముఖ్యంగా రెడీమేడ్ గార్మెంట్స్, అలంకరణ వస్తువులు, ప్రజెంటేషన్ ఆర్టికల్స్ మొదలగునవి.

వినిమయదారుకు అందుబాటులో వున్న

చిన్న తరహా పరిశ్రమలు

ఈ మార్కెట్లలో దొరికే చాలా వస్తువులు ఢిల్లీ పరిసరాలలో తయారు చేయబడినవి. స్మాల్ స్కేల్ పరిశ్రమలు విపరీతంగా ఢిల్లీ పరిసరాలలో అభివృద్ధి అయ్యాయి. ఈ చిన్న తరహా పరిశ్రమలు వర్కుషాపులలోనేకాక ఇండ్లకు ముడి సరుకులు తీసుకొనిపోయి, తయారు సరుకులను ఇస్తారు. అంటే దన్తులు కటింగులు తీసుకొనిపోయి కుట్టి తీసుకొని వస్తారు. తోళ్ళ ముక్కలు తీసుకొనిపోయి చెప్పులు కుట్టి తీసుకువస్తారు. ఫర్నిచర్ వివిధ భాగాలు తీసుకొని వెళ్ళి బిగించి తీసుకువచ్చి షోరూమ్‌లకు సప్లై చేస్తారు. ఆ విధంగా ఈ వినిమయ సరుకుల తయారీలో కుటుంబ సభ్యులంతా పాల్గొంటారు.



సరుకు తయారీ ఢిల్లీ బోర్డర్ హర్యానాలోను, గజాబాద్‌లోను, యమునానది ఆవలి ఒడ్డునవున్న కాందిశీకుల ఇండ్లలోనూ, వివిధ మొహల్లాలలోనూ, పరిశ్రమ కేంద్రాలలోను ఎక్కువగా తయారు అవుతున్నాయి. ఇవి అన్నీ చిన్న తరహా పరిశ్రమలలో తయారైన వినిమయ సరుకులలోనూ, అంటే సూది నుండి టి.వి. వరకు, బ్రష్‌ల దగ్గర నుండి వివిధ బక్కెట్ల వరకు, హేండ్ బ్యాగ్‌లాంటి వివిధ సామానులు, కరెంటు స్విచ్‌ల నుండి వివిధ ఫ్యానులు, లైట్ల నుండి వివిధ మోటార్లు, జనరేటర్ల వరకు, పైపుల నుండి పంపుల వరకు, జేబురుమాలు నుండి లేటెస్టు ఫ్యాషన్ దుస్తుల వరకు ఒకటేమిటి పెద్ద కంపెనీలలో అమ్మే బ్రాండ్ నేమ్ లాంటివన్నీ దొరుకుతాయి. కావాలంటే బ్రాండ్‌నేమ్‌వేసి వివిధ మార్కెట్లకు సప్లై చేస్తారు. అందువలన నాణ్యతలో అనుభవం, ధరలు గురించిన అనుభవం రావాలి. లేకపోతే రూపాయి సరుకు పది రూపాయలవుతుంది. పెద్ద కంపెనీలు క్వాలిటీ కంట్రోలుతో వదలివేసిన సరుకులు రైజెల్స్ ఇస్తారు.

ఢిల్లీలో వుండే మనవారలలో చాలామంది బేరాలాడే ఓపికలేక బ్రాండ్‌నేమ్ వున్నవి కొంటారు. అయితే చాలా మంది ఎంతో ఓపికతో ఈ మార్కెట్లకు వెళ్ళి శ్రద్ధతో సరుకులు కొంటారు. కనుక కొత్తగా వెళ్ళిన మాలాంటి వారు అనుభవం వున్న వారితో వెళితే ధరలలో చాలా తేడాలు కనపడి చాలా చౌకగా దొరుకుతాయి.

ముఖ్యంగా "జనపత్" లో ఉండే ధరలకు "కరోల్‌బాగ్"లో ఉండే ధరలకు "పంచగుహస్"లో ఉండే ధరలకు ఎంతో తేడా వుంటుంది.

చిన్న పరిశ్రమల అభివృద్ధి మార్కెటింగ్

వ్యూహాన్ని బట్టి వుంటుంది. పేరున్న పెద్ద కంపెనీల పోటీని తప్పించుకొని నిలదొక్కుకోవాలంటే చిన్న పరిశ్రమలు బహు జాగ్రత్తగా వ్యూహం రచించుకోవాలి. ఆ వ్యూహ రచనలో ఢిల్లీలోని చిన్న పరిశ్రమలు విజయవంత మయ్యాయనిపిస్తోంది. చాందినీ చౌక్ మొదట్లో వున్న లజపతిరాయ్ మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ పరికరాల షాపులు ఎన్నో వున్నాయి. వెళ్ళగానే ట్రాన్సిష్టరు కేటలాగులు చూపిస్తారు. మనకు కావల్సిన డిజైనుచెప్పి మార్కెటు అంతా ఒక గంటలో తిరిగివస్తే టు బాండ్ రేడియో టేప్ రికార్డరు తయారు చేసి ఇస్తారు. రికార్డు చేసిన టేపులు చాలా చౌకగా ఇస్తామన్నారు. టేపులు లైబ్రరీ కొరకు పనికివస్తాయని, 2 లేక 3 దఫాలలో చెడి పోవచ్చునని చెప్పారు.

విద్యుత్ పరికరాల హోల్‌సేల్ మార్కెటుకు వెళ్ళాం. అక్కడ మార్కెటు రేట్లు నిర్ణయించబడి వుంటాయి. అలంకరణ లైట్లు చాలా మార్కెట్లలో దొరుకుతాయి. కాఫీ, టీ, పెర్‌కొలేటర్, బ్రెడ్ రోష్టరు మొదలగునవి అన్నీ చౌకధరలలో దొరుకుతాయి. ఫ్యానులు, ట్యూబ్‌లైటు ఫిటింగ్స్, వాటర్‌కూలర్‌పంపులు మొదలైనవన్నీ దొరుకుతాయి. కొంచెం ముందుకుపోయి మసీదు దగ్గరవున్న "సాలివిరి మార్కెటులో నీళ్ళ పంపులు, ప్లంబరు సామానులు హోల్‌సేల్‌గా అమ్ముతారు. ప్రతిది మూడుసామాన్లు కొనాలి. మూడవ వంతు ధరలకు దొరుకుతాయి. కొంత ముందుకుపోయి రైల్వే లైనుపైన బ్రిడ్జి దాటితే "సదరు మార్కెటు" వుంది. ఇక్కడ దొరకందిలేదు. హోల్‌సేల్ రేట్లకు అమ్ముతారు. నాణ్యత, సెలక్షను, అనుభవం ఉంటే మంచివి ఎన్నిక చేసుకోవచ్చు.

మన చిన్న తరహా పరిశ్రమలు ఇలాంటి హోల్‌సేల్ మార్కెట్లను ఎలా అభివృద్ధి చేసుకోవాలి? ట్రేడ్‌మార్కు పేరుతో అధిక లాభాలుపొందే పెద్ద సంస్థల పోటీ ఎలా తట్టుకోగలగాలి? అన్నది మన చిన్న తరహా పరిశ్రమలు ఆలోచించాల్సిన విషయం. టెక్నాలజీ అభివృద్ధి పరచుకోవాలి. వ్యాపార అనుభవం పెంచుకొంటూ, మార్కెటులో నిలబడే వ్యూహం చిన్న పరిశ్రమలు పెంచుకోవటం ఈ దశలో అవసరమే. అందుకు ప్రాంతీయ ఎగ్జిబిషన్లు వాడుకోవచ్చు. అప్పుడే ఢిల్లీ మార్కెటులాగా బ్రాండ్ పేరున్న వారితో పోటీపడతారు. నకిలీ సరుకు అన్న అపవాదు పూర్తిగా నిజంకాదు. నేను ఈ మార్కెటులకు వెళ్ళినపుడు గమనించాను. పెద్ద కంపెనీలు క్వాలిటీ కంట్రోలుతో మంచివి ఎన్నుకోవడానికి ప్రయత్నిస్తారు. అవే మనం పేరున్న కంపెనీ పేరు వేసుకుంటారు.

పంచగుహన్, కరోల్‌బాగ్‌లలో మధ్య తరగతి వారు ఎక్కువగా వుంటారు. చాందినీ చౌక్ ఏరియాలలో మెయిన్ రోడ్డు మీద అమ్మే వారిని వదిలివేస్తే లోపల ఎంతో హోల్‌సేల్

మార్కెటు వుంది. విజయవాడ ధరలతో పోలిస్తే మూడవ వంతుకు వస్తాయి. నాణ్యత అనుభవం ఉంటే షాపుల్లోను, పేవ్‌మెంట్ మీద ఉండే సరుకులకు తేడా అర్థమవుతుంది. సరుకులు బేరం చేయటంతో పాటు అవి దొరికే చోటు తెలుసుకోవాలి. క్వాలిటీనిబట్టి హోల్‌సేల్ మార్కెట్లో రేట్లు వుంటాయి. అది అర్థం చేసుకోలేకపోతే అంతా మోసమే. లేటెస్టు ఫ్యాషన్లు తెలియకపోతే దుస్తులలోను, ఇతర ఫ్యాషన్ వస్తువులను పాత ఫ్యాషన్లు చౌకగా అమ్ముతారు. దానిని 'సేల్' అంటారు. అవి విజయవాడలో లేటెస్టు ఫ్యాషనుగా చెలామణి అవుతాయి.

షాపింగులో వివిధ స్థాయిలు

ఉత్పత్తిదారులు సరుకు తయారు చేసి పైన వివరించిన విధంగా హోల్‌సేల్ మార్కెట్లలో అమ్ముతారు. అక్కడ నుంచే వివిధ మార్కెట్లలో రిటైల్ షాపుల వారు కొనుగోలు చేసి అమ్ముతారు. విజయవాడ వరకు రాకుండానే అక్కడ మార్కెట్లలోనే రెట్టింపు తేడా వుంటుంది. ఢిల్లీలో వివిధ రకాల వస్తువులు వేరు వేరు మార్కెట్లలో తక్కువ ధరకు దొరుకుతాయి. ఢిల్లీ మార్కెటులో వస్తువుల ధరలు స్టెప్ బై స్టెప్ లాగా ఉండటం, అంటే ఉదాహరణకు పర్సుల ధరలు

తీసుకుందాం. కరోల్‌బాగ్‌లో ఒక పర్సు వెల రు. 15 వుంటే అదే పర్సును ఆయా లోకాలిటీ మార్కెట్లను బట్టి వెల మారిపోతూ వుంటుంది. కన్నాట్‌ప్లేస్‌లో అదే పర్సు వెల రు. 25 - 35 మధ్య వుండవచ్చు. బేరం ఉండదు. ఈ ఏరియాకి కొంచెం అప్పర్ మిడిల్ క్లాసు వారు వస్తారు కాబట్టి ఇక పాలికా బజారులో ఈ పర్సు విలువ రు. 25 చెబుతారు. అయితే ఈ బజారులో మనం బేరమాడి రు. 18 లేక 20 రూపాయలకు కూడా కొనవచ్చు. గ్రేటర్ కైలాష్ మార్కెటులో అదే పర్సు రు. 40కి తక్కువ వుండదు. ఈ మార్కెటు హైసొసైటీ వారిది. బేరానికి తావులేదు.



అక్కడి వారు చెప్పేది చూస్తే కరోల్‌బాగ్ నుండి హోల్‌సేల్‌గా రెడీమేడ్ గార్మెంట్సు, పిన్నులు, ఇతర కాస్మెటిక్సు తెచ్చి ఆయా ఏరియా మార్కెట్లను భట్టి ధరలు ఫిక్స్ చేస్తారు. ఈ విధంగా ఒక్కొక్క మార్కెటులో ఒకే వస్తువు ధర మారుతూ వుంటుంది. ఈ మార్కెట్లలో లేటెస్టు స్టయిలువి దొరుకుతాయి. కొంచెం పాతబడి పోయినవి, రిజెక్టు సేల్ షాపులలో సగం రేటుకు వస్తాయి. కొనుక్కొనే వారు ఈ తేడాను, క్వాలిటీని కరోల్‌బాగ్‌లోను, చాందినీచౌక్‌లోను గుర్తించి ఎన్నిక చేసుకోవాలి.

ఒక్కొక్క మార్కెటు స్పెషాలిటీ

ఢిల్లీలో చెప్పుకోదగ్గ మార్కెట్లను 10 భాగాలుగా విభజించవచ్చు.

చాందినీచౌక్

ఈ మార్కెటు రెడ్‌ఫోర్టు దగ్గర వుంటుంది. ఈ మార్కెటు అంతా స్టడీ చేయాలంటే రెండు రోజులు పడుతుంది. ఈ మార్కెటు కరెంటు సామానులకు ప్రసిద్ధి చెందింది. అన్ని రకాల కరెంటు సామానులు, గీసరీలు బల్బులు, లాంపు షెడ్సు, ఇస్త్రీ పెట్టెలు, టోస్టర్, హాట్‌కేస్, వైర్లు, జ్యూసర్లు మొదలగు ఇంటికి పనికివచ్చే వస్తువులు, ఇతర ఎలక్ట్రిక్ ఫిటింగులు ఎంతో చౌకగా ఇక్కడ దొరుకుతాయి. మన రాష్ట్రం నుండి వ్యాపారస్తులు, ఎక్కువగా ఈ బజారు నుండి కరెంటు పరికరాలు హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి అమ్ముతారు. ఇక్కడ వున్న ధరలకు, మన రాష్ట్రంలో వున్న ధరలకు కనీసం మూడవవంతు శాతం తేడా కనిపిస్తుంది. గత రెండు మూడు ఏళ్ళతో పోలిస్తే చాందినీచౌక్ మార్కెటులో ధరలు పెరిగినట్లు కనిపిస్తోంది. అది వరకులాగా షాపులవారు ఎక్కువగా బేరాలు చెయ్యనివ్వటము లేదు. అన్ని షాపులవారు ఎక్కువగా ఒకే విధంగా ధరలు నిర్ణయిస్తారు. పెద్ద కంపెనీలు ఇస్త్రీ పెట్టెలు మొదలగు సామానులు వీరివద్ద తయారు చేయించి బ్రాండ్ వేసుకుంటారని అక్కడి షాపులవారు చెబుతారు. అది ఎంత వరకు నిజమో చెప్పలేముగాని చాందినీచౌక్‌లో కొన్ని వస్తువులు రిజెక్టు అయితే (పెద్ద కంపెనీలు తీసుకోకుండా వదలివేసినవి) కొద్దికాలంలో చెడిపోవచ్చు లేదా పెద్ద కంపెనీల వస్తువులకంటే ఎక్కువ రోజులు పనిచేయవచ్చు. ఈ వస్తువులు పెద్ద కంపెనీల వస్తువుల ధర కంటే మూడవవంతు ధరకు వస్తాయి. కాబట్టి త్వరగా చెడిపోయినా మనకు వచ్చే నష్టం పెద్దగా వుండదు. నాణ్యత తెలిస్తే మంచివి ఎన్నిక చేసుకోవచ్చు.

ఈ మార్కెటులో ఫొటోగ్రఫీకి సంబంధించిన కెమెరా పార్టులు, ఫిల్మ్ ఆల్బమ్స్ మొదలగు సామానులు విరివిగా దొరుకుతాయి. అయితే ఏ వస్తువయినా ఇక్కడ హోల్‌సేల్‌గా ఎక్కువ పరిమాణంలో కొంటేనే మనకు లాభదాయకంగా ఉంటుంది. పాతబడిపోయిన ఫ్యాషన్లు సేల్‌లో చౌకగా దొరుకుతాయి. చాందినీ చౌక్ మార్కెట్టులో కాలు పెట్టటానికి

వీలులేకుండా ఎప్పుడూ జనంతో కిటకిటలాడుతూ వుంటుంది. కలకత్తాలో బడా మార్కెటుతో దీనిని పోల్చవచ్చు. ఇక్కడి షాపులు మన బడ్డీ కొట్టుల సైజులో ఎక్కడా ఖాళీ లేకుండా దగ్గరగా ఉంటాయి.

2.కరోల్‌బాగ్:

ఢిల్లీలో మిడిల్‌క్లాస్ వారి మార్కెటుగా దీనిని పేర్కొనవచ్చు. అన్ని రకాల రెడీమేడ్ గార్మెంట్సు, ఇతర బట్టల షాపులు, డిపార్టుమెంటు స్టోర్సు, ప్లాస్టిక్ సామానులు, కాస్మెటిక్స్ సామానులు, గిఫ్ట్ ఆర్టికల్స్, ఇంటికి డెకరేషన్ వస్తువులు, కార్పెట్లు మొదలగు అన్ని రకాల వస్తువులు ఇక్కడ దొరుకుతాయి. ఈ మార్కెటు చాందినీ చౌక్‌లాగానే ఎప్పుడూ జనంతో కిటకిట లాడుతుంటుంది. సందుల్లో హెూల్‌సేల్‌గా వస్తువులు దొరుకుతాయి. ఫుట్‌పాత్‌ల మీద దొంగతనంగా తెచ్చిన స్మగుల్డ్ వస్తువులు అమ్మకం, అక్కడే హెూల్‌సేల్‌లో కొన్ని సామానుల అమ్మకం విరివిగా సాగుతుంది. వస్తువుల ధరలు కూడా తక్కువగా వుంటాయి. మెయిన్‌రోడ్డు మీద, పేరుమోసిన షాపుల్లో, రేట్లు కొంచెం ఎక్కువగా వుంటాయి. వెండినగలకు ఈ మార్కెటు ప్రసిద్ధి. వాళ్ళు అమ్మేవి రిజెక్ట్సు కావు. పాత ఫ్యాషన్‌వి కావని అంటారు.

3. పంచగుహన్‌రోడ్

ఈ మార్కెటు ఫర్నిచర్ మార్కెటుగా పేర్కొనవచ్చు. సోఫాసెట్లు, డైనింగు టేబుల్స్, డబుల్‌కాట్ మంచాలు, కుర్చీలు. టేబుల్స్, టి.వి. స్టాండులు, ఉయ్యాలలు, డ్రస్సింగు టేబుల్స్, షోకేసులు మొదలగు అన్ని రకాల ఫర్నిచరు ఇక్కడ దొరుకుతుంది. ఈ మార్కెటులో హైసొసైటీ వారికి కావలసిన ఖరీదయిన ఫర్నిచర్ షాపులు కూడా వున్నాయి. ఈ విధంగా ఫర్నిచర్ షాపులు రెండు తరగతుల వారికి వేరువేరుగా వుంటాయి. పంచగుహన్‌లో రు. 1,600 ఉంటే అదే సరుకు ఇతర మార్కెట్లో రు. 5,000 ఉంటుంది. అయితే కొంచెం ఫినిషింగ్ కర్రలోనూ, పనిలోనూ, వాడవలసిన సామానులలోనూ, క్వాలిటీ ఎక్కువగా ఉండవచ్చును. అయితే వారి షోరూమ్ ఖర్చు కూడా వాటిపైనే వేస్తారు.

ఈ మార్కెట్‌లో యింటి అలంకరణకు పనికివచ్చే ఇత్తడి, రాగి, గన్‌మెటల్, పోర్సిలీనతో చేసిన వస్తువులకు ప్రసిద్ది గాంచింది. ఈ వస్తువులు హెూల్‌సేల్ రేట్లకు దొరుకుతాయి. ఇప్పుడు ఢిల్లీలో ఫేషన్‌గా ఇళ్ళలో పెట్టుకుంటున్న ప్లాస్టిక్ మొక్కలు పూలు కూడా ఇక్కడ తక్కువ రేటుకు దొరుకుతాయి. అయితే రాగి, ఇత్తడి, వస్తువులు, ఫర్నిచరు కొనేటపుడు ఆయా వస్తువుల నాణ్యత తెలిసి వుండాలి లేకపోతే టేకుతో తయారు చేసిన ఫర్నిచరు సప్లై చేస్తామని చెప్పి పిడాల్‌తో తయారు చేసి ఇవ్వవచ్చు. కాబట్టి అనుభవం ఉన్నవారి సహాయం తీసుకోవాలి. ఫర్నిచర్ ట్రైనులో లోడు చేయడం, ప్యాకింగ్ దగ్గరుండి చేయించుకోవటం మంచిది

4. కన్నాట్‌ప్లేస్

ఈ మార్కెట్టు హై సొసైటీ వారిది. ఇక్కడ అన్ని వస్తువులతో పాటు పేరుమోసిన "నిరులాక్" కింగ్స్ మొదల వ రెస్టారెంట్‌లు ఎక్కువగా ఉంటాయి.

5. పాలికా బజార్

కరోల్ బాగ్‌లో దొరికే వస్తువులన్నీ ఇక్కడ దొరుకుతాయి. ఇది సెంట్రల్ ఎయిర్ కండిషన్డ్ షాపింగ్ సెంటర్. ఈ మార్కెట్టులో వీడియో, ఆడియో కేసెట్ల అమ్మకం విరివిగా జరుగుతుంది. ఇంగ్లీషు కేసెట్ అయితే 90 రూపాయలకు, హిందీ 150 నుండి 200 రూపాయల వరకు రేట్లు వుంటాయి. తెలియని వారు మోసపోవటం ఇక్కడ సర్వ సాధారణం.

6. గ్రేటర్ కైలాష్, సౌత్ ఎక్స్‌టెన్షన్ మార్కెట్

ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీవారు ఒక ప్లాను ప్రకారం ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతం అవసరాలన్నిటికీ సరిపోయేటట్లుగా ఖాళీస్థలంతో, పార్కింగ్ ఏరియాతో. రెస్టారెంట్లు ఉండేటట్లు ప్లాను చేశారు. దైనిక అవసరాలకోసం వారు ఎక్కడకు ఆ మార్కెట్టు దాటి పోనక్కరలేదు. అన్ని రకాలవారికి కావలసిన సరుకులు దొరుకుతాయి. సౌత్ ఎక్స్‌టెన్షన్ మార్కెట్టు కూడా అలాంటిదే.

7. నెహ్రూ ప్లేస్

500 పైగా ఆఫీసులు, బ్యాంకులు కల ఈ ఏరియాలో మెస్‌లో లాగా, మైక్రా రిజియన్‌లాగా ఒక మార్కెట్ పెరగడానికి ఆశ్చర్యం లేదు. అయితే ఇక్కడ మాత్రం మధ్యాహ్న భోజన సదుపాయములు, టిఫిన్ క్యాంటీన్‌లు ఎక్కువగా ఉంటాయి. విరామ సమయంలో వచ్చి తినిపోతూ వుంటారు. మెయిన్ రింగురోడ్డు మీద ట్రాఫిక్ వేగంగా పోతూ వుంటుంది. రింగురోడ్డు కిరుప్రక్కల విజయవాడ రోడ్డులంత రోడ్డులు వుంటాయి. మొత్తం 3 రోడ్లు, పేవ్‌మెంట్స్ ఉంటాయి. ఈ ఆఫీసులలో పనిచేసవారు రింగురోడ్డు వైపు అవసరమైనపుడే వెళతారు.

8. గ్రీన్‌పార్క్, సరోజినీ మార్కెట్ ఏరియా

గ్రీన్‌పార్కు ఏరియా మెయిన్‌రోడ్డు ప్రక్కనే ఉంటుంది. అయితే రోడ్డు నుంచి దూరంగా పెద్ద ఖాళీస్థలం ప్రతి షాపు ముందు ఉంటుంది. అక్కడ కూడా మెయిన్‌రోడ్డు మీద స్పీడుగా ట్రాఫిక్ పోతూ ఉంటుంది. సరోజినీ మార్కెట్టు కూడా అలాంటిదే.

9. సెంట్రల్ మార్కెట్టు

మెయిన్‌రోడ్డు ప్రక్క సందుల్లో ఉంటుంది. అందువలన మెయిన్‌రోడ్లు, ట్రాఫిక్ మధ్య సరుకులు కొన్నట్టుగా వుండదు.

10. జనపథ్

టూరిస్టులు ఎక్కువగా వచ్చే ఈ ఏరియాలో నేపాల్‌వారు పెట్టిన పురాతన వస్తువుల షాపులలో గిఫ్ట్ ఆర్టికల్స్ విరివిగా దొరుకుతాయి. రోడ్డు మీద పెట్టే పుస్తకాల

(మిగతా పేజీలో)

మనకి మూడు కొలతలు తెలుసు·
పొడవు-వెడల్పు-లోతు-
ఈ మూడు పరిమాణాలకి అదనంగా వుండే
పరిమాణాన్ని ఫోర్తు డైమన్షన్ అని,
నాలుగో పరిమాణం అనీ వ్యవహరిస్తూంటారు. అదే 'కాలం'- (TIME COORDINATE)

కాలం గురించిన ఆలోచనే మనల్ని గొప్ప ఊహల్లోకి, అంతరిక్షంలోకి తీసుకువెడుతుంది. అదేదో శివలింగం కథ లాగ ఆదీ, అంతూ అందదు. కాలం గురించి కవులే ఊహచేసే సందర్భం వస్తే, ఇంక చెప్పాలా!

ఆధునిక కాలంలో కవులూ, కవిత్వం, కాలం- అనే సందర్భం గురించి ఆలోచన రాగానే ఉగాది కవి వచ్చేస్తుంది. కాలం కూడా అంతే. కదులుతున్నట్లు కనిపించకుండా మనిషిని బతుకు ఆవలి గట్టుకి జేర్చి ఊరుకుంటుంది.

సంకలన రూపంలో -క్రీస్తు శకం ఒకటో శతాబ్ది ప్రాంతాల శాతవాహనుడు (హాల) కూర్చిన గాథాసప్తశతి పేరు చాలా మంది వినే వుంటారు. అందులో కొన్ని గాథల్ని 'సారం' పేరుతో తెలుగులోకి అనువదించిన రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమ పీఠికలో కాలానికి సంబంధించిన ఒక గొప్ప గాథను ఉదహరించారు. దీనిని హాల శాతవాహనుడి ఆస్థానకవి పాదలిప్తాచార్యుడు సిద్ధనాగార్జునుడికి ఉపదేశించాడట.

ప్రాకృత మూలగాథకి రాళ్ళపల్లి వారి అనువాదం ఇది.

తెలుగు కవులూ-కాలం

సమ్మేళనాలూ, అందులో ఋతుగానాలూ గుర్తుకొస్తాయి. వీటిలో ఏ ఒక్క వసంత ఋతువుగురించి కీర్తించడమో, లేదా అభిశంసించడమో వింటూ వుంటాం. నిజానికి మనం ఇక్కడే ఆగిపోతే, ఆసక్తికరమైన మన కవుల కాల విచారణ, ఇతిహాస కాలం నుంచి అభ్యుదయ కవుల కాలం వరకూ ఎలా నడిచిందో తెలుసుకోలేం.

ఒకసారి అటు చూపువిప్పుదాం. తిక్కన మహాకవి భారతం శాంతి పర్వంలో-

కళలుం గాష్ఠలు లోనుగ
గల చిదురుల గూర్చుకొనుచు - కాలంబుజనం
బుల వడ్డికినిచ్చునాతని
వలె- నలవడ బొదిలి తనకు వశ్యులజేయున్

అంటారు. కాలాన్ని వడ్డీ వ్యాపారిగా ఊహించిన కవి బహుశా మరొకరు కనిపించరు. మన తెలుగు కవుల్లో, ప్రబంధ యుగం అంతా తిరగేస్తే కృష్ణ దేవరాయల లాగ అమోఘంగా ఊహచేసే కవి మరి కనిపించడు.- ఆయన తన ఆముక్తమాల్యద కావ్యంలో అంటాడూ;



ఉన్నట్లు యుండా-దరి
కిన్నరులను 'నావ' జేర్చుక్రియ-వెము-
దాచు
కున్నట్లు యుండి కాలం
బున్నరులకు వయను బుచ్చి-
మోసమొనర్చున్

కాలాన్ని ఆయన నావగా ఊహిస్తున్నాడు. నావ కడుపులో కూర్చున్న వాళ్ళకి అది కదులున్నట్లు కనిపించదు. అవతలి ఒడ్డున

ఉరగపతి నిడునాళమై, గిరులు, కేస
రంబులై, దిఙ్ముఖములు దళంబులైన
పుడమి తామరపూవున, కడగి క్రోలు
మనుజమకరందమును కాలమనెడి తేటి.

ఇక్కడ కవి కాలాన్ని తుమ్మెదగా ఊహిస్తున్నాడు. ఈ భూమి మొత్తం తామర పువ్వు అనుకుంటే, అందులో బతికే జనం ప్రాణాలు తేనె. జనప్రాణ మకరందాన్ని కాలం అనే తుమ్మెద త్రాగుతూ వుంటుందట.

ఇవి- గత కాలంలో కవుల ఊహలు. ఇరవయ్యో శతాబ్దిలోకి వచ్చి వ్రాలి చూస్తే- ఋతువుల్నీ, కాలాన్నీ, గానం చేసిన వాళ్ళు, భావకవుల్లో కనిపిస్తారు.

రాయప్రోలు సుబ్బారావుగారు ఒక ఉగాదికి-

పరమవ్యోమమునన్ వెలుంగు అవి
కల్పజ్యోతి కానంద సుం
దర లీలాశయమైన ఈ ప్రకృతి
పూనన్ లేదె నానా భయం
కర, భద్రంకర రూపముల్ మును
జగత్కల్యాణ యోగార్థమై
పురుషున్ చూడుడు. వీరమాతలగుచున్

పుత్రాకృతిన్ గొహినుల్......

అన్నారు. అంటే, ఈయన దృష్టికి కాలం "పరమ వ్యోమమునన్ వెలుంగు అవి కల్పజ్యోతి"గా తోచింది. (ఆకాశంలో వెలిగే సూర్యుడే మనకి కాల ప్రమాణానికి, ఉన్నంతలో ప్రత్యక్ష సాక్షి.)

భావకవులలో విలక్షణ కవి, వేదుల

సత్యనారాయణ శాస్త్రిగారు. అయితే, భావ కవికి సహజమైన ఖరీదైన ఊహాగారాకుండా మనిషి ప్రక్కన కష్టసుఖాలెరిగిన మనిషిగా నిలబడి–

భూతకాలమ్ముకన్న రాబోవు కాలం
మభ్యుదయ దాతుకమ్మను నాశసహజ
మెల్లవారికి;– అట్లు కాలేని, బ్రతుకు
భారమైలోచునెంతటి వారికైన.

అంటున్నారు. కాలం వెంట ప్రయాణించే మనిషికి 'ఆశ' దారిబత్తెం అని కదా ఈ కవి నమ్మకం.

విశ్వనాథ సత్యనారాయణగారు భావకవిగా ప్రారంభమై ఆ తరువాత నవసంప్రదాయకుడిగా పరిణమించినా ఆయన అంతరంగం మాత్రం భావకవిత్వానికి సంబంధించినదే. సువిశాల పటం మీద తమ ఊహల్ని పెద్ద యెత్తున చిత్రించగల నేర్పరి.

ఇంత పరచబడ్డ ఈ మహాకాలంబు
ఇంత పరచబడ్డ యీ జగత్తు
ఇంత సుఖము మరిగి, యింతటి దుఃఖమ్ము
అణువులందు యెట్లు మణగజేయు!

అంటున్నారు. కాల పరిమాణంలోంచి, దుఃఖ పరిమాణాన్ని అంచనా కట్టడం ఇక్కడ విశేషం!

మన భావకవితోద్యమం ముమ్మరంగా ఉన్న రోజుల్లో సైతం దానికి పెడగా నిలిచి తమ సొంత ధోరణిలో కవిత్వం చెప్పిన వారు జాషువా, దువ్వూరి రామిరెడ్డి, ఉమర్ ఆలీషా కవులు. ముఖ్యంగా ఉమర్ ఆలీషా సూఫీ తత్త్వాన్ని ఒంటబట్టించుకున్న కవి.

కాలమా! నిన్ను వర్ణింపగా తరంబె!
ఎవరు నీనా వివాదము లెరుగువారు?
ఏది రేయింబవళ్ళచే నెరుగబడెనొ
ఏది పరిణామ కవితమై యిలమిగలదొ
ఏది రవితారకల చేత నిముడ నిదియొ
ఏది నేను కొలిచి చెప్పనీయనిదియొ
ఏదిక్షణికంపు మోపుల నెనయనిదియొ
ఏది పలుకంగవేనోళ్ళ కేనిగాదొ.....

అని ఈయన 'కాలవిచారణ' కొనసాగుతుంది.

మరి కొంచెం, కాలంలో ముందుకి జరుగుదాం. అభ్యుదయకవితోద్యమం అంటే శ్రీ శ్రీ యుగం. సామ్యవాద, హేతువాద, వాస్తవ వాదాల త్రివేణీ సంగమం ఈ యుగ కవుల భావలక్షణం. మహాకవి శ్రీ శ్రీ, కాలాన్ని నాలుగో పరిమాణంగా గ్రహించి ప్రయోగాత్మకంగా నాటకాలు రాశారు. ఆయన కవిత్వంలో

"ఏ వి తల్లీ నిరుడు కురిసిన
హిమసమూహములు" అనే అనువాద గీతం

అద్భుతమైంది. ఇది F. Villon అనే ఫ్రెంచి కవి రాసిన "Snows of Yester year" కవితకి అనుసరణ అయినా, శ్రీ శ్రీగారు ఎంత సొంతంగా మన హృదయాలకి దగ్గరగా తెచ్చారో! కాలం మీద వర్తమానపు మూత తొలగించితే పలికి చూస్తే చారిత్రక స్మృతులు ఎంత విషాద మధురంగా వుంటాయో ఇందులో చెప్పారు.

"పసిడి రెక్కలు విసిరి కాలం
పారిపోయిన జాడలేవీ!
ఏ వి తల్లీ నిరుడు కురిసిన
హిమ సమూహములు!" అని

ఆయన ప్రశ్నిస్తే– ఏ మనిషి మనస్సు ఆర్ద్రం కాదు? శ్రీ శ్రీ తరువాతి తరంలో ఆరుద్ర. బాలగంగాధర తిలక్, కుందుర్తి, కొంచం ఏటవాలుగా దూరంగా బైరాగి.

ఆరుద్ర "త్వమేవాహమ్"తో ఆవాహన కాలంతోనే ప్రారంభం–

"ఎందులోంచి పుట్టింది కాలం?
ఎవరి వల్ల ఎవరికోసం జరిగిందీ ఇంద్రజాలం?
ఏది దాని తల్లీపేరు? ఎలా మూసుకొంటుందీ పెద్దనోరు?
ఏమిటి దీని భాష? ఏమిటి దీని శబ్ద సముద్ర ఘోష?
ఏమిటీకాలం? ఏమిటి దాని పారిభాషిక పదజాలం?

అని విచారణ చేసి చేసి–

"మానవుడి నిట్టూర్పుకి ఓదార్పు" అనీ, "మార్పుల కూర్పు" అనీ, "మృత్యువుకి పర్యాయపద"మనీ,– నిర్వచించ ప్రయత్నించి – 'కాలం మన ఆశయాలకి పెద్ద సవాలు'" అని తేల్చారు.

"...... ఇక మొదలు ఒక తుది మధ్య
కదలాడుతున్నట్లుంటుంది.
ఉదయాస్తమయాలవంటి
జననమరణ సంధ్యల చివళ్ళకు
అంటుకొని పరిమిత మైనట్లు
కంటికి కనిపిస్తుంది–" అని కుందుర్తి

వచిస్తే–

"కాలం అద్దం లాంటిది
అంధయుగమైనా, స్వర్ణయుగమైనా
అది మన ప్రతిబింబం
కాలం వలయం లాంటిది
దానికి కేంద్రం లేదు."– అని

నిర్వచిస్తూ, దేవరకొండ బాలగంగాధరతిలక్, 'కాలం జాలం లాంటిద'నీ, కాలం సవాల్ వంటిదనీ, – హెచ్చరిస్తున్నాడు.

బైరాగి, మారే కొత్త సంవత్సరాన్ని

"కాలసరసిని రాలిన మరొక తామర రేకు
బ్రతుకు గుండె యకుగుచ్చిన మరొక బాకు
తుది మొదళ్ళ, వీడ్కోలు పులు, రావింపులు
కాలం ఎక్కువ చదివిన మరొక ఆకు"

అని ఊహచేస్తున్నాడు.

తెలుగుకవుల 'కాల' విచారణ, ఇలా వెతికే కొద్దీ దొరుకుతూనే వుంటుంది. ఇప్పుడు 'పల్లవగ్రాహి' గా చెప్పినదీ ఒక 'లిస్టు' కూడా లేదేమో!–

–ఇంద్రగంటి శ్రీకాంత శర్మ
(ఆకాశవాణి)

ఫోన్ : 185

<u>నూతన సంవత్సర శుభాకాంక్షలతో</u>

మిత్రులకు, శ్రేయోభిలాషులకు

టి. సురేష్‌కుమార్ &

బి. అశోక్ & బ్రదర్స్

అరక్ కాంట్రాక్టర్స్

ఇల్లెందు, ఖమ్మంజిల్లా

Wish You A Happy New Year

G.G. DANDEKAR
MACHINE WORKS LTD.,
BHIWADI

MANUFACTURERS OF:

★ 16 TO 24 TON PADDY PER HOUR

★ PAR BOILING AND DRYING PLANTS

★ 1 TO 20 TON PADDY PER HOUR CAPACITY RAW AND BOILED RICE MILLS.

AUTHORISED DEALERS FOR ANDHRA PRADESH:

G. VENKATESWARLU

PHONE NO: 8980 TELEGRAM DANDEKAR, KHAMMAM

S.S. UDAY

వజ్రోత్సవసంవత్సరంలో చప్పగా నడిచిన తెలుగు సినిమా

తెలుగు సినిమా వజ్రోత్సవ సంవత్సరం (1991) చాలా సాదాసీదాగా గడిచిపోయింది. ఇటు ప్రభుత్వంకాని, అటు చిత్ర పరిశ్రమకాని వజ్రోత్సవాలపట్ల ఆసక్తి పెద్దగా కనబరచడంలేదు. ఉత్సవాలను నిర్వహిస్తామంటున్నారేకాని ఎప్పుడు, ఎలా, ఎక్కడ అన్నది తెలియదు.



మద్రాసు నుంచి తెలుగు చిత్ర పరిశ్రమను హైదరాబాద్‌కు తీసుకురావడానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అనేక రాయితీలను చిత్ర నిర్మాతలు, కళాకారులు రాష్ట్రాన్ని ఓ విడిదింటిగా చేసుకుని అనుభవిస్తున్నారేకాని శాశ్వతంగా హైదరాబాద్‌కు తరలిరావాలన్న ఆకాంక్ష వారిలో లేశమాత్రంగా కూడా కనిపించడంలేదు. పైపెచ్చు రాష్ట్రంలో చిత్ర పరిశ్రమకు ఎలాంటి సౌకర్యాలు లేనేలేవని నిందలు వేస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రాయితీలను ఏ మాత్రం సడలించినా లేక చిత్ర పరిశ్రమ హిరణ్యాక్షవరాలను తీర్చకపోయినా వారు మళ్ళీ మద్రాసుకు వెళ్ళిపోయినా ఆశ్చర్యపడనక్కరలేదు.

1991లో డబ్బింగులతో సహా సుమారు 150 వరకు చిత్రాలు వచ్చాయి. 1990లో కంటే ఈ సంఖ్య తక్కువే. టి.వి., వీడియో, స్టార్ టి.వి., బి.బి.సి. టి.వి.ల పోటీ ఉధృతమైన ఈ సంవత్సరంలో చిత్ర నిర్మాణం పెద్దగా తగ్గకపోవడం విశేషమే. ఈ ఏడాది ప్రథమార్థంలో 30 వరకు డబ్బింగ్ చిత్రాలు వస్తే, ద్వితీయార్థంలో అందులో నాలుగోవంతు చిత్రాలు కూడా రాలేదు. ఇతర రాష్ట్రాలలో నిర్మించిన చిత్రాలకు వినోదపు పన్ను ఎక్కువ చేయడమే డబ్బింగ్ చిత్రాల విడుదల నిలిచిపోవడానికి కారణం. మద్రాసులో దాదాపు 150 చిత్రాలు తెలుగులోకి డబ్బింగ్ జరిగి, కొనుగోలుదారులు లేక ఆగిపోయాయి.



ఏ తరహా చిత్రమైనా సరే కథలో సత్తావుంటే విజయం తప్పదని మరోసారి ఈ సంవత్సరంలో రుజువైంది. పెద్ద హీరో వున్నా కథ బాగుండకపోతే అపజయం తప్పదని అనేక చిత్రాలు నిరూపించాయి. సినిమాలో ఏ మాత్రం కథవున్నా ఆ సినిమా హిట్ కావడానికి హీరో ఇమేజ్ తప్పకుండా సహాయ పడుతుందని తెలియ చెప్పే దృష్టాంతాలు కూడా చోటు చేసుకున్నాయి.

చిరంజీవి, మోహన్‌బాబు, నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ, రాజశేఖర్‌లవంటి 'పెద్ద హీరో'ల స్థాయి తగ్గలేదు, పెరగలేదు. మూడు వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించిన మోహన్‌బాబు అనూహ్యంగా హీరో స్థాయికి చేరాడు. మోహన్‌బాబు సినిమా అంటే అందరిలోను ఓ ఆసక్తిని కలిగించే స్థితికి వచ్చాడు. కాని అందులో అసభ్య డైలాగులు, వెకిలి వేషాలు ఎక్కువ అనే అభిప్రాయం ఉంది. నాగార్జున హీరోస్థాయికి యింకా భంగం వాటిల్లకపోయినా 'విజయం' అతనితో యింకా దాగుడుమూతలాడుతున్నది. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్నాడు.

ఓ మాదిరిగా షర్యాలేదన్న 'జైత్రయాత్ర' కూడా గతంలోని అతని వరుస ఫ్లాపులవల్ల గల్లా పెట్టెవద్ద వెనుకంజే వేయవలసి వచ్చింది. ద్వితీయ శ్రేణి చిత్రాల హీరోగా వినోద్‌కుమార్ స్థానం పదిలం కాగా, ఒక్కసారిగా జగపతి బాబు తృతీయ శ్రేణి హీరో అయ్యాడు. పెద్ద బ్యానర్లు కూడా వినోద్‌కుమార్‌తో చిత్రాలు తీస్తున్నాయి. జగన్నాటకం నుంచి జగపతి స్థితి మారింది.

చక్కని నటన, హావభావాలతో విలసిల్లవలసిన 'తెలుగు హీరోయిన్ స్థాయి ఈ సంవత్సరం బాగా దిగజారిపోయింది. తెలుగు సినిమా హీరోయిన్ అంటే శృంగారాన్ని వెదజల్లే 'వాంప్' పాత్ర స్థాయికి తిరోగమించింది. హీరోయిన్‌ను ఎంత 'ఎక్స్‌పోజ్' చేసి చూపితే అంత 'సక్సెస్' మూట కట్టుకోవచ్చునన్న అభిప్రాయం నిర్మాతలలో కలిగింది. దీనికి ఆద్యురాలు దివ్యభారతి. ఇప్పుడు వస్తున్న యువ హీరోయిన్‌లందరూ ఆమె అడుగు జాడలలోనే నడుస్తున్నారు. ఈ పరిస్థితిలో కొంతఊరట విజయశాంతి, జయసుధ, శారద మొదలైనవారు.

అక్కినేని నాగేశ్వరరావు తన వయసుకు తగ్గ పాత్రలతో నటనను కొనసాగిస్తున్నారు. కాగా ఎన్.టి. రామారావు బ్రహ్మాండమైన ఫ్లాప్ 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' నుంచి తేరుకుని, తిరిగి మూడు పాత్రలు ధరిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'సామ్రాట్ అశోక' మధుర స్వప్నం, బ్రహ్మాండంగా వుంటుంది. ఇది ఒక ఛాలెంజ్ అని చెబుతున్నారు. శోభన్‌బాబు యింతకు ముందే హీరో పాత్రలనుంచి రిటైరై, క్యారెక్టర్ యాక్టర్‌గా స్థిరపడితే, కృష్ణకూడా ఈ సంవత్సరంతో దాదాపు ఆ స్థాయికి చేరిపోయారు.



యాక్షన్, కామెడీ, పొలిటికల్ చిత్రాలు సీజనల్‌గా ఆదరణ పొందుతుంటాయి. పెద్ద హీరోల చిత్రాలు మినహాయించి యితరుల చిత్రాల పోకడ గమనిస్తే యిది కామెడీ చిత్రాల సీజనని ఇట్టే తెలిసిపోతుంది. ప్రభుత్వం యిచ్చిన రాయితీల ప్రకారం తక్కువ ఖర్చుతో ఎక్కువ సొమ్ము సంపాదించుకునే వీలు కామెడీలలోనే వుంది. దానితో ఈ తరహా చిత్రాల నిర్మాణం ఎక్కువైంది. 'చిత్రం భళారే విచిత్రం' విజయంతో ఆ అభిప్రాయానికి తిరుగంటూ లేకుండా పోయింది. దానితో గబగబ చుట్టేసి పంపుతున్న



సినిమాలను అంతే వేగంతో ప్రేక్షకులు తిప్పికొడుతున్నారు. ఈ ఏడాది చివరిలో సినిమాలకు నామకరణంలో అనారోగ్య ధోరణి ప్రబలింది. సినిమాపేర్లను తోబుట్టువులేకాక స్నేహితులతో కూడా అనుకోలేనంతగా పెడుతున్నారు. ఈ ధోరణికి అడ్డుకట్ట వేసేవారేలేరు. పైగా ఈ వజ్రోత్సవ సంవత్సరంలో సినిమాల సెన్సార్‌కు ముందే మార్గదర్శక సూత్రాలను ప్రకటించవలసి రావలసిన స్థాయికి బరితెగించి సినిమాలు తీస్తున్నారు.

దారీ తెన్నూ కానరాక అగమ్యగోచరంగా చిత్ర నిర్మాణం సాగుతున్నదనుకుంటే పంపిణీ రంగం స్థితి కూడా అదేవిధంగా ఉంది. గడచిన అయిదారు సంవత్సరాలలో ఉధృతంగా పుట్టుకొచ్చిన కొనుగోలుదారులు వరుస ఫ్లాపులతో వరుసగా తమ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులను పీకలోతు అప్పులతో రాత్రికి రాత్రి మూసుకొని పోవడం ఈ సంవత్సరంలో ఎక్కువగా జరిగింది. ఈ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులతో ముడిపడి వున్న అనేక ఇతర వ్యాపారాల వారు కొందరు డిస్ట్రిబ్యూటర్లు ఎగవేసిన బాకీలు రాబట్టుకోలేక వారూ సతమతమవుతున్నారు. ఈ పరిస్థితిలో జిల్లాల స్థాయికి వికేంద్రీకరణ జరిగిన పంపిణీ రంగం అనూహ్యంగా ఆ స్థాయిలోనే తిరిగి కేంద్రీకృతమవుతున్నది. నిర్మాతలు జిల్లాకు ఒకరిద్దరు డిస్ట్రిబ్యూటర్లను ఎంచుకొని కేవలం అడ్వాన్స్‌లతోనే తమ సినిమాలను వారి ద్వారా పంపిణీ చేసుకుంటూ వస్తున్నారు. ఇది అనుకోని పరిణామం. గతంలో డిస్ట్రిబ్యూటర్లుగా వుండి వెళ్ళినవారు పలువురు నిర్మాతలయ్యారు.



శతాధిక చిత్రదర్శకుడు దాసరి నారాయణరావు 'మామగారు' చిత్రంతో బిజీ నటుడయ్యారు. ఓ ప్రక్క దర్శకుడుగా కొనసాగుతూనే క్యారెక్టర్ యాక్టర్‌గా బయటివారి చిత్రాలలో నటించడం ఓ విశేషమైతే,

దర్శకురాలు విజయనిర్మల కూడా తన సొంత చిత్రానికి తాను దర్శకత్వం వహించకుండా ఇతరులను దర్శకులుగా పెట్టడం మరో విశేషం. మారుతున్న పరిస్థితులకు ఈ రెండూ దృష్టాంతాలు.

తెలుగులో 'ప్రయో జన సినిమా' అప్రయోజనంగానే వుండి పోతున్నది. బి.నర్సింగరావు ప్రతి ష్టాత్మక నవ్య సినిమాలు



'దాసి', 'మట్టిమనుషులు' ఇంతవరకు థియేటర్లకు రాలేదు. 'భద్రం కొడుకో' పరిస్థితీ అంతే. ఏడాది ఆఖరిలో గుత్తా రామనీడు "యజ్ఞం" ప్రివ్యూ జరిగింది. బి.నరసింహారావు మినహా నవ్య సినిమా వైపు మొగ్గుచూపేవారెవరూ తెలుగులో లేకుండా పోయారు.

బెంగుళూరులో జరుగనున్న అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లోని పనోరమ విభాగానికి ఈసారి మూడు తెలుగు సినిమాలు సీతారామయ్య గారి మనవరాలు, అశ్వని, మృగతృష్ణ ఎంపికయ్యాయి. మృగతృష్ణ ఇంకా థియేటర్లకు విడుదల కాలేదు. కొత్త సంవత్సరంలోనైనా తెలుగు నిర్మాతలు రాశికి ప్రాధాన్యమివ్వకుండా వాసికి ప్రాముఖ్యమిచ్చి మంచి చిత్రాల నిర్మాణానికి పూనుకోగలరని భావిద్దాం.

— కృష్ణ.

(58 వ పేజీ తరువాయి)

షాపుల్లో పుస్తకాలు అతి చౌకగా దొరుకుతాయి. మన రేటుతో పోలిస్తే అవి సగం రేటుకే వస్తాయి. ఆకాశాన్నంటుతున్న పెద్ద పుస్తకాల షాపులవారు అమ్ముడుపోని పుస్తకాలను ఈ విధంగా తక్కువ రేటుకు ఈ షాపులవారికి అమ్ముతారట. విదేశీయులు మోజుపడే అద్దాల దుస్తులను లంబాడీలు రోడ్లమీద పెట్టి అమ్ముతారు.

11. ఢిల్లీలో రెస్టారెంట్‌లు

ఢిల్లీలో ఎక్కడికి అక్కడ రెస్టారెంట్లు వుంటాయి. ప్రతివారికి అందుబాటులో వుంటాయి. ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్లు చాలా వచ్చాయి. సెల్ఫ్ సర్వీసింగ్ పద్ధతిలో వుంటాయి. ముఖ్యంగా కన్నాట్ ప్లేస్‌లోను, పాల్కే బజారులోను, స్ట్రీట్ కార్నర్స్‌లో కూడా చిన్న, చిన్న టీ షాపులు వుంటాయి. ఈ హొటల్స్‌లో వెనుకబడిన రోజులలో కాఫీ అంటే తెలియదు. ఇప్పుడు కాఫీ ప్రతి రెస్టారెంటులోనూ వుంటుంది. ఇక్కడ కూడా చిన్న తరహా క్యాంటీన్లు పెద్ద స్థాయిలో వారితో పోటీపడుతున్నారు.

12. రవాణా సౌకర్యాలు

బస్సు రూట్లు తెలుసుకొని ప్రయాణం చేస్తే ఖర్చు చాల తగ్గుతుంది.

— కె.సీత.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

ఫోన్ : షాప్ 8626
రెసిడెన్స్ 8804

శ్రీ వల్లి
ఫెర్టిలైజర్ కార్పొరేషన్
ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్స్
పొట్టి శ్రీరాములు రోడ్,
ఖమ్మం – 507 003

మేనేజింగ్ పార్టనర్:
వనమా గోవిందరావు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

శివా వైన్స్
పొట్టి శ్రీరాములు రోడ్
ఖమ్మం
ప్రొ॥ ఎన్.భాస్కరరావు

రాయల్ వైన్స్
గాంధీచౌక్
ఖమ్మం
ప్రొ॥ రాయలవీరేందర్

మ్యూచువల్ ఫండ్స్

ఇటీవల కాలంలో మ్యూచువల్ ఫండ్స్ అనే మాట తరచూ వినపడుతున్నది. డబ్బు పొదుపు చేసుకుంటున్నవారు బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటారు. కాని బ్యాంకు ఇచ్చే వడ్డీ రేటు పరిమితంగా ఉంటుంది. ద్రవ్యోల్బణం రేటుకన్నా కూడా కొన్ని సందర్భాలలో తక్కువగానే ఉంటుంది. అంటే నామకహ డబ్బు మొత్తం పెరిగినప్పటికీ, వాస్తవంగా ఆ డబ్బు విలువలో పెరుగుదల ఉండదన్నమాట. దీనిని అధిగమించడానికి చాలా మంది తమ పొదుపు మొత్తాలను షేర్ల వ్యాపారంలోకి మారుస్తున్నారు. అయితే ఇది చాలా అనిశ్చితమయిన పద్ధతి. మనంకొన్న కంపెనీ షేర్లధర పెరగనూవచ్చు, లేదా దారుణంగా పడిపోనూవచ్చు. అందువల్ల వ్యక్తిగత ఇన్వెస్టర్లు నష్టపోయే సందర్భాలు కూడా చాలా ఉంటాయి. ఈ అనిశ్చిత స్థితిని తట్టుకోవడానికే మ్యూచువల్ ఫండ్స్ వెలిశాయి. మ్యూచువల్ ఫండ్స్‌ను, ఒక సంస్థ లేదా ఒక బ్యాంకు స్థాపిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్ షేర్లను విడుదల చేస్తుంది. ఈ షేర్లను ఎవరైనా కొనుగోలు చేయవచ్చు. ఈ షేర్ల ద్వారా లభించిన మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్ సంస్థ తన నైపుణ్యాన్ని, పరిశీలనను వినియోగించి వేర్వేరు కంపెనీలలో షేర్లను కొనుగోలు చేస్తుంది. ఏడాది చివరికి మొత్తం తన ఆధీనంలోని షేర్ల అమ్మకాలు, కొనుగోలు ద్వారా లభించిన లాభాన్ని మ్యూచువల్ ఫండ్స్ షేర్‌హోల్డర్లకు పంచిపెడుతుంది. ఎవరంతటవారుగా షేర్లు కొంటే నష్టపోయే అవకాశముంటుంది. అలాకాకుండా మ్యూచువల్ ఫండ్స్ ద్వారా అయితే ఆ ప్రమాదం చాలా వరకు తప్పుతుంది. అందువల్లనే మ్యూచువల్ ఫండ్స్‌కు గిరాకీ పెరిగింది.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (యు.టి.ఐ.) 1964 నుండి పొదుపు మొత్తాలను సేకరిస్తూనే ఉంది కాని1980వ దశకంలో మాత్రమే ఈ సంస్థ తన దృష్టిని మ్యూచువల్ ఫండ్స్ పై కేంద్రీకరించింది. 1987లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్‌లు మ్యూచువల్ ఫండ్స్‌ను ఆరంభించాయి. 1989లో ఎల్.ఐ.సి., ఇండియన్ బ్యాంక్‌లు, 1990లో పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, 1991లో జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జి.ఐ.సి.)లు మ్యూచువల్ ఫండ్స్‌ను మొదలుపెట్టాయి.

అయితే భారతదేశంలో ఒక ప్రత్యేకత ఏమిటంటే, వాణిజ్య బ్యాంకులు సైతం మ్యూచువల్ ఫండ్స్‌ను నిర్వహించడం. అమెరికా, జపాన్‌లలో వాణిజ్య బ్యాంకులు మ్యూచువల్ ఫండ్స్‌ను నడపడానికి అంగీకరించరు. భారత దేశంలో మ్యూచువల్ ఫండ్స్ సంఖ్య రీత్యా పెరగడమే కాకుండా, వాటిలో రకరకాల పథకాలు కూడా వెలిశాయి. ఈ పథకాలు సమకూర్చే సదుపాయాలు వేర్వేరుగా ఉంటాయి. కొందరు తాము పెట్టిన పెట్టుబడి పెరిగితే చాలుననుకుంటారు. అంటే తన షేరు విలువ పెరగటాన్ని వారు ప్రధానంగా ఎంచుకుంటారు. అలా కాకుండా తమ షేర్లపై ఏటా రాబడి రావాలని కోరుకునే వారు కొందరుంటారు. పన్నుల నుండి తప్పించుకునేందుకు మ్యూచువల్ ఫండ్స్‌ను ఆశ్రయించే వారు మరి కొందరుంటారు. తమ పొదుపు మొత్తాలను మ్యూచువల్ ఫండ్స్‌లో ఉంచడంతో పాటు ఇన్స్యూరెన్స్ సదుపాయం కూడా కావాలని కోరుకుంటారు. ఈ విధంగా భారతదేశంలో నేడు మ్యూచువల్

WITH BEST COMPLIMENTS FROM :-

OFFICER'S WELFARE ASSOCIATION

VUYYURU

BHAVANI PUBS

68

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

ప్రజావైద్యశాల నర్సింగ్ హోమ్

పీపుల్స్ పాలిక్లినిక్

జనవరి 1992లో నూతన భవనంలో ప్రారంభోత్సవం!



ఆసుపత్రిలోని వైద్య సౌకర్యాలు:

- జనరల్ సర్జన్, ఫిజీషియన్
- పీడియాట్రీషన్
- గైనకాలజిస్ట్
- ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్
- కంటి వ్యాధుల స్పెషలిస్టులు

మరియు తదితర డాక్టర్లు ఉందురు.

డా॥ జి. రఘురామయ్య
ప్రజా వైద్యశాల
ఫతేనగర్ హైదరాబాద్-18
Ph: 261615

S.S.UDAY-

ఫండ్స్‌లో 8 పెరుగుదల పథకాలు, 25 ఆదాయ పథకాలు, 24 ఆదాయ, పెరుగుదల పథకాలు, 11 పన్ను ఆదాపథకాలు, 3 ఇన్సూరెన్స్ అనుబంధ పథకాలు, 3 ఇతర పథకాలు ఉన్నాయి.

భారతదేశంలోని మ్యూచువల్‌ఫండ్స్‌లో మరొక విశిష్టత ఏమంటే, ఈ పథకాలు కొంత స్థిరమైన ఆదాయానికి గ్యారంటీ కల్పిస్తున్నాయి. ఇటువంటి గ్యారంటీ పాశ్చాత్యదేశాల మ్యూచువల్ ఫండ్స్‌లో లేదు. భారతదేశంలో ఇన్వెస్టర్లు కొద్దిమొత్తంలో పెట్టుబడి పెట్టేవారే. అందువల్ల వారు ఆదాయం కొంతతగ్గినప్పటికీ గ్యారంటీ ఉండాలని భావిస్తారు. బ్యాంకులలాంటి వాటిల్లో డిపాజిట్ చేయడానికి అలవాటు పడిన ఇన్వెస్టర్లు ఒక్కసారిగా గ్యారంటీ లేని అధిక ఆదాయం కోసం ఆరాటపడటంలేదు. ఇటీవల ఒక పరిశోధన సంస్థ జరిపిన అధ్యయనం ప్రకారం ఆదాయం గ్యారంటీ లేని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి 75.6 శాతం ఇన్వెస్టర్లు నిరాకరించారు.

ప్రస్తుతం భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్‌లో మొత్తం పెట్టుబడి ఎంత అన్న దాని గురించి ఖచ్చితమైన లెక్కలు లేవు. అయినప్పటికీ ఎస్.ఇ.బి.ఐ. ఒక అంచనా తయారు చేసింది. దీని ప్రకారం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి 1987-88లో రు.2191 కోట్ల నుండి 1989-90 నాటికి రు.5316 కోట్లకు పెరిగింది. మరికొన్ని అంచనాల ప్రకారం మొత్తం 1989-90లో రు.5800 కోట్ల నుండి రు.6000 కోట్ల వరకు ఉంది. మ్యూచువల్ ఫండ్స్ పట్ల పెరుగుతున్న ఆదరణను ఈ అంచనాలు తెలియచేస్తున్నాయి.

అమెరికాలాంటి దేశాలతో పోల్చుకున్నప్పుడు భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్ స్థాయి చాలా తక్కువ అని చెప్పుకోవాలి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం నేడు అమెరికాలో 3000 మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. వీటిలో 5 కోట్ల మంది ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టారు. హౌస్‌హోల్డ్ రంగంలో 25 శాతం పొదుపు మొత్తాలు మ్యూచువల్‌ఫండ్స్‌లోనే వినియోగించబడుతున్నాయి. 1990 జనవరి నాటికి అమెరికాలో మ్యూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడుల మొత్తం 1 లక్ష కోట్ల డాలర్లకు చేరింది. 1980లో దశకంలో ఈ మొత్తం పదిరెట్లు పెరిగింది. మ్యూచువల్ ఫండ్స్ వల్ల అధికరాబడి రావడమే కాకుండా, అధిక రిస్క్‌కు అమెరికన్ ఇన్వెస్టర్లు సిద్ధపడేలా తయారవడం కూడా ఒక కారణం.

1970వ దశకంలోను, 1980వ దశకంలోను స్థూలజాతీయ ఉత్పత్తిలో పొదుపు శాతం పెరిగిన అతి తక్కువ దేశాలలో భారతదేశం ఒకటి. ఇది 1970-71లో 15.7 శాతం ఉండగా, 1980-81లో 21.2 శాతానికి పెరిగింది. 1980వ దశకంలో స్థూల, జాతీయ ఉత్పత్తిలో పొదుపు శాతం సగటున 19 శాతం ఉంది. నికర జాతీయ ఉత్పత్తిలో ఇది 15 శాతం వరకు ఉంది. ఇతర దేశాలతో పోల్చుకున్నప్పుడు ఇది చాలా అధికం. నికర జాతీయ ఉత్పత్తిలో పొదుపు శాతం అమెరికాలో 1960వ దశకంలో 8 శాతం నుండి 1970వ దశకంలో 3 శాతానికి పడిపోయింది. 1980వ దశకంలో ఇంగ్లండు, జర్మనీలు కూడా ఇటువంటి తగ్గుదలనే చూశాయి.

అంతే కాకుండా భారతదేశంలో పొదుపు మొత్తాలలో హౌస్‌హోల్డ్ రంగంశాతం 1970-71లో 56 శాతం ఉండగా 1989-90 నాటికి 60 శాతానికి పెరిగింది. అయితే ఈ పొదుపు మొత్తాలను వినియోగించుకోవడంలో భారతదేశం పాశ్చాత్యా దేశాలకన్నా ఎంతో వెనుకబడి ఉంది. అత్యధికులు సాంప్రదాయ బద్ధమైన బ్యాంకులు, ఇన్సూరెన్స్, ప్రావిడెంటు, పెన్షన్ ఫండ్‌ల వాటికే పరిమితమవుతున్నారు. భారతదేశపు జనాభాలో పెట్టుబడి మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసే వారు 1 శాతం మాత్రమే. పారిశ్రామిక దేశాలలో వీరు 10 శాతం ఉన్నారు. అంతే కాకుండా భారతదేశపు పొదుపు మొత్తాలలో 7 శాతం మాత్రమే పెట్టుబడుల రంగంలో వినియోగించబడుతున్నది. ఇది జపాన్‌లో 19 శాతం, అమెరికాలో 25 శాతంగా ఉంది. ఇటీవల కాలంలోనే భారత దేశంలో కూడా షేర్ల కొనుగోలు మ్యూచువల్‌ఫండ్స్‌లాంటి వాటి పట్ల ఆకర్షణ అధికమయింది. ఈ ఆకర్షణ వేగం పుంజుకుంటూనే ఉంది.

ఆరోగ్యమా! నీ ఖరీదెంత?

"ప్రతి ఒక్కరికీ కడుపునిండా తిండి కావాలి" అంటే తిండి లేనివాడు ఆసక్తిగా చూస్తాడు. తిండి అలవిగాకుండా ఉన్నవాడు పట్టించుకోడు. 'అందరికీ ఇళ్ళు కావాలి' అంటే 'లేనివాడికే ఆసక్తి కల్గేది. ఇలా ఏ విషయం చర్చకు తీసుకున్నా ఉన్నవాడు ఉలకడు, లేనివాడు లేచికూర్చుంటాడు. కాని 'ఆరోగ్యం' ఒక వింతైన విషయం. దీన్ని గురించి మాట్లాడితే డబ్బు ఉన్నవాళ్ళూ, లేనివాళ్ళూ యిద్దరూ స్పందిస్తారు ఎందుకని?

ఉన్నవాడికి డబ్బు ఎక్కువై, శరీరశ్రమ లేక రోగాలూ, లేనివాడికి శ్రమ ఎక్కువై రోగాలూ, ఉన్న వాడికి తిండి ఎక్కువై రోగాలూ, లేనివాడికి తక్కువై రోగాలూ మొత్తం మీద రోగాలు యిద్దరికీ వస్తాయి. వచ్చే రోగాలలోనే తేడా, అంతే.

గతంలో రోగాల గురించి పట్టించుకొనకుండా అమ్మవార్లనీ, దయ్యాలనీ, భూతాలనీ భావించి, అంత్రాలు, మంత్రాలు, వాతలు, పసర్లు పోయడం, తాయెత్తులు కట్టడం, ముడుపులు కట్టడం, ఒక్క పొద్దులు ప్రదక్షిణలు వేయడం మెండుగా ఉండేవి. ఇవి కొంతయినా తగ్గాయి. పూర్తిగా పోనిచోట కూడా ఒక వైపు ఇవన్నీ చేస్తూనే వైద్యం కోసం డాక్టరు దగ్గరికి పోవడం మొదలెట్టారు.

తమ కోసం ప్రత్యేకంగా చూసే వైద్యులు కావాలనే భావమూ పెరిగింది. ఖరీదెక్కువ పెట్టి అయినా 'వైద్యం' కొనుక్కోవాలనే భావాలు పెరిగాయి. ప్రభుత్వ ఆస్పత్రుల కంటే ప్రైవేటు ఆస్పత్రుల వైపు మధ్య తరగతి, ఆపై వారు రోజురోజుకూ మొగ్గు చూపడం ఎక్కువవుతుంది.

పెద్ద డాక్టరు?

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్లు కూడా, ఆ ఆస్పత్రులకు జనం ఫైడుతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో ఓ యాభై యెహ్యా, వందో చేతిలో పెడితే ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషను అయిపోయేది. పైసా తీసుకొనకుండా 'ఒక సిద్ధాంతం' పెట్టుకుని వైద్యం చేసే డాక్టర్లు కూడా చాలామంది కన్పించేవారు. ఇప్పుడు వేళ్ళమీద లెక్కించగల్గేంత తక్కువ మంది ఉన్నారు. ఖర్చు కూడా వందలు, వేలలోకి ప్రాకింది. ఈ ఖర్చును చూసి జనం ఇంత ఖర్చు చేసి, వసతులు లేని ప్రభుత్వ ఆస్పత్రులలో ఉండే కంటే ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషను చేయించుకుంటాలే అనే భావం వచ్చింది. ఈ భావాన్ని డాక్టర్లు కూడా ప్రోత్సహిస్తున్నారు. జనానికి ఎంతగా నమ్మకం కుదిరితే అంతగా వారు ఆ డాక్టరు గారి క్లినిక్ ముందు పోగవుతారు. క్లినిక్ అందంగా, ఆకర్షణీయంగా, వీలయితే ఎయిర్ కండిషన్





చేసి ఉంటే అది గొప్ప క్లినిక్. గేటు దగ్గర మనల్ని ఆపేసి 'డాక్టరు బిజీగా ఉన్నారు కొంచెం సేపు దయచేసి కూర్చోండి' అని మిమ్మల్ని ఆపితే మనకూ ఆనందం. ఆ ఎదురుగా కొన్ని పేపర్లు పడేస్తే మనల్ని ఎంతసేపు కూర్చోపెట్టినా పట్టించుకోం. ఎంతసేపు మనము ఎదురు చూస్తే ఆయన అంత పెద్ద డాక్టరు మరి!

డాక్టరు ఉచితంగా చూస్తానంటే, 'కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటానన్న పెళ్ళికొడుకు'ను చూసినట్లు చూస్తాము. ఎంత ఎక్కువ ఫీజు తీసుకుంటే మనము అంత భక్తి పూర్వకంగా చూస్తాము డాక్టర్ని. ఎంత ఖరీదయిన పరీక్షలు చేయిస్తే, ఎంత ఖరీదయిన మందులు రాసిస్తే, ఎంత పొడవాటి మందుల లిస్టు రాస్తే అంత పెద్ద డాక్టరనే భావం ప్రజల్లో పెరుగుతూ వస్తూంది.

ప్రజల రోగాలను ఏమీ పట్టించుకొనకుండా, రోగ నిరోధం గురించి ఉపన్యాసాలు దంచడం ప్రైమరీ హెల్త్ సెంటర్లు కర్తవ్యంగా తీసుకున్నాయి. అక్కడ డాక్టర్లున్నా మందులుండవు. మందులున్నా ఆపరేషను థియేటర్లుండవు. థియేటర్లున్నా పరికరాలుండవు. ఇవన్నీ ఉన్నా ఆ హాస్పటళ్ళు జనానికి దూరంగా ఊరి చివర ఉంటాయి. అప్పుడప్పుడూ అసలు డాక్టర్లనే పోస్టు చేయరు. పోస్టు చేసినా అవి పల్లెటూళ్ళయితే డాక్టర్లకు రావాలన్పించదు. దప్పికయిన వారికి గ్లాసెడు మంచినీళ్ళు యిచ్చి 'దప్పికను శాశ్వతంగా పరిష్కరించుకోటానికి బావి త్రవ్వే మార్గం చెప్తే వింటాడుగాని, వాడి దాహం పట్టించుకొనకుండా గడ్డ పార తీసుకో చెలకపార తీసుకో.. ఆ ఇక తవ్వు బావి తయారవుతుంది' అంటే ఎలా ఉంటుందో, 'రోగాలకు మందు లివ్వకుండా 'పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, ఫ్యామిలీ ప్లానింగు ఆపరేషన్లు చేయించుకోండి' అని ప్రైమరీ హెల్త్ సెంటర్లు అంటే అలా ఉంటుంది.

డాక్టర్లు తమ ప్రైవేటు ప్రాక్టీసు మీద కేంద్రీకరించటం వలన, వైద్య విద్యార్థులకు చదువు చెప్పటానికి తీరటం లేదు. ముందుగా కొంచెం ప్రిపేరు కావటానికి సమయం చిక్కటం లేదు. వాళ్ళకు చదువు చెప్పినా, చెప్పకపోయినా ఎటూ జీతాలు వస్తాయి కదా! దీంతో 5 సంవత్సరాలు మెడిసిన్ కాలేజీలో చదివి డిగ్రీ చేత పట్టుకున్న విద్యార్థికి ఎలా వైద్యం చేయాలో తెలియదు. గ్రామాల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు తెలియవు. ఒక్కసారి అలా తొంగి చూస్తే భయమేసి, ఇంతకంటే శక్తి సామర్థ్యాలు పెంచుకోవాలంటే ఏం చేయాలో ఆలోచిస్తాడు. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉంటే తట్టుకోవచ్చులే అన్పిస్తుంది. ఒక వేళ పి.జి. వచ్చినా అదే డాక్టర్లే వీరికి చదువు చెప్పేది. తమ ప్రైవేటు కేసులకు ఆపరేషన్లు చేసుకుంటూ పోస్టు గ్రాడ్యుయేట్లను రోగిమీద చేయిపెట్టనివ్వరు. డిగ్రీ అయితే వస్తుంది కాని నైపుణ్యం పెరగదు. ఇంత దూరం సాధారణ వైద్య విద్యార్థి ఆలోచించలేడు. అందుకని పి.జి. కోసం గొంతులు కోసుకునేలాంటి పోటీలో మునిగిపోతున్నారు.

వైద్య పరీక్షలు

డాక్టరు దగ్గరకు రోగి వస్తాడు, పరీక్ష చేసి ఏ డాక్టరయినా మందులు రాసిస్తే, అతన్ని వెర్రివానిగా చూస్తారు రోగులు. చివరకు తెగించి 'ఎక్సరే తీయించరాదూ డాక్టర్. ఇ.సి.జి. చేయించుకోమంటారా? ఇలా తనకు తెలిసిన పరీక్షలన్నింటినీ చేయించుకోటానికి అనుమతి యివ్వరాదా అని అడుగుతాడు. డాక్టర్లందరమూ కలసి జనం విజ్ఞానాన్ని యిక్కడి దాకా తెచ్చామన్న మాట!

కేవలం రోగిని పరీక్ష చేసి రోగాన్ని కనుక్కోగల్గేటట్లు ఆస్పత్రులలో తర్ఫీదూ లేదు. ఆ నైపుణ్యం కూడా డాక్టరు చేతినుంచి మెషిన్లకు తరలించబడింది. యంత్ర నాగరికతలో ఇదో ముఖ్యమైన లక్షణం. అందువలన డాక్టరు దగ్గరకు

రోగిరాగానే, అవసరమున్నాయా? లేదా? అనే మీమాంసతో పని లేకుండా రక్తం, మూత్రం, కళ్ళి పరీక్షలు, ఇ.సి.జి. ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, ఎకో, స్కాన్‌యిలాంటివన్నీ చేయించటం పరిపాటి అయ్యింది. రోగం అర్థం కాకకొంత, పరీక్షల రిపోర్టుల వచ్చేంత వరకూ సమయం సంపాదించుకోవడం మరికొంత, పరీక్షా లేబొరేటరీలు యిచ్చే పారితోషికాలు ఇంకొంత అన్నీ కలిపి పరీక్షలు చేసే లేబొరేటరీల పని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా విలసిల్లేట్లు అయ్యింది.

దీనికితోడు 'వంద రూపాయలు చెల్లించు, ఆరు వేల రూపాయల విలువ చేసే పరీక్షలు ఉచితం' అనే 'ఫైవ్ స్టార్ పరీక్షా కేంద్రాలూ' వచ్చాయి. వంద రూపాయలకు ఆరు వేల రూపాయల పరీక్షలు 'నిజంగా' చేస్తే ఆ కేంద్రము నెత్తిన గుడ్డేసుకుపోదా? అని మెదడుతో ఆలోచించటం మనం మానేసి చాలా రోజులయ్యింది. ఆ కార్డు తీసుకుని డాక్టరు దగ్గరకు వచ్చి, 'సార్! హెల్త్ కార్డుంది ఏం పరీక్షలు చేయించుకోమంటారు' అని అడుగుతారు. 'గుర్రపు నాడా దొరికింది గుర్రాన్ని కొనమంటారా' అన్నట్లు ఏర్పడుతుంది. రోగి యొక్క అభ్యర్థన మనకు.

అవసరమైన పరీక్షలు చేయించుకోరాదని మన అభిప్రాయం కాదు. పరీక్షల కోసం పరీక్షా కేంద్రాల బ్రతుకు దెరువు కోసం పరీక్షా పరికరాలు తయారు చేసే కంపెనీల 'దాహం' తీర్చటానికి జనం బలిపశువులు కావటమేంటనేదే చర్చ అంతా.

ఎన్ని మందులు వాడాలి?

ఏ మందులూ వాడనవసరం లేని జబ్బులు కూడా చాలా వస్తాయి జనానికి. నీకేమందూ అక్కరలేదని డాక్టరంటే రోగులు సహించలేరు. 'ఏదో ఒకటి రాసివ్వండి మందులు లేకుండా రోగం ఎలా పోతుంది' అంటారు జనం.

మనకు వచ్చే రోగాల్లో నూటికి 80 రోగాలు తిండిసరిగ్గా లేక, మంచినీళ్ళు లేక, పరిసరాలు పరిశుభ్రంగా లేక వచ్చేవే. వీటికీ పేదరికానికీ అవినాభావ సంబంధం ఉంది. తిండి లేక వచ్చే రోగాలకు తిండి పెట్టడమే మందు. 'బలహీనంగా ఉన్నారా? అయితే మా కంపెనీ టానిక్కులు త్రాగండి' 'మా పిల్ల వాడు బూస్టు తప్ప మరేదీ తాగడండీ', 'మా బిడ్డ ఫారెక్సు బ్రహ్మాండంగా తింటుందండీ' ఇవన్నీ నిజమైన పరిష్కారాలు ఎలా అవుతాయి?

మన దేశంలో వచ్చే రోగాలన్నింటినీ బాగు చేయటానికి 250కి మించి మందులు అవసరం ఉండదు. మార్కెట్లో 65,000 రకాలు తిరుగాడుతున్నాయి. ఇందులో అనవసరమైనవీ, అర్థరహితమైనవీ, ప్రమాదకరమైనవీ అన్నీ కలిపి, మనం ఏటా వాడే రు. 2000 కోట్ల విలువయ్యే మందుల్లో రు. 1500 కోట్లు ఖరీదుంటాయి. అసలే పేద దేశం అంటాం. ప్రణాళికలు నడుపుకోలేక బంగారం అమ్ముకుంటారు. అప్పిచ్చేవాడుది తప్పు. ప్రపంచం మీద ఎగబడి అప్పులు తెచ్చుకుంటాం. మనం వాడే మందుల్లో 1500 కోట్ల రూపాయలవి దండగ మారినవి. ఇవన్నీ మూత్రంలోకి పోతాయి. మూత్రం సైడు కాల్వల్లోకి పోతుంది. జనం బాగు కావటానికి 500 కోట్లు, సైడు కాల్వల బలం కోసం 1500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాం మనం. అప్పులు తెచ్చుకున్న డబ్బును సైతం సైడు కాల్వల బలం కోసం ఖర్చు చేయగల ఘరానా జాతిమనది!?

మందుల్లో కూడా ఖరీదయిన మందులు రాయటం డాక్టర్లకు అలవాటయ్యింది. ఏంటిబయాటిక్ మందులు 'నూతన తరాలు' విరివిగా వాడ్తున్నారు. తయారు చేస్తున్నారు. వాడమని మందుల కంపెనీలు బలవంతం చేస్తున్నాయి. చిన్న జబ్బుకు కూడా అధునాతన యాంటిబయాటిక్స్ వాడితే ఆ మందులక్కూడా రోగ జీవులు రెసిస్టెన్సీ సంపాదించుకుంటే అప్పుడేం చేయాలి. రోగ జీవులకు రెసిస్టెన్సీ వచ్చినంత వేగంగా నూతన తరాల యాంటిబయాటిక్స్ పరిశోధన శాలల్లోంచి బయటకు రావటం లేదు. ఈ ప్రమాదాన్ని జాగ్రత్తగా గమనించాల్సిన అవసరముంది.

ఆపరేషన్లు

ఆపరేషను చేస్తే అంతటితో రోగం పోతుందనే నమ్మకం జనంలో రోజురోజుకూ పెరుగుతూ ఉంది.

'కందం రాసిన వాడే కవి
పందిని చంపినవాడే బంటు
ఆపరేషను చేసిన వాడే డాక్టరు'

యిలా నమ్మకం జనంలో పెరగటమే కాదు. కనీసం గర్భసంచి తొలగించే ఆపరేషనయినా నేర్చుకోనకుండా మనమేం వైద్యం చేయగలము. అనే భావం డాక్టర్లలోనూ పెరుగుతుంది.

తెల్లమైల అంటూ గర్భసంచి తీసేయటం
గొంతునొప్పి అంటే టన్సిల్స్ తీసేయటం
కడుపునొప్పి అంటే అపెండిక్స్ తీసేయటం పరిపాటి అయ్యింది. జనంలో సగం మందికి గర్భసంచులుంటాయి. ఇద్దరు పిల్లలు కన్న తర్వాత గర్భసంచితో యిక పనేమీ ఉండదనే అభిప్రాయం కల్గుతుంది. 'నెల నెలా బహిష్టు అయ్యే సమస్యా ఉండదు. బహిష్టు అయితే ఇంటి వెలుపల కూర్చోబెట్టే సమస్యా ఉండదు. పిల్లలు పుట్టే సమస్యా ఉండదు. రెండు మూడు నెలలు ఇంటి పట్టున విశ్రాంతి తీసుకోవచ్చు.' అనే కారణాలు స్త్రీల వైపు నుంచి పనిచేస్తే. "ఆపరేషను చేస్తే డబ్బెక్కువ వస్తుంది. పెద్ద డాక్టరుగా గుర్తిస్తారు' అనే కారణాలు డాక్టర్ల వైపు నుంచి పని చేస్తాయి. ఆపరేషన్లు ఎక్కువగా జరిగితే ఆపరేషను పరికరాలు తయారు చేసే కంపెనీలకూ, కుట్టుదారాలు, స్పిరిట్, సావలాక్, గాజుగుడ్డ, వగైరా సవాలక్ష వస్తువులు తయారు చేసే కంపెనీలకు తిన్నంత లాభం అనే కారణాలు కంపెనీల వైపు నుంచి పనిచేస్తాయి.

ఇక అపెండిక్స్ విషయానికి వస్తే ఇది ప్రతి ఒక్కరికీ ఉంటుంది. పైగా అనవసరమైన అవయవం కూడా. పొట్ట కోసి అంతా వెతికాక, ఏమీ దొరక్క పోతే అపెండిక్స్‌ను లాగేయవచ్చు. ఇలా అవసరమయిందానికి కానిదానికి కోకొల్లలుగా ఆపరేషన్లు జరగటం ఈ యుగధర్మం.

ఫైవ్‌స్టార్ ఆస్పత్రులు

'ఆరోగ్యాన్ని అందించటం ప్రభుత్వ బాధ్యతకాదు. ఎవరికివారే జాగ్రత్త తీసుకోవాలి' అనే సూత్రం ఆధారంగా 'నీకు

13

• పట్టు చీరలు
• ఫ్యాన్సీ చీరలు
• సూటింగ్స్
• షర్టింగ్స్
• డ్రెస్ మెటీరియల్స్



బొమ్మన సిల్క్స్
లేడీస్ & జెంట్స్
(ఏ.సి.) షోరూమ్
బీసెంట్ రోడ్,
విజయవాడ-2

బొమ్మన
సిల్క్ మందిర్
లేడీస్ & జెంట్స్
(ఏ.సి.) షోరూమ్
4th లైన్, బ్రాడీపేట,
గుంటూరు

బొమ్మన
లేడీస్ & జెంట్స్
(ఏ.సి.) షోరూమ్
M.G. రోడ్,
విజయనగరం

BABU ADS

74



Phones: 69528
61753

చందన బ్రదర్స్

(A.C)

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్

జగదాంబ సెంటర్,

విశాఖపట్నము.

విశాఖపట్నం లో
మాకు వేరే బ్రాంచీలు లేవు.

శుభాకాంక్షలతో!

DELTA DIESEL ENGINE



రైతు సోదరులకు శుభవార్త తక్కువ డీజిల్‌తో ఎక్కువ పొలాన్ని తడుపుతుంది.

ఫోన్స్: షాప్: 3300 షెడ్: 3264, రెసిడెన్స్: 3009

శ్రీ బాలాజీ ఎలక్ట్రికల్స్ & జనరల్ సప్లయిర్స్.
శ్రీనివాసా ఎలక్ట్రికల్ ఇంజినీర్స్
వినోద్ మహల్ ఎదురుగా, ఖమ్మం-507001.

లుబి

ఉత్పాదనలు
వ్యవసాయంలో, పరిశ్రమల్లో,
ఇంట్లోనూ వాడే



Lubi

మార్గదర్శి ఇంజనీరింగ్ కార్పొరేషన్,
5-5-219, హిల్ స్ట్రీట్, రాణిగంజ్,
సికింద్రాబాద్-3, ఫోన్: 76781, 824129

ఆరోగ్యం కావాలంటే అది ఉచితంగా ఎలా వస్తుంది. నీ తాహతును బట్టి ఆరోగ్యాన్ని కొనుక్కో.' అని నూతన తరం ఆస్పత్రులు మొదలయ్యాయి. డబ్బున్న వాళ్ళు పై స్థాయి వైద్యానికి అమెరికా పోనక్కర లేకుండా ఇండియాలోనే ఆ సౌకర్యాలు అందేట్లు చూసే నూతన సంస్కృతి యిది. మాస్టర్ హెల్త్, చెకప్‌లు, వందా, రెండు వందలకు మించిన కన్సల్టేషను ఫీజులు, అవసరం ఉన్నా, లేకపోయినా వారి దగ్గర ఉన్న పరీక్షా సాధనాలన్నింటికి పని చెప్పే పరీక్షలు. ఆపరేషన్లకు ప్యాకేజీ డీల్స్, ఎయిర్ కండిషన్డు స్టార్ హోటల్స్‌లో మాదిరి రోగుల రూములు. ఆస్పత్రికి అనుబంధంగా రోగుల బంధువులుండటానికి నిజంగానే స్టార్ హోటళ్ళు, ప్రభుత్వ ఫైనాన్సు సంస్థల నుంచి కోట్లల్లో పెట్టుబడులు- యివీ ఈ ఆస్పత్రుల లక్షణాలు. పబ్లిక్ డబ్బుతో నడుస్తాయి ఈ ఆస్పత్రులు. కాని మామూలు జనానికి మాత్రం అందవు. అట్టడుగునున్న జనానికి కనీస ఆరోగ్య సౌకర్యాలు అందక, తిండీ, నీళ్ళు కూడా అందక రోగాలతో సహజీవనం చేస్తూ ఒక ప్రక్క ఉంటారు. మరో ప్రక్క ఈ ఫైవ్‌స్టార్ ఆస్పత్రులుంటాయి.

ఇప్పటికి రాష్ట్ర రాజధానులకు పరిమితమైన ఈ ఆస్పత్రులు మరికొద్ది కాలంలో జిల్లా సెంటర్లకు చేరబోతున్నాయి. తమకు కేసులు పంపించే డాక్టర్లకు బహుమతులు (వెల్‌బాక్స్, ఇన్ సెంటివ్‌లు యిస్తారు. ఆ బహుమతుల కోసమైనా కేసులు పంపాలని డాక్టర్లకు బుద్ధిపుట్టాలనేది వారి ఉద్దేశ్యం. చివరకు ప్రాక్టీసు చేసే డాక్టర్లు ఏదో ఒక స్టార్ ఆస్పత్రికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధం పెట్టుకొనకుండా ఉండలేని స్థితివస్తుంది. కొంత పర్సెంటేజ్ కేసులు ఉచితంగా చూస్తామనే పేరుతో లక్షల కొద్దీ ప్రభుత్వం నుంచి బిల్లులు పాస్ చేయించుకొంటూ ఉంటాయి ఆస్పత్రులు.

ఇన్స్యూరెన్సు

హెల్త్ ఇన్స్యూరెన్స్ ఈమధ్య చాలా జోరుగా విన్పడుతుంది. జనాభాల్లో కూడా చైతన్యం పెరగటమేకాదు. తమకు నష్టం జరిగితే డాక్టర్ల మీదా, ఆస్పత్రుల మీదా కేసులు పెట్టడం కాంపెన్సేషన్ క్లెయిరు చేయటం చూస్తున్నాను. కోర్టులు కూడా రోగులకు అనుకూలంగా తీర్పులు యిస్తున్నాయి. ఇలా కొన్ని కేసులు నడిచేసరికి డాక్టర్లకు హడలెత్తి వారూ ఇన్స్యూరెన్స్ చేస్తారు. రోగులకు చెల్లించే నష్ట పరిహారం పెరిగే కొద్దీ డాక్టర్లు కట్టే ప్రీమియం పెరుగుతుంది. ఎక్కువ ప్రీమియం కట్టాలి కాబట్టే తమ ఫీజులు పెంచుతారు. ఇంతింత ఫీజులు చెల్లించలేక జనమంతా 'హెల్త్ ఇన్స్యూరెన్స్' కడ్తారు. ఇన్స్యూరెన్స్ యిక్కడ లాభసాటిగా ఉంటుందని ముందే తెలిసి అమెరికా ప్రభుత్వము 'సూపర్ 301లోని స్పెషల్ 301'ను ఆధారం చేసుకుని మనదేశంలోని ఇన్స్యూరెన్స్ పరిశ్రమలో తమ కంపెనీలకు వాటా యివ్వమని కోరుతుంది. ఒంటెలను టెంటులో దూరనిస్తే, టెంట్ ఓనర్‌ను బయటకు గెంటినట్లు, అమెరికా బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్ పరిశ్రమలను మన దేశంలో దూరనిస్తే మన ఇన్స్యూరెన్స్ పరిశ్రమను నున్నగా గుండుగీసేస్తారు. గతంలో దక్షిణ కొరియాకు యిదేగతి పట్టించారు. ఈ నూతన పరిణామాలతో పాటే జనంలో చైతన్యమూ పెరుగుతుంది. అక్షరాస్యత కోసం కృషి చేస్తున్న జనం తర్వాత ఆరోగ్యం గూర్చి ఆలోచిస్తున్నారు.

ఆలోచించే జనం ఇవ్వాళగాకపోతే రేపయినా తమకు మంచేదో చెడేదో ఆలోచిస్తారు, గ్రహిస్తారు. ఆయుధాల తర్వాత ఆరోగ్య రంగంలో దూకి, తమ లాభాల కోసం ఏమయినా చేయటానికి సిద్ధపడిన ఘరానా (ఆరోగ్య) దోపిడీ దొంగల ముసుగులు తొలగిస్తారు. ఆరోగ్య సంస్కృతిలో వచ్చే మార్పుల్లో మంచేదో, చెడేదో గ్రహించటానికి మనం ప్రయత్నం చేయాలి.

-డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి

PROP: M. MOHAN RAO Phone: 3309

NETHAJI BOOK CENTRE

OPP: Arya Vysya Sathram, KOTHAGUDEM-507 101

With Best Compliments From Phone Office: 60, Resi: 53

Sri Venkateswara Rama Talkies

GARLA - BAYYARAM

BAYYARAM (Mandal), KHAMMAM (Dt.)

Mg. Partner : P.HARINARAYANA

మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో

రాగిణి వైన్స్ బస్టాండ్ వద్ద

బయ్యారం - ఖమ్మంజిల్లా

చీకటినుండి వెలుగులోకి.... వెలుగు నుండి చీకటిలోకి...

భారతశాస్త్ర సాంకేతికరంగం

ప్రపంచంలో అతి ప్రాచీన సంస్కృతులు వెల్లివిరిసిన కొద్ది దేశాలలో భారతదేశం ఒకటి. దాని శాస్త్ర సాంకేతిక చరిత్రకూడా అంత ప్రాచీనమైనదే.

ప్రస్తుతం ఐరోపా దేశాలుగా ఉన్న ప్రాంతాలలో ఒకనాడు ఆటవిక తెగ ప్రజలు సంచరిస్తున్న కాలంలో మన దేశంలోని సింధూనదీ లోయలో అత్యున్నతమైన సంస్కృతి వెల్లివిరిసింది. మొహంజదారో, హరప్ప, కాలిబాంగన్, లోతాల్, సుర్కోతాడులలో పురాతత్వ శాస్త్ర వేత్తలు జరిపిన త్రవ్వకాలలో బయల్పడిన నగరాలు, సుమారు 3వేల సంవత్సరాల క్రితం వెలుగొందిన ఈ మహానాగరికతకు నిదర్శనంగా నిలిచి ఉన్నాయి. మొహంజదారో నగరం ఈనాడు ఏ ఆధునిక నగరానికీ తీసి పోని పద్ధతిలో పథకం ప్రకారం నిర్మించబడింది. 30 అడుగులవెడల్పుగల రోడ్లు, కాల్చిన ఇటుకలతో ఇళ్ళ నిర్మాణం, భూగర్భ కాలువలు, కాల్వలు శుభ్రంచేసేందుకు మ్యాన్‌హోల్స్, ప్రత్యేకమైన లిపి, కంచుపాత్రలు ఇతర వస్తువులు, వెండి, రాగి ఆభరణాలు ఇవన్నీ వేలాది సంవత్సరాల క్రితమే నాటి మానవుడు సాధించిన శాస్త్ర, సాంకేతిక ప్రగతికి నిదర్శనాలుగా బయట పడ్డాయి.

భారతదేశంపై ఆర్యన్ల దండయాత్రల తరువాత సింధూనాగరికత అంతమై ఈ రెంటి మేలుకలయికగా కొత్త నాగరికత ఆరంభమైంది. వేదకాలంగా పిలవబడ తున్న ఈ కాలంలో కూడా అనేక రంగాలలో విజ్ఞానం అభివృద్ధి చెందింది. మౌర్యుల కాలంలో భారతీయ సంస్కృతి, వాణిజ్యం, సైన్సు బాగా అభివృద్ధి చెందాయి. కౌటిల్యుని అర్థశాస్త్రం మౌర్యుల పరిపాలన ఎలా సాగిందో తెలిపింది. తరువాత శతాబ్దాలలో ఖగోళశాస్త్రం, గణితం, వైద్యశాస్త్రాలలో అనేక మంది ప్రముఖ శాస్త్రవేత్తలు గొప్ప పరిశోధనలు చేశారు. చరకుడు వ్రాసిన చరక సంహిత ఆయుర్వేద వైద్యానికి ఆలంబనమైంది. సుశ్రుతుడు "సుశ్రుత సంహిత"లో శస్త్ర చికిత్సా విధానాన్ని బోధించాడు. క్రీస్తు శకం అయిదో శతాబ్దంలో నివసించిన ఆర్యభట్టు ఖగోళం, గణితశాస్త్రాలలో గొప్ప విషయాలు కనుగొన్నారు. π(పై) యొక్క విలువను 3.1416 అని కనుగొన్నాడు. ప్రస్తుతం కనుగొన్న విలువకు అది చాలా సన్నిహితంగా ఉంది. అంతేకాక ఆయన వర్గమూలాలు, వైశాల్యాలు, పరిమాణాలు కనుగొనే సూత్రాలుకూడా కనుగొన్నారు. భూమి గుండ్రంగా ఉందని అది తన చుట్టూ తాను తిరుగుతూ, ఇతర గ్రహాలతో కలిసి సూర్యుని చుట్టూ తిరుగుతోందని ఆయన కనుగొన్నారు. గ్రహణాలకు కారణం కూడా ఆయన శాస్త్రీయంగా వివరించాడు. ఇంతటి గొప్ప శాస్త్రవేత్త కాబట్టే భారతదేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహానికి ఆయనపేరు పెట్టడం జరిగింది.

మొహంజదారో నాగరికత

ఆర్యభట్టు కాలంలోనే లతాదేవుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు వంటి గణితశాస్త్రవేత్తలుండేవారు. ప్రపంచానికి '0' అనే అంకెను ఇచ్చింది భారతీయులే. ఇది గణితంలో ఒక విప్లవాత్మకమైన ఆవిష్కరణ. చైనీయులు, అరబ్బులకన్న ముందుగానే డెసిమల్ వ్యవస్థను భారతీయ

గణిత శాస్త్ర వేత్తలు ఉపయోగించారు. పదవ శతాబ్దంలో భారత్‌పై దండయాత్రకు వచ్చి ఇక్కడ స్థిరపడిన తురుష్కుల కాలంలో కూడా విజ్ఞాన శాస్త్రం ముఖ్యంగా వైద్య, ఖగోళ, గణితాలలో ఎంతో అభివృద్ధి సాధించింది. ఈ కాలంలో గొప్ప పేరు పొందిన శాస్త్రవేత్త భాస్కర-2. ఈయన అంకెల సిద్ధాంతాన్ని రూపొందించాడు. రేఖా గణితం, అంకగణితం, ఆల్జీబ్రాలలో ఎంతో కృషి చేసి అనేక ఫార్ములాలు కనిపెట్టాడు. ఈయన వ్రాసిన గ్రంథాలలో 'లీలావతి' గొప్ప పేరుగడించింది.

సుశ్రుతుడు

తరువాత మొగలుల కాలంలో భారతదేశంలో సైన్సు, సాంకేతిక రంగాలు నూతన పుంతలు తొక్కాయి. రేఖా గణితంలో మీర్ మొహ్మద్ హషీమ్, మౌల్వి మెహమ్మద్ బర్కత్‌లు గొప్ప విషయాలు కనుగొన్నారు. ముఖ్యంగా ఈ కాలంలో అనేకచోట్ల ఖగోళ పరిశోధనాశాలలు నిర్మించబడ్డాయి. జైపూర్ స్థాపించిన సవాయ్ జైసింగ్ జైపూర్, ఢిల్లీ, మధుర, ఉజ్జయినీ, వారణాసిలలో ఖగోళ పరిశోధనా శాలలు నిర్మించాడు. షాజహాన్ పరిపాలనా కాలంలో ముల్లా ఫరీద్ మనజమ్ నక్షత్రరాశుల పటాన్ని రూపొందించాడు. ఈ కాలంలో తగరం పూతపూసిన రాగి పాత్రలవాడకం ప్రారంభమైంది. నౌకా నిర్మాణంలో అనేక కొత్త పోకడలు కనిపెట్టబడ్డాయి. వైద్యం, భవన నిర్మాణం, కళలు, వాణిజ్యం ఈ కాలంలో ఎంతో అభివృద్ధి చెందాయి.


సర్ సి.వి. రామన్

భారతదేశం బ్రిటిష్ పాలన క్రిందకు పోయిన తరువాత దేశంలో శాస్త్ర పరిశోధనా రంగం మూతపడింది. జంతువులు, మొక్కల వర్గీకరణ రంగంలో మాత్రమే కృషి కొనసాగించబడింది తప్ప మిగిలిన రంగాలన్నీ దెబ్బతిన్నాయి. అయినా ఈ కాలంలో అసాధారణ పరిశోధనలు చేసిన గొప్ప శాస్త్రవేత్తలు వెలుగొందారు. వారిలో జగదీష్ చంద్రబోస్, సి.వి. రామన్, ఎస్. రామానుజం, బీర్‌బల్ సహాని, తదితరులు ముఖ్యులు. పరిశోధనకు సరైన పరికరాలు లేకపోయినా జగదీష్ చంద్రబోస్ షార్ట్ రేడియో తరంగాలపై పరిశోధన చేశాడు. విద్యుదయస్కాంత తరంగాలు కనుగొన్నాడు. వెలుతురు, రంగులపై అద్భుత పరిశోధనలు చేసిన సి.వి. రామన్ 1930లో నోబుల్ బహుమతి గెలుచుకున్నారు. అతి పిన్న వయస్సులోనే రామానుజం గణితంలో అద్భుతాలు సాధించాడు. వృక్షశాస్త్రం, భూగర్భ శాస్త్రాల్లో బీర్‌బల్ సహాని పేరు గడించాడు.

ఇటువంటి గొప్ప శాస్త్రవేత్తలున్నప్పటికీ, మొత్తం భారతదేశ శాస్త్ర, సాంకేతికరంగం మాత్రం బ్రిటిష్ వారి హయాంలో ఎన్నడూ లేనంత అధోగతికి పోయింది. వారికి భారత దేశంలో వ్యాపారం, లాభాలు, ఇక్కడి వనరులను కొల్లగొట్టడంపైన మాత్రమే ఆసక్తి గాని విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిపై శ్రద్ధ ఏ మాత్రం లేదు. అందుకే శాస్త్ర పరిశోధనలు దిగజారడమే కాక, సాంప్రదాయ వృత్తులు, కళలు దెబ్బతిన్నాయి.


డాక్టర్ ఎస్.సి. బోస్

1947లో స్వాతంత్ర్యం లభించిన తరువాత మాత్రమే భారతదేశ అవసరాలకు అనుగుణంగా శాస్త్ర

సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారతీయ మిల్లులలో పెద్ద ఎత్తున వస్త్రాల ఉత్పత్తి జరుగుతోంది. భారత్‌లో ఉత్పత్తి అయ్యే తేయాకు, కాఫీలకు ప్రపంచ వ్యాపితంగా గిరాకీ ఉండేది. ఇవి తప్ప మిగిలిన అన్ని వస్తువులనూ సబ్బులు, యంత్రాలు, వాహనాలు, అనేక రకాల ఆహార పదార్థాలు దిగుమతి చేసుకోవలసి వచ్చేవి. వీటి ఉత్పత్తికి కావలసిన శాస్త్ర సాంకేతిక పునాది మనకు లేదు. అందువల్ల స్వాతంత్ర్య భారత అభివృద్ధికి ఈ పునాది వేసుకోవడం అనేది నూతన పాలకులకు లక్ష్యంగా ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మనం పశ్చిమ దేశాలపై పూర్తిగా ఆధారపడాల్సి ఉండేది. భారీ ప్రాజెక్టులు, ఉక్కు పరిశ్రమ, అంతరిక్ష పరిశోధనలు, అణు ఇంధనం, రక్షణ తదితరాలన్నింటికీ పశ్చిమ దళాలవైపు చేయిజాచాల్సి వచ్చేది. మన దేశంలో ఆయా వస్తువుల ఉత్పత్తికి భారీ పరిశ్రమల స్థాపనకూ సహాయం చేయడానికి పశ్చిమదేశాలు ముందుకురాలేదు. భారత్ కేవలం వ్యవసాయక దేశంగా ఉంటూ యంత్ర పరికరాలు, ఇతర వస్తువులు పశ్చిమ దేశాల నుండి దిగుమతి చేసుకోవాలని వాటి కాంక్ష. దాంతో భారత్ శాస్త్ర సాంకేతిక రంగాలలో స్వావలంబన సాధించేందుకు సోషలిస్టు సోవియట్ యూనియన్ సహకారం అర్థించింది. అన్ని రంగాలలోనూ సోవియట్ మనకు సహకరించడం వల్ల మన దేశ శాస్త్ర సాంకేతిక, పారిశ్రామికాభివృద్ధికి గట్టి పునాది ఏర్పడింది.



ఆర్యభట్ట

భారతదేశ అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా శాస్త్ర పరిశోధన, బోధన చేసే సంస్థలు నెలకొల్పబడ్డాయి. కేంద్ర ప్రభుత్వంలో సైన్సు, సహజ వనరుల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూయే ఈ శాఖను స్వయంగా నిర్వహించారు. ఈ సంస్థల కృషి, సోవియట్ అందించిన సహకారంతో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో గత 40 ఏళ్ళ కాలంలో గొప్ప పురోగతి సాధించింది.

అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచంలోని అతి కొద్ది అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరింది. బెంగుళూరు, తిరువనంతపురం, శ్రీహరికోట, అహ్మదాబాద్‌లలో మనకు ముఖ్యమైన అంతరిక్ష కేంద్రాలున్నాయి. వాతావరణ పరిశోధన కోసం భారతదేశం అనేక రాకెట్లు ప్రయోగించింది. 1975లో భారతదేశ తొలి ఉపగ్రహం 'ఆర్యభట్టు'ను అంతరిక్షంలోకి ప్రయోగించింది. సోవియట్‌లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుండి దాన్ని ప్రయోగించారు. ఆ తరువాత అనేక ఉపగ్రహాలు ప్రయోగించబడ్డాయి. వాటిలో ఇటీవల విజయవంతంగా ప్రయోగించిన రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఐ.ఆర్.ఎస్.- ముఖ్యమైనది. ఇది భూగర్భ, వాతావరణ పరిశోధనలకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. 1984లో భారత్ తొలి వ్యోమగామి రాకేష్ శర్మ సోవియట్ వ్యోమనౌకపై అంతరిక్షంలోకి వెళ్ళాడు. ఈ రాకెట్ సాంకేతిక పరిజ్ఞానం మనకు రక్షణ వ్యవస్థలో ఎంతగానో ఉపయోగపడుతోంది. భూమిపై నుండి భూమిపైకి, భూమిపై నుండి ఆకాశంలోకి ప్రయోగించే అగ్ని, పృథ్వి, నాగ్ తదితర మిసిలీలను ఇటీవల సంవత్సరాలలో జయప్రదంగా ప్రయోగించారు.

సోవియట్ సహకారంతో మన దేశంలో నిర్మించిన భారీ ఉక్కు కర్మాగారాలు దేశంలో పారిశ్రామికాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయి.

స్వాతంత్ర్య పూర్వం ముడిచమురుకు పూర్తిగా దిగుమతుల మీద ఆధారపడే వాళ్ళం. అటువంటిది 1956లో ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన చమురు సహజవాయు సంస్థ దేశంలోని పలు ప్రదేశాలలో చమురు త్రవ్వకాలు జరిపి చమురు బావులు ఏర్పాటు చేసింది. ఒ.ఎన్.జి.సి. కృషి ఫలితంగా ప్రస్తుతం మన చమురు అవసరాలలో 50 శాతం పైగా దేశవాళీ చమురు తీరుస్తోంది.

అణు పరిశోధనలో కూడా భారత్ పెద్ద ముందంజ వేసింది. 1969లో తొలిసారిగా తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పారు. తరువాత బొంబాయిలోని బాబా అణుపరిశోధనా కేంద్రం నెలకొల్పారు. కల్పక్కం వద్ద ఒక అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పారు. ఇంకా అనేక రాష్ట్రాలలో అణువిద్యుత్ కేంద్రాలు నెలకొల్పడానికి ప్రతిపాదనలున్నాయి. 1974లో భారతదేశం తొలి అణువిస్ఫోటనం జరిపింది.

ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా భారత్ సాధించిన విజయాలు చిన్నవికావు. దేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడేందుకుగాను ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్

(మిగతా 82వ పేజీలో)

254 కేంద్రములద్వారా
దూరాన్ని, కాలాన్ని అధిగమించి
మీ సరకును సురక్షితంగా, నమ్మకంగా
చేరవేయు సంస్థ

నవత

రెగ్యులర్ పార్శిల్ సర్వీస్

NAVATA ROAD TRANSPORT
REGULAR PARCEL SERVICE

OLD CHECKPOST JUNCTION, BANDAR ROAD,
VIJAYAWADA - 520 007 PHONES : 52125, 52663

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

సుమన్

చిట్‌ఫండ్స్ (ప్రై) లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: 5-4-36/1, 2nd ఫ్లోర్, జె.ఎన్.రోడ్
అబిడ్స్, హైదరాబాదు-1, Ph: 556121

మా బ్రాంచీలు

	PHONE NO:
అబిడ్స్	41214
దోమలగూడ	237745
చిక్కడపల్లి	68376
మలక్‌పేట	522495
అమీర్‌పేట	213334
రాణిగంజ్	833165
నల్లకుంట	67070&65991
భువనగిరి	2181

దీర్ఘకాలిక నెలవారి చిట్స్

Maximum Discount 40% (including 5% company commission)

Monthly Subscription	No. of Months & Members	Total Value of the Chit
Rs.500	40	Rs.20,000
Rs.1,000	40	Rs.40,000
Rs.1,250	40	Rs.50,000
Rs.1,500	40	Rs.60,000
Rs.2,500	40	Rs.1,00,000
Rs.5,000	40	Rs.2,00,000
Rs.10,000	40	Rs.4,00,000
Rs.12,500	40	Rs.5,00,000

మధ్యకాలిక నెలవారి చిట్స్

Maximum Discount 35% (including 5% company commission)

Monthly Subscription	No. of Months & Members	Total Value of the chit
Rs.500	30	Rs.15,000
Rs.1000	30	Rs.30,000
Rs.2,000	30	Rs.60,000

స్వల్పకాలిక నెలవారి చిట్స్

Maximum Discount 30% (including 5% company commission)

Monthly Subscription	No. of Months & Members	Total Value of the chit
Rs.1000	25	Rs.25,000
Rs.2,000	25	Rs.50,000
Rs.4,000	25	Rs.1,00,000

S.S.UDAY..

ప్రకృతి వైపరీత్యాలు సహకార రుణాలు

రాష్ట్రంలో తరచుగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలు రైతాంగానికి సంబంధించి పంట నష్టాలకు దారితీయడంతో పాటు, సహకార రుణాల వ్యవహారాలలో కూడా ఇబ్బందులను సృష్టిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలకు గురైన రైతాంగం తమ రుణాల బకాయిల చెల్లింపును వాయిదా వేయాలని, కొత్తగా రుణాలను మంజూరు చేయాలని కోరడం సహజంగానే జరుగుతున్నది. రాష్ట్రంలో సహకార బ్యాంకులకు రుణాల నిమిత్తం నిధులను సమకూర్చుతున్న జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) విధించిన షరతులను పాటించాల్సిన సహకార బ్యాంకులు ఇటువంటి పరిస్థితులలో కొన్ని సడలింపులను పొందేందుకు ప్రయత్నించాల్సి వస్తున్నది. దీనివల్ల, రైతాంగానికి వెసులు బాటు కల్పించడంలో కొంత జాప్యం జరుగుతున్నది.

1991-92లో రికార్డు స్థాయిలో దాదాపు రు.600 కోట్ల మేరకు సహకార రుణాలివ్వాలని నిర్ణయించారు. ఖరీఫ్‌లో రు.351 కోట్ల మేరకు, రబీలో రు.100 కోట్ల మేరకు పంట రుణాలనీయాలన్న కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (ఎ.పి.సి.ఓ.బి) రూపొందించింది. ఖరీఫ్‌లో దాదాపు రు.300 కోట్ల మేరకు రుణాల నిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకు (ఎ.పి.సి.సి.ఎ.డి.బి) ద్వారా రు.138 కోట్ల మేరకు రుణాలివ్వాలని ప్రతిపాదించారు. నీటి పారుదల సౌకర్యాల కల్పన, నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద భూమి అభివృద్ధి, తోటల, పెంపకం, పశుసంవర్ధక, పౌల్ట్రీ, చేపల పెంపకం, వ్యవసాయంలో యాంత్రీకరణ వంటి కార్యక్రమాలకు ఈ బ్యాంకు పెట్టుబడి రుణాలను సమకూర్చుతున్నది.



ఎ.పి.సి.ఓ.బి. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ్

గత అక్టోబర్, నవంబర్ మాసాలలో కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదల వల్ల అనేక జిల్లాలో పైర్లు విస్తృతంగా దెబ్బతిన్నాయి. ఎనిమిది జిల్లాలలో దాదాపు రు.70 కోట్ల మేరకు స్వల్పకాలిక పంట రుణాల బకాయిలను మధ్య కాలిక రుణాలుగా మార్చాల్సిన అవసరమున్నదని ప్రాథమిక అంచనా. మామూలుగా, ఇలా రుణాలను మార్చడానికి నాబార్డ్ 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం, ఎ.పి.సి.ఒ.బి. 10 శాతం, సంబంధిత జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డి.సి.సి.బి) 15 శాతం మొత్తాలను సమకూర్చు తున్నాయి. అయితే, ప్రకృతి వైపరీత్యాలు తీవ్రంగా వున్న సందర్భాలలో నాబార్డ్ ఈ నియమాలను సడలించి 85 శాతం మొత్తాన్ని సమకూర్చింది. మిగిలిన 15 శాతం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ఎ.పి.సి.ఒ.బి., సంబంధిత డి.సి.సి.బి.లు 5 శాతం చొప్పున సమకూర్చాయి. 1987-88, 1989-90లలోను, 1990 మేలో సంభవించిన తుపాను సందర్భంగా ఇలా జరిగింది. రుణాల మార్పుకు తమవాటా మొత్తాలను ఎ.పి.సి.ఒ.బి., డి.సి.సి.బి.లు. వాటివద్ద నున్న వ్యవసాయ రుణ స్థిరీకరణ నిధి నుండి సమకూర్చుతున్నాయి. ఏటేటా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఇలా రుణాలను మార్చడానికి నిధులను సమకూర్చడం వల్ల ఎ.పి.సి.ఒ.బి., డి.సి.సి.బి.ల రుణ స్థిరీకరణ నిధి హరించుకుపోవడమేగాక, లోటు కూడా ఏర్పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం మొత్తాన్ని భరించి అమలు జేసిన వ్యవసాయ, గ్రామీణ రుణమాఫీ పథకం క్రింద

ఇంకా దాదాపు 40 శాతం క్లెయిములు పరిష్కారం కావల్సివుంది. దాదాపు 14 లక్షల మందికి ఈ పథకం క్రింద రు.347 కోట్ల మేరకు రుణాల బకాయిలను మాఫీ చేశారు. ఈ పథకం అమలులో జరిగిన జాప్యం వల్ల సహకార బ్యాంకుల రుణాల లావాదేవీలు కూడా కొంత వరకు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎ.పి.సి.ఒ.బి., సంబంధిత డి.సి.సి.బి.లు రుణాల మార్పుకు తమ వంతు వాటాలను భరించగల స్థితిలో లేవు. వాటి వాటాలను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సిన అవసరం వుంది.

పశ్చిమగోదావరిలో రు.25 కోట్ల్ల, తూర్పుగోదావరిలో రు.17 కోట్లు, కృష్ణాలో రు.9 కోట్లు, నెల్లూరులో రు.1 కోటి 91 లక్షలు, కడపలో రు.2 కోట్ల 40 లక్షలు, చిత్తూరులో రు. 2కోట్ల 25 లక్షలు, గుంటూరులో రు.75 లక్షలు, ప్రకాశంలో రు.8 కోట్ల మేరకు స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చాలని ప్రాథమిక అంచనా. నాబార్డు 60 శాతం మొత్తాన్ని సమకూర్చడానికి అంగీకరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40 శాతం క్రింద దాదాపు రు.28 కోట్లు సమకూర్చాల్సివస్తుంది. నాబార్డు 85 శాతం సమకూర్చడానికి అంగీకరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం రు.10 కోట్లు సమకూర్చాల్సి వస్తుంది. నాబార్డు 85 శాతం భరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఎ.పి.సి.ఒ.బి. రాసిన లేఖలకు ఇంతవరకూ సమాధానం రాలేదు. నాబార్డు ఇందుకు అంగీకరించే అవకాశం లేదని తెలుస్తున్నది.

దుర్భిక్ష పరిస్థితులు, భారీ వర్షాలు, వరదల వల్ల అనేక జిల్లాలలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నందున రబీలో అదనంగా 40-50 కోట్ల రూపాయల మేరకు రుణాలిచ్చేందుకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం, ఎ.పి.సి.ఒ.బి. నాబార్డును కోరాయి. నాబార్డు షరతుల ప్రకారం ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. బ్యాంకింగ్ నిబంధనల చట్టం ప్రకారం ఆస్తులు, అప్పుల అంశానికి సంబంధించి కర్నూలు జిల్లా బ్యాంకు మినహా అన్ని డి.సి.సి.బి.లకు రుణాల నిమిత్తం నాబార్డు నుండి నిధులు పొందే అర్హత వుంది. నాబార్డు నుండి రుణాలు పొందేందుకు బకాయిలలో కనీసం 40 శాతం వసూలు చేయాలన్న షరతును నిజామాబాద్, కర్నూలు జిల్లాల బ్యాంకులు అమలు చేయలేకపోయాయి. రుణాలనిచ్చేందుకు ఎ.పి.సి.ఒ.బి., డి.సి.సి.బి.లు నాబార్డు నిర్ణయించిన కనీస మొత్తాలను తమ వాటాగా సమకూర్చాలి. ఈ షరతును ఎ.పి.సి.ఒ.బి., ఉభయగోదావరులు, కృష్ణా, నెల్లూరు, కడప, చిత్తూరు, గుంటూరు, ప్రకాశం డి.సి.సి.బి.లు పాటించి నిర్ణీత మొత్తాలకన్నా ఎక్కువ మొత్తాలను సమకూర్చాయి. కొన్ని డి.సి.సి.బి.లు నిర్ణీత స్థాయిలో నాబార్డుకు తిరిగి నిధులను చెల్లించకపోవడంతో, వాటి తరఫున నాబార్డు నుండి రుణాల నిమిత్తం నిధులను ఉపయోగించుకోలేక పోయారు. అయితే ఎ.పి.సి.ఒ.బి. స్వంత వనరుల నుండి ఆ డి.సి.సి.బి.ల అవసరాలను తీర్చారు. అందువల్ల నాబార్డు అదనపు నిధులను సమకూర్చకుండానే రాష్ట్రానికి నిర్ణయించిన రు.412.95 కోట్ల పరిమితిలో రబీలో అదనంగా రుణాలిచ్చేందుకు అనుమతించవచ్చునని ఎ.పి.సి.ఒ.బి. వివరించింది. ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మొత్తం రు.30 కోట్ల మేరకు అదనంగా రుణాలిచ్చేందుకు అనుమతించాలని ఎ.పి.సి.ఒ.బి. నాబార్డును కోరింది. పంటలు బాగా పండిన రైతులు సకాలంలో తమ సహకార రుణాల బకాయిలను చెల్లిస్తే, విరివిగా రుణాలివ్వడానికి, నాబార్డు నుండి రుణాల నిమిత్తం ఇంకా నిధులు పొందడానికి వీలవుతుందని ఎ.పి.సి.ఒ.బి. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ్ ప్రజాశక్తి ప్రతినిధికి చెప్పారు.



పొదుపు పత్రాల రూపంలో వడ్డీ రాయితీలు

సకాలంలో సహకార రుణాల బకాయిలను చెల్లించిన రైతులకు 5 1/2 శాతం వడ్డీ రాయితీ ఇచ్చేందుకు 1990-91 సంవత్సరానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. గ్రామీణ, వ్యవసాయ రుణాల మాఫీ పథకం పరిధిలోకి వచ్చిన రుణాలతో కలుపుకుని 1990-91లో రాష్ట్రంలో సహకార రుణాల బకాయిలను 67 శాతం మేరకు వసూలు చేసినట్లయింది.

సకాలంలో బకాయిలు చెల్లించిన రైతులకు రు.22.95 కోట్ల మేరకు ప్రభుత్వం 5 1/2 శాతం వడ్డీ రాయితీ క్రింద చెల్లించాల్సి వుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులనెదుర్కొంటున్నందున ఈమొత్తాన్ని జాతీయ పొదుపు పత్రాల రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. పొదుపు పత్రాలరూపంలో సేకరించే మొత్తాలలో దాదాపు 75 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి రుణంగా లభిస్తుంది కనుక ఆ మేరకు ప్రభుత్వం వెంటనే నిధులను చెల్లించాల్సిన అవసరముండదు. కిసాన్ వికాస్ పత్రాల వంటి వాటిని రైతులు రెండున్నర సంవత్సరాల తరువాత నగదుచేసుకోవచ్చును ఆపత్రాలను తనఖాపెట్టి సహకార రుణాలను పొందవచ్చు. ఏదేమైనా, ఈ మొత్తాన్ని వెంటనే చెల్లిస్తే రైతులకు కొంత ఊరటగా వుంటుంది.



నగదు రుణ పథకం

ఈఏడాది రబీ నుండి విశాఖపట్నం, ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరుజిల్లాలలో నగదు రుణపథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి ఈ పథకాన్ని ఇతర జిల్లాలకు వర్తింపచేయాలని ఆలోచిస్తున్నట్లు డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు.

ఈ పథకం క్రింద ఖరీఫ్, రబీ సీజన్‌లకు వర్షాధార మెట్ట ప్రాంతాలలో రు.10 వేలు, నీటి పారుదల సౌకర్యమున్న మాగాణి ప్రాంతాలలో రు.15 వేలు, చెరకుకు రు.25వేలు పరిమితులకు మించకుండా రైతులు రుణాలు పొందవచ్చు. సహకార సంఘాలలో బకాయిలు లేని సభ్యులు, గత రుణాల బకాయిలను చెల్లించాక ఇతర సభ్యులు ఈ పథకం క్రింద రుణాలను పొందడానికి అర్హులవుతారు. సభ్యుడైన రైతు భూమి విస్తీర్ణం, పంటలను బట్టి రుణపరిమితిని నిర్ణయిస్తారు. ఈ పరిమితి మూడేళ్ళపాటు అమలులో వుంటుంది. ఈ లోగా భూమి విస్తీర్ణం, పంటలలో మార్పు వస్తే దాని ప్రకారం సంబంధిత సభ్యుడు ఈ పరిమితిని సవరింపజేసుకోవచ్చు.

రబీ రుణాలకు సంబంధించి 60 శాతం నగదు, 40 శాతం వస్తురూపేణ పొందవచ్చు. ఖరీఫ్ రుణాలకు 75 శాతం నగదు, 25 శాతం వస్తురూపేణ పొందవచ్చు. అయితే, మొత్తం నగదు గానే పొందాలనుకుంటే సభ్యుని అందుకు అనుమతిస్తారు. గత పంటకు తీసుకొన్న రుణం బకాయి చెల్లించాల్సి వుండగా, రుణపరిమితికి లోబడి మిగిలిన మొత్తాన్ని వచ్చే పంటకోసం సంబంధిత సభ్యుడు రుణంగా పొందవచ్చు. అయితే, ఈ రుణాన్ని వస్తు రూపంలో పొందడానికి మాత్రమే అనుమతిస్తారు. గత సీజన్ పంట రుణం బకాయిని పూర్తిగా చెల్లించిన తరువాత కొత్త రుణంలో సగం మొత్తాన్ని నగదుగా, మిగిలిన మొత్తాన్ని వస్తు రూపేణా పొందడానికి అనుమతిస్తారు. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకాలు, విత్తనాలు వంటి వాటితో పాటు భూమిని దున్నే ఖర్చులు, ఆయిల్, విద్యుచ్ఛక్తి ఛార్జీలవంటి వాటిని కూడా వస్తురూపేణ పొందే రుణంలో భాగంగా పరిగణిస్తారు.

ఈపథకం అమలులో పాల్గొనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పి.ఎ.సి.ఎస్) ఎరువులు, తదితరాలను విక్రయించేందుకు స్వంత డిపోలను ఏర్పాటు చేసుకోవాలి. వెంటనే ఈ ఏర్పాటు చేసుకోవాలని పి.ఎ.సి.ఎస్. అలాంటి ఏర్పాటు వున్న మరొక పి.ఎ.సి.ఎస్. నుంచి తమ సభ్యులు వాటిని కొనుగోలు చేసేందుకు తాత్కాలికంగా అనుకూలించవచ్చు.

రుణపరిమితి మంజూరైన ప్రతీ సభ్యునికి సంబంధిత పి.ఎ.సి.ఎస్. సభ్యునికి సంబంధించిన సమగ్ర సమాచారంతో సభ్యుని ఫోటోతో కూడిన ఒక పాస్ పుస్తకాన్ని ఇస్తుంది. ఈ రుణాలు పొందడానికి అర్హులైన సభ్యుల జాబితాను సంబంధిత డి.సి.సి.బి.శాఖకు పి.ఎ.సి.ఎస్. రుణాల పంపిణీ సీజన్ ప్రారంభానికి ముందే సమర్పిస్తుంది. స్వంత డిపోలేని పి.ఎ.సి.ఎస్. తమ సభ్యులు ఎరువులు, తదితరాలను పొందే సంస్థకు కూడా ఈ జాబితాను పంపుతుంది. నిర్ణయించిన రుణపరిమితికి ప్రతిసభ్యుడు తనఖా పత్రం రాశాక, నగదుకు

5, వస్తురూపేణ పొందేందుకు 5 చెక్కులతో ఒక చెక్కు పుస్తకాన్ని సభ్యునికిస్తారు. నగదును సంబంధిత డి.సి.సి.బి. శాఖ నుండి, ఎరువులు తదితరాలను పి.ఎ.సి.ఎస్. లేదా అది నిర్ణయించిన సంస్థనుంచి ఈ చెక్కులపై సభ్యుడు పొందవచ్చు.

బంగారంపై రుణాలు

బంగారం, నగలు తాకట్టుపై డి.సి.సి.బి.లో, పి.ఎ.సి.ఎస్.లో రుణాలిచ్చే పథకాన్ని కూడా ఎ.పి.సి.ఒ.బి. ఆమోదించినట్లు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తెలిపారు. ఈ పథకం క్రింద వ్యక్తులకు 'బి' తరగతి సభ్యులుగా (ఓటులేని సభ్యులు) చేర్చుకుని బంగారం, నగలతాకట్టుపై రు.10 వేల వరకు రుణాలనిస్తారు. ఏడాదికి 18.5 శాతం వడ్డీవసూలు చేస్తారు. రుణం తీసుకున్న ఏడాదిలోగా బకాయిని తిరిగి చెల్లించాలి. లేనిపక్షంలో ఏడాదికి 3 శాతం అపరాధపు వడ్డీని కూడా వసూలు చేస్తారు.

ఇతర కార్యక్రమాలు

రాష్ట్రంలో ప్రస్తుతం సహకార సంఘాల ద్వారా 10 శాతం లోపుగానే ఎరువుల పంపిణీ జరుగుతున్నది. కొన్ని రాష్ట్రాలలో సహకార సంఘాల ద్వారా 70 శాతం వరకు ఎరువుల పంపిణీ జరుగుతున్నది. పి.ఎ.సి.ఎస్.ల ద్వారా విస్తృతంగా ఎరువులను పంపిణీ చేయాలని ఆలోచిస్తున్నట్లు డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు. సహకార రుణాలతో ప్రస్తుతం అక్కడక్కడా నీటిపారుదల వసతి, భూమి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. స్థానిక వనరులు, అవకాశాల ఆధారంగా ఆయకట్టు ప్రాంత అభివృద్ధి సంస్థల సమన్వయంతో ఈ కార్యక్రమాలకు శాస్త్రీయంగా మంచి ఊతమివ్వాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన వివరించారు. చిన్నతరహా నీటి పారుదల, భూసార పరిరక్షణ, పట్టుపరిశ్రమ, చేపల పెంపకం, తోటలు, చమురుగింజలు, పామ్‌ఆయిల్ చెట్ల పెంపకం వంటి కార్యక్రమాల క్రింద మూడేళ్ళలో పూర్తి ఫలితాలు సాధించాలని నాబార్డ్ పథకాలను రూపొందించింది. ప్రభుత్వ ఇతర కార్యక్రమాలతో కలిపి ఈ రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాయలసీమలో స్థానిక వనరులు, అవకాశాలపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించాలని డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు.

రాష్ట్రంలో వచ్చే అయిదేళ్ళలో వివిధ కార్యక్రమాల అమలుకు నాల్గవదశక్రింద రు.416.21కోట్ల రుణసదుపాయం కల్గించేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి) సూత్రప్రాయంగా అంగీకరించిందని సహకార శాఖ మంత్రి శ్రీ వి. రాంభూపాల్ చౌదరి ఇదివరకే ప్రకటించారు. ఇందులో రు.126 29కోట్లు చమురుగింజల ఉత్పత్తికి, గిడ్డంగులనిర్మాణానికి రు.53.94 కోట్లు, పౌల్ట్రీకి రు.64.42 కోట్లు, సమగ్ర సముద్ర మత్స్య ప్రాజెక్టుకు రు.48 కోట్లు, గొర్రెలు, మేకల అభివృద్ధికి రు.74.20కోట్లు, మొక్కజొన్నకు రు.27.50 కోట్లు, రైసుమిల్లుల ఆధునికీకరణకు రు.10.61 కోట్లు, పట్టుపరిశ్రమకు రు.5.41 కోట్లు, పత్తికి రు.3.95 కోట్లు, శిక్షణకు రు.1.89 కోట్లు వ్యయం చేస్తారు.

—ఎమ్. వేణుగోపాలరావు

(78వ పేజీ తరువాయి)

కమీషన్‌ను స్థాపించింది.

అన్నిటికన్నా ముఖ్యమైనది వ్యవసాయ రంగంలో పరిశోధనలు. ఒకప్పుడు కరువు కాటకాలతో దేశంలో వేలాది మరణాలు సంభవించేవి. అటువంటిది మన శాస్త్ర పరిశోధనలు సృష్టించిన అధికదిగుబడి వంగడాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు పశువుల పెంపకం, కోళ్ళ పరిశ్రమ, మత్స్యపరిశ్రమ, తోటల పెంపకాలలో జరిగిన పరిశోధనలు నేడు మన దేశం ఒక రకంగా ఆహారం కోసం విదేశాలపై ఆధారపడే స్థితిలేకుండా చేసింది. దేశంలోని అనేక పెద్దనదులపై నిర్మించబడిన ఆనకట్టలు మన ఇంజనీర్లశక్తి సామర్థ్యాలకు నిదర్శనంగా నిలిచివున్నాయి.

పైన చెప్పిన అభివృద్ధి మన దేశాన్ని స్వర్గతుల్యం చేసిందనికాదు. ఆహార విషయంలో స్వయం సమృద్ధి సాధించినా నూటికి 40 మంది ప్రజలు నిష్ఠ దరిద్ర్యంలో మగ్గుతూనే ఉన్నారు. పరిశ్రమలు విస్తరించినా వాడుక వస్తువులు అందరికీ అందుబాటులో లేవు. నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. ఇవన్నీ ప్రభుత్వం అనుసరించే విధానాల ఫలితం. ఈ ప్రభుత్వం సరైన విధానాలు అవలంభించి ఉంటే మన దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ, వ్యవసాయం, పారిశ్రామిక, విద్య, సాంస్కృతిక రంగాలలో ఇంకా ఎంతగానో పురోగమించి ఉండేదనే విషయంలో సందేహం లేదు.

అయితే ప్రస్తుతం మనం సాధించిన ఈ మాత్రం స్వావలంబనకు కూడా ప్రమాదం వచ్చింది. ముఖ్యంగా ఇటీవల ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు మన దేశంలోకి విదేశీ కంపెనీల చొరబాటుకు తలుపులు తెరిచింది. ఇంత కాలం మన శాస్త్ర సాంకేతిక పరిశోధనలు మన కాళ్ళపై మనం నిలబడి మన దేశానికి ప్రజలకు అవసరమైన వస్తువులు మనమే ఉత్పత్తి చేసుకోడానికి తోడ్పడ్డది. అయితే ఇప్పుడు ఈ విదేశీ కంపెనీలు వాటి సరకులనూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అనేక మార్గాలలో మన దేశంలోకి గుప్పించడం వల్ల మన దేశవాళీ సరుకులకూ, సాంకేతిక పరిజ్ఞానానికీ గిరాకీ తగ్గిపోతుంది. ఫలితంగా మన దేశంలోని శాస్త్రపరిశోధనా రంగం నిర్వీర్యమైపోయే అవకాశం ఉంది. బ్రిటిష్ వారి హయాంలో మాదిరిగా మళ్ళీ మరోసారి మన దేశంలో శాస్త్ర సాంకేతిక రంగం వెనక్కు వెళ్ళే ప్రమాదం పొంచి ఉంది.

—ఎస్.వెంకట్రావు


నూతన సంవత్సర
సుభాకాంక్షలు
NA
ఫోన్స్: షాపు: 3762 P.P
ఇల్లు: 8662
నవశ్రీ
ఆటోమొబైల్స్
1-8-49, సత్యం థియేటర్ రోడ్
ఖమ్మం-507003 A.P
డీలర్స్: అన్ని రకాల జీపులు, కార్లు, ట్రాక్టర్లు
స్పేర్ పార్ట్స్ కు....
మేనేజింగ్ పార్ట్నర్:
కొల్లి వెంకటేశ్వరరావు
S.S.UDAY-

86

నాలుగు శతాబ్దాల చిహ్నం 'చార్మినార్'
నాలుగు కాలాల ఆరోగ్యానికి అవసరం 'చార్మినార్'

చార్మినార్

స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ ఫిల్టర్

S.S.UDAY.

ULTIMO®

WATER FILTER
STAINLESS STEEL

★ 24 గేజ్ ప్యూర్ సేలం స్టెయిన్‌లెస్ స్టీల్ వాడుట వలన పటిష్టంగా ఉండి తుప్పు పట్టుట ఉండదు.

12,17,24,34,44,60 లీటర్ల డీలక్స్ & సూపర్ డీలక్స్ మోడల్స్‌లో లభించును

10 సం॥ గ్యారంటీ

కోస్తా ఆంధ్రాకు డిస్ట్రిబ్యూటర్స్:

Ph:734-68

Vijeyaa Durrga AGENCIES

MARKETING HOUSE FOR KITCHEN WARE & DOMESTIC APPLIANCES

DOOR NO.28/19/16 • JANDA STREET
ARUNDELPET VIJAYAWADA-2

రవాణా రంగానికి జీవం పోస్తున్న ఆటోనగర్లు

రోడ్లపై తిరగడానికి పనికిరావు అని అనుకున్న లారీలకు అక్కడ ప్రాణం పోసి మళ్ళీ రోడ్లపై పరుగులు తీసేలా చేస్తారు..... ఏక్సిడెంట్లలో నామరూపాలు లేకుండా తుక్కైపోయిన వాహనాలను సరికొత్తగా తయారు చేస్తారు. తుక్కు క్రింద అమ్ముకోవాల్సిందే అని తీర్మానం చేసేసిన లారీల ఇంజన్లకు కూడా జీవం పోస్తారు. ఎవరైనా ఒక లారీ తయారు చేయించుకోవాలనుకుని సరిపడా డబ్బు తీసుకుని వెళ్తే అక్కడ లభించే పాత, కొత్త విడిభాగాలతో ఒక కొత్తవాహనానికి రూపకల్పన చేసి అందిస్తారు. అక్కడ పనిచేసేవారికి మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమాలు లేవు, డిగ్రీలూ ఉండవు. వారిలో చాలా మందికి అక్షర జ్ఞానం కూడా ఉండదు. టెల్కో, లేలాండ్ కంపెనీలలోని నిపుణులైన ఇంజినీర్లు చేయలేని పనులు వారు చేస్తారు. లారీలు ఎక్కువగా ఉండే ప్రతి పట్టణంలోనూ ఊరికి చివరగా ఉండే ఆటోనగర్లలో పనిచేసుకుని జీవనం గడిపే వీళ్ళనే మనం 'మెకానిక్స్' అని పిలుస్తాము. ఈ ఆటోనగర్లు మన రాష్ట్రంలో కూడా అనేక పట్టణాల్లో ముఖ్యంగా విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు, రామ -గుండం తదితర రవాణా అవసరాలు ఎక్కువగా ఉండే అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చెందాయి. వీటిలో వేలాది మంది మెకానిక్‌లు పనులు చేస్తున్నారు. వైద్యవృత్తిలో డాక్టర్లకు సహాయకారిగా రక్త పరీక్షలు, ఎక్సరే, ఇ.సి.జి., మందుల షాపులు ఉన్నట్లుగా ఈ రంగంలో మెకానిక్‌లకు సహాయపడటానికి ఆటోమొబైల్ షాపులు, ఫౌండ్రీలు, డీజిల్ హౌస్‌లు తదితరాలుంటాయి.



కాలేజీల్లోను, యూనివర్శిటీల్లోను చదివి డిగ్రీలు పొందిన ఇంజనీర్లు విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే భారీ వాహనాలైన లారీలు, బస్సులకు దేశం నలుమూలలాగల డిగ్రీలులేని అనుభవం మాత్రమే గల మెకానిక్‌లు మరమ్మతులు చేస్తారు. ఈ మెకానిక్‌లు లేకుండా రవాణా రంగాన్ని ఊహించడమే దుర్లభం. చదువుకోగలిగిన వారు కాలేజీల్లో చదువుకొంటుంటే చదువు చెప్పించలేనివారు, పూట గడవని వారు తమ పిల్లల్ని పసి వయస్సులోనే మెకానిక్ షెడ్లలో పనికి కుదుర్చుతున్నారు. పసి వయస్సులోనే వారు రాటు తేలి అనుభవజ్ఞులైన ఇంజినీర్లతో సమానమైన పనులు చేయగలుగుతున్నారు. కేవలం లారీలేగాక మోపెడ్ల నుంచి చిన్న కార్ల వరకు రిపేర్లు చేయడానికి ఇటువంటి వారినే చూస్తున్నాం.

ఆసియాలో పెద్దదైన విజయవాడ జవహర్ ఆటోనగర్‌ను పరిశీలించినట్లయితే దానిపై సుమారు లక్ష మంది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆధారపడి జీవిస్తున్నారు. 273 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఆటోనగర్‌లో సుమారు వెయ్యిమంది వరకు సంపూర్ణ మెకానిక్‌లున్నారు. వారికి సహాయకులుగా శిక్షణ పొందుతున్నవారు మరో పదివేల వరకు ఉంటారు. వీరిలో బాలలు కూడా హెచ్చు మందే ఉన్నారు. ఇక్కడ బాలల విషయంలో చట్టాలు అమలు కావు. ఎందరో పేద కుటుంబాల వారు తమ పిల్లల్ని తెలిసిన మెకానిక్ షెడ్లలో పనికి



కుదుర్చుతారు. వాళ్ళను చదివించాలంటే ఖర్చు. తిండి పెట్టాలి, ఆ తర్వాత బ్రతుకు తెరువు కోసం పోరాటం. ఇదంతా ఎందుకని భావించి అనేకమంది చిన్ననాడే పిల్లలను సంపాదనాపరులుగా చేస్తున్నారు. వారికి లభించే ఆదాయం తక్కువే అయినా మంచి నైపుణ్యం గల వర్కర్లుగా రూపొందుతున్నారు. చదువుకున్న డిగ్రీలు పొంది బ్రతుకు తెరువు కోసం ఆఫీసుల వెంట తిరిగే నిరుద్యోగుల బాధలు వారికి లేవు. అయితే ఆటోనగర్లలో పనిచేసే మెకానిక్‌లకు కొన్ని సమస్యలున్నాయి. వీరు కొంతకాలం పాటు అనుభవజ్ఞులైన వారి వద్ద శిక్షణ పొంది స్వంతంగా షెడ్లు ఏర్పాటు చేసుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులెదురవుతున్నాయి. అదే విధంగా, విస్తరిస్తున్న ఆటోనగర్‌కు స్థల సమస్య కూడా ఉన్నది. వీరికి ఎటువంటి విద్యార్హతలు లేకపోవడంతో ప్రభుత్వం ఏ విధంగానూ ఆర్థిక సహాయం అందించడంలేదు. డిగ్రీలు, పలుకుబడి ఉన్నవారికి లక్షలపైగా రుణాలు మంజూరు చేసే ప్రభుత్వం ఎంతో నైపుణ్యంకలిగి, రవాణా రంగానికి సేవ చేస్తున్న మెకానిక్‌లకు కూడా రుణాలు ఇప్పిస్తే వారికి ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రస్తుతం జవహర్ ఆటోనగర్‌కు స్థల సమస్య కూడా తీవ్రంగానే ఉన్నది. లారీల వత్తిడి, దాంతోపాటు మెకానిక్‌ల సంఖ్య పెరిగి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మరో 110 ఎకరాల స్థలంలో ఆటోనగర్ విస్తరణకు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఫలించలేదు. అదే విధంగా ఎండా, వానా, రాత్రీపగలూ తేడా లేకుండా శ్రమించే ఈ కార్మికులు పనిచేసే ప్రాంతాలలో వారికి కనీస సౌకర్యాలు పూజ్యం. ఏవైనా దెబ్బలు తగిలితే ప్రథమ చికిత్స కూడా లభ్యం కాదు. ప్రభుత్వాలు ఏ మాత్రం చేయలేని విధంగా రవాణా రంగం సజావుగా ముందుకు సాగడానికి దోహదం చేస్తున్న ఈ అసంఘటిత రంగ మెకానిక్‌ల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.



రవాణా రంగంపైపైకి యజమానులు పాతాళానికి

సరకుల రవాణా అవసరాలు పెరిగే కొలదీ లారీల సంఖ్యా, జనాభా సంఖ్య ప్రయాణాలు పెరిగే కొలదీ బస్సుల సంఖ్యా పెరుగుతున్నాయి. 1984లో 34,700లారీలు ఉండగా 1991కి 75 వేలు అయ్యాయి. అదేవిధంగా 12,500గా ఉన్న ప్రైవేటు బస్సుల సంఖ్య 20 వేలకు పెరిగింది. సంఖ్య పెరగడంతో పాటుగా లారీ ఛాసిస్‌ల ధర, నిర్వహణ ఖర్చు, విడిభాగాల ధరలు విపరీతంగా పెరిగి లారీల యజమానులు అనేక ఇబ్బందులనెదుర్కొంటున్నారు. అయితే ధరలు పెరిగినంత వేగంగా అదే నిష్పత్తిలో కిరాయిలు పెరగడం లేదని యజమానులు వాపోతున్నారు. ఈ రోజున ఒక లారీ ఛాసిస్ కొని దానిని రోడ్డు మీదకు తీసుకు రావడానికి ఖచ్చితంగా రు.5 లక్షలు అవుతున్నది. అదే బస్సు అయితే దాని పై మెరుగులను బట్టి 6 నుండి 7 లక్షలు అవుతున్నది. పదేళ్ళ క్రితం విజయవాడ నుండి కలకత్తాకు లోడ్ వేసుకుని వెళ్ళి, తిరిగిరావడానికి రు.8 వేలు కిరాయిగా లభించేది. ఇప్పుడు సీజన్‌ను బట్టి 10 నుండి 12 వేల వరకు లభిస్తున్నది. ఇదే సమయంలో టైర్ల ధరలు రెట్టింపు పెరిగాయి. పదేళ్ళ నాడు జత టైర్లు 9వేలు కాగా, ఇప్పుడు 17 వేలు ఉంది. విడిభాగాలు, ఇంధనం ధరలు ఇకచెప్పనవసరం లేదు. 1981లో 2 రూపాయల 75 పైసలున్న లీటర్ డీజిల్ ఆయిల్ ధర ఇప్పుడు 5 రూపాయల 60పైసల వరకు పెరిగింది. ఇంజన్ ఆయిల్ ధర 10 రూపాయల నుండి 26 రూపాయల వరకు పెరిగింది. నిర్వహణ ఖర్చులు ఆకాశానికి ఎగబ్రాకుతూ, కిరాయిలు పెరగకపోవడంతో నష్టాలకు గురవతున్నామని ఫైనాన్సర్‌కు కూడా కట్టలేక పోతున్నామని యజమానులు చెబుతున్నారు. ఈ సమస్యలతో బాటుగా మనరాష్ట్రంలో లారీ యజమానులకు మరో ముఖ్యమైన సమస్య కూడా

తోడైంది. గత పదేళ్ళుగా రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వాలు ఏ మాత్రం కృషి చేయక పోవడంతో గతుకుల రోడ్లపై వెళ్ళే లారీల విడిభాగాలు ఎప్పుడు, ఎక్కడ విరిగిపోతాయోనని యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఏటా రోడ్డు టాక్స్ వల్ల రు.200 కోట్లు, విడి భాగాలు, ఛాసిస్‌లపై సేల్స్ టాక్స్ వల్ల రు.500 కోట్లు ఆర్జిస్తున్న ప్రభుత్వం రోడ్లకు ఏ మాత్రం ఖర్చు పెట్టడంలేదని యజమానులు ఆరోపిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ని ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రోడ్ల గురించి పట్టించుకోవడం లేదు.

'శూన్యం' ఆవరించిన ఆటోమొబైల్ పరిశ్రమ

లక్షలాది లారీలు, బస్సులు ఉన్న ఆంధ్రప్రదేశ్, రవాణా రంగానికి సంబంధించి ప్రథమ స్థానంలో లేకపోయినప్పటికీ భారతదేశంలో మంచి గుర్తింపు పొందింది. అయితే ఆటోమొబైల్ పరిశ్రమ మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా శైశవ దశలోనే ఉన్నది. లేదా అసలు పరిశ్రమే లేదని చెప్పవచ్చు. మనరాష్ట్రంలో ఆల్విన్ కంపెనీ తప్ప మోటారు వాహనాన్ని తయారు చేసే సంస్థ మరొకటి ఇంతవరకు ఆవిర్భవించలేదు. అది కూడా జపాన్ వారి 'నిస్సాన్' కంపెనీ ఇంజన్లకు వాహనరూపం మాత్రమే కల్పిస్తున్నది. సైకిళ్ళు, ద్విచక్రవాహనాల నుంచి, భారీ వాహనాల వరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సిందే. రోడ్డు, రవాణా రంగంలో ఎంతో పేరు సంపాదించిన శ్రీరామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎస్.ఆర్.ఎం.టి) ఆటోమొబైల్ విడిభాగాల తయారీలో భారతదేశంలో ప్రముఖ సంస్థగా ఎదిగింది. ఆ కంపెనీని ఆదర్శంగా తీసుకొనైనా మరెవరూ ఆటోమొబైల్ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావడంలేదు. ధాన్యాగారంగా ఉన్న కోస్తా ప్రాంతంలో ధనికులు లారీలు కొనడానికి, ఫైనాన్స్ కంపెనీలు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారు తప్ప పరిశ్రమలను స్థాపించడానికి సాహసం చేయడం లేదు. విజయవాడ ఆటోనగర్‌లో కొన్ని చిన్న చిన్న పరిశ్రమలు స్వతంత్రంగా విడిభాగాలు ఉత్పత్తి చేస్తున్నా, అవి ఇక్కడికే పరిమితమవుతున్నాయి. పావలా ధర నుండి వేల రూపాయల వరకు ఉండే విడి భాగాలన్నింటినీ ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. రవాణా రంగంలో వేగంగా ముందుకు దూసుకుపోతూ దానికి అవసరమైన ఆటో మొబైల్ పరిశ్రమలో పూర్తిగా వెనుకబడిన రాష్ట్రం బహుశా ఆంధ్రప్రదేశ్ ఒక్కటే గావచ్చు.

— ఇ.వి.బాలాజి

ప్రతి గ్రంథాలయంలో, ప్రతి విద్యాలయంలో ప్రతిసాహిత్యాభిమాని వద్ద తప్పనిసరిగా వుండదగిన ఆంధ్ర ప్రజల చరిత్రకు, సాహిత్యానికి, సంస్కృతికి అద్దంపట్టేన

ఆరుద్ర అమూల్యరచన

13 సంపుటాలు

సమగ్రఆంధ్రసాహిత్యం

13 సంపుటాలు వెలువడినాయి

1. ఆదిమ చాళుక్య యుగం	30.00
2. కాకతీయ యుగం	30.00
3. పద్మనాయక, రెడ్డిరాజులయుగం	45.00
4. గజపతుల తొలిరాయల యుగం	35.00
5. మలిరాయల యుగం	35.00
6. నవాబుల యుగం	45.00
7. నాయకరాజుల యుగం	40.00
8. కడపటి రాజుల యుగం	35.00
9. కుంఫిణీయుగం మొదటిభాగం	40.00
10.కుంఫిణీ యుగం రెండోభాగం	35.00
11.జమీందారీ యుగం మొదటిభాగం	55.00
12.జమీందారీ యుగం రెండోభాగం	45.00
13.ఆధునిక అభ్యుదయ యుగం	60.00
13 సంపుటాలు మొత్తం వెలః	530.00

ప్రతులకు

'ప్రజాశక్తి' బుక్‌హౌస్

కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ-2

తిరోగమన దిశలో వీడియో పరిశ్రమ!

చాలా మంది సినిమాలకు పోటీగా వీడియోలు తయారౌతున్నాయని అంటున్నారు. సినిమాలో వాసి ఉంటే వీడియోలు సినీరంగానికి పోటీ కాదు. కాని లైసెన్స్ లేకుండా అవాంఛనీయ శక్తుల సహకారంతో నడిచే వీడియో పార్లర్‌ల వల్లే అసలు సమస్య ఉత్పన్నమౌతుంది. సాధారణంగా వీడియో క్యాసెట్లకు హోమ్ వీడియో రైట్స్ మాత్రమే ఇస్తారు. కాని ఇందుకు విరుద్ధంగా ఈ క్యాసెట్లను కమర్షియల్‌గా ప్రదర్శించేస్తున్నారు. ఇపుడు మనదేశంలో సుమారు 1500 వరకు చట్ట ప్రకారం అనుమతించిన వీడియో పార్లర్స్ ఉన్నట్లు అంచనా. వీటికి తోడుగా వీడియో థియేటర్స్ కూడా రంగ ప్రవేశం చేశాయి. దక్షిణ భారతదేశంలో వీడియో థియేటర్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లో, గోదావరిజిల్లాలో అధికంగా వీడియో థియేటర్లు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో కూడా కొన్ని చోట్ల ఈ థియేటర్లు ఉన్నాయి. వీడియో రంగంలో ఉన్న ఇలాంటి పరిస్థితుల గురించి 'కిరణ్ ఎలక్ట్రానిక్స్' విజయవాడ, మేనేజింగ్ పార్టనర్ ఆకుల నిరంజన్ ఈ విధంగా వివరించారు.



– ఈ రంగంలోకి మీరు ఎప్పుడు ప్రవేశించారు?

– 1986 నుండి వీడియో క్యాసెట్స్ పంపిణీ రంగంలో ఉన్నాను. 'కిరణ్ ఎలక్ట్రానిక్స్'ను 1989లో ప్రారంభించాము.

– వీడియో రంగంలోని సాధక బాధకాలు గురించి...?

– కొన్ని లక్షలు పెట్టుబడి పెట్టి, వీడియో రైట్స్ తీసుకుని క్యాసెట్ విడుదల చేస్తుంటే, కేబల్ టి.వి. వల్ల మేం చాలా నష్టపోతున్నాం. కేబుల్ టి.వి.లో, కొత్తగా విడుదలైన క్యాసెట్‌ను కనీసం అయిదారు వందల మందైనా చూస్తారు. ఇలా జరుగుతున్నందువల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడాపోతుంది. చిత్రాన్ని థియేటర్లలో ప్రదర్శిస్తే వచ్చే టాక్స్, కేబుల్, టి.వి.ద్వారా రాదు.

– పైరసీ వీడియో క్యాసెట్లకు కారణం ఎవరంటారు?

– ఎగ్జిబిటర్ సహకారం లేనిదే పైరసీ కాసెట్ రాదు. కాని యిందు వల్ల ఎగ్జిబిటర్ కూడా నష్టపోతున్నాడు. ఇలా చేయటం వల్ల థియేటర్‌కు వచ్చే ఆదాయాన్ని వారే చేతులారా పోగొట్టుకోవటాన్ని గమనించలేక పోతున్నారు.

– పైరసీని అరికట్టాలంటే ఏమి చేయాలి?

– సినిమాటోగ్రఫీ చట్టాన్ని సరిగా అమలు చేయాలి. సరైన పనిష్మెంట్ లేకపోవుట వల్ల, పైరసీ తయారీదార్లు విజృంభిస్తున్నారు. పైరసీని అరికడ్తామంటూ స్థానిక వీడియో లైబ్రరీల పైనే దాడి చేస్తున్నారు. పైరసీ ఎక్కడ జరుగుతుంది? వీటిని పంపిణీ చేస్తున్న దెవరు? అన్నది తెల్సుకుని, వార్ని అరికట్టగలిగితే ఎవరికీ నష్టం ఉండదు.

ఈ మధ్య డిష్ ఎంటెన్నా రావటం వల్ల కూడా సమస్యలు ఎదురౌతున్నాయి. డిష్‌ద్వారా కొన్ని కాలనీలకు మొత్తానికి కనెక్షన్స్ ఇవ్వటం వల్ల నిర్మాత, వీడియో రైట్స్ కొన్నవారు, ఎగ్జిబిటర్ నష్టపోతున్నారు.

– ప్రస్తుతం ఈ పరిశ్రమ ఎలా ఉంది?

– గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు యాభై శాతం వ్యాపారం పడిపోయింది. దీనికంతటికి కారణం పైరసీక్యాసెట్ల ప్రభావమే!

ఈ ఇంటర్వ్యూ జరుగుతున్న సమయంలోనే మద్రాస్ వాసవి వీడియోకి చెందిన కె.వి.రమణారావు అక్కడకు వచ్చారు. తమిళనాడులో వీడియో రంగం గురించి అడిగితే వారు ఈ విధంగా చెప్పారు.

మద్రాస్ ప్రభుత్వం కేబుల్ టి.వి. వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేయాలన్న ఆలోచనలో ఉంది. దీని గురించిన జి.ఓ. కూడా సిద్ధం అవుతుందని తెలుస్తుంది. ఇదే పద్ధతిని అన్ని రాష్ట్రాలకు వర్తింప చేయాలన్న ఆలోచనలో కేంద్రమంత్రి అజిత్ పాంజా ఉన్నారు.

కేబుల్ టి.వి.ని చట్టపరంగా అనుమతిస్తే మాత్రం విధిగా ఈ క్రింది సూత్రాలు అమలు చేయాలి.

– ప్రతి కనెక్షన్‌కు టాక్స్ వసూలు చేయాలి!

– ఫస్ట్ కాపీరైటర్ నుంచి అనుమతి పత్రం తీసుకోవాలి!

– ఏ రోజున ఏ చిత్రం ప్రదర్శించబోతున్నది వివరంగా, కనీసం వారం రోజుల ప్రోగ్రామ్ ఛార్ట్ ఇవ్వాలి. ఇలా జరిగితే ప్రభుత్వానికి ఆదాయం ఉంటుంది. దీనిపై ఆధారపడి జీవిస్తున్న కొంతమందికి శాశ్వత ఉపాధిదొరికే అవకాశం ఉంది.

– జియార్ప్

తిరుపతి, శ్రీశైలం, షిర్డీ, శబరిమలై మొదలగు పుణ్యక్షేత్రాలు
బెంగుళూరు, మైసూరు, ఊటి, అరకులోయ మొదలగు విహార యాత్రలకు

గరుడ లో
ప్రయాణించండి

అత్యంత సౌకర్యవంతమైన ఆధునికమైన గరుడ లో మీ ప్రయాణాన్ని విజయవంతంగా నిర్వహించండి

PHONES:
61055
63882
474-489

పుష్పక్ ట్రావెల్స్
గోపాలరెడ్డి రోడ్, నవరంగ్ థియేటర్ దగ్గర
విజయవాడ-2

THE FIRST & BEST VEHICLE FOR COMFORTABLE TOURS
(DYNACLIPPER DELUXE 16 SEATER)

లక్ష్మీ స్కూటర్స్ & ట్రాక్టర్ ఏజెన్సీస్

ఫోన్స్: షాప్: 63882 & రెసిడెన్స్: 474-489

(నవరంగ్ టాకీస్ సెంటర్ దగ్గర)
గోపాలరెడ్డి రోడ్, గవర్నరుపేట
విజయవాడ-2



ఇంటర్నేషనల్, ఫెర్గూసన్, ఫోర్డ్, ఎస్కార్ట్స్, జెటార్, స్వరాజ్, కిర్లోస్కర్ ట్రాక్టర్ల ఒరిజినల్ సామానులు అమ్మబడును

S.S.UDAY.

With best compliments from CAPAL

Grams: CAPAL
Phones: 2552, 2695, 2468
Telex: 0471-261
S.T.D No.: 085594

CORAMANDAL
AGRO PRODUCTS & OILS LIMITED

A Assited Unit of A.P.I.D.C. LTD.,

JAMDRAPET-523 165,
CHIRALA

MADDI VENKATESWARLU
Managing Director

T.MASTAN REDDY
General Manager

A.P.G.S.T. No.: WGL/08/1/2223/1-2-91
C.S.T. No.: WGL/08/1/1411/1-3-91
FGL. No.: 39/84-85

Tele Add: USHASS
Mill: 3147, 3414
Office: 3443 p.p.
P.V.: 8728 Resi.
Satyam Babu: 3926

USHASRI
PAR BOILD MODERN RICE MILL

(I.D.A.KHANAPURAM HAVELI)

11-3-194, Wyra Road, **KHAMMAM**

Managing Partner:
PENTYALA VENKATESWARLU



Wish you a Happy New Year

SRINIVAS TOOLS

MANUFACTURERS OF:
MACHINES TOOL ACCESSORIES
AND MAKING MACHINES BRIQUETTE

OFFICE:
3-57/33,34
NEAR SOBHANA THEATRE
BALANAGAR
HYDERABAD-500042
PHONE: 260129

FACTORY:
D-5, I.D.A
KUKAT PALLY
PHONE: RES: 225245

వరిపొట్టు, వేరుశెనగపొట్టు,
చెక్కపొట్టు లాంటి వ్యర్థపదార్థముల నుండి
అత్యంత విలువైన

ఇంధనపు కడ్డీలను

తయారు చేయు యంత్రము.
ఈ కడ్డీలను వంట చెరకుగాను మరియు
బొగ్గుకు ప్రత్యామ్నాయంగాను వాడుకొనవచ్చును.

కోస్తా ఆంధ్రాకు డీలర్సు:
SIDHARTHA MILL STORES
12-6-11/A, HART STREET
TARAPET, VIJAYAWADA-520001
PHONE: 64438

తెలంగాణా-రాయలసీమకు డీలర్స్:
SIDHARTHA AGENCIES
5-1-508, HILL STREET
RANI GUNJ, SECUNDERABAD-500003
PHONES: 820392, 75423

AGNI

WASTE CONVERTED FUEL



City firm develops new machine for bricks
Citizen

బొగ్గుకు ప్రత్యామ్నాయం వచ్చేసింది! *ఉదయం*

ఊకతో బొగ్గు కట్టెల తయారీ యంత్రం 'అగ్ని' *రైస్‌మిల్ రిపోర్టర్*

వ్యర్థ పదార్థాలతో వంట చెరకు *ఆంధ్రప్రభ*

పొట్టుతో ఇంధనం *ఆంధ్రజ్యోతి*

వ్యర్థపదార్థాలతో ఇంధనం తయారీ *ప్రజాశక్తి*

వ్యర్థపదార్థాలతో ఇంధన ఇటుకలు *ఈనాడు*

ఫ్యాషన్ల ప్రపంచంలో భారతీయుడు

క్షణానికొరకంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేల మైళ్ళదూరంలో ఉన్న వివిధ దేశాలను ఒకటి చేస్తున్నది. అదే రీతిగా ఆధునిక మానవుడి జీవన వేగం, జీవితావసరాలు కూడా పెరుగుతున్నాయి. వివిధ దేశాల ప్రజలు అనుసరిస్తున్న విభిన్న సంస్కృతులు, ఆచారాలు, సాంప్రదాయాలపై ఎలక్ట్రానిక్ ప్రసార, ప్రచార సాధనాలు, తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. పెరిగిన రవాణా సదుపాయాలు ఎక్కడ తయారు చేసిన వస్తువునైనా ప్రపంచ దేశాలన్నింటికీ మోసుకువెళుతున్నాయి. ఏదైనా కంపెనీ ఒక వస్తువును ఉత్పత్తి చేసినా ఒక శాస్త్రవేత్త ఏదైనా వింత విషయాన్ని కనుగొన్నా, అది మంచిదైనా, చెడ్డదైనా దాని ప్రభావం ప్రపంచం మీద పడుతోంది. ఆదిమానవుడు కేవలం ఆకలి తీర్చుకోవడం కోసమే రేయింబవళ్ళు అడవుల వెంటతిరిగి జంతువులను వేటాడి పచ్చిమాంసాన్ని ఆరగించేవాడు. పరిణామ క్రమంలో సంభవించిన మార్పులు శీతోష్ణస్థితిగతుల కారణంగా ఒక్కోదేశంలో ఒక్కో రకమైన ఆహారపు అలవాట్లు అలవడ్డాయి. క్రమంగా తీరికగా వంటలు చేసుకొని తినే సమయాన్ని కోల్పోయిన నవనాగరిక మానవుడు ఆదిమానవుడి తరహాలో ఎక్కడ ఏది లభించితే అది తినవలసిన 'ఫాస్ట్‌ఫుడ్' సంస్కృతికి అలవాటు పడుతున్నాడు.



తొలిరోజుల్లో ఎండ, వాన, చలి నుండి రక్షణ పొందేందుకు అడవులలో దొరికే ఆకులు, జంతువుల చర్మాలు ఒంటికి చుట్టుకునేవాడు. అవి కూడా కాలక్రమేణా శీతోష్ణస్థితి ననుసరించి అనేక విధాల రూపాంతరం చెంది ఈ రోజున ఒంటికి అతుక్కుపోయే విధంగానూ, లేదా నోంచురాల వరాదరో వదులుగానూ ఉండేవిధమైన 'జీన్స్' దుస్తుల సంస్కృతి ప్రపంచ యువతరాన్ని ముంచెత్తుతున్నది. ఎక్కడ ఏ మార్పు సంభవించినా అది తొలుత యువతరం పైనే ప్రభావం చూపుతుంది.

భారతదేశంలో 5 వేల సంవత్సరాల నాటి సింధులోయ నాగరికత వెల్లివిరిసేనాటికే ప్రత్తి, ఉన్నితో తయారు చేసిన దుస్తులు ధరించినట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పొరుగునే గల చైనా నుండి పట్టువస్త్రాలు భారత్‌లోకి ప్రవేశించినట్లు చరిత్ర చెబుతోంది. ఆనాటి నుంచి వాడుకలో ఉన్న చీరె, ధోవతి వంటి దుస్తులు భారతదేశంలో ఇంకా సజీవంగా ఉన్నాయి. ఈనాడు పీచు పదార్థాలు, నైలాన్, సింథటిక్‌లతో కూడా వస్త్రాలు తయారు చేస్తున్నప్పటికీ 'చీరె' మాత్రం భారతదేశం నుండి అన్ని దేశాలకు వ్యాపించింది. మధ్యయుగంలో అరబ్బులు వచ్చిన తర్వాత వారి నుండి లభించిన వస్త్ర సంస్కృతి కొన్ని ప్రాంతాలకే

పరిమితమైంది. ఇక్కడి ప్రజలలో భారతీయ తరహా దుస్తులు సజీవంగానే ఉన్నాయి. ఆ తర్వాత ఆంగ్లేయులు దండయాత్ర ఫలితంగా కొన్ని రంగాలలో మన సంస్కృతి రూపురేఖలే మారిపోయాయి. వస్త్రధారణలో భిన్నమైన మార్పులు సంభవించాయి. ప్యాంటు, షర్టుల ఫ్యాషన్ యువతరాన్ని వెర్రెక్కించి, ధోవతిని వయస్సు మళ్ళిన వారి దుస్తులుగా మార్చివేశాయి. ఈ రోజున ఆడ,మగ యువకులు, వృద్ధులు తేడా లేకుండా వీటిని ధరిస్తున్నారు.

18వ శతాబ్దంలో ఒక ఫ్రెంచి దేశస్తుడు రూపొందించిన జీన్స్ వస్త్రాలు కొన్ని దశాబ్దాలుగా మనదేశంలోని యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇంకా చిన్న పట్టణాలలోని యువతరం వీటిపట్ల అంతగా మక్కువ చూపడంలేదని వ్యాపార ప్రచారాల కోసం కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్న జీన్స్ తయారీదారులు వాపోతున్నారు. 1978 వరకు ఈ జీన్స్ వస్త్రాలను మనదేశం దిగుమతి చేసుకునేది. ఇక్కడి మార్కెట్‌ను, యువతరం వాటిపట్ల చూపుతున్న మక్కువను సొమ్ము చేసుకునేందుకు అనేక భారతీయ కంపెనీలు, బహుళజాతుల కంపెనీలు జీన్స్ ఉత్పత్తిని ప్రారంభించి దేశం మీదికి వదిలాయి. దేశంలో 'దూరదర్శన్' ప్రభావం పెరిగే కొలదీ ఈ కంపెనీలు కోట్లకొలది రూపాయల ఖర్చుతో ప్రచారయుద్ధానికి తలపడుతున్నాయి. కంపెనీలు ఎన్ని పెరిగినా, ఎన్ని ఫ్యాషన్లు ప్రపంచాన్ని ముంచెత్తుతున్నా ఆర్థిక స్థితి ఏమాత్రం మెరుగుపడని భారత గ్రామీణ ప్రజలు వాటిని పట్టించుకోవడంలేదు. ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాలలోని ప్రజకు ఆధునిక దుస్తులు ఎలా ఉంటాయో తెలియవన్నా ఆశ్చర్య పోనక్కరలేదు. దుస్తుల గురించే తెలియని వారిని అలా ఉంచితే, నాగరిక ప్రపంచంలో జీవించే కోట్లాది ప్రజలు వంటికి సరిపడా గుడ్డ కొనుక్కొనే స్థితిలో లేరు. ఆంగ్లేయుల కాలంలో భారతీయ చేనేతను ధ్వంసం చేసే విధంగా మరమగ్గాలు ప్రవేశపెట్టడం, ఇక్కడి పత్తితో ఇంగ్లండ్‌లోని మిల్లులలో వస్త్రాలు తయారు చేయించి దిగుమతి చేయించడం జరిగింది. పరాయిపీడన తొలగిన తర్వాత కూడా స్వతంత్ర భారత ప్రభుత్వాలు విదేశీ మారకద్రవ్యం కోసం నూలును ఎగుమతి చేయడం, చేనేతను దెబ్బ తీసేవిధంగా వారు తయారు చేసే వస్త్రాలను మిల్లులవారు తయారు చేయడానికి అనుమతించడంతో చేనేత పరిశ్రమ చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. సాంప్రదాయకంగా చేనేత వస్త్రాలనే ధరించే గ్రామీణ ప్రజలు వాటి ధరలు అందుకోలేకపోతున్నారు.

మనదేశ జనాభా సంఖ్యతో పోలిస్తే ఇక్కడ వస్త్రాల ఉత్పత్తి ఏమూలకూ చాలదు. అయితే ఏ యేటికి ఆ యేడు వస్త్రాల ఎగుమతిని అధికం చేస్తున్నారు. కాగా స్వదేశీ మార్కెట్‌లో కూడా కొనుగోలు శక్తి అధికంగా గల 25 శాతంగా ఉన్న మధ్య తరగతి ప్రజానీకాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకొని ఇక్కడి కంపెనీలు వస్త్రాలనుత్పత్తి చేస్తున్నాయి. మనదేశం నుండి వివిధ రకాల వస్తువులను ఎగుమతి చేసి సంపాదిస్తున్న విదేశీ మారకద్రవ్యంలో 75 శాతం కేవలం వస్త్రాల వల్లే లభిస్తున్నదని ప్రభుత్వ లెక్కల

తెలియచేస్తున్నాయి. ఇందులో 15 శాతం వరకు రెడీమేడ్ దుస్తులే ఆర్జిస్తున్నాయి. 1990 లో వస్త్రాల ఎగుమతి వల్ల భారత దేశానికి రు.4378 కోట్ల విదేశీ మారకద్రవ్యం లభించింది.

1978లో ఇది రు.300 కోట్లు మాత్రమే ఉండేది. 1989-1990తో పోలిస్తేనే ఎగుమతుల విలువ 42 శాతం పెరిగింది. మనం ఎంత గొప్పగా ఎగుమతులు చేస్తున్నామని చెప్పుకున్నా ప్రపంచ మార్కెట్‌లో మన ఎగుమతుల వాటా కేవలం 2 శాతమే. 60 దేశాలు మనదేశం నుండి దుస్తులు దిగుమతి చేసుకుంటున్నాయి. మనదేశంలో పరిశ్రమల నిర్వహించేవారి ఖర్చు ఎంత ఎక్కువైనప్పటికీ కార్మిక వర్గానికి ఇచ్చేది చాలా తక్కువ గనుక అతితక్కువ ధరలకు వస్త్రాలను విక్రయిస్తూ భారతదేశం ప్రపంచమార్కెట్‌లో నిలదొక్కుకోగలుగుతున్నది. స్వదేశీ మార్కెట్‌లో ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిపోయినప్పటికీ, విదేశీ మారకద్రవ్యం కోసం ధరలు తెగకోసి ప్రపంచ మార్కెట్‌లో పెడుతున్నారు. అతి తక్కువ ధరలకు విక్రయించడం వల్లనే ప్రతిఏటా ఎగుమతుల విలువ పెరుగుతున్నది. ప్రత్తి నుండి మన జౌళిమిల్లులు 23 రకాల వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్నాయి. నైలాన్, ఫైబర్, సింథటిక వస్త్రాల ఉత్పత్తిలో మనం ఇంకా 20 ఏళ్ళ వెనుకే ఉన్నాము. మన ఎగుమతులలో 70 శాతం వరకు ప్రత్తి నుండి తయారు చేసిన వస్త్రాలే. విదేశాల్లో పాతపడిన టెక్నాలజీని దిగుమతి చేసుకునే మన కంపెనీలు సుమారు 25 ఏళ్ళ క్రితం తయారు చేసిన యంత్రాలతోనే వస్త్రాలు తయారు చేస్తున్నాయి. అయితే ప్రత్తి నుండి మనం సృష్టించినన్ని వస్త్రాల రకాలను ప్రపంచంలో ఎవరూ తయారు చేయలేనందువల్లే ప్రపంచ మార్కెట్‌లో 2 శాతం వరకైనా వాటాను పొందగలుగుతున్నాం.

మన టెక్నాలజీని ఆధునీకరించకపోతే పొరుగునే గల దేశాలు మన ఎగుమతులను దెబ్బతీసే ప్రమాదం ముంచుకొస్తున్నది. భారతదేశంలోని పరిశ్రమలు యంత్రాలను ఎప్పటికప్పుడు ఆధునీకరించకపోవడం, శిక్షణ పొందిన నిపుణులు తక్కువగా ఉండటం కారణంగా జపాన్, అమెరికా, కొన్ని యూరప్ దేశాలతో పోలిస్తే, కృత్రిమదారాలతో తయారు చేసిన మన వస్త్రాలు చాలా నాసిరకంగా ఉంటున్నాయి. వ్యాపార ప్రచారం కోసం, ఆఫీసుల నిర్వహణ కోసం అధికంగా ఖర్చు చేసే ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ఉత్పత్తికారకులైన కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకపోవడం, వారికి శిక్షణ, పునశ్చరణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల వస్త్రాల నాణ్యత దెబ్బతింటున్నది. అయినప్పటికీ సహజంగా లభ్యమయ్యే దారాల నుండి ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలను అభివృద్ధి చెందిన దేశాలతో సహా అనేక వర్ధమానదేశాలు దిగుమతిచేసుకుంటున్నాయి. ఏదిఏమైనా వస్త్రాల నాణ్యతను పెంపొందించడానికి, ప్రపంచ మార్కెట్‌లో 2 శాతంగా ఉన్న మన వాటాను పెంచుకోవడానికి యంత్రాలను ఆధునీకరించి, కార్మికుల్లో నైపుణ్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే స్వదేశీ మార్కెట్‌లో ఇప్పటికే నింగినంటుతున్న వస్త్రాల ధరలను అందుబాటులోకి తేవడానికి, ప్రత్తి ఉత్పత్తి, వస్త్రాల ఉత్పత్తి పెరగవలసి వుంది.

వస్త్ర ప్రపంచాన్ని ఆవరించి ఉన్న కృత్రిమ నూలు తయారికి తీవ్రంగా కృషి చేసినప్పుడే ఈ రంగంలో పైకి ఎదగడానికి, ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకోవడానికి హెచ్చు అవకాశాలు కలుగుతాయి.

.....యింజమూరి

"ఆంధ్రాలోనే పైరసీ ఎక్కువ!"

ప్రస్తుతం ఆడియోరంగంలో విపరీతమైన పోటీ ఉంది. ఈ పోటీ రంగంలో నిలద్రొక్కుకుంటూ అనేక హిట్ క్యాసెట్స్ అందించిన సంస్థ "లియో"! ఈ మధ్యకాలంలో విడుదలైన "చంటి", "ధర్మక్షేత్రం" క్యాసెట్లు అమ్మకం రంగంలో రికార్డ్ సృష్టించినట్లుగా అంటున్నారు. అలాగే సినీరంగానికి సంబంధంలేని "అందాలతార", "శుభోదయం" కూడా ఈ సంస్థ నుండి వచ్చిన ప్రజాదరణ పొందిన క్యాసెట్స్ "లియో" యం.డి. పొట్లూరి రామకృష్ణ ఆడియో ఇండస్ట్రీ గురించి, వాటి స్థితిగతుల గురించి విపులంగా చర్చించారు.

ఆడియోరంగాన్నే ఎందుకు ఎంచుకున్నారు?

– లోకల్ టాలెంట్‌ను ఉపయోగించుకోవాలని, ఆయా కళాకారులకు సహకారం అందించాలన్న లక్ష్యంతో ఈ రంగంలో ప్రవేశించాము. అలాగే అనేక భక్తిగీతాలను ఔత్సాహిక గాయనీ గాయకులతో పాడించి వారినీ ప్రోత్సహించటం జరిగింది. సినిమా పాటలను మాత్రమే గాక అన్ని రకాల పాటలను మంచి క్వాలిటీతో అందిస్తున్నాము.



పైరసీ ఇబ్బందులు బాగా ఉన్నాయా?

ఈ ఆడియో పైరసీ మాకు పెద్ద సమస్యగా ఉంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈ పైరసీ మన రాష్ట్రంలోనే ఎక్కువ. పైరసీ దార్లు అవే పాటలను అతి తక్కువగా చీప్ క్యాసెట్‌పై రికార్డింగ్ చేసి ఇచ్చేస్తున్నారు. తక్కువరకం క్యాసెట్ కొనటంవల్ల వాళ్ళ టేప్ రికార్డర్స్ పాడవటం గమనించలేక పోతున్నారు. అందుకే మేం మా వ్యాపార ప్రకటనలలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొంటున్నాం.

పి. రామకృష్ణ (లియో అధినేత)

పైరసీని తట్టుకోవాలంటే.....?

చట్టంలో ఉన్న లోపాలను పైరసీదార్లు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రారంభం దగ్గర్నుంచి గట్టి నిఘా ఉంచగలిగితే దీన్ని అరికట్టటం పెద్ద కష్టమేమీకాదు. అమలు జరిపే విధానం కఠినంగా ఉంటే బాగుంటుంది.

వ్యాపారపరంగా ఈ రంగం మీకెలా ఉంది?

–ఆడియో రంగానికి మంచి భవిష్యత్తు ఉంది. వీడియో పరిశ్రమ అభివృద్ధి చెందాక చాలా మంది ఆడియో రంగం మూతబడినట్లే అని భావించారు. కాని వారి ఊహలు తారుమారై ఆడియో వ్యాపారం మరింతగా పెరిగింది. ప్రస్తుతం ఆడియో పరిశ్రమ ఉచ్ఛదశలో ఉందని చెప్పవచ్చు!

–పి.జి.

హోటల్ శ్రీరాఘవ విహార్

మిలటరీ భోజన హోటల్

ప్రకాశం రోడ్, విజయవాడ-2, Ph: 65422

గత 12 సంవత్సరాలుగా అభిమానుల అభిరుచులకు అనుగుణంగా రుచియైన దేశ, విదేశీయ వంటకాలతో మీ అందరి ఆదరాభిమానములను చూరగొని, మరువలేని ఆతిధ్యానికి ప్రతీకగా నిలిచి నవ్యతను, నాణ్యతను కోరేవారికి నవీన వంటకాలను నిరంతరమూ అందిస్తూ 13 వ సంవత్సరం లో అడుగిడుతున్న యీ శుభతరుణంలో ఎప్పటివలె మీ ఆదరాభిమానములను అభిలషిస్తూ మా అభ్యున్నతికి కారకులైన మా శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ప్రొప్రయిటర్: యల్.యమ్.కొండారెడ్డి

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాలసీదార్లకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

లింగా ప్రభాకరరావు ఎల్.ఐ.సి. ఏజెంట్ ప్రెసిడెంట్, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ ఖమ్మం బ్రాంచి	**వి. నాగయ్య (నాగేశ్వరరావు)** ఎల్.ఐ.సి. ఏజెంట్ సహాయ కార్యదర్శి ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ ఖమ్మం	**జి. రవీందర్‌రావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ బి.ఎం. క్లబ్ మెంబర్ ఉపాధ్యక్షులు, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా
బోజెడ్ల నాగేశ్వరరావు ఎల్.ఐ.సి. ఏజెంట్ పాకబండ బజారు ఖమ్మం	**వజ్జా మల్లిఖార్జునరావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ తల్లంపాడు; ఖమ్మం రూరల్ ఖమ్మం జిల్లా	**ఎస్.కె. ఇమాం** ఎల్.ఐ.సి. ఏజెంట్ గోవిందాపురం (లక్ష్మీపురం), బోనకల్ (మం) ఖమ్మంజిల్లా
ఫోన్ : 8437 **ఎస్. రమేష్‌బాబు** ఎల్.ఐ.సి. ఏజెంట్, జడ్.ఎం. క్లబ్ మెంబర్, 2–4–29, ఓల్డ్ ఎస్.బి.హెచ్. రోడ్, ఖమ్మం.	**సింగవరపు అప్పారావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ అనంతసాగర్, చింతకాని (మం), ఖమ్మం జిల్లా	**జి. వెంకటాచారి** ఎల్.ఐ.సి. ఏజెంట్ ప్రధాన కార్యదర్శి, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ భద్రాచలం బ్రాంచి ఖమ్మం జిల్లా
గెల్లా వెంకట రమణ గుప్తా ఎల్.ఐ.సి. ఏజెంట్ నేలకొండపల్లి, ఖమ్మంజిల్లా	**1992**	**బిక్కసాని మురళీధరరావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ కార్యవర్గ సభ్యులు, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ ఖమ్మం
గెల్లా కొండలరావు, బి.ఏ. ఎల్.ఐ.సి. ఏజెంట్ చెరువు మాధారం, నేలకొండపల్లి (మం) ఖమ్మంజిల్లా	**గాంధీ క్లినిక్** డా॥ ఆకుల గాంధీ ఎల్.ఐ.సి. ఏజెంట్ కార్యవర్గ సభ్యులు, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్ బస్సు డిపో, ఖమ్మం	**పెరుమాళ్ళ మోహన్‌రావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ ఆరింపుల–ఖమ్మం రూరల్ ఖమ్మం జిల్లా
ఎం. రంగయ్య, బి.ఎల్.ఐ.ఎం. ఎల్.ఐ.సి.డైరెక్టు ఏజెంట్ ఛైర్మన్ క్లబ్ మెంబర్, ఖమ్మం	**ఎం. గోపాలకృష్ణమూర్తి** ఎల్.ఐ.సి. ఏజెంట్ ఖమ్మం	**ఎం. శేషగిరిరావు** ఎల్.ఐ.సి. ఏజెంట్ ఎం. వెంకటాయ పాలెం ఖమ్మంజిల్లా
కపిలవాయి రవీందర్ ఎల్.ఐ.సి. ఏజెంట్ ప్రధాన కార్యదర్శి, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ అసోసియేషన్, ఖమ్మం బ్రాంచ్	**బి. లక్ష్మణ్** ఎల్.ఐ.సి. ఏజెంట్ బీరోలు–తిర్మలాయపాలెం (మం) ఖమ్మం జిల్లా	**ఎల్. వెంకన్న** ఎల్.ఐ.సి. ఏజెంట్ గట్టు శింగారం కూసుమంచి (మం) ఖమ్మంజిల్లా
లింగా దుర్గారావు ఎల్.ఐ.సి. ఏజెంట్ వల్లెగూడెం, ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా	**ఎం. వెంకటప్పయ్య** ఎల్.ఐ.సి. ఏజెంట్ 5–1–111 కవిరాజనగర్ ఖమ్మం	**పాలడుగు వెంకటేశ్వర్లు** ఎల్.ఐ.సి. ఏజెంట్ పిండిప్రోలు తిర్మలాయపాలెం (మండ) ఖమ్మం జిల్లా.

కృతజ్ఞతాభివందనాలు

మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మా ఏకైక పుత్రిక

చి॥ల॥సౌ॥ జ్యోతి (B.Sc.)

గుడుగుంట్లపాలెం, నేరేడుచర్ల (మం) వాస్తవ్యులు మ॥

రా॥శ్రీ దిద్దకుంట్ల పుల్లారెడ్డిగారి కనిష్ట పుత్రుడు

చి॥ వెంకట్‌రెడ్డి M.A

లెక్చరర్, సిద్ధార్థ కాలేజి

27-12-91న జరిగిన వివాహమునకు విచ్చేసిన బంధుమిత్ర, శ్రేయోభిలాషులకు

మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు

కట్టబోయిన రాములు, జానకమ్మ

సి.పి.ఎం. ఆఫీసు దగ్గర, మిర్యాలగూడెం.

స్థాపితం : 1989 ఫోన్ : 2680, 2853

సా కే త

జూనియర్ కళాశాల

(కో-ఎడ్యుకేషన్) మరియు

రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల

చర్చిరోడ్ :: మిర్యాలగూడ :: నల్లగొండజిల్లా

* అంకిత భావంతో, అకుంఠిత దీక్షతో, అహర్నిశలు విద్యార్థుల పురోభివృద్ధికై కృషి చేయుచున్న విద్యా సంస్థలు
* ప్రారంభంనుండే EMCET కోచింగ్ యివ్వబడును విద్యా బోధనతో బాటు క్రమ శిక్షణకు సమాన ప్రాధాన్యత యివ్వబడును
* M.P.C., Bi.P.C., C.E.C. మరియు H.E.C. గ్రూపులు
* ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియాల్లో ప్రత్యేక తరగతులు
* ఆధునిక వసతులు మరియు సౌకర్యాలతో కూడిన హాస్టలు

* ఇంటర్మీడియట్ విద్యాస్థాయిలో మిర్యాలగూడ పట్టణములోనే విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చిన సంస్థలు
* మా సంస్థల నుండి విజయం సాధించిన విద్యార్థుల వివరాలను ప్రతి సంవత్సరం పరిశీలించండి
* మిర్యాలగూడ పట్టణములో ఎంక్వయిరీ చేసిన తరువాతనే మీ పిల్లలను మా సంస్థలలో చేర్పించండి

కరస్పాండెంట్&మ్యాథ్స్ లెక్చరర్

తెడ్ల ధనుంజయ, M.Sc. (Maths) B.Ed.,

ప్రిన్సిపాల్&కెమిస్ట్రీ లెక్చరర్

కె. కృష్ణారెడ్డి, M.Sc. (Chem) B.Ed.,

సొంత ఇంటికై ఆరాటం

తిండి, బట్ట తర్వాత మనిషికి అత్యంత అవసరమైంది గృహ వసతి. రెక్కలు ముక్కలు చేసుకునే కష్టజీవి మొదలుకొని కంపెనీలో చిరుద్యోగి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు కట్టుకోవాలని ఆశపడుతుంటాడు. కాని గృహ నిర్మాణ వ్యయాలు ఆకాశన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో కేవలం సొంత సొమ్ముతోనే ఇల్లు నిర్మించడం సాధ్యంకాక అప్పు ఇచ్చే వారికి కోసం వెతుకుతుంటాడు. ముఖ్యంగా ప్రత్యేకంగా గృహ నిర్మాణాలకు రుణాలివ్వడం కోసమే ప్రారంభించిన ఆర్థిక సంస్థలను, బ్యాంకులను ఆశ్రయిస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం మూడు నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌లను స్థాపించి రుణ సదుపాయం కల్పిస్తోంది. ఈ నేపధ్యంలో గృహ నిర్మాణాలకు రుణం సమకూర్చేందుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ స్కీములు, వాటి ద్వారా రుణాలు ఎలా పొందవచ్చు, ఏ మేరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది తదితర వివరాలను సంక్షిప్తంగా ఈ వ్యాసంలో అందిస్తున్నాం.

రుణాలిచ్చే సంస్థలు

గృహ నిర్మాణానికి రుణాలివ్వడంలో హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (హెచ్‌డిఎఫ్‌సి) ప్రస్తుతం ప్రథమ స్థానంలో ఉంది. కెన్‌ఫిన్‌హోమ్స్, ఎల్‌ఐసి, జిఐసి, గృహ విత్త లిమిటెడ్ సంస్థలు కూడా విరివిగా రుణాలంద చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు గృహ నిర్మాణ రుణ అవసరాలను తీర్చటానికి ప్రత్యేకంగా కొన్ని అనుబంధ సంస్థలను ప్రారంభించాయి. ఇండియన్ బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరాబ్యాంక్ వాటి అనుబంధ సంస్థల ద్వారా గృహ నిర్మాణ రుణాలనిస్తున్నాయి. ఇంకా ఎన్.హెచ్.బి. దేశంలో ఉన్న అన్ని వాణిజ్య బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వ ఆధీనంలోని పలు సంస్థలు వివిధ ఆకర్షణీయమైన పథకాల ద్వారా అల్పాదాయ, మధ్య తరగతి ప్రజానీకానికి రుణాలు సమకూర్చు తున్నాయి. అర్హత కలిగిన దరఖాస్తుదారులందరికీ ఇల్లు నిర్మించుకోవడానికి, లేదా కొనడానికి రుణాలు ఇస్తున్నాయి. పాత ఇల్లు కొనేందుకు కూడా రుణం లభిస్తుంది. అయితే ఆ ఇల్లు ఏ డేళ్ళకు మించి పాతదై ఉండరాదు. ఎల్.ఐ.సి., వాణిజ్య బ్యాంకుల విషయంలో ఆ ఇల్లు 15 సంవత్సరాలకు మించి పాతదై ఉండకూడదు. అయితే ఈ సంస్థలు ఏవీ కేవలం ఒక్క స్థలాన్ని కొనటానికంటే మాత్రం అప్పులు ఇవ్వవు.

వ్యక్తిగత ఆదాయాన్ని బట్టి అప్పు చెల్లించే సామర్థ్యాన్ని బట్టి రు. 10వేల నుంచి రు. 5లక్షల వరకు రుణ సహాయం పొందవచ్చు. హెచ్.డి.ఎఫ్.సి., కెన్‌ఫిన్‌హోమ్స్, సంస్థలు ఇళ్ళ నిర్మాణం కొనుగోలుకేకాకుండా, ఇళ్ళ మరమ్మతులకు, ఎక్స్‌టెన్షన్‌లకు ఇతరత్రా చేర్పులకు, మార్పులకు రుణాలిస్తున్నాయి. ఈ పనులకుగాను హెచ్.డి.ఎఫ్.సి. నుంచైతే లక్ష రూపాయలు, కెన్‌ఫిన్ ద్వారా అయితే రు. 30వేల వరకు రుణం లభిస్తుంది.



రుణాలు ఎవరు పొందవచ్చు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వారు, వృత్తినిపుణులైన

లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, చార్టెడ్ ఎకౌంటెంట్లు, ఇంకా నికర ఆదాయం పొందే ప్రతి ఒక్కరు ఈ సంస్థల నుంచి రుణం పొందేందుకు అర్హులు. కెన్‌ఫిన్, ఎన్.హెచ్.బి.ల ద్వారా రుణం పొందాలంటే దరఖాస్తుదారు, అతని కుటుంబ సభ్యులు (భార్య/భర్త,మైనరు పిల్లలు) దేశంలో మరే ప్రాంతంతోనూ సొంత ఇల్లు కలిగి ఉండరాదు. హెచ్.డి.ఎఫ్.సి. విషయంలో అయితే దరఖాస్తుదారునికి ఆ సంస్థ కార్యాలయం ఉన్న పట్టణంలో స్వంత ఇల్లులేని పక్షంలో రుణం పొందవచ్చు. వ్యక్తిగత నెలసరి ఆదాయం, ఉద్యోగి అయితే పదవీ విరమణ కాలం, ఇతర రుణాల చెల్లింపులు వీటన్నింటిని పరిగణలోకి తీసుకున్న మీదట ఎవరు ఎంత రుణం పొందటానికి అర్హులో నిర్ణయిస్తారు. ఎల్.ఐ.సి. నుంచి గృహనిర్మాణానికి రుణం పొందాలంటే దరఖాస్తుదారు ఎల్.ఐ.సి. పాలసీదారై ఉండాలి. రాష్ట్రంలో హెచ్.డి.ఎఫ్.సి., ఎల్.ఐ.సి., హౌసింగ్ ఫైనాన్స్, కార్యాలయాలు హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్నాయి. కెన్‌ఫిన్ సంస్థ కార్యాలయాలు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలలో ఉన్నాయి. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ వాణిజ్య బ్యాంకుల ద్వారా కూడా రుణం పొందవచ్చు.

వడ్డీరేట్లు

రుణ మొత్తం రూపాయలు	ఎన్.హెచ్.బి	ఎల్.ఐ.సి.	హెచ్.డి.ఎఫ్.సి	కెన్‌ఫిన్
7501-15,000	10.5	12.5	12 12	
15,001-25,000	10.5	12.5	13.5	13.5
25,001-50,000	10.5	14	15.5	15.5
50,001-100,000	12.5	15	16 16	
1,00,001-2,00,000	13.5	15.5	17.5	17.5
2,00,001-3,00,000	14.5	16	17.5	17.5
3,00,001-5,00,000	14.5	17.5	18.5	18.5

వడ్డీరేటు

నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మినహా మిగిలిన సంస్థలు వసూలు చేసే వడ్డీరేట్లు ఇంచుమించు ఒక మాదిరిగానే ఉంటున్నాయి. వివిధ రుణ మొత్తాలపై శ్లాబుల వారిగా ఎంతెంత వడ్డీ పడుతుందో ఈ క్రింది పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

సాధారణంగా ఎల్.ఐ.సి. గృహ నిర్మాణ పథకం కింద వడ్డీరేట్లు ప్రతిశ్లాబ్‌కు 0.5 శాతం నుంచి 1.5 శాతం వరకు మిగతా సంస్థలకంటే తక్కువగా ఉంటాయి. ఒక వ్యక్తి ఎల్.ఐ.సి.ద్వారా రు. 50,000 రుణం పొందితే హెచ్.డి.ఎఫ్.సి., కెన్‌ఫిన్‌ల కంటే వడ్డీ 1.5 శాతం తక్కువ వసూలు చేస్తారు. అయితే ఈ రుణాలు జీవిత భీమా పాలసీతో ముడిపడి ఉంటాయి. పాలసీ ప్రీమియం కడుతూ లోన్‌పై వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అన్నింటికన్నా 'ఎన్.హెచ్.బి. హోమ్‌లోన్ పథకం కింద వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. ఈ పథకం కింద రు. 50 వేల రుణం తీసుకుంటే 10.5 శాతం, రు. 50వేల నుంచి లక్ష రూపాయల వరకైతే 12 శాతం, లక్ష నుంచి రెండు లక్షల వరకు 14.5 శాతం చొప్పున వడ్డీ కట్టాల్సి ఉంటుంది.

మార్జిన్ మనీ

ఇల్లు కొనడానికి లేదా కట్టించడానికి అయ్యే వ్యయంలో 15 నుంచి 25 శాతం లబ్దిదారుడు భరించాల్సి ఉంటుంది. దీన్నే మార్జిన్‌మనీ అంటారు. ఉదాహరణకు లక్ష రూపాయల విలువచేసే ప్లాట్ కొనాలంటే లబ్దిదారుడు తనవంతుగా ఇరవై అయిదు వేల రూపాయలు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన రు. 75,000లకు ఈ సంస్థల ద్వారా రుణం లభిస్తుంది. హెచ్.డి.ఎఫ్.సి. విషయంలో ఈ మార్జిన్ మనీ 15 శాతం ఉంటుంది. ఇక తీసుకున్న రుణాన్ని 15 నుండి 20 ఏళ్ళ లోపు చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగులైతే 15 సంవత్సరాలు లేదా ఉద్యోగ విరమణ ఏది ముందయితే అది. ఇతరులకైతే వారి వయస్సు, వృత్తి, నికర ఆదాయాన్ని బట్టి వాయిదా పద్ధతి ప్రకారం (ఈక్వేటర్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్) చెల్లించాలన్సి ఉంటుంది. ఈ సంస్థలిచ్చే రుణాలకు, లోన్ ద్వారా పొందిన ఇంటిని తాకట్టు పెట్టాల్సి ఉంటుంది.

పొదుపుతో సొంత ఇల్లు

ప్రస్తుతం ఇల్లు కొనాలని, లేదా కట్టాలని ఆలోచన లేని చిన్న, మధ్య తరగతి ఉద్యోగులకు, పిల్లలపేరు మీద ముందు ఎప్పుడైనా ఇల్లు కట్టిద్దామనుకునే వారికి అవసరాలకనుగుణంగా కొన్ని పొదుపు పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో ప్రతి నెలా కొంత మొత్తం పొదుపు చేస్తూ పోతే రెండు మూడేళ్ళ తర్వాత అంతకు రెట్టింపు, లేదా రెండు రెట్లు రుణం పొందవచ్చు. హెచ్.డి.ఎస్.సి., హోమ్ సేవింగ్ ప్లాన్ ప్రకారం ప్రతి నెలా ఆదాయంలో కొంత సొమ్మును 25 నెలల వరకూ ఈ సంస్థల్లో ఆదాచేస్తే 26వ నెలలో ఆదాచేసిన మొత్తానికి ఒకటిన్నర రెట్లు రుణం మంజూరు చేస్తారు. అవసరాన్ని బట్టి [illegible] కూడా రుణం పొందే వీలుంది. సంస్థలో పొదుపు చేసిన మొత్తం మీద 6 శాతం వడ్డీ వస్తుంది. తీసుకున్న రుణం మీద సంవత్సరానికి 8.5 శాతం చొప్పున వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎన్.హెచ్.బి. పొదుపు పథకం క్రింద హౌసింగ్‌లోన్ పొందాలనుకుంటే ఏ ప్రభుత్వరంగ బ్యాంక్ శాఖలోనైనా 'హోమ్‌లోన్ అకౌంట్ తెరిచి ప్రతినెలా రు. 30 అంతకంటే ఎక్కువ (గరిష్ట పరిమితి లేదు) మొత్తాన్ని

మూడేళ్ళపాటు జమచేయాల్సి ఉంటుంది. మూడేళ్ళు పూర్తిఅయితేనే రుణం పొందుటకు అర్హత లభిస్తుంది. ఈ విధంగా జమ చేసిన మొత్తం మీద ఒకటిన్నర రెట్లనుంచి నాలుగురెట్ల వరకు రుణం లభిస్తుంది. చిన్నసైజు ఇళ్ళ నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ 430 చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి ఆదా చేసిన మొత్తం మీద నాలుగురెట్లు, 860 చదరపు అడుగులైతే మూడింతలు, అంతకంటే పెద్ద ఇంటికి ఒకటిన్నర రెట్లు రుణాన్నిస్తుంది. పొదుపు చేసిన మొత్తం పైన 10 శాతం వడ్డీ చెల్లిస్తారు. అదే విధంగా తీసుకున్న లోన్‌పై కనిష్ట వడ్డీరేటు 10.5 శాతం ఉండగా గరిష్ట రేటు 14.5 శాతం ఉంది. రు.50వేల రుణం పొందాలంటే అయిదేళ్ళలో కనీసం 12,000 పొదుపు చేయాల్సి ఉంటుంది.

పన్ను రాయితీలు

గృహ నిర్మాణాలను ప్రోత్సహించేందుకు అనేక పన్ను రాయితీలను కూడా కల్పిస్తున్నారు. ఎన్.హెచ్.బి. పథకం క్రింద పొదుపు చేస్తే రు. 50వేల వరకు ఆదాయపన్ను చట్టం సెక్షన్ 88కింద పన్ను రాయితీ లభిస్తుంది. ఇంకా పొదుపు చేసిన మొత్తాలకు రు. 5 లక్షల వరకు ఆస్తి పన్ను రాయితీ ఇస్తారు. అంతేకాకుండా గృహ నిర్మాణానికి ఏ సంస్థ నుండి లోను తీసుకున్నా, ప్రతినెలా కట్టే ఇన్‌స్టాల్‌మెంట్‌కు (వడ్డీ కాకుండా) కూడా రు. 10వేల దాకా ఆదాయపు పన్ను చట్టంలోని 80సి (2) (h) సెక్షన్ ప్రకారం ఆదాయ పన్ను రాయితీ వస్తుంది. సెక్షన్ 24 క్రింద రుణంపై చెల్లించే వడ్డీకి కూడా రాయితీ ఉంది.

బోగస్ కంపెనీలుంటాయి జాగ్రత్త!

ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని, అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు 'హౌసింగ్ లోన్స్ ఇస్తామంటు' ముందుకొస్తున్నాయి. వీటి మాయలో పడి మోసపోకుండా జాగ్రత్త పడాలి. గృహ నిర్మాణానికి రుణాలిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచీలు ప్రారంభించి కోట్ల రూపాయలు దండుకొని ఉడాయించిన 'తపోవన్' సంగతి గుర్తుండే ఉంటుంది. ప్రైవేట్ రంగంలో వెలిసే ఇటువంటి కంపెనీలపై ప్రభుత్వం పర్యవేక్షణ కొరవడటంతో ఈమాదిరి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. నేటికి మన దేశంలో ప్రైవేట్ రంగం నుంచి అందే ఆర్థిక సాయం (అది ఏరంగానికైనా కావచ్చు) అతి స్వల్పం. అందులోను గృహ నిర్మాణానికి రుణ సహాయం ప్రైవేట్ రంగం నుంచి మరీ తక్కువ. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని ఈ రంగంవైపుకు ఆకర్షించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రిజర్వు బ్యాంకు నిబంధనలకు లోబడి నెలకొల్పిన ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు ఎన్.హెచ్.బి.ద్వారా ఈ ఫైనాన్సింగ్ సామర్థ్యాన్ని కల్పిస్తోంది. ఎవరైనా ప్రైవేట్ హౌసింగ్ కంపెనీల దగ్గర నుంచి రుణం తీసుకోదలిస్తే ఎన్.హెచ్.బి రీ ఫైనాన్సింగ్ సౌకర్యం ఉన్న సంస్థలను మాత్రమే ఆశ్రయించడం అన్ని విధాల శ్రేయస్కరం.

— లక్ష్మి.

బోగస్ గృహ రుణసదుపాయ సంస్థ 'తపోవన్' మోసానికి గురయ్యి ఆ సంస్థ విజయవాడ కార్యాలయం ఎదుట పడిగాపులు కాస్తున్న బాధితులు

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
ప్రతిభ రెసిడెన్షియల్ స్కూల్
తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం
గార్ల – ఖమ్మం జిల్లా

ఎగ్జిబిషన్స్

ఓ మార్కెటింగ్ రూపం

నగరజీవితం లోనూ, వ్యాపారరంగంలోనూ అమ్మకం కొనసాగించటానికి అనేక వినూత్న పద్ధతులు వాడుబడుతున్నాయి. ప్రతిదీ వినిమయ సరుకే. అమ్మదగ్గ సరుకు, కొనుగోలు చేయాల్సిన సరుకు క్రింద వ్యాపారరంగంలో విశ్లేషించబడి కృషి జరుగుతుంది. కొందరు ఆర్థిక వేత్తలు ముఖ్యంగా హిగ్స్ లాంటి వారు ప్రతిదీ వినిమయ సరుకు క్రిందే భావించడం జరుగుతోంది. సూది నుండి శాటిలైట్‌దాకా, రవాణా నుండి, సినిమా ప్రదర్శన వరకు, హోటల్ నుండి కళ్యాణ మండపం వరకు, చివరకు దేవుడి దగ్గర నుండి మత ఉపన్యాసాల వరకు వినిమయ సరుకు క్రిందే భావించబడుతుంది. దీనికి ప్రచార వ్యూహాన్ని రచిస్తున్నారు. కనుక అమ్మకం కోసం ప్రచారాన్ని మేళవించి అనేక నూతన రూపాలు రూపకల్పన చేస్తున్నారు. అలాంటివే ఈనాడు నగరాలలో మనం చూసే ఎగ్జిబిషన్లు. అవి జీవితంలో భాగమయ్యాయి. ప్రత్యామ్నాయ వినోద సాధనలైన సినిమాలకు పోటీగా, సాయంకాలం కులాసాగా గడిపే స్థలాల రూపంతో కొన్ని ఎగ్జిబిషన్లు రూపొందించబడుతున్నాయి. కొన్ని చోట్ల ఒకేరకపు ఉత్పత్తులు ప్రదర్శనలుగా తయారవుతున్నాయి. కొన్ని రెండు నెలలకు జరిగితే, మరికొన్ని రోజులలోనే పూర్తి అవుతున్నాయి. ఢిల్లీలో 1955లో ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ ఎగ్జిబిషన్ రెండు నెలలు జరిపితే 1990లో అవే రోజులలో కోట్లకొలది రూపాయలతో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనా కాలం కుదించబడింది. కొన్ని ఎగ్జిబిషన్లు ప్రాంతీయ సరుకుల అమ్మకం కోసం ఏర్పాటు చేయబడితే, కొన్ని చోట్ల ఇతర ప్రాంతాలలో అమ్మేవిగా తయారవుతున్నాయి. ఇవి పాతకాలపు సంతలకు ఆధునిక రూపం అనవచ్చు.



అధునాతన వినోద సౌకర్యాలతో ఇటీవల విజయవాడలో మినీడిస్నీలాండ్ పేరుతో ఏర్పాటు చేసిన హోంస్టైల్ అండ్ హాండీక్రాఫ్ట్స్ ఫెయిర్ ముఖద్వారం

కొన్ని ఎగ్జిబిషన్లు మార్కెట్టులాగా, బజారులోలాగా డిజైను చేయబడితే, కొన్ని ఎగ్జిబిషన్లు విదేశీ వినోదాలను మేళవించి నిర్మించబడుతున్నాయి. అమెరికాలో ముఖ్యనగరాలలో వాషింగ్టన్‌లో వారానికి ఒకసారి "ఫార్మర్‌డే" అంటూ గ్రామీణ ఉత్పత్తులైన, కూరగాయలు, ధాన్యం, పశువులు మొదలగునవి ఒక సంతలాగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబడుతుంది. అక్కడ సగం ఖరీదుకు వస్తాయి. సంతకు నూతన రూపం ఇవ్వబడుతుంది. కొన్ని ఎగ్జిబిషన్లు సాయంకాల సమయాల్లో వాహ్యాళి క్రింద ఏర్పాటు చేయబడి, రెస్టారెంటులు కూడా ఏర్పాటు చేయబడు తున్నాయి.

గతం 40 సంవత్సరాలలో ఎగ్జిబిషన్ల రూపం ఎంతో మారిపోయింది. సంతరూపం గుర్తించలేనంత మార్పులకు లోనయింది.

ప్రజల స్పందన

పైన వివరించిన ఎగ్జిబిషన్ల అభివృద్ధి ప్రజల స్పందనను బట్టి మారిపోతున్నది. సంత రూపం గుర్తించలేనంత మార్పులకు లోనయింది. ఇక నిర్మాణానికి వస్తాం. సాయంకాలం కులాసాగా కాలాన్ని వ్యయపర్చటానికి వీలున్నా, రొటీన్ అయిపోయే ఎగ్జిబిషన్లకు ప్రజలు యాంత్రికంగా వస్తారేకాని, ఆకర్షణ కోల్పోతోంది. ఏదో కుడి నుండి ఎడమకు, కేంద్ర బిందువు నుండి అంచులకు అదే అయిటములు మార్చినా లాభం లేదు. సరుకులు కొనుక్కోవటానికి బజారులే వున్నాయి అన్న భావం సందర్శకులకు రాకూడదు.

వ్యాపార లావాదేవీలు

వ్యాపార లావాదేవీలు అంటే అమ్మకం, కొనుగోలు, ఆర్డర్లు బుక్ చేసుకోవడం మాత్రమే కాకుండా నిత్యావసరాల


ఆంధ్రప్రదేశ్ లో మహిళల విశేష అభిమానం చూరగొన్న ఆరోగ్య సాధనం
GANGA ®
SALEM STAINLESS STEEL
DELUXE
WATER FILTER
దివినుండి భువికి
దిగివచ్చింది "గంగా"
స్వచ్ఛమైన త్రాగేనీటిని
తెచ్చింది మా "గంగా"
"గంగా" వాటర్
ఫిల్టర్ పనిచేయు
విధానాన్ని స్పష్టం
గా గమనించండి
GANGA DELUXE
ప్రత్యేకతలు:
★. 12 సం॥ల గ్యారంటీ.
★ శ్రేష్ఠ మైన మైక్రోపోరస్ సిరమిక్ క్యాండిల్ కల్గియున్నది.
★ 24 గేజ్ సెలమ్ స్టెయిన్ లెస్ స్టీల్ వాడుటవలన పటిష్టంగా ఉండి, త్రుప్పు పట్టుటఉండదు.
GANGA DELUXE
ఉచితం! ప్రతిఒక్క వాటర్ ఫిల్టర్ కొనుగోలుపై రూ॥
30/- ల విలువగల క్యాండిల్ క్లీనింగ్ బ్రష్ ఉచితంగా
పొందండి.
12,16,24,34,45
లీటర్లలో లభించును
ఆంధ్రప్రదేశ్ పంపిణీదారులు: మెస్సర్స్ విజయ ఎంటర్‌ప్రైజెస్
హొటల్ అనుపమ కాంప్లెక్స్, విజయవాడ-2, Ph:64718
MEHER

104

Hyderabad Heart Institute

CARDIOLOGY DIVISION OF MEDWIN HOSPITALS

MEDWIN Hospitals

Raghava Ratna Towers, Chirag Ali Lane, Nampally, Hyderabad - 500 001. Ph:243311, 242971 (7 lines)

THE HEART INSTITUTE

- Latest, sophisticated, Cardiac Cath Lab.
- ECG, Tread Mill, Colour Doppler
- Specialised Twin Cardiac OTs to perform all cardiac surgeries.
- 15 Bed ICCU
- 16 Bed Post Operative Intensive Cardiac Care Unit.

MEDWIN CANCER CENTRE

- 75 Bed, comprehensive Cancer Care Centre
- Cobalt 60 unit for External Radiation therapy
- Selectron Unit for Intracavity Irradiation
- Chemotherapy and Radical Surgery facilities



MEDWIN DIAGNOSTIC CENTRE

- Pathology, Microbiology, Biochemistry & RIA lab (Auto Analyser)
- Whole Body CT & Ultra Sound Scanner
- Video Endoscopy.
- E.E.G. & E.M.G
- Round the clock Lab & CT Services

MEDWIN HOSPITAL

- Premier, multispeciality Hospital
- 24 Hrs. 8-Bed Emergency Care Unit
- 24 Hrs. Dialysis and Kidney Transplantation
- Kidney stone removal with PCNL & URS

MARVELS OF MODERN MEDICARE

కొనుగోలు చేసుకొనేలాగా చిరుదిండ్లలో కూడా నూతన స్వరూపం ఉండాలి. పాతచింతకాయ పచ్చడి అయినా కొత్త సీసాల్లో వుండాలి. ఈ పోటీ యుగంలో మాములు బజారులో ఎగ్జిబిషన్లలో వారు పోటీ చేయాలంటే అదనపు ఆకర్షణలైన సేల్స్ పైన ధరలు తగ్గింపులు ఉండాలి. క్రింది తరగతి ప్రచారం జరగాలి. తేలికగా కొనగలగాలి. అమెరికా, వాషింగ్టన్‌లో ఫార్మర్స్‌డే లో లాగా ప్రాంతీయ సరుకులు చవకగా ఇవ్వగలగాలి.

జీవితంపై ప్రభావం

ఎగ్జిబిషన్స్‌లో గత 3,4 సంవత్సరాలలో యువతీ-యువకుల దుస్తులపై ప్రభావం చూపుతుంది. అయితే 'అయితే అతి బేరం' రవాణా ఖర్చులు పెరిగిన ఈ రోజులలో 4/3 సంవత్సరాల క్రితం లాగా లాభంలేదు. అదే విధంగా దైనిక జీవితంలో అవసరమయ్యే సరుకుల వాడకం పెరిగినాయి. కనుక ఆధునిక సౌకర్యాలను చూపే విధంగా ఉండాలి. లేకపోతే ప్రయోజనం ఉండదు. ఈ మధ్య ఎగ్జిబిషన్లు రొటీన్ యంత్రంగా మారేసరికి ఐడిల్ హోమ్ ఎగ్జిబిషను సందర్శకులను ఎంతో ఆకర్షించింది. అమ్మకాలు బాగా జరిగాయి.

ఎగ్జిబిషన్ రూపం – సమయాలు, రోజుల కుదింపు

ఎగ్జిబిషన్ రూపం పైన వివరించినట్లు మార్పులేకాక, సమయాలు తక్కువ రోజులలో జరుపబడుచున్నాయి. 2/3 నెలల నుండి 45 రోజులకు 3 రోజుల నుండి 10 రోజులకు కుదింపబడుతున్నాయి. ఎగ్జిబిషన్ల క్వాలిటీ స్థాయి కూడా మార్పులకు లోనవుతోంది. హైక్లాసు నుండి పాతపడిన సరుకులతో కూడి సగం ధరలకు ఇచ్చే పద్ధతులున్నదన్న విషయాలు ప్రక్క ప్రక్కనే అభివృద్ధి చెందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మనం గత 20 ఏళ్ళ నుండి ప్రయత్నించినా ప్రాంతీయ సరుకులు తక్కువ ధరలకు అమ్మబడటంలేదు. దాని ఫలితం మార్కెటింగుకు మధ్యదళారుల చేతుల్లోను, హోల్‌సేల్ వాళ్ళ చేతుల్లోను బంధించబడి, బయటకు రాలేకపోతోంది అనవచ్చు. దానికి కృషిప్రయత్నం కూడా లోపించిందని భావించబడుతున్నది. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన స్టాల్స్‌వారు నైపుణ్యంతో అమ్ముతున్నట్లుగా లోకల్‌గా ఉండేవారు, బజార్లలో సరుకులే ఏర్పాటు చేసుకొనేవారు అమ్మలేకపోవడం గమనించవచ్చు.

సందర్శకుల సంఖ్య

వైరైటీ ఉన్నపుడు, తగ్గింపు ధరలు, కొత్త వైరైటీలు ఉన్నప్పుడు జాతీయ స్థాయిలో సరుకులు దొరుకుతున్నాయన్న భావం ప్రచారమయినప్పుడు సందర్శకుల సంఖ్య పెరుగుతోంది. అదే విధంగా అందుబాటులో ఉండేలాగా వినోద పరికరాలు కొత్తవి ఉన్నపుడు పెరుగుతోంది. గత ఏండ్లలో సందర్శకుల సంఖ్య 30 శాతం పెరిగింది. అయితే ఎగ్జిబిషన్లు రొటీన్‌గా ఉంటే సంఖ్య గణనీయంగా పెరగటం లేదు.

ఎగ్జిబిషన్ల వ్యాపారం గిట్టుబాటు కావాలంటే బజారులో లాగా దొరికేవాటికే కాక, వైరైటీ కూడా ఉండాలి. ఉదాహరణకు ఫోమ్ బెడ్స్, దిండ్లు బజారులోలాగా ఉంటే అమ్మలేరు. దాంట్లో వైరైటీ కావాలి. ఎగ్జిబిషన్ స్పెషల్ అన్న భావం సందర్శకులలో కలగాలి. ఈ మధ్య ఏర్పాటవుతున్న ప్రత్యేక రంగాల ప్రదర్శనలు ఎగ్జిబిషన్లలో కూడా సందర్శకుల ఆదరణకు లోనవుతున్నాయి. మండల కేంద్రాలలో కూడా ఎగ్జిబిషన్లు, రూరల్ మార్కెట్ల ఆదరణకు, పాతకాలపు సంతల్లాగా ఆకర్షించేలాచేయవచ్చు. కనుక ఎగ్జిబిషన్లు జరపటం పాత సరుకులను, నిల్వ ఉన్న సరుకుల్ని, మేధా వులను ఆకర్షించటానికి, అమ్మటానికి కొంత మంధి పెద్ద పేర్లలో జరుపుతున్నా అవి ఎంతోకాలం సందర్శకులను ఆకర్షించు కోలేవు. పెద్దనటీనటులతో ప్రచారం జరిగినా కొన్ని సినిమా లు ప్రేక్షకులను ఆకర్షించలేక పోయినట్లుగానే ఎగ్జిబిషన్లు ఆకర్షించలేవు. కనుక ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయునపుడు ప్రత్యేకనైపుణ్యంతో మార్పునుగుర్తించి వీటినిఏర్పరచాలి.

–కొత్రుగడ్డ నరసయ్య.

రాష్ట్రంలో పరిశ్రమలకు గ్రహణం

రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు గ్రహణం పట్టింది. రాష్ట్రంలోనే ఏమిటి, దేశంలోనే పరిశ్రమల రంగానికి ఐ.ఎం.ఎఫ్. ప్రపంచబ్యాంకు గ్రహణం పట్టింది. ఇది త్వరలోనే విడిపోయేటట్లులేదు.

మొన్నమొన్నటి వరకు పరిశ్రమల గురించి చర్చ వస్తే పరిశ్రమల విస్తరణ ఎలా వుంది, ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారనేది చర్చనీయాంశంగా వుంటూ వచ్చేది. కాని ఇపుడు అలాంటి చర్చ వస్తే ఎన్ని పరిశ్రమలు కాయిలాపడ్డాయనేది చర్చకు వస్తోంది. ఐ.ఎం.ఎఫ్. ఋణం తీసుకొన్న తర్వాత పరిస్థితి ఇంకా దయనీయంగా మారిపోయింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భవిష్యత్తు వుందా అనే ప్రశ్న ఉదయిస్తుంది.

ఏడవ ప్రణాళిక ఆఖరువరకూ పారిశ్రామిక ప్రగతి బాగానే వుంటూ వచ్చింది. ఆకాలంలోనే గ్యాస్ నిల్వలు కనుక్కోవటంతో భవిష్యత్తు మరింత ఆశాజనకంగా వుంటుందని విశ్వసించారు. ఉక్కు కర్మాగారం పూర్తి అయిననాడు, తత్సంబంధిత పరిశ్రమలు ఏర్పడి విశాఖనగరం రాష్ట్ర రాజధాని కన్నా మించిన పారిశ్రామిక కేంద్రంగా, ఉక్కు నగరంగా అభివృద్ధి చెందుతుందని అందరూ ఆశించారు. 'విద్యుచ్ఛక్తి రంగానికి కేటాయింపులు కత్తిరించి రామారావు రాష్ట్రాన్ని చీకటిమయం చేశాడు, మేం వచ్చాం, చీకట్లను తొలగిస్తాం' అని కాంగ్రెస్ మంత్రులు హామీలిచ్చారు. 80వ దశకంలో శరవేగంతో సాగిన పారిశ్రామికాభివృద్ధి, 90వ దశకంలో కూడా కొనసాగుతుందని అంతా అనుకోవటం జరిగింది. గ్యాస్ ఆధారంగా విద్యుచ్ఛక్తి కేంద్రాలు నెలకొల్పే అవకాశాల గురించి బల్లగుద్ది చెప్పారు.



ఏడవ ప్రణాళిక ముగిసింది. ఎనిమిదో ప్రణాళిక ఇంకా ప్రారంభం కాలేదు. రెండు సంవత్సరాలు ప్లాన్ హామీదే ఇచ్చేశారు. అది కాంగ్రెస్ పార్టీ అడుగుపెట్టిన వేళావిశేషం! ఏడవ ప్రణాళిక ఆఖరునాటికే విద్యుచ్ఛక్తి సరఫరాలో ఏడవ ప్రణాళిక ఆఖరు నాటికే విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత విధించటం ప్రారంభమై గత రెండేళ్లలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే విధంగా కొనసాగటంతో పారిశ్రామికీకరణ మందకొడిగా సాగింది. ఇది మొదటి కారణం.

పరిశ్రమలకిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మార్పిడి మరో కారణం. ప్రోత్సాహకాలిచ్చే విధానం 1989లోనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. కొత్త విధానం గురించి ఆలోచిస్తున్నామని ఒక సంవత్సరకాలం కాలయాపన చేసింది. తెలుగుదేశం ప్రభుత్వహయాంలోనే కేంద్ర ప్రోత్సాహకాల తాలూకు డబ్బును పరిశ్రమలకు చెల్లించలేకపోయింది. చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతనే చెల్లించారు. మళ్లీ అప్పటి నుంచి ఇప్పటివరకూ కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలను రద్దు చేశారు. గ్రోత్-సెంటర్లను గుర్తించి అక్కడేదో తవ్వి తలకెత్తుతామన్నారు కాని వాటి స్థాపనే ప్రాథమిక దశలో వుంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రాయితీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రకటించి అమలు చేస్తోంది. పరిశ్రమలకు ఆపథకం క్రింద ఇవ్వాల్సిన అరవై కోట్ల రూపాయలు ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు చెల్లించాల్సి వుంది. కొన్ని ఇతర రాష్ట్రాల్లో ఇనస్తున్న రాయితీలు, మినహాయింపులున్నా ఈ రాష్ట్రంలో ఇచ్చే ప్రోత్సాహకాలు తక్కువగా వున్నాయంటున్న రాష్ట్రపతి శ్రామికవేత్తల ఫిర్యాదు మాట అలా

వుంచి, ఇస్తానన్న ప్రోత్సహకాలు చెల్లించకపోతే, పరిశ్రమలెలా వెలుస్తాయి?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రులకు అంతర్గత పార్టీ విభేదాలు, అసమ్మతి రాజకీయాల్లో తలమునకలవుతూ, కుర్చీ ఎక్కడపోతుందోనని ఎత్తుకు పై ఎత్తులు వేయటానికే తీరికలేని పరిస్థితిలో వారికి పరిశ్రమల గురించి, పారిశ్రామికీకరణ గురించి ఆలోచించే తీరిక ఎక్కడ? శ్రీ జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ, మధ్యతరహా పరిశ్రమలకు ఆ విషయంలో అనుభవం వున్న శ్రీ రామచంద్రారెడ్డిని నియమించటం అభినందనీయమే అయినా ఈ శాఖను ముఖ్యమంత్రే తన వద్ద ఉంచుకోవటం చాలా కాలం నుంచి ఆనవాయితీ అయిపోయింది-నిధులు లేకపోతే ఎవరుండి మాత్రం ఏం చేయగలుగుతారు? భారీ మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన ఎ.పి.ఐ.డి.సి.కి. బడ్జెట్‌లో సంవత్సరం తర్వాత కేవలం అయిదుకోట్ల రూపాయలు మాత్రమే కేటాయిస్తూ వస్తే ఈ ముష్టి డబ్బుతో ఎన్ని పరిశ్రమలు ప్రోత్సహిస్తారు? ఇది మరో కారణం.

ఈ కారణాలన్నీ పైపైకి కనపడేకారణాలు. కాని కొంచెం లోతుకుపోయి పరిశీలిస్తే మరో రకమైన చిత్రం మన ముందు నిలుస్తుంది. రాష్ట్రంలో ధనవాతులు కొంచెం ఆలస్యంగానే పారిశ్రామికరంగంలో అడుగుపెట్టినా, ఆ రంగంలోని అవలక్షణాలను మాత్రం త్వరగానే అలవర్చుకొన్నారు. పరిశ్రమకు పెట్టాల్సిన పెట్టుబడిలో 11శాతం మాత్రమే తన సొమ్ము పెట్టుబడి పెడితే, మిగతా డబ్బంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీల ద్వారా, బ్యాంకులు, ఆర్థిక సహాయ సంస్థల ద్వారా తెచ్చుకొని పరిశ్రమ ప్రారంభించారు. పరిశ్రమకు కావల్సిన పెట్టుబడి అంచనాలను ఎక్కువగా వేసి వారు తమ జేబులో నుంచి పెట్టుబడి పెట్టిన 11 శాతాన్ని వెనక్కు తీసేసుకొంటారు. లేక యంత్రాలు కొనేటపుడు ఖరీదు ఎక్కువ వేయించి అక్కడ కాజేస్తారు. అంటే వారి పెట్టుబడి నయాపైసా లేకుండా పరిశ్రమను నడిపించటం ప్రారంభిస్తారు. బ్యాంకులు వర్కింగ్ కాపిటల్ ఇస్తాయి; ఇంకా అనేక రకాలైన ఆర్థిక సహాయాలు చేస్తాయి. ఇపుడంటే బ్యాంకు వడ్డీలు పెరిగాయిగాని, మొన్నమొన్నటి వరకూ బజారులో రెండు రూపాయల వడ్డీ ఇస్తేనే దొరికే డబ్బు బ్యాంకులో అంతకన్నా తక్కువ వడ్డీకే ఋణాలిస్తూ వచ్చాయి. కావల్సిన ముడిపదార్థలు కొన్నింటినీ ప్రభుత్వరంగ సంస్థలు నష్టాలు భరించి సరఫరా చేస్తాయి. ఇలా ప్రజల డబ్బుతో పరిశ్రమలు నడిపినన్నాళ్ళూ నడపటం, ఆతర్వాత చేతులెత్తేసి పరిశ్రమ కాయిలా పడిందని మూసివేయటం ఒక పద్ధతిగా అవలంబించారు. లేక ఆపరిశ్రమలో లాభాలు తక్కువగా వస్తూంటే, బాగా లాభాలు వస్తున్న మరో పరిశ్రమకు ఈపరిశ్రమ నిధులను తరలించి దానిని కాయిలా పడేలా చేయటం మరో పద్ధతి. తమకు కావాల్సిన విడిభాగాలను, లేక కొన్ని ఇంజనీరింగ్ పనులను, చిన్న పరిశ్రమల చేత చేయించుకొని, వాళ్లకు సమయంలో చెల్లించకుండా, లేక ఇతర విధాల ఏడిపించటంతో అవి మూత పడే పరిస్థితికి తీసుకొని పోవటం ఇంకోపద్ధతి. ఈ వెధవ పనులన్నీ చేయటానికి అధికారంలో వున్న రాజకీయవేత్తల, పరిశ్రమశాఖ అధికారుల ప్రత్యక్ష, పరోక్షతోడ్పాటు వుంటుంది. 1985లో సరళీకృత పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టి, విదేశీ టెక్నాలజీ ప్రవేశానికి తలుపులు బార్లా తెరవటంతో, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు విదేశీ టెక్నాలజీని తెచ్చుకొని, ఉత్పత్తి సాగించి డబ్బు చేసుకోవటం, కాని అదే వస్తువు తయారీలో ఇంకా ఆధునిక టెక్నాలజీవస్తే, దానిని మళ్లీ తెచ్చుకొనే ఓపికలేకపోతే కాయిలా పెట్టడం జరుగుతుంది.

ప్రభుత్వ రంగానికి వస్తే వ్యాపారం తెలియని ఐ.ఎ.ఎస్. అధికారులు తామే సమర్థులమంటూ, ఇటు యాజమాన్యం, అటు ఇంజనీరింగ్ దేనిలోనూ ప్రవేశం లేక వాటిని, కాయిలాకు గురిచేస్తూరాగా, రాజకీయ వేత్తలు జోక్యం చేసుకోవటం వల్లగాని, లేక తమ అనుయాయులకు ఉద్యోగాలిప్పించే కార్యక్రమాన్ని బ్యూరాక్రాట్ల తోడ్పాటుతో అవసరానికి మించి రిక్రూట్ చేసుకోవటం వల్ల గాని వారి వంతు వారు వేసి ప్రభుత్వరంగ పరిశ్రమలను గబ్బు పట్టించారు. నష్టాలు రాక లాభాలు వస్తాయా? నిన్న మొన్నటిదాకా లాభాలు, డివిడెండ్లతో నడిచిన ప్రభుత్వరంగ ఆల్విన్ సంస్థ కాయిలాపడటానికి కారణమేమిటి? పాల్వంచలోని ఆంధ్రస్టీల్స్ కాయిలాపడగా కార్మికులు కష్టించి దానికి ప్రాణంపోసి, లాభాల బాటలో నడిపించగా, మళ్లీ నష్టాలెందుకు వచ్చాయి? చేనేత కార్మికులు సరసమైన ధరకు నూలుకావాలని, మాకు పనిలేకుండా పోయిందని, ఆకలిచావులకు గురవుతూంటే, రాష్ట్రంలోనే ఇన్ని నూలు మిల్లులుండగా, ఆనూలుకు గిరాకీ వుండగా

OUR PEARLS ARE OUR PRIDE

మంచి ముత్యములు, పగడాల కె.సి., అమెరికన్ డైమండ్స్ లాకెట్స్ సరసమైన ధరలకు లభించును

Y.H. RAO
Plot No. 168
LALITHA NAGAR
COLONY
ASIKMET,
HYDERABAD-44

కూడా, అవన్నీ నష్టాలకు ఎందుకు గురవుతున్నాయి? దేశంలో, రాష్ట్రంలో కాగితానికి తీరని గిరాకీ వుంటే ఉమ్మడిరంగంలో వున్న రాయలసీమ కాగితం మిల్లు మూతపడటానికి కారణం? ఇలా ఎన్ని ఉదాహరణలైనా యివ్వవచ్చు.

మొత్తం మీద రాజకీయనాయకులు, బ్యూరాక్రాట్లు, పారిశ్రామికవేత్తలు కలిసి పారిశ్రామికరంగాన్ని ఈ దుస్థితిని తెచ్చారు. పరిశ్రమలు కాయిలా పడటం ఎక్కువైంది. ఉదాహరణకు భారీ, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించే ఎ.పి.ఐ.డి.సి. కార్యకలాపాలను పరిశీలించండి.

ప్రోత్సహించిన పరిశ్రమల సంఖ్య	653
వాటిలో పెట్టుబడి (కోట్లు)	3443
ఉద్యోగాలు (లక్షలు)	1.81
ఉత్పత్తిచేస్తున్న వాటి సంఖ్య	439
నిర్మాణంలో వున్న వాటి సంఖ్య	214
కాయిలాపడిన సంఖ్య	124
మూసివేసినవి	56
కాయిలాపడిన పరిశ్రమల్లో చిక్కుకొని పోయిన ఐ.డి.సి. ఈక్విటీ పెట్టుబడ (కోట్లరూ.)	25
ఈ పరిశ్రమల్లో మొత్తం పెట్టుబడి (కోట్ల రూ.)	403
మూసివేసిన పరిశ్రమల్లో చిక్కుకొని పోయిన ఐ.డి.సి. ఈక్విటీ పెట్టుబడి, టరమ్‌రుణాలు (కోట్ల రూ.)	22
ఈ పరిశ్రమల్లో మొత్తం పెట్టుబడి	. 104

రాష్ట్రంలో భారీ, మధ్యతరహా పరిశ్రమల పరిస్థితి ఇలా వుంటే చిన్న పరిశ్రమల పరిస్థితి మరోలా వుండదు కదా. సుమారు 90వేల చిన్న పరిశ్రమలు పనిచేస్తుంటే అందులో 27000 కాయిలా పడినట్లు మంత్రుల ఉపన్యాసాలు తెలియచేస్తున్నాయి. ఇక్కడ చిన్న పరిశ్రమల రంగంలో ఉన్న నేటి పరిస్థితిని (అంటే నూతన విధానం ప్రకటించేనాటికి) మననం చేసుకోవటం అవసరం. సమాజంలోలాగే చిన్న పరిశ్రమల్లో కూడా తరతమ భేదాలున్నాయి. బాగా ఎక్కువ పెట్టుబడి పెట్టిన ఏ పదిశాతం పరిశ్రమలో తప్పితే మిగతావన్నీ పిట్టను కొట్టు, పొయిలో పెట్టు అనే కరంగానే నడుస్తుంటాయి. ఇవి ఖాయిలా పడటానికి కారణాలను అనేక కమిటీలు చర్విత చరణంగా ఉదహరిస్తూనే వచ్చాయి. ప్రోత్సాహంతోనో, ఉత్సాహంతోనో పరిశ్రమ పెట్టడానికి ఉపక్రమిస్తారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు. ప్రభుత్వం చేసే ఆలస్యాల పుణ్యమో అంటూ, ధరలు పెరిగిపోయి, వందరూపాయలు ఖర్చుచేయాల్సిన చోట 125 రూపాయలు ఖర్చు చేయాల్సిరావటంతో ప్రారంభంలోనే అస్థిరత ఏర్పడుతుంది. ఉత్పత్తి ప్రారంభిస్తూ యాజమాన్యంలో అనుభవం లేకపోవటం, మార్కెటింగ్ సర్వే సరిగ్గా జరపకుండా ఉత్పత్తి ప్రారంభించటం, వారి ఉత్పత్తులను కొన్నా భారీ మధ్యతరహా పరిశ్రమలు డబ్బు సమయంలో చెల్లించకపోవటం బ్యాంకుల వద్ద వర్కింగ్ కాపిటల్‌కు కావాల్సిన రుణం తెచ్చుకోవటంలో, ఆతర్వాత తీర్చటంలో ఇబ్బందులు, చిన్నపరిశ్రమలకిచ్చిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అమలు జరపకపోవటం, కొన్ని ఉత్పత్తులను చిన్న పరిశ్రమలకు రిజర్వుచేసినా ఆచరణలో అమలుకాకపోవటం-ఇవన్నీ అందరికీ తెలిసినవే. ప్రభుత్వమే నియమించిన ఎన్నో కమిటీలు ఈ సమస్యల పరిష్కారానికి ఎన్నో సూచనలు చేసినా ఆచరించి అమలుపరిచినవి చాలా కొద్ది సూచనలు మాత్రమే. ఈలోగా కాయిలాపడతాయి. బ్యాంకులకు రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థకు (ఎస్.ఎఫ్.సి) చెల్లించాల్సిన రుణాలు చెల్లించలేక మూతపడిపోతాయి; వాటిని వేలంవేసే నోటీసులు పత్రికల్లో వస్తాయి. ఇటీవలికాలంలో ఇలాంటి ప్రకటనల సంఖ్య పత్రికల్లో చాలా ఎక్కువగా వస్తున్నాయి.

ఇపుడు ప్రభుత్వం పారిశ్రామిక ప్రోత్సాహక సంస్థలు చేసే ప్రధాన కార్యక్రమం పరిశ్రమలను ప్రోత్సహించటం కాదు; ఖాయిలాపడిన వాటిని మందువేసి బతికించుకోవటం; ఇచ్చిన రుణాలు వసూలు చేసుకోవటం, బాగా నడిచే వాటిలో ఈ సంస్థలు పెట్టిన పెట్టుబడులను ఉపసంహరించుకోవటం!

ఈ నేపథ్యంలో ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంకు ఆదేశాలకు తలవంచి భారత్ ప్రభుత్వం భారీ, మధ్యతరగతి పరిశ్రమలకు ఒకటి, చిన్నతరహా పరిశ్రమలకు ఒకటి, మొత్తం రెండు నూతన విధానప్రకటనలు చేసి పరిస్థితిని మరింత దిగజార్చింది. పరిశ్రమలు (ఏ కొద్దిమందినో మినహాయిస్తే) పని పొయ్యిమీద నుంచి పెనంలో పడినట్లయింది.

ముందు చిన్న పరిశ్రమల విధానం పరిశీలిద్దాం. లక్ష రూపాయలలోపు పెట్టుబడి గల పరిశ్రమలు మొదలుకొని 75లక్షల వరకూ పెట్టుబడి వున్న పరిశ్రమలన్నీ చిన్న పరిశ్రమ నిర్వచనంలోకి తీసుకొని వచ్చేసరికి బ్యాంకు లిచ్చే రుణాలు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ముడిసరుకుల కోటాలు అన్నీ ఎక్కువలో ఎక్కువ చిన్నపరిశ్రమల్లో పెద్ద పెట్టుబడి కలిగినవారే కాజేస్తారు. చిన్న పరిశ్రమకు పెట్టే పెట్టుబడిలో 24శాతం మేరకు భారీ, మధ్యతరహా పరిశ్రమల వారికి, బహుళజాతి సంస్థలు ఈక్విటీ రూపంలో పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఇవ్వటం వల్ల పెద్ద చేప చిన్నచేపను మింగేస్తుంది. వారు ఉన్నతస్థాయి టెక్నాలజీని, లేక విదేశీ టెక్నాలజీని తీసుకొని వచ్చి ప్రవేశపెట్టే సమర్థులు కాబట్టి, ఉన్న కార్మికులను తగ్గించటం, లేక కొత్తగా కార్మికులను రిక్రూట్ చేసుకోకపోవటం జరుగుతోంది. రెండో పక్కవారి పోటీకి తట్టుకోలేక చిన్న పరిశ్రమల్లో మరీ చిన్నవి మూతపడి, వాటిలో కార్మికులు నిరుద్యోగులవుతారు. పరిశ్రమలకు చెందిన సర్వీసెస్ (సేవలు, సదుపాయాలు) కూడా చిన్న పరిశ్రమల నిర్వచనంలోకి తీసుకొని వచ్చారు కాబట్టి మంది ఎక్కువయ్యేసరికి మజ్జిగ పల్చనవుతుంది; చిన్న పరిశ్రమలకు కేటాయించిన పరిమితమైన నిధులను ఇంకా ఎక్కువ మంది పంచుకోవాల్సి వుంటుంది.



ఈ ప్రగతి సహకార సాధనం, రైతన్నల చైతన్య ఫలం!!
నేడు వీస్తున్న స్వేచ్ఛావాయువుల్ని గుండెనిండా పీల్చుకుందాం, శృంఖలాలను ఛేదిద్దాం, ఆర్థిక విప్లవాన్ని సాధిద్దాం.
रुपया
APCOB
RUPEE
• సహకార పరపతి సంఘాల ద్వారా 1991-92 సంవత్సరంలో రూ. 600 కోట్ల వ్యవసాయ ఋణాలు.
• నూతనంగా నిర్ణీత ప్రాంతాలలో రివాల్వింగ్ క్యాష్‌క్రెడిట్ పథకం ఈ దాళవా నుండి అమలు.
• స్థానిక సహజ వనరుల ప్రాతిపదికగా శీఘ్రగతిని గ్రామీణాభివృద్ధి.
• ప్రాథమిక సంఘాల వ్యాపారాభివృద్ధి, వాటి పటిష్టత.
• తక్షణ అవసరాల నిమిత్తం బంగారంపై ఋణ సదుపాయం.
• 22 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 4665 ప్రాథమిక సంఘాల ద్వారా ముమ్మరంగా ఋణపంపిణీ!
• చేనేత, ఇతర వృత్తి కళాకారుల అభ్యున్నతి, గ్రామీణ పేదరికం నిర్మూలన.
• డిపాజిట్ల సేకరణలో రూ. 610 కోట్ల కృషి.
APCOB
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర
సహకార బ్యాంకు లిమిటెడ్
హైదరాబాద్
సహకార సంఘాలు మీవి!
వాటి పటిష్టత మీ భవిష్యత్తుకు బాట!!



జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు... దేనికైనా, ఎప్పుడైనా అవసరమయ్యే ప్రత్యేక ఖర్చులన్నిటికీ తోడ్పడేందుకై ప్రత్యేకించి రూపొందించబడిన పథకం!

- యూనిట్లు రు. 10/- చొప్పునే లభిస్తాయి. పెట్టుబడి పెట్టవలసిన కనీస మొత్తం రు. 1000/-. గరిష్ఠ పరిమితి లేదు.
- డివిడెండు చెల్లింపులు నచ్చిన రీతిలో అందుకునే వసతి — డివిడెండ్లు ఒట్టు మొత్తంగాగానీ, సంవత్సరానికి 4 దాకా వాయిదాలలో మీకు సరిపడే తేదీలలోగానీ అందుకోవచ్చు. లేదా యూనిట్ల రూపంలో పునఃపెట్టుబడి పెట్టవచ్చు — విలువ పెంచవచ్చు!
- వాయిదాలపైన అందుకున్న డివిడెండ్లు కూడా, ప్రకటించబడిన డివిడెండు రేటుపైనే వడ్డీ గడిస్తాయి.
- మగవారు 2 వ లేదా 3 వ దరఖాస్తుదారులుగా ఉండవచ్చు.
- యూనిట్లను మగవారి పేరున కూడా బదలాయింపు చేసుకోవచ్చు.
- 2 సంవత్సరాల తర్వాత యూనిట్లను నగదు చేసుకోవచ్చు.
- పన్ను రాయితీలు కూడా!

త్వరగా చేరిన వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు!	
వ్యవధి	రు. 1000 ఒక్కింటికి
నవంబర్ 11 నుంచి 30	రు. 25
డిసెంబర్ 1 నుంచి 15	రు. 20
డిసెంబర్ 16 నుంచి 31	రు. 15
జనవరి 1 నుంచి 10	రు. 10
జనవరి 11 నుంచి 20	రు. 5

1991-92 కై అపేక్షిత డివిడెండ్ — సం.కి 15%. భవిష్యత్తులో ఇంకా పెరగవచ్చు.

1990-91 కై ప్రకటించబడిన డివిడెండ్లు			
ధనశ్రీ '89	16%	ధనరక్ష	13%
ధనశ్రీ '90	14.5%	ధన్ 80 CC B(1)	12%
ధనసహయోగ్	14%	ధన్ 80 CC(1)	11%
ధనవృద్ధి	13.5%		

చెల్లింపులన్నీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నిర్దిష్ట శాఖలలో మాత్రమే చేయబడుతాయి. అధిక వివరాలకై మీకు దగ్గరలోని ఎల్ఐసి బ్రాంచిలోగానీ, ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ ఏజెంటుముగానీ సంప్రదించండి.

ధనలక్ష్మి (1)

స్త్రీల స్వంత మ్యూచువల్ ఫండ్ పథకం

త్వరపడండి! ఈ పథకం జనవరి 31 వరకు అమల్లో ఉంటుంది

ఎల్. ఐ.సి. మ్యూచువల్ ఫండ్

మీ లక్ష్య సాధనలో మేము సహాయపడతాం

మ్యూచువల్ ఫండ్లు, సెక్యూరిటీ పెట్టుబడులన్నిటి వెనుకా మార్కెట్ రిస్క్ ఉంటుంది. మునుపటి కార్యకుశలత రాగల రోజులలో ఫలితాలకు సూచిక కానక్కర్లేదు.

LIC SCZ

కొత్త విధానం ప్రకటించిన తర్వాత బ్యాంకులు రుణాల మీద అధికవడ్డీలు వసూలు చేయటం ప్రారంభించాయి. అంతకుముందే ఎగుమతుల విషయంలో అంతకు రెట్టింపు డబ్బు డిపాజిట్ చేయాలనే షరతు విధించారు. రూపాయి విలువ తగ్గించటం వల్ల దిగుమతి చేసుకోవాల్సిన ముడిసరుకులు, యంత్రాలు, విడిభాగాల ఖరీదులు పెరిగాయి. ఈ నిర్ణయాలన్నీ చిన్న పరిశ్రమల మెడచుట్టూ ఉచ్చు బిగిస్తుండగా, ఈ నూతన విధానం అనే పెద్ద బండరాయిని వాటి నెత్తిన పెట్టినట్లయింది. ఇది చిన్న పరిశ్రమల పాలిటి మరణశాసనంగా పరిణమిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థ (ఎస్.ఎఫ్.సి.) ఇది వరకు మంజూరు చేసిన పథకాలకు సహాయం బకాయిపడింది; నిధులులేక సహాయాన్ని అందించలేక పోతోంది. కొత్త పరిశ్రమలకు సహాయం అందించే సమస్యేలేదు. అనేక పరిశ్రమలు ఖాయిలా పడుతున్నాయి. చాలా తరచుగా, ఈ పరిశ్రమలను వేలంవేసే నోటీసులు పత్రికల్లో వస్తున్నాయి. పట్టికల సంఖ్యేకాదు, ఆ పట్టికల్లో వేలానికి పెట్టే పరిశ్రమల సంఖ్య కూడా పెరుగుతూంది. ఖాయిలా పడిందని ప్రకటించే ముందు కాస్త ముందు వెనకలు చూడకుండా విచక్షణా రహితంగా ప్రకటనలు చేస్తున్నారని ఇటీవల చిన్న పరిశ్రమల వెల్ఫేర్ కౌన్సిల్ ఆందోళన వ్యక్తంచేసింది. కా.గా ఈ నూతన విధానం వల్ల చిన్న పరిశ్రమల, ముఖ్యంగా చిట్టి పరిశ్రమల భవిష్యత్తు అంధకారంగా వుండి తీరుతుంది.

భారీ, మధ్యతరహా పరిశ్రమల నూతన విధానం ఎంత హానికరమైనదో ప్రజాశక్తి పత్రికా పాఠకులకు తెలియని విషయం కాదు. చాలా వివరమైన విశ్లేషణ చేస్తూ అనేక వ్యాసాలు వచ్చాయి. దేశాన్ని విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు అమ్మేసే ఈ విధానం ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరచటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనను తయారుచేసి మొన్న జరిగిన బడ్జెట్ సమావేశంలోనే విడుదల చేయాలనుకొంది. ఆ ప్రతిని ప్రతిపక్షాలకు చూపించింది. పారిశ్రామికవేత్తల సంస్థతో కూడా చర్చించింది. ఇంకా అధికారికంగా ఇదీ మా విధానం అని ప్రకటించకపోయినా, అదిఅమలు జరిగిపోతోంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించినంతమటుకు, అక్కడకూడా ఈ నూతన విధానం అమలు కావటం ప్రారంభమైంది.

ఈ చిత్తు విధాన ప్రకటనలో ఒక డజనున్నర రకాల పరిశ్రమలకు "ప్రత్యేక ప్రోత్సాహకాలు" ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆ ప్రకటనలోని ఇతర విషయాలు:

★ ఆధునికీకరణ, గణనీయంగా విస్తరణ, విద్యుచ్ఛక్తి ఆదా, ఎగుమతులు, పునరుద్ధరణ అవుతున్న కాయిలా పరిశ్రమలకు కూడా ప్రోత్సహకాలు ఇస్తారు.

★ అమ్మకం పన్ను అన్ని వస్తువుల మీద నాలుగు శాతానికి తగ్గించటం గురించి ఆలోచిస్తున్నారు.

★ పరిశ్రమలకు కావాల్సిన నీటి సరఫరా విషయంలో కూడా రాయితీలు ఇవ్వవచ్చు.

★ విశాఖజిల్లాలో బాక్సైట్ ఖనిజం ఆధారంగా అల్యూమినా, అల్యూమినయం కర్మాగారాలు ఏర్పాటు చేసే అవకాశాన్ని ప్రయివేటు రంగానికి ఇస్తాం. ఒక నూతన గ్రానైట్ విధానం రూపొందించబడుతోంది.

★ సహజవాయువు ఆధారంగా విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పరిశ్రమల ఏర్పాటుకు ప్రయివేటు రంగాన్ని, ఎన్.ఆర్.ఐ.లను ఆహ్వానిస్తాం.

★ నూటికి నూరుశాతం ఎగుమతి చేసే ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, రాయితీలు ఇస్తాం.

★ సిమెంటుపై అమ్మకం పన్ను 50శాతం తగ్గించటానికి ఆలోచిస్తున్నాం. పరిశ్రమలు తమ ఉత్పత్తి క్రమంలో ఉపయోగించే ఆయిల్, గ్యాస్, లూబ్రికేంట్స్ మీద పన్ను విధించటం గురించి ఏర్పడిన కొన్ని అపోహలను తొలగించటానికి ప్రయత్నిస్తున్నాం.

★ స్వయంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే పరిశ్రమలు ఉపయోగించే డీసెల్ ఆయిల్ మీద అమ్మకం పన్ను రాయితీల గురించి పరిశీలిస్తున్నాం.

★ పరిశ్రమల అధీనంలో వున్న విస్తృతమైన ఖాళీ భూమిని సీలింగ్ చట్టం పరిధి నుంచి మినహాయిస్తాం.

★ ఫ్యాక్టరీ చట్టం నిబంధనలను సరళతరం చేస్తాం.

★ ఖాయిలాపడిన పరిశ్రమలకు మళ్లీ ప్రాణం పోయటానికి వేరు సంస్థ ఏర్పాటు చేశాం.

★ ఎ.పి. స్కూటర్స్, ఎ.పి.స్టీల్స్‌ను ఉమ్మడి రంగంలోకి మారుస్తాం. ఆల్విన్స్ సంస్థకు మళ్లీ ఆరోగ్యం చేకూర్చటానికి సర్వ ప్రయత్నం చేస్తున్నాం.

ఈ విధానం తుది రూపం ఎలా వుంటుందో తెలియదు. ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రయివేటీకరణ వైపు కొనసాగుతున్నాయనేది స్పష్టం. అంతేకాదు. ఇకముందు పారిశ్రామికీకరణ అంతా ప్రయివేటురంగంలోనే కొనసాగుతుందనేది కూడా స్పష్టం. పారిశ్రామిక వేత్తల ముందు ప్రభుత్వం సాష్టాంగ దండ ప్రమాణం చేసి, మీరు కోరిన కోర్కెలనన్నిటినీ ఆమోదిస్తున్నాం అని ప్రభుత్వం చెబుతున్నట్లు ఈ విధానం తెలియచేస్తోంది. లైసెన్సింగ్, కంట్రోలు విధానాలవల్ల బ్యూరాక్రాట్లకు సంక్రమించిన అధికారాన్ని దుర్వినియోగంచేసి ప్రభుత్వరంగ సంస్థలను భ్రష్టు పట్టించారు, పారిశ్రామికీకరణ, ఉత్పత్తి పెంపుదలకు అవరోధాలు కల్పించారు, వాటినితొలగిస్తున్నాంఅనటం లేదు; కానీ ఆ పేరుతో ప్రభుత్వంమీద, ప్రభుత్వవిధానాలమీద ప్రయివేటురంగానికి కంట్రోలు ఇవ్వటం జరుగుతోంది. రాష్ట్రావసరాల కనుగుణ్యమైన పారిశ్రామికీకరణ, అధికంగా ఉద్యోగాల కల్పన, ప్రభుత్వానికి అదనపు ఆదాయం, పారిశ్రామిక కల్చర్ విస్తరణ, ప్రజావసరాల కనుగుణంగా పారిశ్రామికోత్పత్తి–వీటన్నిటికీ ప్రభుత్వం మంగళం పాడేస్తుంది. ప్రభుత్వం తప్పుడు విధానాల నవలంభించి దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకొని పోవటానికి, పునాదులువేసిన ప్రభుత్వరంగాన్ని కాలదన్నుతున్నది. ప్రయివేటురంగానికి పెద్దపీటవేస్తున్నది. అలా చేయటంవల్ల చాలా లాభం వుంది. ఎవరికనేదే అసలు విషయం.

—వి. హనుమంతరావు

ప్రచురణరంగం తీరుతెన్నులు

మారే కాలంలో ప్రతిది ఏదో ఒకమేరకు మారుతున్నట్లే పుస్తక ప్రచురణ రంగం కూడా అనేక మార్పులకు లోనవుతున్నది. దాదాపు అయిదు దశాబ్దాల కాలంలో పుస్తకాల ప్రచురణలో వచ్చిన పరిణామాలు ఆసక్తికరంగానూ, ఆశ్చర్యకరంగానూ కనిపిస్తాయి.

విజయవాడ కారల్ మార్క్స్ రోడ్ (ఏలూరురోడ్) తెలుగు పుస్తకాల ప్రచురణకు గుండెకాయ వంటిదని చెప్పొచ్చు. ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించిన ఉత్తమోత్తమ గ్రంథాల నుంచి హీనమైన అభిరుచులకు పట్టంకట్టే క్షుద్రసాహిత్యం వరకు అన్ని రకాల పుస్తకాలు ఇక్కడినుంచే వెలువడ్డాయి.

పుస్తకాలలో ప్రధానంగా చెప్పుకోవాల్సినవి నవలలే. చలం, కొడవటిగంటి కుటుంబరావు, గోపీచంద్, బుచ్చిబాబు, లత, విశ్వనాథ సత్యనారాయణ, అడవిబాపిరాజు వంటి వారు మొదటిదశలో తమ తమ రీతులలో నవలా సామ్రాజ్యాన్ని ఏలారు. శరత్ సాహిత్యం అనువాదమే అయినా తెలుగు సాహిత్యమా అన్నంత ప్రాచుర్యం పొందింది. వీటికి ఉత్తమాభిరుచిగల పాఠకులూ లభించారు. ప్రచురణకర్తలకు కూడా ఇవి లాభాలు తెచ్చిపెట్టాయి.



తర్వాతితరంలో రాచకొండ విశ్వనాథశాస్త్రి, బీనాదేవి, రంగనాయకమ్మ, యద్దనపూడి సులోచనారాణి, కోడూరి కౌసల్యాదేవి, వాసిరెడ్డి సీతాదేవి వంటి వారిని గురించి చెప్పుకోవచ్చు. రామశాస్త్రి, బీనాదేవి ప్రత్యేకబాణీలో ఒక దశలో గొప్ప ఆకర్షణగా ఉండేవి. సామాజిక అసమానతలను, ముఖ్యంగా పై తరగతుల హిపోక్రసీని వారు శక్తివంతంగా చిత్రించి పాఠకులను ఆకట్టుకున్నారు. వారి కథలు, నవలలు బహుళ ప్రజాదరణ పొందాయి. కోడూరి కౌసల్యాదేవి, యద్దనపూడి సులోచనారాణి కాల్పనిక ప్రేమకథా సాహిత్యంతో మధ్యతరగతి పాఠకులను ఆకర్షించారు. ఈ నవలలే చిత్రాలుగా వచ్చి విజయాలు సాధించాయి. వీరి పుస్తకాల ప్రచురణ కూడా లాభసాటిగానే నడచింది.

తర్వాత కాల్పనిక సాహిత్యం స్థానాన్ని క్షుద్రసాహిత్యం ఆక్రమించింది. మొదటిలో పత్రికలలో సీరియల్స్, తర్వాత నవలలుగా ముద్రించడం జరుగుతున్నది. పత్రికలు లాభాలకోసం సెక్స్, హింస, చేతబడులు వగైరాలు నిండిన చవకబారు సీరియల్స్‌కు పెద్ద పీట వేశాక సహజంగానే ప్రచురణకర్తలూ వాటినే ఆశ్రయించారు. "తులసి" తో ఈ ధోరణి తీవ్రస్థాయికి చేరింది. యండమూరి వీరేంద్రనాథ్, సూర్యదేవర రామమోహనరావు, కొమ్మనాపల్లి గణపతిరావు, మల్లాది వెంకటకృష్ణమూర్తి వంటి వారు ఈ దశలో ప్రధాన ఆకర్షణ శక్తిగా నిలిచారు. ఈ పరిణామాన్నే ఒక ప్రచురణకర్త "వెనుకటికి ఆడవాళ్ళ పుస్తకాలు ఎక్కువగా కొనేవారు ఇప్పుడు మగవాళ్ళవి కొంటున్నారు" అని వివరించారు. వాస్తవానికి దీని వెనుక గల పరిణామక్రమం గమనించదగ్గది. మధ్యతరగతి మహిళలు లేదా విద్యాధికులు పత్రికల పాఠకులుగా వున్న కాలంలో వారిని ఆకర్షించడానికి యద్దనపూడి స్థాయి కాల్పనిక ప్రేమగాథలు సరిపోయాయి. అదే పత్రికలు బాగా విస్తరించి, పాఠకులు లక్షల సంఖ్యలో పెరిగి, "మాస్ మసాలా" పెరిగాక, అది చాలలేదు; మరీ వచ్చి శృంగారం, హింస, క్రైమ్ వగైరాలు కావలసి వచ్చాయి. పాశ్చాత్య నవలల నమూనాలు అందుకు "ఆదర్శ"మయ్యాయి. ఆకోవలో వెలువడినదే క్షుద్రసాహిత్య ప్రవాహం.

సీజన్‌ను బట్టి అమ్ముడయ్యే పుస్తకాలు వేసి ఆదాయాలు పొందిన వారు కొందరున్నప్పటికీ చివరకు వారు కూడా నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తుండటం ప్రచురణ రంగంలో మనం చూస్తాం. "మొక్కవేసి, నీరుపోసి పెంచడమే మనపని, దాని ఫలం అందుకోలేకపోవచ్చు" అని ఒక ప్రముఖ ప్రచురణకర్త అన్నారు. అంటే మొదట తాము ప్రోత్సహించిన రయితలే తర్వాత రేట్లు పెంచి తమకు అందకుండా పోతారని, ఇంకెవరో లాభం చేసుకుంటారని ఆయన ఉద్దేశం.

అయితే ఈ గాలివాటాలు, మార్పులతో నిమిత్తం లేకుండా ప్రామాణికంగా నిలిచే పుస్తకాలు వున్నాయి. మొదట్లో చెప్పిన కుటుంబరావు, గోపీచంద్ వంటివారి పుస్తకాలు ఆకోవకు చెందినవే. అవి ఎప్పుడూ ఆదరణ పొందుతూనే వుంటాయి.

కథా సాహిత్యం మొదటి నుంచి నవలల తర్వాతి స్థానంలోనే వుంది. నవలారచయితలు కూడా అయిన వారిని మినహాయించితే రావూరి భరద్వాజ, మధురాంతకం రాజారాం, పెద్దిభొట్ల సుబ్బరామయ్య వంటి వారిని చెప్పుకోవచ్చు.

కాని ప్రస్తుతం కథా సంపుటాల ప్రచురణ దాదాపు ఆగిపోయింది. కవిత్వం ప్రచురణ మొదటి నుంచి సమస్యే. శ్రీ శ్రీకి ఆర్థిక స్థోమత లేనందున మహాప్రస్థాన ప్రచురణ వెనుకబడిందంటే ఈ సంగతి అర్థమవుతుంది. తర్వాతకాలంలో అభ్యుదయ కవిత్వం ప్రచురణకు నోచుకున్నా అది పరిమితమే. నేడు కొత్త కవులు సంపుటాలు తమకు తాము అచ్చువేసుకోడం తప్ప ప్రచురణకర్తలు ఆ "సాహసం" చేయలేకపోతున్నారు.

ప్రచురణరంగంలో "నాన్‌ఫిక్షన్" పుస్తకాల సంఖ్య చాలా ఎక్కువ. వాస్తవానికి మా సంస్థలన్నీ కలిపినా గైడ్స్ వేసే ఒక్క సంస్థకు చాలదని వారు అంటుంటారు. గైడ్లు, టానిక్స్, వంటి వాటి ప్రచురణ తామరతంపరగా విస్తరించి బాగా లాభాలు తెస్తోంది. పోటీ పరీక్షలు పెరగిన కొద్దీ వాటికి పనికివచ్చే సమాచారం కోసం అన్వేషణ ఆరాటం పెరిగాయి. ప్రచురణ రంగంలో ఇది భారీ మార్కెట్‌ను సృష్టించింది.

ఇదే కోవలో జనరల్ నాలెడ్జి పేర లెక్కలేనన్ని పుస్తకాలు విడుదలవుతున్నాయి. ఇంగ్లీషులో వున్న పుస్తకాలనే రకరకాల పేర్లతో ప్రచురణకర్తలు మార్కెట్‌లోకి వదులుతున్నారు. ఇవన్నీ బాగా అమ్ముడవుతుండడం విశేషం. ఇంగ్లీషు గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాల ప్రచురణ కూడా పెరిగిపోయింది. సైన్స్ పుస్తకాలైతే రేటుతో నిమిత్తం లేకుండా విస్తృతంగా అమ్ముడవుతున్నదని చెబుతున్నారు.

ఇక కాపీరైట్ తీరిపోయినా ప్రసిద్ధ రచయితల పుస్తకాల ప్రచురణకై పోటీ మరో విశేషం. అడవిబాపిరాజు, నోరినరసింహశాస్త్రి పుస్తకాల తర్వాత ఈ ఏడాది మొదట్లో "సాక్షి" వ్యాసాల సంపుటి ప్రచురణలో ఈ పోటీ చూశాం.

ప్రచురణకర్తలకు ఆకర్షణ కేవలం సామాన్య పాఠకులే కాదు. పెద్ద ఎత్తున కొనుగోలు చేసే లైబ్రరీలు, విద్యాలయాలు ముఖ్యం. ఇందులో అనేక లావాదేవీలు వుంటాయన్నది బహిరంగ రహస్యమే. గత ప్రభుత్వం లైబ్రరీలకు నిధులు కోసినపుడు ప్రచురణకర్తలు చాలా బాధపడ్డారు. ప్రస్తుతం ఆస్థితిపోయి, లైబ్రరీల ఆర్డర్లు పెరగడం వారికి సంతోషంగా వుంది. ఆయితే దీనివల్ల మరో ప్రతికూల పరిణామం కలిగింది. అదేమంటే పెరిగిన కాగితం ధర, ఇంకులు వగైరాలతో పాటు ప్రధానంగా గ్రంథాలయాలను దృష్టిలో పెట్టుకొని రేట్లు నిర్ణయించడంతో అవి పాఠకుడికి అందుబాటులో వుండటం లేదు. వయోజన విద్యా పథకాల కొనుగోళ్ళకోసం చిన్న చిన్న పుస్తకాలు వేసి అతి ఎక్కువ రేట్లు పెట్టడం కూడా జరుగుతున్నది. తెలుగులో రాజకీయ గ్రంథాల ప్రచురణ కూడా చాలా తక్కువ. మొదట ముంగండ సోదరులు తర్వాత వామపక్షభావాలకు ప్రాతినిధ్యం వహించే ప్రచురణాలయాలే కందుకూరి, గురజాడ, శ్రీ శ్రీ తదితరుల రచనలతో పాటు రాజకీయ, సామాజిక విజ్ఞాన గ్రంథాల ప్రచురణ చేపట్టాయి. ఈనాటికీ అది కొనసాగుతున్నది. మధ్యలో ఎమెస్కో, హైద్రాబాద్ బుక్‌ట్రస్ట్ వంటివి కొత్త ప్రయోగాలతో కొంత ముందంజ వేసినా మళ్ళీ వెనకపట్టుపట్టాయి.

ప్రచురణకర్తల ఐక్యత ఈ కాలంలో బాగా పెరిగింది. వారొక సంఘంగా ఏర్పడి పనిచేస్తున్నారు. విజయవాడ, హైద్రాబాద్‌లలో పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇవిగాక ఏడాదికొకసారి జిల్లాలలో పుస్తకాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ కారణాలవల్ల పాఠకులు తమ దగ్గరకు వచ్చే స్థితిలేదు గనుక తామే వారిదగ్గరకు వెళదామన్న ఆలోచన ప్రచురణకర్తలకు పెరగిన ఫలితమిది. దీనివల్ల కలిగే ఫలితాలు ఆశాజనకంగా, ప్రోత్సాహకరంగా వున్నాయని అంటున్నారు. ముందుముందు ఇది ఇంకా పెరగవచ్చు. ఏమైనా ప్రభుత్వ ప్రోత్సాహం తగినంత లభించనిదే ప్రచురణరంగం ముందుకు పోదు. ప్రజల మానసిక వికాసం కలిగించే పుస్తకాల ప్రచురణను ప్రోత్సహించే మార్గాలను ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది.

—హరిశ్చంద్ర

సత్యశ్రీ
ఆప్టికల్స్ & మెడికల్స్
ఆర్.సి. బిల్డింగ్
వైరా రోడ్, ఖమ్మం.

స్పందన ప్రింటర్స్
ప్రింటర్స్ & బైండర్స్
C.P.M. ఆఫీసు వద్ద, ఖమ్మం.

P. మధుసూదనరెడ్డి :: S. వెంకటేశ్వర్లు

మా వద్ద శుభలేఖలు, కరపత్రాలు అందంగా ప్రింటు చేయబడును.
రబ్బరు స్టాంపులు తయారు చేయబడును.

రూపు మారుతున్న టి.వి. ప్రసారాలు

ఈ సమాచార యుగంలో ప్రసారసాధనాల ప్రభావం ఊహించలేనంతగా పెరిగిపోయింది. పత్రికలు, మ్యాగజైన్లు, సినిమాలు, ఆడియో, వీడియోలు, టి.వి.లు సమాజాన్ని విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి.

ముఖ్యంగా దూరదర్శన్ 1980వ దశకం ద్వితీయార్థం నుంచి ప్రత్యేకించి ఊపందుకున్నది. చాలా త్వరగా అది మిగిలిన ప్రసార సాధనాలన్నిటినీ వెనుక్కు నెట్టేసింది. రేడియో దీనివల్ల చాలా వెనుకబడిపోయింది. పత్రికల ప్రాధాన్యత కూడా తగ్గింది. వార్తాపత్రికలలో చదివేలాగానే టి.వి.లో చూడగలుగుతున్నారు. ప్రధాన పరిణామాలపై వివరాల కోసమే పత్రికలు చదవడం జరుగుతున్నది. ఆటల పోటీలు అప్పటికప్పుడు చూడగలుగుతున్నారు. ఆఖరుకు సినిమాలు చూడటానికి కూడా థియేటర్‌కు వెళ్ళే అవసరం లేకుండా దూరదర్శన్‌లో వారానికి మూడు చిత్రాలు వస్తున్నాయి. ఇవిగాక వీడియో క్యాసెట్లు అద్దెకు తెచ్చుకుని వీధిలో వారంతా ఒకచోట చేరి చూడటమూ పెరిగింది. దీని ప్రభావం థియేటర్లపై స్పష్టంగా కనిపిస్తోంది. ఒక్కముక్కలో చెప్పాలంటే టి.వి. అనేది నిత్య జీవితంలో విడదీయరాని భాగమైంది. వ్యాపార ప్రకటనలు కూడా ఎక్కువ భాగం టి.వి.కే వెళుతున్నాయని సర్వేలలో తెలుస్తున్నది. పత్రికలు ఈ పోటీని తట్టుకోడానికి రంగులను, ప్రత్యేక అనుబంధాలను ప్రచురించుతున్నాయి.

అయితే మన దూరదర్శన్ ఇంకా అనేక విధాల అభివృద్ధి చెందవలసి వుంది. ముఖ్యంగా ప్రాంతీయ భాషల ప్రసారాలు అభివృద్ధి చెందలేదు. రెండవ ఛానల్ తమకు ఇవ్వాలన్న రాష్ట్రాల కోరికను కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. అయితే ఇవ్వుడు మితిమీరిన ప్రైవేటీకరణ విధానాలలో భాగంగా రెండవ ఛానల్‌ను ప్రైవేటు రంగానికి అప్పగించనున్నట్లు సమాచార శాఖ మంత్రి అజిత్ పాంజా ప్రకటించారు. అయితే ఇంతకన్నా ముఖ్యంగా కేబుల్ టి.వి. ప్రసారాలు వచ్చేశాయి.

ఉత్తర ప్రదేశ్‌లో గత నెలలో సంభవించిన భూకంపానికి వందల మంది బలయ్యారు. ఈ బీభత్సానికి సంబంధించిన దృశ్యాలను చూపించటానికి మన దూరదర్శన్‌కు అయిదు రోజులు పట్టింది. అయితే భూకంపం సంభవించిన రోజునే దాదాపు మూడు లక్షల కుటుంబాలకు చెందిన వారు, ప్రధానంగా ఢిల్లీ, బొంబాయి నగరాలలో నివసించేవారు ఈ దృశ్యాలను చూడగలిగారు. దీనికి కారణం హాంగ్‌కాంగ్‌కు చెందిన స్టార్ టి.వి. కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయి. తమ కెమెరా బృందాన్ని తీసుకు వెళ్ళేందుకు ఒక హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకునే స్థోమత దూరదర్శన్‌కు లేనందునే భూకంప దృశ్యాలను వెనువెంటనే చూపలేకపోయిందని సమాచార ప్రసార శాఖల మంత్రి అజిత్ పాంజా వివరణ యిచ్చారు. దేశ జనాభాలోని 78 శాతానికి తన కార్యక్రమాలను అందచేస్తున్న దూరదర్శన్‌కు హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకొనే శక్తి లేకపోవటం విడ్డూరంగా కన్పిస్తోంది. గత పదేళ్ళ కాలంలో దూరదర్శన్‌ను బాగా మెరుగుపరిచారు. వేల కోట్ల రూపాయలను దీని కోసం వెచ్చించారు. టి.వి.సిగ్నల్స్‌ను విడుదల చేయటానికి రెండు ఉపగ్రహాలను ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా కార్యక్రమాల నిర్మాణం కోసం దేశం మొత్తం మీద 21 స్టూడియోలను ఏర్పాటు చేశారు. ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు వుండీ, అత్యధిక సంఖ్యలో ప్రేక్షకులున్నప్పటికీ దూరదర్శన్ ఒక హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోలేని దుస్థితిలో పడిందంటే ఎవరికైనా ఆశ్యర్యం కలుగక మానదు. దేశ రాజధానికి కొన్ని వందల కిలో మీటర్ల దూరంలో ఘోర విపత్తు వాటిల్లితే దానిని తన కార్యక్రమాలలో నేరుగా ప్రసారం చేయలేని అసమర్థత దూరదర్శన్‌ను ఆవహించింది.

ఈ ఘటన ప్రధానంగా రెండు విధాలైన ఆలోచనలకు దారి తీస్తోంది. దూరదర్శన్ కార్యక్రమాలకన్నా పాశ్చాత్య కార్యక్రమాలను అబి



విదేశీ ప్రసారాలను సైతం అందుకోకలిగే డిష్ యాంటీనా

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

M.V.S. PRASAD, I.A.S.,
Executive Officer.

Tirupati

Dear devotee.

There is no gift worthier and nobler than Annadana. In our country, giving food to the needy and poor is not merely a service, but a hoary tradition practised since vedic times. It is said that one who offers food is placed among the devas.

Sri Venkateswara Nitya Annadana Scheme, aimed at providing free and wholesome food to the devotees visiting Tirumala, launched by the T.T. Devasthanams in 1985, has become a glorious success. There has been an overhelming response from philanthropists all over India.

The quality of food was also immensely appreciated by the public. The benefit of this unique Annadana Scheme is now enjoyed by most of the pilgrims at Tirumala.

With a view to providing a wonderful opportunity to the common devotee to contribute his mite in the Nitya Annadana Scheme, the T.T. Devasthanams has recently decided to slash the slab considerably. Enough you just pay Rs. 1000 or in multiples and serve a noble and befitting cause, thus enabling T.T.D. to preserve the timeless tradition of Annadana.

If your heart goes out to those devotees coming from farflung areas, join the modified Nitya Annadana Scheme and have the pride of partnership in this sacred service.

अन्ने श्रितानि भूतानि अन्नं प्राणमिति श्रुतिः ।
तस्मादन्नं प्रदातव्यं अन्नं हि परमं हविः ।।

Vedas affirm that food is life animating the inner energy. Annadana isa priceless measure transcending the earthly Qualities. Annadana should, therefore, be done.

-BODHAYANA DHARMA SUTRA.

Yours sincerely,
M.V.S. PRASAD.

Thanking You,

RCCNc 48527/FR-4/Adv-E3

Wish you a Happy New Year
A quality Product From Steel City
IST
Surya
Ph: 54169
Biscuits
సుమధురం
సుప్రియం
రవిరాజా
మార్కెటింగ్ (ప్రై) లిమిటెడ్
వారి ఉత్పత్తి
S.S.UDAY.
9-17-9, అమర్ నగర్, రామాటాకీస్ జంక్షన్
విశాఖపట్నం

మానించే వారు పెరుగుతారు. వారికి దూరదర్శన్‌పై ఏ మాత్రం విశ్వాసం వుండదు. ఇహపోతే దూరదర్శన్ సామర్థ్యాన్ని మెరుగుపరచాలని కోరుకొనే వారు మరికొందరుంటారు. కాని ఈ అంశానికి ఎంత మంది ప్రాధాన్యతనిస్తారన్నది అనుమానమే. డిష్ యాంటెన్నా వున్న వారికి యిక నుంచి పాశ్చాత్య కార్యక్రమాలు 24 గంటలూ అందుబాటులోకి వస్తాయి. మొత్తం నాలుగు ఛానల్స్ ద్వారా యీ ప్రసారాలు వస్తాయి. వీటి గురించి యిప్పటికే పత్రికలలో ప్రచారం ప్రారంభమైంది. ప్రజలు కూడా వీటివైపు మొగ్గు చూపుతున్నారు.

విదేశీ కార్యక్రమాలను చూపటాన్ని ఎవరూ అభ్యంతరం పెట్టరు. కాని దూరదర్శన్ కార్యక్రమాలను మెరుగుపరచకపోవటం గురించే ఆందోళన తలెత్తుతున్నది. ఇందుకు బదులు ప్రైవేటు ఛానల్‌ను యిస్తామని ప్రభుత్వం చెపుతున్నది. అంటే టి.వి. కార్యక్రమాలలో పూర్తిగా వ్యాపార దృక్పథం చోటు చేసుకొంటుందన్నమాట. అంతేకాదు. పాశ్చాత్య సంస్థలు ప్రసారం చేసే కార్యక్రమాలు ప్రజలపై వేయనున్న దుష్ప్రభావాన్ని గురించి కూడా అనేకులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్థలు ప్రధానంగా సామ్రాజ్యవాదుల ప్రయోజనాల పరిరక్షణకే కట్టుబడి వుంటాయి. తదనుగుణంగా వాటి కార్యక్రమాలు కూడా రూపుదిద్దుకొంటాయి. టి.వి కార్యక్రమాలలో హింస, శృంగారం మోతాదుకు మించి పోయాయని పాశ్చాత్య దేశాలలోని సామాజిక శాస్త్రజ్ఞులు ఆందోళన చేస్తున్నారు. ఇక నుంచి ఆ చెత్తనంతా భారత్‌పై గుమ్మరించటానికి ఈ సంస్థలు సిద్ధంగా వున్నాయి. యువతీయువకులను పెడదారులు పట్టించే యిలాంటి కార్యక్రమాలతో పాటు వాస్తవాలను వక్రీకరించడం కూడా యివి చేస్తున్నాయి.

యుద్ధం వంటి సంక్షోభాలు సంభవించినపుడు ప్రతి ఒక్కరూ సమాచారం కోసం ఎంతో ఆదుర్దాతో ఎదురు చూస్తూ వుంటారు. ఇలాంటి సమయంలో సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వుండే ప్రచార సాధనాలు అందచేసే విషయాలను ప్రపంచంలోని అనేక మంది అమాయకంగా నమ్మడం జరుగుతున్నది. దీని వలన అనేక మంది తమకు తెలియకుండానే తమ పీడకుల మద్దతుదారులుగా మారిపోతున్నారు. నవంబరు 15 నుండి ఆసియా వాసులందరికీ బి.బి.సి. తదితర సంస్థల ప్రసారాలు అందుబాటులోకి రానున్నాయి. స్టార్ టి.వి. కార్యక్రమాలను చూడాలంటు మీటర్ల డిష్ యాంటెన్నా అవసరమవుతుంది. ఇంతకు ముందు రెండు లక్షల రూపాయల వరకు వున్న వీటి ధర ప్రస్తుతం రు. 25 వేలకు వచ్చింది. ఒక్క డిష్ యాంటెన్నాను అమరిస్తే వందల కుటుంబాలు విదేశీ కార్యక్రమాలను తిలకించవచ్చు. ఏ కుటుంబానికి ఆ కుటుంబమే డిష్ యాంటెన్నాలను కొనుగోలు చేయటానికి వీలుగా మార్కెట్‌లో కొత్త వాటిని ప్రవేశపెడుతున్నారు. వీటికి సంబంధించి యిప్పటికే పత్రికలలో ప్రకటనలు వస్తున్నాయి. డిష్ యాంటెన్నా సౌకర్యముంటే అయిదు ఛానల్స్‌లో వచ్చే కార్యక్రమాలను చూడవచ్చు. ఇంతకు ముందు పరిమితంగా వచ్చే ఈ కార్యక్రమాలు యిక నుంచి 24 గంటలూ వస్తాయి. అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన సంగీత కార్యక్రమాలు, ప్రైమ్‌స్పోర్ట్స్‌తో పాటు గంటకోసారి బి.బి.సి. ప్రచారం చేసే వార్తలు చూపవచ్చు. యాంటెన్నాను కొద్దిగా మారిస్తే సి.ఎ.ఎన్.ఎన్., మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, ఫ్రాన్స్ కార్యక్రమాలను కూడా చూపవచ్చు. అతి త్వరలోనే జపాన్ కార్యక్రమాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే పాశ్చాత్య కార్యక్రమాలు వరద వెల్లువలా భారత దేశాన్ని ముంచి వేయబోతున్నాయి. ఈ వెల్లువలో మన దూరదర్శన్ ఏ తీరానికి చేరుతుందో ఎవరూ చెప్పలేకున్నారు. అయితే అజిత్ పాంజా మాత్రం గట్టి హామీనే యిస్తున్నారు. సి.ఎన్.ఎన్.స్టార్ టి.వి. కార్యక్రమాల కారణంగా దూరదర్శన్ స్థాయిని తాము అంగీకరించాలని అంటూనే విదేశీ ప్రసరాలతో స్వదేశీ ప్రసారాలను పోల్చుకొని ప్రేక్షకులే ఒక నిర్ణయానికి వస్తారని చెప్పారు. పోటీ వున్నప్పుడే కార్యక్రమాలు మెరుగవుతాయని కూడా ఆయన చెప్పుకొచ్చారు. కాని విదేశీ కార్యక్రమాలతో పోటీ పడేందుకు వీలుగా దూరదర్శన్‌కు కల్పిస్తున్న సౌకర్యాలేమిటో ఆయన చెప్పలేదు. ప్రైవేట్ ఛానల్‌కు కూడా అనుమతి యివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీని ద్వారా లాభార్జన చేయవచ్చన్న ఉద్దేశ్యంతో అనేక మంది వాణిజ్యవేత్తలు యిప్పటికే ప్రభుత్వంతో పైరవీలు ప్రారంభించారు. దూరదర్శన్ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను

(మిగతా 123వ పేజీలో)

BOMBAY CLOTH STORES

Prop: *RAMCHANDSEWANI*

KAMAN BAZAR
KHAMMAM-507 001 (A.P.)

PHONES: 8597, RESI: 8187

కాలుష్య భూతం

నేడు వాతావరణ కాలుష్యం అన్నది ప్రపంచాన్నంతటినీ వేధిస్తున్న విషమ సమస్య. 1850వ సంవత్సరంలో శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ప్రకారం అప్పటికి 10 లక్షల భాగాల వాయువులో 280 వ వంతు మాత్రమే కార్బన్‌డై ఆక్సైడ్ ఉన్నట్లు తేలింది. ఆ పరిమాణం 1984 వ సంవత్సరం వచ్చే సరికి 340 భాగాలకు పెరిగింది. మరి కొద్ది సంవత్సరాలలో 500 నుంచి 600 భాగాల వరకు పెరగవచ్చునని అంచనా వేస్తున్నారు. దీన్ని బట్టి వాతావరణం ఎంత త్వరితంగా, ఎంత వేగంగా కలుషితమైపోతోందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిణామం వల్ల భూమి మీద వేడి నాలుగున్నర డిగ్రీల సెల్సియస్ దాకా పెరిగే అవకాశముంది. ఆ విధంగా భూగోళం వేడెక్కినపుడు అనేక విష పరిణామాలు సంభవిస్తాయి. కొన్ని అడవులు అంతరించి పోతాయి. అడవులతో పాటు వాటిలోని మృగ,పక్షి-యితర జీవ సంతతి కూడా అంతరిస్తుంది. పంటలేమీ పండ‌ా సముద్రాలు, ఇతర నదీనదాలు విషపూరితమై వాటిలోని జలచరాలు నిర్జీవమౌతాయి. వాతావరణంలో వేడి పెరగడం వల్ల మంచు కరిగి, సముద్రాలలో కలవడం వలన, అవి పొంగి భూభాగాన్ని ఆక్రమించుకొంటాయి. చివరికి భూమిమీద మనుగడే కష్టమవుతుంది. ఇలాంటివన్నీ సంభవించడానికి కారణమయ్యేవాటిని నిర్మూలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కలుషిత వాయువులు

పెరుగుతున్న నాగరికతతో పాటు పరిశ్రమలు, మనుషుల అవసరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. పరిశ్రమలలో ఉపయోగించే రసాయన పదార్థాల మూలంగా వాతావరణ కాలుష్యం బాగా పెరుగుతోంది. అంతేగాక కలుషిత వాయువులను కూడా ఇవి ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కలుషిత వాయువుల్లోని సల్ఫర్, నైట్రిక్ ఆక్సైడ్‌లు బహుదూరం ప్రయాణించి మంచులాగా ఏర్పడి ఆమ్ల వర్షాల రూపంలో తిరిగి భూమి మీద కురుస్తాయి. ఈ వర్షాల వల్ల అడవులకు, ఇతర పంటలకు విపరీతమైన నష్టాలుసంభవిస్తాయి. ఈ విష వాయువులు అధిక దూరం ప్రయాణించిఇతర దేశాలలో కూడా నష్టాన్ని కలిగించగలవు. ఇటీవల కాలంలో జరిగిన గల్ఫ్ యుద్ధ పరిణామాలు దీనికే దారితీస్తాయి.

కువైట్‌లో నూనె బావులు ఇప్పటికీ మండుతూనే ఉన్నాయి. వీటిలోంచి పుట్టుకొచ్చిన విష వాయువులు దట్టమైన పొగరూపం దాల్చి నూనె వర్షాలుగా కురిసి అరబ్ దేశాలలో తీవ్రమైన నష్టాన్ని కలుగచేశాయి. అంతేగాక ఈ విషవాయువుల పొగలు దక్షిణం వైపున 250 మైళ్ళ దూరంలోని సౌదీ అరేబియా వరకు, ఇటు ఉత్తరంవైపున ఇరాన్, పాకిస్థాన్‌ల మీదుగా సోవియట్ వరకూ వ్యాపిస్తున్నాయి. ఇవి మనదేశంలో కూడా విపరీతమైన నష్టాన్ని కలుగచేయనున్నాయని శాస్త్రజ్ఞుల పరిశోధనలు తెలుపుతున్నాయి. ఇటీవల హిమాలయాల పరిసర ప్రాంతాలలో, కాశ్మీర్‌లోనూ కురిసిన మంచు వర్షాలకు ఎంత నష్టం సంభవించిందీ లెక్క తేలలేదు. ఈ పొగ మేఘాల కాలుష్యం వలన కురిసే ఆమ్ల వర్షాలకు ఉత్తర భారతదేశంలో వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందని మరియు వీటి తాకిడికి గురయ్యే రాష్ట్రాలలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబ్, కాశ్మీరు రాష్ట్రాలుంటాయని అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల పరిశోధనలు తెలుపుతున్నాయి. అంతేగాక వీటి కారణంగా రానున్న 20-25 సంవత్సరాల్లో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగి, కంటి వ్యాధులు కూడా తీవ్రంగా ప్రబలే అవకాశం ఉంది. గనుక వాతావరణంలోకి విషవాయువులను వదిలే పరిశ్రమలను అదుపులో పెట్టాలి. కువైట్‌లో జరిగిన దురదృష్టకర పరిణామాలు ఇక ముందు జరక్కుండా ప్రపంచ దేశాలన్నీ జాగ్రత్తలు తీసుకోవాలి.

జలకాలుష్యం

కాలుష్యం కాటుకు గురయ్యే వాటిలో సముద్రాలు,



నదులు అగ్రస్థానంలో ఉన్నాయి. మిగిలిపోయి ఎందుకూ పనికిరాని చెత్తనంతా నదులలో, చెరువులలో పడవేస్తారు. ముఖ్యంగా పరిశ్రమల వారు వ్యర్థ పదార్థాలను సమీప సరస్సులలోకి, నదులలోకి వదులుతారు. ఇవన్నీ చివరికి సముద్రాలలో కలుస్తాయి. ఇలా చేయడం వలన నీరు కలుషితం అవ్వడమేగాక, నీటిలో జీవించే చేపలు తదితర జీవ చరాలు విషపూరిత మౌతున్నాయి. వాటినే భుజిస్తున్న మనుషులు అనారోగ్యాల పాలవుతున్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి పాశ్చాత్య దేశాలలో బ్లీచ్ చేసిన శానిటరీ టవల్స్, టాయిలెట్ పేపరు, ఫిల్టర్ మరియు టిష్యూ పేపర్లను విరివిగా ఉపయోగిస్తారు. ఉపయోగించిన వాటిని ప్రక్కనే ఉన్న చెరువుల్లోనూ, జలాశయాల్లోనూ వదులుతారు. అవి నదుల్లోనూ, ఆ తర్వాత సముద్రాల్లోనూ చేరతాయి. దీనితో నదులు, సముద్రాలు కాలుష్యం కాటుకు గురవుతున్నాయి. ఒక్క బ్రిటన్‌లోనే ఏడాదికి 17 లక్షల టన్నుల పేపరును ఈ వస్తువుల తయారీకి ఉపయోగిస్తారు. ఈ ప్రమాదం నుండి తప్పించుకోవాలంటే ప్రజలు బ్లీచింగ్ పౌడర్, డిటర్జంట్‌కేక్స్ వంటి వాటిని ఉపయోగించడం తగ్గించాలి. వాణిజ్య సంస్థలు కూడా వీటి ఉత్పత్తిని తగ్గించుకోవాలి.

మనదేశంలోని అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ, పల్లె ప్రాంతాలలో కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. ఈ వ్యాధుల్ని ఎక్కువగా కలుగజేసే అమీబియా, నులిపురుగులు, కొంకి పురుగులు జలకాలుష్యం వల్లే పుట్టుకొస్తున్నాయి. మంచినీటి విషయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల అనేక రకమైన వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలోనూ, వేసవికాలంలోనూ ఈ జలకాలుష్యం ఎక్కువగా ఉంటుంది. మంచినీటిని శుభ్రంగా ఉంచాలంటే సహజ నీటి వనరులు కలుషితం కాకుండా జాగ్రత్త పడాలి. కాలువలు, చెరువులు, బావులు మొదలైన వాటిలో నీరు త్రాగడానికి అనుకూలంగా ఉండాలంటే, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణత, నాణ్యతలను అవి కలిగి ఉండాలి. కాలుష్యాన్ని నీటిలో వదిలే మున్సిపాలిటీలు, పరిశ్రమలు తగినన్ని కాలుష్య నియంత్రణ సాధనాలను ఏర్పాటు చేసుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. అలాంటి ఆరోగ్యం భద్రంగా ఉండాలంటే త్రాగేనీరు పరిశుభ్రంగా ఉండాలి. మనదేశంలో భక్తి భావం అధికంగా ఉండటం వల్ల జలకాలుష్యం పెరుగుతోంది. సంవత్సరానికి వచ్చే అనేక పండుగల్లో దేవుడి విగ్రహాలను, విగ్రహాలకు అలంకరించిన చెత్తను నదుల్లో కలుపుతున్నారు. దీనివలన జలకాలుష్యం ఎక్కువగా ఉంటుంది. పశువులను చెరువులలో కడగడం, చనిపోయిన మనుషుల శవాలను కాల్వల్లో పారవేయడం వల్ల కూడా విపరీతంగా జలం కలుషితమౌతుంది. కాబట్టి ఈ జల కాలుష్యాన్ని నివారించడానికి ప్రజల యొక్క సహకారం తప్పనిసరిగా ఉండాలి.

అంతరించిపోతున్న అడవులు

భూవాతావరణాన్ని క్రమబద్ధీకరించేవి అడవులు. ఈ అడవులు అంతరించడం వలన పరిసరాల కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. కాని జనాభా పెరుగుతున్న కొద్దీ అడవులు అంతరించిపోతున్నాయి. జనావాసాల కోసం అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. పచ్చదనంతో, అటవీసంపదతో, జంతు, జీవరాశులతో కళకళలాడే అడవులు కనుమరుగవ్వకుండా జాగ్రత్త పడాలి. వాతావరణ కాలుష్యం అధికమవ్వడానికి కారణం అడవులను నరికివేయడమే! వాతావరణం కలుషితం కాకుండా కాపాడే అడవులను అన్ని దేశాల వారు రక్షించుకోవాలి.

కాలుష్యం ధాటికి క్షీణిస్తున్న ఓజోన్‌పొర

వాతావరణంలో కాలుష్యం పెరగటం వలన ఓజోన్‌పొర దెబ్బతింటోందని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. రాకెట్‌లు, జెట్ విమానాలు వదిలే పొగలో ఉన్న రసాయనాలు (కార్బన్+సల్ఫర్) ఓజోన్‌తో చర్యనొంది దానిని క్షీణింపచేస్తాయి. ఈ ఓజోన్‌పొర సూర్యుని నుండి వెలువడే నీలలోహిత కిరణాల నుండి మానవాళిని రక్షిస్తున్నది. ఓజోన్ పొర క్షీణించడం వలన మానవాళికి అనేక విధాల ముప్పు ఏర్పడుతుందని శాస్త్రజ్ఞులు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఓజోన్ పొర క్షీణించడం వలన ప్రపంచంలో మూడవ వంతు జనాభా ఆహారం అయిన వరి పంటకు తీవ్ర ముప్పు ఏర్పడిందని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ఇటీవల పేర్కొంది 'ఇర్రి' పరిశోధనా విభాగం దీన్ని గూర్చి వివరిస్తూ గత 20 సంవత్సరాల కాలంలో క్లోరో, ఫ్లోరో కార్బన్‌ల విడుదల వల్ల ఓజోన్ పొర 4 శాతం మేరకు క్షీణించిందని, దీనివలన అల్ట్రావైలెట్ కిరణాలు మరింతగా ప్రసరించి వరి దిగుబడులు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఈ కిరణాలు మొక్కల ఎదుగుదలను నిలిపివేస్తాయని 'ఇర్రి' శాస్త్రవేత్త డాక్టర్ బి. ఎస్. వెర్గరా చెప్పారు. ఈ ఓజోన్‌పొరను కాపాడుకోలేకపోతే అసలు మానవాళి మనుగడే కష్టమవుతుంది. దీన్ని కాపాడుకోవడానికి శాస్త్రజ్ఞులు ప్రయోగాలు ప్రారంభించారు.

మార్చుకోవాల్సిన అలవాట్లు

వాతావరణ కాలుష్యం వల్ల కలిగే దుష్ఫలితాలు ప్రత్యక్షంగా కనబడకపోయినా పరోక్షంగా వేధిస్తాయి. మనుషుల అవసరాలు పెరుగుతున్న కొద్దీ వాహనాల వాడకం పెరుగుతూనే ఉంది. బస్సులు, లారీలు, కార్లు మరియు ఇతర వాహనాల వల్ల ఈ కలుషితం ఎక్కువవుతోంది. పెట్రోల్, డీజిల్ వాడకం వలన వచ్చే నల్లటి పొగ వాతావరణంలో కలవడంతో పాటు, ధ్వని కాలుష్యం కూడా బాగా పెరుగుతోంది. రోడ్లను కూడా పరిశుభ్రంగా కాపాడుకోవాలి. వినియోగదారులను ఆకర్షించడానికి వాణిజ్య సంస్థల వారు వస్తువు చుట్టూ వున్న ప్యాకింగ్‌ను అధికం చేస్తున్నారు. చిన్న, చిన్న వస్తువులకు పెద్ద పెద్ద ప్యాకింగ్‌లు చేస్తున్నారు. ప్యాకింగ్ చేసిన వ్యర్థ కాగితమంతా తర్వాత నదుల్లోకి చేరుతుంది. దీని పర్యవసానం జలకాలుష్యం పెరగడమే కదా! కాబట్టి వస్తువు చుట్టూ వున్న ఆకర్షణీయమైన ప్యాకింగ్‌ల పట్ల ఆసక్తి పెంచుకోరాదు. అదే విధంగా ప్లాస్టిక్ వస్తువుల వాడకం కూడా సాధ్యమైనంత వరకూ తగ్గించుకోవాలి.

ప్రపంచదేశాలన్నీ ఈ వాతావరణ కాలుష్యాన్ని నిరోధించడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. ఆ ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని కోరుకుందాం!

– కొల్లి శ్రీధర్.

కొలెస్ట్రాల్–కొన్ని అపోహలు

శరీరంలో కొలెస్ట్రాల్(కొవ్వు) పెరిగి గుండెకు ప్రమాదం కలిగిస్తుందన్న అంశం ఇటీవలి కాలంలో విస్తృతంగా ప్రజలలో వ్యాప్తి చెందింది. కొలెస్ట్రాల్ వుండవలసిన మోతాదు మించితే గుండెకు రక్తం కొనిపోయే రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోయి గుండెకు సక్రమంగా రక్తం చేరక ప్రమాదం సంభవిస్తుందన్న విషయం డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇంత ప్రమాదికారియైన కొలెస్ట్రాల్‌పైన విస్తృతమైన పరిశోధనలు జరిపి వెల్లడించిన కొన్ని అభిప్రాయాలు ఈ దిగువన యిస్తున్నాము. కొలెస్ట్రాల్ తక్కువ, ఎక్కువల మూలంగా కలిగే నష్టాలను తెలియజేయడంతో పాటు మనలో వున్న కొన్ని అపోహలను ఈ శాస్త్రవేత్తల నిర్ధారణలు తొలగిస్తాయి.

అమెరికన్ జర్నలిస్టు థామస్ మూరె వ్రాసిన "హార్ట్ ఫెయిల్యూర్", హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూట్రిషన్ సంస్థాపకులు డాక్టర్ ఫ్రెడరిక్ స్టార్, న్యూయార్క్‌లో స్టేట్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ డెల్సన్, అమెరికన్ కౌన్సిల్ ఆన్ సైన్స్ అండ్ హెల్త్ అధ్యక్షులు ఎలిజబెత్ విలాన్‌లు కలిసి వ్రాసిన "బ్యాలెన్స్‌డ్ న్యూట్రిషన్ బియాండ్ ది కొలెస్ట్రాల్ స్కేర్" అన్న పుస్తకాలలో అనేక విలువైన అభిప్రాయాలను వెల్లడించారు. వీరి అభిప్రాయాలను పూర్తిగా సమర్థిస్తూ 1989 సెప్టెంబర్7వ తేదీన "న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్"లో హార్వర్డ్ మెడికల్ స్కూలుకు చెందిన డాక్టర్ అలెన్ బ్రెట్ ఒక వ్యాసం వ్రాశారు. వారు వెలిబుచ్చిన కొన్ని అభిప్రాయాలు యిలా వున్నాయి.

కొలెస్ట్రాల్ వల్ల కలిగే ప్రమాదాలను అతిగా ప్రచారం చేశారని వారు అభిప్రాయపడుతున్నారు. మనం ఇంత వరకు భావిస్తున్నట్టుగా సిగరెట్టు కాల్చే అలవాటు లేని వారికీ, అధిక రక్తపోటు లేని వారికి కొలెస్ట్రాల్ పెరగడం వల్ల మాత్రమే గుండెకు తీవ్రమైన కష్టాలు ఎదురుకావు. తక్కువ కొలెస్ట్రాల్ శరీరంలో వున్నట్టయితే గుండెపోటు, కేన్సర్ లాంటి వాటితో సహా మనం ఊహించని దుష్పరిణామాలు సంభవించవచ్చునని థామస్ మూరే అభిప్రాయపడ్డారు. డైటింగ్ చేయడం వల్ల కొలెస్ట్రాల్‌ను తగ్గించడం సాధ్యం కాదని, ఫలితాలు కూడా చాలా స్వల్పంగా వుంటాయని అభిప్రాయపడ్డారు. అలాగే కొలెస్ట్రాల్ తగ్గించేందుకు వినియోగించే మందుల ఫలితాలను ఎక్కువ చేసి ప్రచారం చేశారు. వాటివల్ల కలిగే ఇతర ఇబ్బందులను తక్కువ చేసి చెప్పారు లేదా విస్మరించారు. ఎక్కువగా కొవ్వు కలిగిన పదార్థాలను తిన్నట్లయితే రక్తంలో ఎక్కువగా కొలెస్ట్రాల్ చేరి చివరకు రక్తనాళాలను మూసివేస్తాయన్న అభిప్రాయాలు గత అనేక దశాబ్దాలుగా వున్నవి. రక్తనాళాలలో కొలెస్ట్రాల్ అధికమై గడ్డకట్టినట్లయితే మెదడుకు రక్తం చేరడం నిలిచిపోతుంది.

కొలెస్ట్రాల్ పెరగడానికి గుండె జబ్బుకు వున్న సంబంధాన్ని నిరూపించే అధ్యయనం 1960లో జరిగింది. ఫ్రేమింగ్ హమ్ హార్ట్ స్టడీ వారు అధ్యయనం నిర్వహించారు. అంతకు క్రితం 1948లో అమెరికా ప్రభుత్వం కూడా ఈ అంశంపై ఒక ప్రాజెక్టును చేపట్టింది. 1980 నాటికి కొలెస్ట్రాల్ అన్నమాట ప్రతి యింటా వినిపించడం మొదలైంది. ఒక డెసీలీటరు రక్తంలో 240 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్‌కు మించినట్లయితే అది గుండె వ్యాధికి దరి తీస్తుందని గుర్తించారు.

అయితే ఆ తర్వాత జరిగిన అనేక అధ్యయనాల్లో పలు నూతన అంశాలు వెలుగులోకి వచ్చాయి. అంతకు ముందున్న కొన్ని అభిప్రాయాలకు కొత్తగా వెలుగులోకి వచ్చిన అంశాలు భిన్నంగా వున్నాయి.

గుండెకు సంబంధించిన వ్యాధిలో కొలెస్ట్రాల్ పాత్ర ఏమిటి? ఇది ప్రధానమైన ప్రశ్న. యువకులు, మధ్యవయస్కులలో అధిక రక్తపోటుకు, కొలెస్ట్రాల్‌కు ఖచ్చితంగా సంబంధం వుందని ఫ్రమింగ్‌హమ్ స్టడీని ఉటంకిస్తూ థామస్ మూరె నిర్ధారించారు. కొలెస్ట్రాల్ అధికంగా వున్నట్టయితే కొలెస్ట్రాల్ తక్కువగా వున్న వారిలో కంటే మూడు, నాలుగు సార్లు గుండెపోటు లేదా ఛాతి నొప్పి వచ్చే అవకాశం వుంది. 200 నుంచి 239 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ వున్న పురుషులలో గుండెవ్యాధి వచ్చే అవకాశాలున్నాయి. 200 మిల్లీ గ్రాములున్న వారిలో కూడా గుండెపోటు వచ్చే అవకాశం వుంది.

మరి కొలెస్ట్రాల్ విషయంలో మహిళలు, పెద్దవారి సంగతేమిటి? ఆశ్చర్యమేమంటే మహిళల్లో ఎక్కువ కొలెస్ట్రాల్ వున్న సందర్భాల్లో కూడా కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం పురుషుల కంటే తక్కువగా వుందని ఫ్రమింగ్‌హమ్ స్టడీ వెల్లడించింది. అయితే పురుషులు, స్త్రీలలో కూడా 50 ఏళ్ళ నుంచి అధిక కొలెస్ట్రాల్ వల్ల వచ్చే గుండె జబ్బు ప్రమాదం తగ్గు ముఖం పడుతుందని మూరె వ్రాశారు. అయితే యింకా పరిశోధనలు జరుగుతున్నాయి. ఎందుకంటే ఇంతవరకు ఎక్కువగా యువకులు, మధ్య వయస్కుల మీద మాత్రమే నిర్ధారణలు జరిగాయి. అలాగే పెద్దవాళ్ళు, మహిళల్లో కొలెస్ట్రాల్ వల్ల కలిగే గుండె వ్యాధులపై అమెరికాలోని నేషనల్ హార్ట్, లంగ్, బ్లడ్ ఇనిస్టిట్యూట్ అధ్యయనం చేస్తున్నది.

కొలెస్ట్రాల్‌ను తగ్గించినట్లయితే గుండె వ్యాధివల్ల సంభవించే మృతుల సంఖ్య తగ్గిందా? అమెరికాలో 1963-1986 మధ్యకాలంలో గుండెపోటు వల్ల మృతుల సంఖ్య 42 శాతం తగ్గింది. అదే సమయంలో అమెరికన్ పౌరులలో కొలెస్ట్రాల్ శాతం సరాసరిన 3 శాతం మాత్రమే తగ్గింది. అందువల్ల మృతుల సంఖ్య తగ్గడంలో కొలెస్ట్రాల్ తగ్గింపు ప్రధాన అంశంకాదని మూరె అభిప్రాయపడుతున్నారు.



అందాల తార విజయశాంతి కాటన్‌తాస్తా చీరలో...

డీలర్లు:— ● విజయవాడ: సునీల్ ఎంటర్‌ప్రైజెస్, 111-వస్త్రలత. ● గిరిజా ట్రేడర్స్, 136 వస్త్రలత. ● వాసవి సిల్క్స్ & సారీస్, శివాలయం మేడమీద. ● సికింద్రాబాద్: బాలాజీ టెక్స్‌టైల్స్, టొబాకో బజార్. శ్రీజీ టెక్స్‌టైల్స్, కైలాష్ మార్కెట్ ● ప్రొద్దుటూరు: సాయిబాబా టెక్స్‌టైల్స్, వస్త్రభారతి, మైదుకూర్ రోడ్డు వద్ద. ● నల్లు బ్రదర్స్, కోనేటి కల్వ స్ట్రీట్ ● మద్రాసు: రాజ్‌రేఖ, 34-గోడౌన్ స్ట్రీట్ ● ఎమ్మీ ఎంటర్‌ప్రైజెస్, 162- గోవిందప్ప నాయకన్ స్ట్రీట్

అన్ని ముఖ్య షాపులలో లభించును

మీ గురించి శ్రద్ధ తీసుకోటానికి ఒక రోజు కేటాయించండి



మెడినోవా ఆరోగ్య పరీక్ష !

పదవీ విరమణలో కూడా ఓ తీయదనం ఉంది. మీ మనవలతోపాటు మీరు ఓ చిన్నపిల్లాడయి వారి ఆటల్లో పాటల్లో లీనమయిపోతారు. మీ కుటుంబం కోసం ఎక్కువ సమయాన్ని వినియోగించడం ద్వారా మీ వారి రక్షణ, ప్రేమభావాలు పొందగలుగుతారు. ఆఫీస్‌లో సాధించాల్సిన లక్ష్యాలు, నిర్ణీత సమావేశాలు ఇవన్నీ ఇక గతానికి చెందినవి. అయితే ఈ సమయం మీకు కూడా చెందుతుంది. ఇది మీ సమస్యలను పరిశీలించుకునే చక్కని అవకాశం. జీవితం ఆనందంగా ఆరోగ్యంగా జీవించతగిన ఓ వరం! మీ కోసమనే కాదు, మీ కుటుంబం కోసం, మీ ఇంట్లోని చిన్నారుల కోసమయినా మీరు దానిని సద్వినియోగపర్చుకోవాలి!

మాస్టర్ హెల్త్ చెకప్ అంటే ఏమిటి?

సమగ్ర శ్రేణిలో జరిపే హెమాటోలాజికల్, పాథాలజికల్, మరియు బయోకెమికల్ పరీక్షలు మీ ఆరోగ్య పరిస్థితిని స్పష్టంగా మీ ముందుంచుతాయి. అంటే మరోసారి భరోసా పొందటమన్నమాట! కదూ?

ఇదంతా చాలా సులువయిన విషయం! మీకు వీలున్న ఏ రోజయినా సరే ఉదయం ఎనిమిది గంటలకు ఉపాహారం, కాఫీ, టీ లాంటివేమీ తీసుకోకుండా రండి! కేవలం కొద్దిగంటల సమయం పరీక్షలకోసం వినియోగించండి. ఆ సాయంత్రం మరోసారి వైద్యనిపుణుల సలహా సంప్రదింపుల కోసం రావల్సి ఉంటుంది.

మెడినోవా ఆరోగ్య పరీక్షలు మీ జీవితంలో ఒక ప్రేమ పూరితమయిన ఘట్టం!

Medinova
DIAGNOSTIC SERVICES

పంజాగుట్ట, మెయిన్‌రోడ్
హైదరాబాద్ – 500 482
ఫోన్: 211122, 21133

స్టాండర్ మెడికల్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ వారి విభాగం

కొలెస్ట్రాల్ శాతం తక్కువగా వుంటే వచ్చే ప్రమాదమేమిటి? శరీరంలో కొలెస్ట్రాల్ శాతం తక్కువగా వున్నట్టయితే గుండెపోటు వచ్చే అవకాశం వుంది. 1989 ఏప్రిల్ 6వ తేదీన న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ఒక వ్యాసం ప్రచురింపబడింది. అందులో 35 నుంచి 57 సంవత్సరాల మధ్య వయస్సు గల 3 లక్షల 50 వేల మంది అమెరికన్ పౌరులపైన జరిపిన పరిశోధనలో అధిక కొలెస్ట్రాల్ వున్న వారిలో కంటే 160 గ్రాముల కొలెస్ట్రాల్ వున్న వారిలో మెదడుకు రక్తం తీసుకుపోయే నాళాలు చిట్లిపోయి గుండెపోటు వచ్చే శాతం అధికంగా వుంది.

తక్కువ కొలెస్ట్రాల్ వున్న వారిలో గుండెపోటు అవకాశం తక్కువగా వుంటుందన్న నిర్ధారణ ఏమీలేదని మూరె వెల్లడించారు. అలాగే అత్యంత తక్కువ కొలెస్ట్రాల్ వున్న వారిలో ఎక్కువ కొలెస్ట్రాల్ వున్న వారిలో కంటే కేన్సర్ వచ్చే అవకాశం రెండుసార్లు అధికంగా వుందని అమెరికన్ నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ తెలిపింది. అందువల్ల కొలెస్ట్రాల్ మరీ చెడ్డదికాదంటున్నారు నిపుణులు. ప్రత్యేకించి పెద్దవాళ్ళలో కొలెస్ట్రాల్ శాతం బాగా తక్కువగా వుంటే కేన్సర్ వచ్చే అవకాశం వుందని బ్రిటన్ హార్ట్ రిసెర్చర్ మైఖేల్ ఆలివర్ చెపుతున్నారు. అలాగే 160 నుంచి 220 గ్రాముల వరకు కొలెస్ట్రాల్ వున్న పురుషులలో కొలెస్ట్రాల్ శాతం ఎక్కువ, తక్కువ వున్న వారిలో కంటే మృతుల సంఖ్య తక్కువగా వుంటుందని న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ తెలిపింది.

ఒక మనిషి తన జీవితకాలంలో తక్కువ కొలెస్ట్రాల్‌ను తీసుకున్నట్టయితే ఆ వ్యక్తి జీవితకాలం మూడు రోజుల నుంచి మూడు మాసాలు మాత్రమే పెరుగుతుందని 1987లో హార్వర్డ్ యూనివర్శిటీ రిసెర్చి బృందం తెలిపింది.

మరి కొలెస్ట్రాల్ తగ్గించే మందుల మాట ఏమిటి? మందులు వాడినందువల్ల కలిగే ఫలితాలు మనం అనుకున్నట్టుగా ప్రోత్సాహకరమైనవికావని హార్వర్డ్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ బ్రెట్ అంటున్నారు. మందులు వాడిన పురుషులలో మృతుల సంఖ్య ఏమీ తగ్గలేదంటున్నారు. ఫిన్లాండ్‌లో మధ్య వయస్కులైన 4081 మంది మీద పరిశోధనలు జరుపగా మందులు వాడిన వారిలో 2.7 శాతం గుండె జబ్బుకు గురయితే మందులు తీసుకోని వారిలో 4.1 శాతం గుండె జబ్బుకు అవకాశం వున్నట్లు తేలిందని డాక్టర్ బ్రెట్ 1987లో న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో వ్రాశారు.

అందువల్ల కొలెస్ట్రాల్ శాతం ఎక్కువ, తక్కువ లేకుండా వుండాలి. ముసలి వాళ్ళలో కంటే 25 నుంచి 55 ఏళ్ళ వయసున్న వారిలోనే కొలెస్ట్రాల్ వల్ల ప్రమాదం ఎక్కువగా కనిపిస్తున్నది. సిగరెట్ల అలవాటు, అధిక రక్తపోటు వున్న వారిలో యిది మరింత ప్రమాదకారిగా వున్నది. మందులు కూడా అతిజాగ్రత్తగా వాడాలని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

— టి.వి.ఎస్.

(117వ పేజీ తరువాయి)

పొందాలని వీరు చూస్తున్నారు. కొత్తగా ఒక ఛానల్‌ను ఏర్పాటు చేయాలంటే దాదాపు మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడిని పెట్టవలసి వుంటుంది. ఇది కాక రోజువారీ కార్యక్రమాలకు మరింత ఖర్చు చేయవలసి వుంటుంది. అయితే యిప్పుడు దూరదర్శన్‌కు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం రు. 260 కోట్లకు మించటం లేదు. వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టినప్పుడు ఈ కాస్త లాభంతో సరి పెట్టుకోవటం సాధ్యం కాదు. అందువలనే పలుకుబడి గల పెట్టుబడిదారులు దూరదర్శన్ ట్రాన్స్‌మీటర్లనూ, స్టూడియోలను యితర యంత్రాంగాన్ని ఉపయోగించుకొనే అనుమతి సంపాదించటానికి ప్రభుత్వంతో రాయబారాలు నడుపుతున్నారు. ప్రభుత్వం కూడా ప్రైవేటు ఛానల్‌కు మొగ్గు చూపిస్తున్నందువ పెట్టుబడిదారుల కోర్కెలు తీరుతాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. వాస్తవానికి దూరదర్శన్‌లో లోపాలు వున్నప్పటికీ గత పదేళ్ళ కాలంలో తన ప్రసారాలను బాగానే మెరుగుపరుచుకోగలిగింది.

ప్రస్తుతం దూరదర్శన్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాలు పొరుగు దేశాలలో సైతం ఆదరణ పొందుతున్నాయి. బునియాద్ వంటి కార్యక్రమాలు పాక్ ప్రజలను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆవిధంగా సుదీర్ఘకాలం పాటు వచ్చిన మహాభారత్ థాయిలాండ్ ప్రజలను విశేషంగా ఆకర్షించింది. దూరదర్శన్‌కు స్వయం ప్రతిపత్తి నిచ్చి దానిని మెరుగుపరిస్తే యింకా మంచి కార్యక్రమాలు ప్రసారం చేయగలిగిన స్థితిలోనే వున్నది. కాని బడా పెట్టుబడిదారులు దానికి పెద్ద ఆటంకంగా తయారు అవుతున్నారు. ప్రైవేటు రంగానికి దూరదర్శన్‌ను అప్ప చెప్తే మంచి ఫలితాలు కలుగుతాయని ప్రచారం చేస్తున్నారు. ప్రజాభిప్రాయాన్ని మలచడానికి కూడా వారు విశేషమైన ప్రయత్నాలు సాగిస్తున్నారు. మొత్తం మీద దూరదర్శన్ స్థాయిని తగ్గించి ప్రైవేటు రంగానికీ, విదేశీ సంస్థలకూ పెద్ద పీట వేసే ప్రయత్నాలు చురుగ్గా సాగుతున్నాయి.

దూర ప్రాంతాలకు దూరదర్శన్ ప్రసారాలను అందచేసేందుకుగాను తొలుత డిష్ యాంటెన్నాను తీసుకువచ్చారు. తరువాత యిదే యాంటెన్నా ద్వారా విదేశీ ప్రసారాలను దేశంలోకి ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం వీటి ప్రభావం ఎక్కువయ్యే సూచనలు కానవస్తున్నాయి. మనదేశంలో ప్రస్తుతం టి.వి. ప్రేక్షకుల సంఖ్య జనాభాలో దాదాపు 78 శాతంగా వున్నది. కనుక టెలివిజన్ కార్యక్రమాలేవైనా బాధ్యతాయుతంగా వుండవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ విషయంలో దూరదర్శన్ కొంత వరకు న్యాయం చేస్తున్నదనే భావించవచ్చు. కాని లాభార్జనే ప్రధానంగా గల ప్రైవేటు పెట్టుబడిదారులుగానీ, విదేశీ సంస్థలుగానీ ప్రజల పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తాయని ఊహించలేము. వ్యాపార దృష్టితో రూపొందించే కార్యక్రమాలు ప్రజలకు మేలు చేయకపోగా కీడు చేస్తాయనటంలో సందేహం లేదు.

— దీప్‌సారి

పెచ్చరిల్లిన నక్సలైట్ భీభత్సం

రాష్ట్రంలో 1991 సింహావలోకనం

జనవరి ★

2-★నక్సలైట్లచే ఆళ్ళగడ్డ వద్ద వకుళా నదిపై వంతెన పేల్చివేత

3-★మాచర్ల వద్ద లారీ బోల్తా పడి 18 మందిమృతి

4-★హైదరాబాద్ పాత బస్తీలోని కొన్ని ప్రాంతాలలో తిరిగి కర్ఫ్యూ

15-★1991-92 సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళిక 1410 కోట్లకు ప్రణాళికా సంఘం కుదింపు

29-★నిజామాబాద్ మండలంలో నక్సలైట్ల దాడిలో జర్నలిస్టుతో పాటు ఇద్దరి మృతి

ఫిబ్రవరి ★

10-★ఒంగోలులో పొగాకు రైతుల నేత శరభయ్య హత్య

15-★రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి ఆరు రోజుల పని వారం

18-★నక్సలైట్ల కాల్పులలో వేమనపల్లి ఎం.పి.పి. అధ్యక్షుడు కొరకుప్పల పోచాగౌడ్ మృతి

మార్చి ★

19-★233కోట్ల లోటుతో రాష్ట్ర అసెంబ్లీలో ఓట్ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదన

23-★సూళ్ళూరు పేట షార్ సెంటర్ వద్ద పి.ఎస్.ఎల్.వి. విజయవంతంగా ప్రయోగం

27-★రాడికల్స్‌చే వరంగల్లు జిల్లా ఇప్పగూడ రైల్వే స్టేషన్ పేల్చివేత

28-★రాష్ట్ర శాసనసభా సమావేశాలు ఆకస్మికంగా వాయిదా-తెలుగుదేశం సభ్యులచే డిప్యూటీ స్పీకర్ ఆలపాటి ధర్మారావు ఘెరావ్

ఏప్రిల్ ★

17-★రాష్ట్రంలో మే 20, 26 తేదీలలో రెండు విడతలుగా లోకసభ ఎన్నికల నిర్వహణకు ఎలెక్షన్ కమిషన్ ప్రకటన

మే ★

5-★పోలవరం వద్ద గోదావరిలో లాంచీ మునిగి వంద మందికి పైగా దుర్మరణం

7-★పోలీసు వేషంలో వచ్చిన నక్సల్స్‌చే పెనుకొండ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఎస్.చెన్నారెడ్డి కాల్చివేత

11-★నక్సల్స్‌చే శాసనసభ్యుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్-ఐ అధ్యక్షుడు పి. సుధీర్ కుమార్ కిడ్నాపింగ్, కాల్పుల్లో ఇద్దరి మృతి

18-★పార్టీలో తిరుగుబాటు చర్యల కారణంగా కాంగ్రెస్ నుంచి కర్నూలు జడ్.పి.పి. ఛైర్మన్ మసాల ఈరన్న సస్పెన్షన్

20-★సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో హింస-నల్గురి మృతి, 61 శాతం పోలింగ్

21-★రాజీవ్‌గాంధీ దారుణహత్యానంతరం రాష్ట్రంలో లూటీలు, దహనకాండ-పలుపట్టణాలలో కర్ఫ్యూ విధింపు.

30-★రాజీవ్ హత్యానం తరం రాష్ట్రంలో జరిగిన దాడులు, విధ్వంస కాండలోని బాధితులకు పూర్తి నష్ట పరిహారం కోరు తూ తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్టీఆర్ హైదరాబాద్‌లో మౌన నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభం.

★తూర్పు గోదావరి జిల్లాలో నక్సలైట్లు పెట్టిన మందు పాతర పేలి డి.ఎస్.పి., కానిస్టేబుల్ మృతి

జూన్ ★

1-★మౌన నిరవధిక నిరాహారదీక్షలో వున్న తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్టీఆర్‌ను అరెస్టు చేసి, బలవంతంగా ఆస్పత్రికి తరలింపు

10-★నక్సలైట్లచే ఆంధ్రా ప్రోవిన్షియల్ ఫ్యాక్టరీ అధికారి గోవిందరాజులు



నక్సలైట్ల విద్రోహ చర్యతో పట్టాలు తప్పిన రైలు

కాల్చివేత

14-★కడప లోక్‌సభ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి పి.వి.సుబ్బయ్య హత్య

21-★కేంద్రమంత్రిమండలిలో రాష్ట్రం నుంచి ఏడుగురికి స్థానం

జూలై ★

2-★పట్టణప్రాంతాలలో డెయిరీ పాలధర హెచ్చింపు

27-★పెరిగిన ఎరువుల ధరలకు నిరసనగా రాష్ట్రంలో పలు ప్రాంతాలలో రైతుల ఆందోళన

28-★రాష్ట్ర హైకోర్టులో ధర్మాసనాల పెంపుకు కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ అంగీకారం

31-★ఎరువుల ధర పెంపుకు నిరసనగా ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో, ధర్నా, ఊరేగింపులు-900 మంది అరెస్టు

★భావనపాడు, కళింగపట్నంల వద్ద సముద్రంలో పదిమంది జాలర్ల మునక

★ఎరువుల ధర పెంపుకు నిరసనగా పార్వతీపురం ఎం.పి.విజయరామరాజు(కాంగ్రె) రాజీనామా

★కర్నూలు, గుంటూరు, సీరాల, రాజమండ్రి, కాకినాడ పట్టణాలకు స్పీడ్‌పోస్టు సౌకర్యం విస్తరణ

ఆగస్టు ★

3-★డిచ్‌పల్లి మండలంలో రోడ్డుపై నక్సలైట్లు పెట్టిన మందుపాతర ప్రేలి ఒక ఎస్.ఐ.తో సహా ఎనిమిది మంది పోలీసులు మృతి

4-★కూచిపూడి నాట్యాచార్యుడు వేదాంతం ప్రహ్లాదశర్మ మృతి

5-★కొత్తగా 21మందితో రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ

6-★ప్రజాస్వామ్య పరిరక్షణకై తెలుగుదేశం, దాని మిత్రపక్షాలచే అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా

7-★చుండూరులో ఎనిమిది మంది దళితుల హత్య

8-★చుండూరు మారణకాండలో ఆరుశవాల గుర్తింపు

9-★చుండూరు ఘటనపై న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశం

10-★చుండూరు దారుణానికి నిరసనగా రాష్ట్రబంద్-చుండూరు దళితుల ప్రతీకారదాడిలో ఒకరి హతం, పలు ఇళ్ళు భస్మీపటలం

★చుండూరు ఘటనపై విచారణకు జస్టిస్ గంగాధరరావు కమీషన్ నియామకం

12-★చుండూరు హత్య కేసులో 29మంది అరెస్టు

14-★గోదావరి పుష్కరాలకు ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డి ప్రారంభోత్సవం

17-★రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం-తొలిరోజునే 60మంది ప్రతిపక్ష తెలుగుదేశం సభ్యుల వారం రోజుల సస్పెన్షన్

★గుంటూరులో సర్వజనాభ్యుదయ పోరాట సమితిచే బంద్ నిర్వహణలో విధ్వంసకాండ ఎ.సి.కాలేజీపై దాడి, పోలీసుకాల్పులు

19-★1991-92 ఆర్థిక సంవత్సరానికి 247.46 కోట్ల లోటుబడ్జెట్ రాష్ట్ర అసెంబ్లీకి సమర్పణ

★ఐ.పోలవరం మండలం వద్ద గోదావరిలో పడవ ప్రమాదం-ఒక మృతదేహం లభ్యం

★అసెంబ్లీలో అరవై మంది తెలుగుదేశం సభ్యుల సస్పెన్షన్ రద్దు

సెప్టెంబర్ ★

4-★గుళ్ళపల్లిలో ఇరువురు చేనేత కార్మికుల ఆకలిచావు

5-★గ్రానైట్ భూముల లీజుపై సభాసంఘం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి

6-★కూచిపూడిలో మూడురోజుల కూచిపూడి నృత్యోత్సవాలు ప్రారంభం

7-★తెలంగాణా సాయుధ పోరాట యోధుడు రా నారాయణరెడ్డి మృతి

11-★వివాదాస్పదమైన గ్రానైట్ భూముల లీజు జి.ఓ. రాష్ట్ర ప్రభుత్వంచే ఉపసంహరణ

17-★దళితులపై అత్యాచారాలకు నిరసనగా రాడికల్స్‌చే మాచర్లలో బస్సుల దగ్ధం

18-★చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా హైదరాబాద్‌లో బహిరంగసభ



రాష్ట్రంలో వందమందికి పైగా మరణానికి, కోట్లాది రూపాయల నష్టానికి కారణమయిన భారీ వర్షాలు, వరదలు

అక్టోబర్ ★

2-★రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆకలి చావులకు నిరసనగా హైదరాబాద్ సచివాలయం వద్ద చేనేత కార్మికుల నిరాహారదీక్ష

4-★విజయవాడలో పీపుల్స్‌వార్ గ్రూప్ చే ఇంటెలిజెన్స్ ఎస్.ఐ. పి. ఇమ్మాన్యుయేల్ కాల్చివేత

★రెంటచింతల హత్యకేసులో గురజాల ఎమ్మెల్యే కె.వెంకటనర్సిరెడ్డికి యావజ్జీవ జైలుశిక్ష



రాష్ట్రంలో వందకుపైగా చేనేత కార్మికులు ఆకలి చావులకు గురయ్యారు.

7-★నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాని పి.వి.పై తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థిని పోటీ పెట్టడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్టీఆర్ ప్రకటన

18-★ఉపఎన్నికల నామినేషన్ల పర్వానికి తెర-ఆళ్ళగడ్డలో తెలుగుదేశం-కాంగ్రెసు కార్యకర్తల మధ్య బాంబుల యుద్ధం

19-★గుంటూరు జిల్లా పొందుగల వద్ద నిలిచి వున్న గూడ్స్‌బోగీలతో నర్సపూర్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఢీ:16మంది దుర్మరణం

25-★సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ళచే ఆప్కో నుంచి చేనేత వస్త్రాల కొనుగోలుపై జి.ఓ. జారీ

28-★చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర సచివాలయం వద్ద పికెటింగ్ జరిపిన మిత్రపక్ష పార్టీల నాయకులపై లాఠీఛార్జీ

★ఉపలోకాయుక్తగా ఎం.మోహనరామిరెడ్డి ప్రమాణస్వీకారం

నవంబర్ ★

7-★చుండూరు దళితులపై అమానుష హత్యాకాండ కేసు సి.బి.ఐ. ద్వారా విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

★స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే కనపర్తి నాగయ్య మృతి

11-★నక్సలైట్లచే కరీంనగర్ జిల్లా కేశవపట్నం సమీపంలోని ఇండియన్ బ్యాంక్ పేల్చివేత

★రాజమండ్రికి చెందిన డి.సి.ఎఫ్. పి. శ్రీనివాస్ కర్నాటక అడవులలో స్మగ్లర్ వీరప్పన్ కుట్రకు బలి

13-★చుండూరు దళితులకు ఎక్స్‌గ్రేషియా మొత్తాల పంపిణీ

15-★బాంబుప్రేలుడులో ఇండిపెండెంట్ అభ్యర్థి మృతి కారణంగా ఆళ్ళగడ్డ అసెంబ్లీ ఉప ఎన్నిక రద్దు

★రాజమండ్రి సెంట్రల్ జైలులో ఖైదీ మృతి నేపథ్యంలో జైలులోని అధ్వాన్న పరిస్థితులపై ఇతర ఖైదీల ఆందోళన

★కర్షక పరిషత్ రద్దు చేస్తూ ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ

16-★రాష్ట్రంలో ఉపఎన్నికలు జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలలో భారీ పోలింగ్

17-★భారీ వర్షాలకు రాష్ట్రంలో 62మంది మృతి

18-★వరద నీటి ప్రవాహ ఉధృతికి చిత్తూరు జిల్లా కళ్యాణి డామ్ గేట్లకు నష్టం-వందకు పైగా గ్రామాలకు ముంపు

★రాష్ట్రంలో ఉపఎన్నికలు జరిగిన అన్ని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెసు పార్టీ విజయం

19-★కడప లోక్‌సభ స్థానంలో కాంగ్రెసు అభ్యర్థి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విజయం

★తుపాను, భారీ వర్షాలకు మరణించిన వారి సంఖ్య 148కి చేరిక-250కోట్ల విలువైన పంట నీటిపాలు

★తూ.గో.జిల్లాలో రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం

24-★తుపాను సహాయ పనుల పర్యవేక్షణకు అఖిలపక్షకమిటీలు

27-★పీపుల్స్‌వార్ గ్రూప్ తీవ్రవాదులచే తూర్పు గోదావరి జిల్లాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి, బ్యాంకుల దగ్ధం

29-★నూతన ఆర్థిక పారిశ్రామిక విధానంపై రాష్ట్రంలో పారిశ్రామిక సమ్మె

★తూ.గో. జిల్లాలో నక్సలైట్ల మందుపాతర ప్రేలి కానిస్టేబుల్ మృతి

డిసెంబర్ ★

5-★కాంగ్రెసు నాయకుడు, మాజీ మంత్రి టి.హయగ్రీవాచారి దారుణహత్య

★ఖానాపూర్ అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో నల్గురు నక్సలైట్ల మృతి

7-★ఎ.పి.సి.ఎల్.సి. వరంగల్లు జిల్లా కమిటీ కన్వీనర్, న్యాయవాది నర్రా ప్రభాకరరెడ్డి హత్య

8-★సాహితీవేత్త 'అమరేంద్ర' అస్తమయం

9-★నర్మెట్ట వద్ద పోలీసు చర్యలో నల్గురు నక్సలైట్ల హతం

10-★ఉత్తర తెలంగాణా జిల్లాల్లో తీవ్రవాదుల ఏరివేతకై సరిహద్దు భద్రతాదళాల రాక

13-★కాంగ్రెసు సంస్థాగత ఎన్నికలు జనవరి ఏడుకు వాయిదా

15-★ఇంద్రజాల ప్రదర్శనలో విజయవాడ నివాసి 'క్రాంతికార్' ప్రపంచ రికార్డు.

16-★అచ్చంపేటలో సారాడిపో దగ్ధం, ఎన్‌కౌంటర్‌లో నల్గురు నక్సలైట్లమృతి

17-★కాపులకు బి.సి. ప్రాతిపదికపై కమీషన్

★గుంటూరు జిల్లాలో నక్సల్స్ విధ్వంస కాండ

18-★విద్యుత్ ఛార్జీల పెంపు, రైతులకు ఉచిత సరఫరారద్దు

★భమిడిపాటి రాధాకృష్ణన్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

19-★కరీంనగర్ జిల్లా, రామవరం వద్ద నక్సల్స్ చేమందు పాతరతో బస్సు ప్రేల్చివేత ఐదుగురు పోలీసులతో సహా 19మంది దుర్మరణం.

20-★పీపుల్స్‌వార్ పిలుపుపై రాష్ట్రంలో పాక్షికబంద్ ప్రశాంతం

21-★ మోరిబావిలో చమురు నిక్షేపాలు


నూతన సంవత్సర శుభాకాంక్షలతో!
యన్.కృష్ణ ప్రసాద్ సమర్పించు
జయ విజయ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్
నిర్మాతలు:
T.విజయలక్ష్మి, N.లలితాంబ
స్క్రీన్ ప్లే-డైరెక్షన్:
జి.సి.శేఖర్
సంగీతం: ఇళయరాజా

128


కొనసాగుతున్న విజయ పరంపర!
ఫూల్ ఔర్ కాంటే
నదీమ్ శ్రావన్
50 రోజులు
విజయవాడ:
వెంకటేశ్వరలో
రోజూ 4 ఆటలు
ఆశా ఎంటర్‌ప్రైజెస్


నూతన సంవత్సర శుభాకాంక్షలతో
త్వరలో!
డైనమిక్ హీరో
మిథున్ చక్రవర్తి
సూపర్ యాక్షన్ చిత్రం!
N. చంద్రాస...
S.S. UDAY
శ్రీ శక్తి పిక్చర్స్
గాంధీనగర్
విజయవాడ-3
Ph: 73238
63540

సంచలన సంవత్సరం 1991

రాజీవ్ హత్య ● మధ్యంతరఎన్నికలు ● ఉగ్రవాద చర్యలు

జాతీయ పరిణామాల సింహావలోకనం

జనవరి ★

7-★బి.జె.పి. నూతన అధ్యక్షునిగా డాక్టర్ మురళీ మనోహర్‌జోషి ఏకగ్రీవంగా ఎన్నిక

8-★ఫిరాయింపుల నిషేధచట్టం క్రింద లోక్‌సభ స్పీకర్ రబీరే విచారణ జరుపుతున్న జనతాదళ్(ఎస్) ఎం.పి.లు 37 మంది విషయంలో యధాతథస్థితి కొనసాగాలని ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వు

10-★మద్రాసులో 22వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ప్రారంభం

11-★ఐదుగురు కేంద్రమంత్రులతో సహా 8 మంది లోక్‌సభ ఎం.పి.లు ఫిరాయింపుల నిరోధక చట్టం క్రింద అనర్హులుగా లోక్‌సభ స్పీకర్ రూలింగ్

12-★పుదుచ్చేరి శాసనసభ సస్పెన్షన్-రాష్ట్రపతి పాలన విధింపు

25-★మాజీ ప్రధాని మొరార్జీదేశాయికి భారతరత్న పురస్కారం

30-★తమిళనాడు అసెంబ్లీ రద్దు-రాష్ట్రపతి పాలనవిధింపు

ఫిబ్రవరి ★

5-★తమిళనాడు ఎన్నికలలో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్-ఎ.డి.ఎం.కె.ల మధ్య అవగాహన

6-★తమిళనాడులో డి.ఎం.కె. ప్రభుత్వం బర్తరఫ్‌కు నిరసనగా పన్నెండు గంటల భారత్‌బంద్

25-★512 కోట్లలోటుతో తాత్కాలిక రైల్వే బడ్జెట్-ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనకు నిరసనగా పార్లమెంటులో ప్రతిపక్షాల వాకౌట్

27-★కాశ్మీర్ లోక్‌సభ సభ్యుడు ప్రొఫెసర్ సైఫుద్దీన్ సోజ్ కుమార్తె శ్రీమతి నహీదా అపహరణ

మార్చి ★

4-★9977 కోట్లలోటుతో పార్లమెంటులో తాత్కాలిక బడ్జెట్ సమర్పణ

22-★హర్యానా ముఖ్యమంత్రిగా తిరిగి ఓం ప్రకాష్ చౌతాలా ప్రమాణస్వీకారం-దీనికి నిరసనగా ముగ్గురు రాష్ట్ర మంత్రుల రాజీనామా

25-★భారతదేశ జనాభా 84 కోట్ల 39 లక్షల 30 వేల 816గా తాత్కాలిక అంచనా

27-★హర్యానా అసెంబ్లీ రద్దునకై ముఖ్యమంత్రి చౌతాలా



దారుణహత్యకు గురికావడానికి ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

రాష్ట్ర గవర్నర్‌కు సిఫారసు

ఏప్రిల్ ★

18-★సంపూర్ణ అక్షరాస్యతా రాష్ట్రంగా కేరళ ప్రకటన
జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం మినహా దేశవ్యాప్తంగా పార్లమెంటరీ ఎన్నికలకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ

19-★పంజాబ్, అస్సాం రాష్ట్రాలలో పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికల వాయిదా

24-★అస్సాంలో జూన్ 6,8-పంజాబ్‌లో జూన్ 22న పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు చీఫ్ ఎలెక్షన్ కమీషనర్ టి.ఎన్.శేషన్ ప్రకటన

మే ★

20-★సార్వత్రిక ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో హింస-57 మంది మృతి

21-★మద్రాసుకు సమీపంలోని శ్రీపెరంబుదూర్‌లో ఒక ఎన్నికల ప్రచార సభలో శక్తివంతమైన బాంబు ప్రేలుడులో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దుర్మరణం

22-★మే 23, 26 తేదీలలో జరగవలసిన సార్వత్రిక ఎన్నికల మలివిడత, చివరివిడత పోలింగ్ జూన్ 12,15 తేదీలకు వాయిదా
★కమ్యూనిస్టు నాయకుడు ఎస్.ఎ.డాంగే మరణం

29-★ఎ.ఐ.సి.సి. అధ్యక్షునిగా పి.వి.నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నిక

30-★కాంగ్రెస్ నాయకుడు ఉమాశంకర్ దీక్షిత్ మృతి

జూన్ ★

5-★విదేశీ మారకద్రవ్య సంక్షోభ నివారణకై మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ ఇరవై టన్నుల బంగారం విక్రయం

11-★పంజాబ్‌లో ఎన్నికల బహిష్కరణకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల నిర్ణయం

12-★పదవ లోక్‌సభ ఎన్నికల రెండోదశ పోలింగ్ సందర్భంగా 13 మంది మృతి-55 శాతం ఓట్లు పోలింగ్-

వేలాదిమంది మృతికి కారణమయిన ఉత్తరప్రదేశ్‌లో సంభవించిన భయంకర భూకంపం

15-★పంజాబ్‌లో రెండు రైళ్లపై ఉగ్రవాదులు విరుచుకుపడి 125 మంది ప్రయాణీకుల వధ

16-★పదవ లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రారంభం

17-★రాజీవ్ గాంధీ, సర్దార్‌వల్లభాయ్ పటేల్‌లకు భారతరత్న అవార్డుల ప్రకటన

21-★ప్రధానమంత్రి పి.వి.తోపాటు 54 మంది సభ్యుల కలిగిన కేంద్ర మంత్రి మండలి ప్రమాణస్వీకారం-ఆంధ్రప్రదేశ్ నుండి ఏడుగురికి ప్రాతినిధ్యం
★పంజాబ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్ 25వ తేదీకి వాయిదా

23-★హర్యానా ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ ప్రమాణస్వీకారం

25-★మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా సుధాకరరావు నాయక్ ప్రమాణస్వీకారం
★పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతి బాసు ప్రమాణ స్వీకారం

26-★రక్షణశాఖ మంత్రిగా శరద్‌పవార్ ప్రమాణ స్వీకారం

జూలై ★

1-★బ్రిటిష్ పౌండ్ స్టెర్లింగ్‌తో భారత కరెన్సీ రూపాయ మారకం విలువ ఒక్కసారిగా 8.76 శాతానికి కుదింపు
★అస్సాంలో ఉల్ఫా తీవ్రవాదులచే 21 మంది అపహరణ

3-★రూపాయి విలువ రెండోసారి 10.6 నుంచి 11.1 శాతానికి తగ్గింపు-స్వదేశంలో బ్యాంక్ వడ్డీ రేట్లు పెంపు.

4-★ఎగుమతుల పెంపునకై భారతవాణిజ్య విధానంలో భారీ మార్పులు
★శ్రీహరికోట నుంచి పృథ్వీ క్షిపణి ప్రయోగం విజయవంతం
★రూపాయి విలువ మూడవసారి 0.26 శాతం మేరకు తగ్గింపు

9- ★ఉల్ఫా బంధించిన సోవియెట్ ఇంజనీరు ఉల్ఫా ఉగ్రవాదుల కాల్పులలో మృతి

10-★పదో లోక్‌సభ

స్పీకర్‌గా శివరాజ్‌పాటిల్ ఏకగ్రీవ ఎన్నిక
12-★ప్రధానమంత్రి పి.వి.చే లోక్‌సభలో విశ్వాస తీర్మానం ప్రతిపాదన
15-★పి.వి. నరసింహారావు మైనారిటీ ప్రభుత్వంపై లోక్‌సభ విశ్వాసం
16-★235 కోట్ల రూపాయల మిగులుతో పార్లమెంటుకు రైల్వే బడ్జెట్ సమర్పణ
18-★ఇంగ్లండు బ్యాంకుకు మళ్ళీ పన్నెండు టన్నుల బంగారం తరలింపు
24-★2139 కోట్ల మేరకు ప్రత్యక్ష పన్నులతో 7719 కోట్ల లోటుతో ఆర్థికమంత్రి మన్‌మోహన్‌సింగ్ పార్లమెంటుకు బడ్జెట్ సమర్పణ
★కంట్రోళ్లు,పరిమితుల రద్దుతో సరళతరమైన నూతన పారిశ్రామిక విధానం ప్రకటన
★ప్రపంచబ్యాంక్‌చే భారతదేశానికి 384కోట్ల రూపాయల దీర్ఘకాలిక ఋణం మంజూరు
25-★కావేరీ బేసిన్‌లో ఇరిగేషన్ పరిరక్షణకై కర్నాటక ప్రభుత్వం చే ఆర్డినెన్స్
27-★కావేరి జల వివాదం సుప్రీంకోర్టుకు నివేదించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
30-★మహారాష్ట్రలోని వార్ధానది వరదనీటిలో 400 మంది గల్లంతు

ఆగస్టు ★
2-★రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌కు వంద కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వంచే ఉపసంహరణ
3-★నక్సలైట్ల సమస్యపై ఉమ్మడి వ్యూహరూప కల్పనకు ప్రత్యేక సమన్వయ సంస్థ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం
6-★పెంచిన ఎరువుల ధర పది శాతం తగ్గింపు-చిన్న రైతులకు పూర్తి సబ్సిడీ
7-★పృథ్వీ 3 క్షిపణి ప్రయోగం విజయవంతం
16-★కేరళ మాజీ ముఖ్యమంత్రి, సి.పి.ఐ. నాయకుడు అచ్యుతమీనన్ కాలధర్మం
20-★బెంగుళూరులో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదుల స్థావరంపై కమాండోల దాడి-రాజీవ్‌గాంధీ హత్యకేసులో ప్రధాన నిందితులు శివరాసన్, శుభల ఆత్మహత్య
★ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దొరైస్వామికి ఎట్టకేలకు 54 రోజుల తర్వాత కిడ్నాపర్లనుంచి విముక్తి

సెప్టెంబర్ ★
7-★మూడు బాల్టిక్ రిపబ్లిక్‌లకు భారత్ గుర్తింపు
8-★ఉల్ఫా మిలిటెంట్లు నిర్బంధించిన ఒ.ఎన్.జి.సి. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అయిన ఆంధ్రుడు బి.ఎస్. రాజు కాల్చివేత
16-★కల్లోలిత ప్రాంతంగా అస్సాం రాష్ట్రం ప్రకటన
18-★పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన పొడిగింపు- ఫిబ్రవరి 15 లోపు ఎన్నికల నిర్వహణకై ప్రభుత్వం హామీ
27-★కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఢిల్లీ బోట్‌క్లబ్ వద్ద నేషనల్ ఫ్రంట్-వామపక్షాల ర్యాలీ

అక్టోబర్ ★
3-★16 లోక్‌సభ, 58 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 15న ఉప ఎన్నికల ప్రకటన
9-★ఢిల్లీలో రుమేనియా దౌత్యవేత్త లివియురాడు అపహరణ
12-★కమ్యూనిస్టు నాయకుడు విశ్వనాథ్ ముఖర్జీ మృతి
17-★ఉత్తరప్రదేశ్ రుద్రాపూర్‌లో నితెరాయ్ ప్రాంతంలో బాంబు ప్రేలుడు సంఘటనలో 65 మంది మృతి
20-★ఉత్తరభారతదేశంలో భూకంపం-ఐదువేల మంది వరకు దుర్మరణం
21-★రామాలయ నిర్మాణార్థం అయోధ్యలో 1989 నవంబర్‌లో శిలాన్యాసం చేసిన స్థలం సమీపంలో భూమిపూజ

నవంబర్ ★
1-★బొంబాయిలో క్విట్‌ఇండియా స్వర్ణోత్సవాలు
6-★దీపావళి సంబరాలలో ఢిల్లీలో కల్తీసారా సేవించి 50 మంది వరకు మృతి
8-★21ఏళ్ళ విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్ రంగంలోకి ప్రవేశించిన దక్షిణాఫ్రికా జట్టు ఇండియా రాక
14-★తిరువనంతపురంలో ఏడవ బాలల చలనచిత్రోత్సవాలు ప్రారంభం
17-★నంద్యాల నియోజకవర్గం నుంచి ప్రధాన మంత్రి పి.వి. 5.80 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు
20-★పార్లమెంటు ఉభయసభల శీతాకాల సమావేశాలు ప్రారంభం-లోక్‌సభ సభ్యునిగా ప్రధాని పి.వి. ప్రమాణ స్వీకారం
22-★కావేరీ జలాల సమస్యపై కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఆర్డినెన్స్‌ద్వారా రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు రూలింగ్
★థానే వద్ద రసాయన ద్రవాన్ని చేరవేస్తున్న టాంకర్ ప్రేలి 73 మంది దుర్మరణం
29-★ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానంపై దేశవ్యాప్తంగా పారిశ్రామిక సంస్థలలో సమ్మె

డిసెంబర్ ★
2-★పార్లమెంటులో ప్రశ్నోత్తరాల రికార్డింగ్ కార్యక్రమం మొదటిసారిగా టి.వి.లో ప్రసారం
★కిడ్నాపర్ల నుంచి బయట పడిన రుమేనియా దౌత్యవేత్త రాడు తన కుటుంబ సభ్యులతో సహా స్వదేశం పయనం
7-★సర్కారియా కమీషన్ సిఫార్సులకు అంతర్రాష్ట్ర మండలి ఉప సంఘం ఆమోదం
11-★కన్యాకుమారి నుంచి బిజెపి అధ్యక్షుడు మురళీ మనోహర్‌జోషి ఏకతాయాత్ర ప్రారంభం
★చైనా ప్రధానమంత్రి లీపెంగ్ భారత్‌లో అధికార యాత్ర ఆరంభం
★కావేరీ జలాల ట్రిబ్యునల్ తాత్కాలిక ఉత్తర్వు కేంద్ర ప్రభుత్వం చే గెజిట్‌లో ప్రచురణ
13-★సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఎం.ఎల్. కానియా ప్రమాణస్వీకారం
15-★సినీస్రష్ట సత్యజిత్‌రేకు ప్రత్యేక ఆస్కార్ అవార్డు
26-★పంజాబులో 60మంది రైలుప్రయాణీకుల కాల్చివేత

సమస్యలవలయంలో కోళ్ళపరిశ్రమ

దశాబ్దకాలం నుంచి అభివృద్ధిని సాధించిన కోళ్ళ పరిశ్రమ ప్రస్తుతం గ్రుడ్డు దిగుబడి తగ్గి సమస్యల సంక్షోభంలో కూరుకుపోయింది. ఇటీవలి కాలంలో కోళ్ళమేత కల్తీ కావడం వల్ల కృష్ణా, గుంటూరు, తూర్పు పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో 75శాతం కోడిగుడ్ల దిగుబడి తగ్గింది. నలుపు రంగులో ఉండే పొద్దు తిరుగుడు గింజల పిండిని కోళ్ళమేతగా వాడుతుంటారు. ఇది తక్కువ ధరకు వస్తుంది. అదే రంగులో ఉండే ఆముదపు గింజలను మేత పిండిలో కలపడంవల్ల కోళ్ళ పెంపకందారులు కల్తీని గుర్తించకపోవడంతో కోళ్ళకు ఆకలి మందగించి అండాశయాన్ని పూర్తిగా కృశింప చేయడంతో గుడ్ల ప్రేగు దెబ్బతిని 20శాతం కన్నా ఎక్కువ దిగుబడి రావడం లేదు. దీని కారణంగా కోళ్ళ పెంపకం దార్లకు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఆయా జిల్లాల్లో సుమారు రెండు కోట్ల మంది పెంపకం దార్లు తమ జీవనోపాధిని కోల్పోయారు. అదే విధంగా కోడిపిల్లల కొనుగోలు మొదలు వాటి పెంపకం, ఆరోగ్య రక్షణ, ఆహార సేకరణ, గ్రుడ్ల మార్కెటింగ్‌లు కూడా అన్ని సమస్యలుగానే పెంపకం దార్లను వెంటాడుతున్నాయి. అనేకమంది ఈ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించలేక మధ్యలోనే మరో వ్యాపారంపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

ఆయా జిల్లాల్లో 1975-80 సంవత్సరాల మధ్య వృత్తిగా ప్రారంభమైన ఈపరిశ్రమ 15సంవత్సరాల వ్యవధిలో బాగా అభివృద్ధి చవిచూసింది. ఆయాప్రాంతాల్లో ప్రతిరోజూ కోట్ల గ్రుడ్లను పశ్చిమ బెంగాల్, అస్సాం, బీహార్, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. ఉత్పత్తి కాబడిన గ్రుడ్లకు జాతీయ గ్రుడ్ల సమన్వయ కమిటీ (నెక్) విజయవాడ జోన్ ధరను నిర్ణయిస్తుంది. ఈపరిశ్రమపై ప్రతి జిల్లాలోను ఏ విధంగా చూసినా 40వేల మంది తమ కుటుంబాలను పోషించగల్గుతున్నారని ఒక అంచనా.

పరిశ్రమకు తీరని సమస్య

ఇంత అభివృద్ధిని సాధించిన కోళ్ళ పరిశ్రమ ముఖ్యంగా కోళ్ళ మేతకు అవసరమ్యే ముడిసరుకులైన మొక్కజొన్న, సజ్జలు, తవుడు, నూకలు, వేరుశనగ, చెక్క తదితర వస్తువుల ధరలు నానాటికి పెరిగిపోతున్నా తగు రీతిలో ఉత్పత్తి కాబడిన గ్రుడ్లకు ధరలు పెరగకపోవడంతో పెంపకం దార్లు, రోజువారీ వ్యాపారస్తులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మేతకు అవసరయ్యే వాటిని ఇతర ప్రాంతాలనుండి ఆయా జిల్లాలకు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి కూడా వుంది. వాటికి తోడు రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి.

1975-80 సంవత్సరాల కాలంలో గ్రుడ్డు ధర 32పైసలు వుండగా మేత టన్నుకు 105 రూపాయలు వుండేది. 1980-85 కాలంలో గ్రుడ్డు ధర 43పైసలు వుండగా, మేత 180రూపాయలు వుంది. అదే విధంగా ఈ సంవత్సరంలో కోడి గ్రుడ్డు ధర 75పైసలు వుండగా, టన్నుమేత ధర 350రూపాయల వరకు వుంది. మేత ధర అప్పటికి ఇప్పటికి రెండింతలు పెరిగినా గ్రుడ్డు ధర మాత్రం రెండు రెట్ల వరకు వుంది. దీనివల్ల పెంపకం దారుల ఇబ్బందులు చెప్పనలవి కావు. ఈ పరిశ్రమలోనే పదేళ్ళక్రితం కొన్ని మార్పులు వచ్చాయి. నేలమీద కోళ్ళ పెంపకం విధానం (డీప్ లిట్టర్), మరొక విధానం కేజీస్(పై అంతస్తులో పెంపకం). ఈరెండు పద్ధతులను కొనసాగిస్తున్నారు. ఇన్ని సమస్యలు ఒక ఎత్తుకాగా మరో సమస్య కరెంటు (విద్యుత్) కోడిపిల్ల దశనుండి గ్రుడ్లు పెట్టే వరకు కరెంటు అత్యవసరం. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం కరెంటు కోత విధిగా వుంటుంది. దాని కారణంగా గ్రుడ్ల ఉత్పత్తిలో కొంత మార్పు వచ్చి దిగుబడి తగ్గిపోతుంది. అదే విధంగా మన పొరుగు రాష్ట్రాలు వ్యవసాయ రంగంగా ఉన్న వాటికి యూనిట్‌కు 15-16 పైసలు వసూలు చేస్తుండగా మన రాష్ట్రంలో కోళ్ళ ఫారముల వినియోగదారులనుండి యూనిట్‌కు 90పైసలు చొప్పున వసూలు చేస్తున్నారు. రైతులు ఇన్ని ఇబ్బందులకు ఓర్చి గ్రుడ్లను ఉత్పత్తి చేస్తున్నప్పటి సరైన గిట్టుబాటు ధర లేకపోవడం కారణంగా ఈ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయేందుకు ముఖ్యకారణం. గ్రుడ్ల వినియోగం. విషయంపై

With Best Compliments From

MURALI KRISHNA

TRANSPORTS PRIVATE LIMITED

100 Ft. Road, Autonagar, VIJAYAWADA 520 007, Phone: 52994

A FAST PARCEL SERVICE



Speed
Safety and
Security

Net work: over 200 Centres throughout
the State of Andhra Pradesh

TRUST & ENTRUST US YOUR GOODS

WITH BEST COMPLIMENTS FROM

Grams : "SUGARS" TANUKU-534 211
Phones : 2911 (3 Lines)
Fax : 08819-3169

Telex TANUKU : 04706-242
KOVVUR WORKS : 0474-242
HYD.OFFICE : 0425-6570
NEW DELHI : 031-72027
GUNTUR : 0471-239

THE ANDHRA SUGARS LIMITED

VENKATARAYAPURAM, TANUKU, 534 215
WEST GODAVARI DIST., ANDHRA PRADESH.

******

MANUFACTURERS OF:

SUGAR
INDUSTRIAL ALCOHOL
DENATURED SPIRITS
ACETIC ANHYDRIDE
ACETIC ACID
ETHYL ACETATE
ASPIRIN
UDMH&MMH

SULPHURIC ACID
SUPERPHOSPHATE
CAUSTIC SODA (LYE&FLAKES)
CHLORINE
HYDEROCHLORIC ACID
CHLOROSULPHONIC ACID
CUSTIC POTASH
ALUM

EDIBLE, NON-EDIBLE OILS AND OIL PRODUCTS.

జాతీయ గ్రుడ్ల సమన్వయ కమిటీ చేసిన ప్రచారం ద్వారా గతంలో కన్నా వినియోగం పెరిగి, ప్రభుత్వ పరంగా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకొనలేదు ఈపరిశ్రమ.

మన రాష్ట్రంలో కోళ్ళ పరిశ్రమను వ్యవసాయంగా పరిగణించి వ్యవసాయ రంగానికి అందజేస్తున్న అన్ని రాయితీలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు సిఫార్సు చేయలేదు. అందువల్ల పలు రాయితీలు అభించకకోళ్ళ పెంపక పరిశ్రమ మన రాష్ట్రంలో "రెంటికీ చెడ్డ రేవడిలా"వుంది.

ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యల సంక్షోభంలో ఉన్న ఈపరిశ్రమను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం వ్యవసాయ ప్రతిపత్తి, రాయితీలను కల్పించాల్సివుంది. అదే విధంగా ఎప్పటి కప్పుడు కోళ్ళలోని రోగనిర్థారణకు ప్రత్యేకంగా లేబరేటరీలను నెలకొల్పాల్సివుంది. ఆయా సమస్యలపై ప్రభుత్వం కలగజేసుకొని పరిశ్రమను తక్షణమే ఆదుకొనకపోయినట్లయితే లక్షలాది మంది జీవన భృతి కోల్పోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం వుంది.

—కెయార్డీ



రాత్రి నిద్రకు పగటినిద్రకు తేడా

రాత్రి షిఫ్టులో ఉద్యోగరీత్యా పనిచేయవలసి వచ్చే వారందరికీ పగటి నిద్రకీ, రాత్రి నిద్రకీ మధ్యగల తేడా బాగా తెలుస్తుంది. రాత్రిపూట నిద్ర పట్టినంత మత్తుగా, గాఢంగా, ప్రశాంతంగా పగటిపూట నిద్రపట్టదు. పట్టినా తొందరగా మెలకువరావడం, నిద్రపోదామని ప్రయత్నించినా నిద్రసరిగా పట్టకపోవడం జరుగుతూ వుంటుంది. మానవశరీరానికి, యంత్రానికి పోలికలున్నప్పటికీ తేడాలు కూడా వున్నాయి. యంత్రం రాత్రయినా పగలైనా ఎప్పుడు పెడితే అప్పుడు పని చేయించడం మొదలెడితే ఒకేమాదిరిగా పనిచేస్తుంది. రాత్రింబవళ్ళు అనే తేడా లేకుండా ఒకే మాదిరిగా నడుస్తుంది. మానవశరీరం అలా పనిచేయలేదు. దానికి కొన్నిపరిమితులున్నాయి.

దీనికి కారణం మానవుడు కొన్ని వందల సంవత్సరాలపాటు రాత్రి పూట పడుకోడానికీ, పగలు పనిచేయడానికీ అలవాటు పడివున్నాడు. ఇది పరిణామక్రమం చరిత్ర, భూపరిభ్రమణ ప్రభావము క్రమం తప్పకుండా వచ్చే రాత్రి పగలు ఇటువంటి టైంటేబుల్‌కు మనం అలవాటు పడిపోయాం. ఇది ఒకరోజు కాదు. ఒక నెల కాదు. కొన్ని వందల ఏళ్ళ పాటు తరతరాలుగా అలా అలవాటుపడిపోయాం. ఒకేవ్యక్తి రాత్రిపూట పనిచేసిన దానికీ, పగటిపూట పనిచేసినదానికీ తేడా వుంది. అతను రాత్రిపూట కంటే పగటిపూటే సమర్థంగా పనిచేయగలుగుతాడు. పనిమీద మనస్సును కేంద్రీకరించడంలో కూడా తేడాపాడాలున్నట్టు, పగటిపూటనే ఎక్కువ ఏకాగ్రతతో పనిచేయగలుగుతున్నట్టు ఇటీవల జరిపిన కొన్ని పరిశీలనల్లో వెల్లడైంది. పరిశ్రమలలోమొదట్లో రాత్రి షిఫ్టు, పగలు షిఫ్టు అని వుండేది కాదు. కాని పారిశ్రామికాభివృద్ధి జరిగిన కొలదీ పని స్వభావంలోమార్పు వచ్చింది. విద్యుద్దీపాలు, విద్యుచ్ఛక్తి వినియోగం పెరిగిన కొద్దీ రాత్రి కూడాపని చేయవచ్చనేది తేలింది. అంతేగాకుండా పరిశ్రమల మీద పెట్టుబడి హెచ్చుగా పెట్టవలసి రావడం వల్ల ఎంత ఎక్కువగా ఉత్పత్తి జరిగితే అంత లాభం అన్న ధోరణి వచ్చింది. యాంత్రీకరణ స్వభావం వల్ల కూడా కొంత అవసరమైంది. ఉదాహరణకు బ్లాస్ట్ ఫర్నెస్ (కొలిమి) ఒక రోజులో వేడి ఎక్కదు. వేడెక్కడానికి నాలుగైదు రోజులు పడుతుంది. అందువల్ల ఫర్నేస్‌ను(కొలిమిని)పనిచేయించడం మొదలెట్టాక మధ్యలో ఆపకుండా పని కొనసాగించటం మెరుగు. రాత్రింబవళ్ళు ఆగకుండా పనిచేయించాలంటే పగటి షిఫ్టులోనే కాకుండా రాత్రి షిఫ్టులో కూడా పనిచేయించాల్సి వుంటుంది. రెండు షిఫ్టులు చాలక మూడు షిఫ్టులు పనిచేయడం వచ్చింది. రెండో ప్రపంచ యుద్ధంతో పరిశ్రమలు నిరంతరం పనిచేయటం అవసరమై రాత్రి షిఫ్టులు విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చాయి. ప్రయాణాల్లో రాత్రిపూట నిద్రకు భంగం కలిగితే పగటి పూటో, లేక మరుసటి రోజు రాత్రో కాస్త ఎక్కువగా నిద్రపోయి బడలిక తీర్చుకోవచ్చు. కాని ఒక వారం పగటిపూట పనిచేసి మరునటి వారంలోరాత్రి పూట పనిచేయవలసి వచ్చినప్పుడు ఆ వారమంతా రాత్రిపూటే పనిచేయవలసి వస్తుంది. గనుక అలా బడలిక తీర్చుకునే అవకాశం వుండదు. తిరిగి ఆ తర్వాత వారం అతను పగటి షిఫ్టుకు మారవలసి వుంటుంది. ఈ రకంగా ఆ ఉద్యోగి నిద్ర టైంటేబుల్‌లో తరచూ మార్పులు చేయవలసి వుంటుంది. దీనివల్ల నిద్రకు అంతరాయమేర్పడి క్రమంగా నిద్రపట్టకపోవడం (ఇన్‌సోమ్నియా), అలసట, అజీర్తి రోగాలు వస్తుంటాయి. మూడు షిఫ్టులు అంటే 24 గంటలూ పనిచేసే పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు, అత్యవసర సర్వీసులు, భద్రతా సర్వీసుల్లో పనిచేసే వారిలో నూటికి 80 మంది పనివారు నిద్రపట్టకపోవడం, అలసట లేదా మరో రకపు అస్వస్థతతో బాధపడుతున్నారు. శారీరక అనారోగ్యానికే కాకుండా వారు మానసికమైన సంక్షోభానికి కూడా గురవుతున్నారు. దీనివల్ల కుటుంబ వ్యవహారాల్లో కూడా లేనిపోని సమస్యలు, ఊహించని చిక్కులు తలెత్తుతున్నాయి. జీవితమే ఒడిదుడుకులకు లోనవుతుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ.) కూడా పేర్కొంది. షిఫ్టుల వల్ల ఒకోసారి చురుకుతనం మందగించుతుంది. అప్రమత్తత తగ్గుతుంది. ఏమరపాటు తనం పెరుగుతుంది. ఇది అనేక ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రతి నిత్యం వార్తలకెక్కే లారీ, బస్ ప్రమాదాలు యీ కోవకు



చెందినవే. లారీ తోలకం పనిలో షిఫ్టులు లేకపోవడం, ఒకే వ్యక్తి అన్ని షిఫ్టులూ చేయటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతాయి. త్రిమైల్-ఐలెంట్ అనే చోట వున్న ఒక అణువిద్యుత్కేంద్రములో జరిగిన ఘోరమైన ప్రమాదం తెల్లవారుజాము షిఫ్టులో సుమారు 4 గంటలప్పుడు జరిగింది. నిద్రబద్ధకం, అప్రమత్తత తక్కువగా వుండటం వల్ల, ఏమరుపాటుగా వుండటం వల్ల పరిశ్రమలలో ప్రమాదాలు జరుగుతుంటాయని పరిశీలకులు వెల్లడించారు.

కేంబ్రిడ్జిలో ఒక వైద్య పరిశోధనా మండలికి సంబంధించిన మానసిక రోగాల విభాగంలో డాక్టర్ఆండ్రూటిల్లీ, ఆయన సహచరులు జరిపిన పరిశోధనలవల్ల కొన్ని విషయాలు వెల్లడయ్యాయి. పనిచేసేటప్పుడు కార్మికుల పని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, నిద్రపోయేటప్పుడు కార్మికుల నిద్రావస్థను పరిశీలించడానికి కొన్ని ప్రయోగాలు జరిపారు. రాత్రిపూట పనికి పగటి పూట పనికి సామర్థ్యంలో భాగా తేడాలున్నట్టు పరిశోధకులు తెలిపారు. రాత్రి షిఫ్టులో పనిచేసేవారు పని సామర్థ్యం వారంలో చివరికొచ్చే సరికి మరింత తగ్గిపోయినట్టు కనపడింది. దీనికి కారణం నిద్ర రాను రాను తక్కువవడం అని తేల్చారు. అసహజమైన పరిస్థితిలో, క్రమం తప్పిన స్థితిలో శారీరక నియమాలు వక్రగతి పడతాయి. దానితో ఆరోగ్యం దెబ్బతింటుంది. రాత్రిపూట కంటే పగటి పూట తక్కువ సేపు నిద్ర పడుతుంది. రాత్రి పట్టినంత గాఢంగా నిద్రపట్టదు. కార్మికుడు బాగా అలసిపోయినట్లు, బద్ధకంగా కనిపిస్తాడు. బద్ధకం నుంచి పూర్తిగా కోలుకునేంతగా నిద్రపోలేడు. రాత్రిపూట పడుకున్న వాళ్ళు ఎక్కువగా తెల్లవారుజామున కలలుకంటుంటారు. పగలు పడుకున్నవారు పడుకున్నప్పటి నుంచి కలలు కంటుంటారు. తరచూ నిద్రకు భంగం కలుగుతుంటుంది. దీనికి పరిష్కారం రాత్రి పూట పనిచేసే రోజులు తగ్గించుకోవడమే. ఈ షిఫ్టుల వల్ల తరచుగా రోగాలకు లోనవడం, నిద్రపట్టడంలో ఇబ్బందులు, శ్రుతిమించి అలసిపోవడం, భోజనం అలవాట్లు తారుమారవడం జరుగుతున్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ.) ఒక నివేదికలో పేర్కొన్నది. పగలు నిశ్శబ్దంగా నిద్రించడానికి వీలుగా శబ్ద రహిత గృహాలలో నిద్రించే సౌకర్యాలేర్పాటు చేయడం, రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం, రాత్రి షిఫ్టులలో పనిచేసే వారిని డాక్టర్లు తరచుగా తనిఖీ చేసి వైద్య సలహాలనివ్వటం చేయాలని ఐ.ఎల్.ఓ. సూచించింది. కాని పారిశ్రామికావసరాల వల్ల, మన జీతితావసరాల వల్ల రాత్రి షిఫ్టులను రద్దు పచేయడానికి వీలు పడని పరిస్థితి ఏర్పడింది. మన ఆధునిక వ్యవస్థ ఆ విధంగా తయారైంది.

మొక్కజొన్నతో పలు ప్రయోజనాలు

లేత మొక్కజొన్న కండెలంటే ఇష్టం వుండనిదెవరికి? ఈ రోజుల్లో పట్టణ ప్రాంతాలలో కండెలకు గిరాకీ ఎక్కువే. అయితే కుంపటిలో ఎర్రెర్రని నిప్పుల మీద కాలిన కండెను తినటం వరకే చాలా మందికి తెలుసు. ప్రపంచంలో ప్రధానమైన ఆహార పంటలలో అది ఒకటి. ముఖ్యంగా ఆహారంగానే ఉపయోగపడుతున్నప్పటికీ పరిశ్రమలకు ముడి పదార్థంగానూ వాడకంలో వుంది. మొక్కజొన్న మొత్తం అయిదు వందల రకాలుగా ఉపయోగపడుతున్నదంటే ఔనా; అనిపించవచ్చు. కాని అది నిజం.

స్టార్చి, సిరప్పు, జిగురు పదార్థాలు, అద్దకపు రంగులు, కృత్రిమ రబ్బరు, రెజిన్, టార్పెడోలకు ఇంధనం, కృత్రిమ చర్మం, బూట్ పాలిష్ మొదలైన వాటి ఉత్పత్తిలో మొక్కజొన్న ఉపయోగపడుతున్నది. స్టార్చి తయారు చేయటానికిగాను, మొక్కజొన్నలను నానబెట్టించిన నీటిని పెన్సిలిన్ తయారు చేయుటంలో ఉపయోగించుతారు. మొక్కజొన్న స్టార్చిని వస్త్ర పరిశ్రమలోనూ, ఔషధ పరిశ్రమలోనూ విరివిగా వాడుతున్నారు. ప్రపంచంలోనే ప్రధానమైన ఆహార పంటలలో మొక్కజొన్న ఒకటి. మనదేశంలో దీన్ని ఎక్కువగా మనుషులు తినటానికి ఉపయోగిస్తారు. పచ్చి కండెలను కాల్చి తినడం మాత్రమేకాదు. ముదిరిన కండెల నుండి గిరిజనులు వొలిచి ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించుతారు. పిండికొట్టి రొట్టెలు తయారు చేసుకుతింటారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ, మరికొన్ని రాష్ట్రాలలోనూ కొన్ని చోట్ల మొక్కజొన్నలను తిరగళ్ళలో విసిరి ఆ నూకలతో అన్నం వండుకు తింటారు.

పశువుల దాణాలోను, కోళ్ళ దాణాలోనూ మొక్కజొన్నలు ఉపయోగించబడుతున్నాయి. గింజలు ఒలిచిన తర్వాత మిగిలే బొండ్లను ఇళ్ళల్లో పొయ్యి క్రింద వంట చెరకుగా ఉపయోగించుతుంటారు. మొక్కజొన్న గింజలు, కండెలేకాదు; మొక్కలోని ప్రతి ఒక్క భాగమూ ఏదో రూపంలో ఉపయోగపడుతూనే వుంది.

అలాంటి మొక్కజొన్న పుట్టుపూర్వోత్తరాలను గూర్చి తెలుసుకోవడం ఆసక్తిదాయకంగానే వుంటుంది.

మొక్కజొన్న జన్మస్థానం ఫలానా అనేది ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. ఇప్పటికీ అనిశ్చితంగా వున్న అంశం అది. అయితే దాని జన్మస్థానం మెక్సికో అని, మధ్య అమెరికా అనీ పలువురు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో మొక్కజొన్న పంట, వాడకం ఎంతకాలంగానో జరుగుతుండవచ్చు. అయితే మొక్కజొన్న మొక్కలకు సంబంధించిన లిఖితపూర్వక ఆధారం 1942 నవంబర్ 5వ తేదీగల ఒక నివేదిక ద్వారా లభించుతోంది. కొలంబసు అమెరికాకు చేరుకున్న సందర్భంలో తయారయిన నివేదిక అది. ఆయన బృందంలోని వారు క్యూబా నుండి మొక్కజొన్న తెచ్చి అందజేసిన సందర్భం అది.

దేవాలయాలలో కనిపించిన శిలాశాసనాలు, పెయింటింగ్స్, త్రవ్వకాలలో లభ్యమైన మొక్కజొన్న ఆధారాలు చూస్తుంటే కొలంబస్ అమెరికాలో అడుగుబెట్టడానికి కనీసం 25 వందల సంవత్సరాలకు ముందు నుండే అమెరికా

వాసులకు ప్రధానమైన ఆహారపు పంటగా మొక్కజొన్న వుంటూ వచ్చిందని విదితమవుతున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఇప్పటికీ మొక్కజొన్నకే ప్రాధాన్యత వుంది. సాగుచేసి పండించే పంటలలో దానిదేపై చేయి. అక్కడ పండించే మొక్కజొన్నల విలువను డబ్బు రూపంలో లెక్కగడితే అచ్చట పండించే గోధుమ, బార్లీ, రై ఇతర చిరు ధాన్యాలు మొత్తం విలువతో సమానంగా వుంది. అమెరికాలో ప్రధానమైన పంట మొక్కజొన్న. అందువల్లనే ఇంగ్లండులో గోధుమలను, మన దేశంలో వరిని ధాన్యం అని పిలుస్తున్న విధంగానే అమెరికాలో మొక్కజొన్ననే ధాన్య అని పిలుస్తారు. అంటార్కిటికా మినహా ప్రపంచంలోని అన్ని ఖండాలలోనూ మొక్కజొన్న పంట పండించబడుతోంది. తృణ ధాన్యాలలో ఇతర పంట పండనంతటి విభిన్న వాతావారణ పరిస్థితుల్లో ఈ పంట పండుతోంది. తృణ ధాన్యాలన్నింటిలోకి ఎకరా దిగుబడి హెచ్చుగా ఇచ్చేది మొక్కజొన్నయే. మొక్క జొన్నను పశుగ్రాసంగా కూడా ఉపయోగిస్తుంటారు. అందుకోసం మొక్కజొన్న పైరు వేసే విస్తీర్ణం ఈ పంట లెక్కలలో చేర్చబడటంలేదు.

రెండు వేల సంవత్సరం నాటికి భారతదేశ జనాభా 93 కోట్ల 50 లక్షలకు చేరుతుందని జాతీయ వ్యసాయ కమీషన్ అంచనా వేసింది. 22 కోట్ల 50 లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాలు అవసరమవుతాయని కూడా ఆ కమిషన్ అంచనా వేసింది. అయినా సాగు భూమి విస్తీర్ణాన్ని పెంచడం సాధ్యపడదు. అందువల్ల ఎకరా దిగుబడులను పెంచడమే మన అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాల ఉత్పత్తికి మార్గం. జాతీయ వ్యవసాయ కమీషన్ అందుకు సూచించిన మార్గాలలో మొక్కజొన్న పంటను అధికం చేయడం ఒకటి. ప్రస్తుతం దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మొక్క జొన్నలు 6 లేదా 7 శాతంగా వుంటుంది. దానిని పది శాతానికి పెంచాలి. పంట విస్తీర్ణం రీత్యా చూస్తే మన దేశంలో మొక్కజొన్న నాలుగవ స్థానంలో వుంది. 1975-76 లెక్కల ప్రకారం మన దేశంలో మొక్కజొన్న పంట విస్తీర్ణం దాదాపు కోటి యాభై లక్షల ఎకరాలు. పండిన మొక్కజొన్న పంట 72 లక్షల 60 వేల టన్నులు. భారత దేశంలో మొక్కజొన్న పంట విస్తీర్ణంలో నాలుగో వంతులో మాత్రమే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలు సాగు చేయబడుతున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల వ్యవసాయార్థిక స్థితి మెరుగుపడటానికి హైబ్రిడ్ మొక్కజొన్న రకాల రూపకల్పన ఎంతగానో దోహదపడింది. హైబ్రిడ్ రకాలను ఉపయోగపెట్టుకొనటం ద్వారా మన దేశంలోనూ మొక్కజొన్న పంటను అధికం చేసుకోవచ్చు.

మన దేశంలో మొక్కజొన్న పంట ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలోనే కేంద్రీకృతమై వుంది. దేశం మొత్తంలో గల మొక్కజొన్న పంట విస్తీర్ణంలో 70 శాతం ఈ రాష్ట్రాలలోనే వుంది. 1978-79 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 7 లక్షల 81 వేల 250 ఎకరాల విస్తీర్ణం మొక్కజొన్న పంట క్రింద వుంది. 8 లక్షల 62 వేల 750 టన్నుల పంట పండింది. మాగాణి వరి పంటకు అవసరమైన నీటిలో మూడవ వంతు లేదా నాలుగవ వంతు అయితే సరిపోతున్నది. మొక్కజొన్న పంటకు అయినా ఎకరా విస్తీర్ణంలో వరికంటే ఎక్కువ పంట దిగుబడి లభించుతుంది. అందువల్ల ఇరిగేషన్ వనరుల క్రింద మొక్కజొన్న సాగు మరింత ప్రయోజనకరం కాగలదు.

— వాసిరెడ్డి

మహారాజ్ వైన్స్

పొట్టి శ్రీరాములు రోడ్,
ఖమ్మం–507 003

ద్వారకా వైన్స్

ముస్తఫానగర్,
ఖమ్మం.

దేశాధినేతల ప్రాణాలతో చెలగాటమాడే హంతకసంస్థలు

భారత మాజీ ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ ఘాతుక హత్య ఉదంతం దేశ ప్రజలందరినీ దిగ్భ్రమలో ముంచింది. యావత్ప్రపంచం నిశ్చేష్టురాలైంది. హత్యకు వెనుకగల శక్తులు ఏమిటి? అన్నది పరిశీలించాల్సిన అవసరం వుంది. గూఢచారి శాఖ వైఫల్యాన్ని ప్రశ్నించాల్సి వుంది. ఈ ఉదంతం యొక్క పూర్వాపరాలను విశ్లేషించే ముందు ప్రపంచంలో ఇలాగే జరిగిన మరికొన్ని ఉదంతాలు గుర్తుకువస్తాయి. సందర్భాలు, వ్యక్తుల స్వభావాలు వేరే అయినా వీటి ఘాతుకత్వం, కుట్రలు ఒక్కలాగానే వుంటాయి.

దోపిడీ వ్యవస్థలో, స్వార్థపరుల చక్రబంధాల క్రింద నలిగి నశించిపోయే సాదాసీదా జీవుల గురించి మనం పట్టించుకోకపోయినా, దేశాలనేలే అధిపతులకైనా సరైన భద్రత వుండాలని కోరుకుంటాము. రాజకీయ కక్షలు, కార్పణ్యాలు ఎన్ని వున్నా, ప్రజాస్వామ్యయుతంగా తేల్చుకోవాలే తప్ప హత్యా రాజకీయాలతో ఎన్నడూ పరిష్కరింపబడవు, పరిష్కరించబడలేదు.

ప్రపంచంలోకెల్లా రెండవ పెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకోబడే అమెరికాలోనే అనేక మంది అధ్యక్షులు బహిరంగంగా హత్యగావించబడ్డారు. అలాంటి వారిలో అబ్రహాం లింకన్ సుప్రసిద్ధుడు. బానిసల విముక్తి కోసం పోరాడి, చట్టాలు చేసి యజమానుల ఆగ్రహానికి గురైనాడు లింకన్. మనుషుల్ని పశువుల్లాగా కొని అమ్మే సరుకును చేసి వారి మాన ప్రాణాలకు రక్షణ లేకుండా దక్షిణాది రాష్ట్రాల భూస్వాముల కమతాల్లో క్రూరంగా హింసించబడే బానిసలను విముక్తి చేసేందుకు చట్టం చేయబూనుకొనడమే లింకన్ చేసిన మహాపరాధం. నాడు భూస్వాములుగా నున్నవారు కొందరు నేడు బడాపెట్టుబడిదారులతోపాటు ప్రపంచ మార్కెట్‌లో విలయతాండవం చేస్తూ పెత్తనం చేస్తున్న బహుళజాతి కంపెనీల అవతారం ఎత్తారు. యుద్ధసామాగ్రితో సహా అన్ని సరుకులపైన తమ పెత్తనం కోసమే వారు అర్రులు చాస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని తమ గుప్పెట్లో వుంచుకున్నారు. తమ లాభాలవేటను అరికట్టే ఎవరినైనా తృణప్రాయంగా అంతం చేయగల సమర్థులు వాళ్ళు. వీరికి సాధ్యం క్లూ-క్లక్స్-క్లాన్-(కె.కె.కె.). దేశంలో పేరుమోసిన గ్యాంగులు, రౌడీలు, సంఘ వ్యతిరేక శక్తులు వందలాది మందిని ఇందులో సభ్యులుగా చేరుస్తారు. 1866లో నీగ్రో బానిసలను వేటాడి హింసించడానికి స్థాపించబడిన ఈ సంస్థ బహుళజాతి సంస్థల చేతిలో ఒక పెద్ద సాధనం. అబ్రహాం లింకన్ హత్య ఆనాడు సభ్య మానవాళికీ, మానవతకీ ఒక సవాలు కాగా, తర్వాత తర్వాత వీటిజోరు మరింతగా పెరగడంతో ప్రజాస్వామ్య వ్యవస్థ భవిష్యత్తే అంధకారంలో పడినట్లైంది.

లాటిన్ అమెరికాలో దక్షిణ పసిఫిక్ సముద్ర తీరాన్ని ఆనుకొని పొడుగ్గా తోకలాగా వున్న దేశం చిలీ. జనాభా కోటికి మించి లేదు. ఈ దేశం రాగి గనులకు ప్రసిద్ధికెక్కింది. ఈ గనులన్నీ అమెరికన్ గుత్తపెట్టుబడిదారుల చేతుల్లోనున్నాయి. సైనికోద్యోగులు 68 శాతం అమెరికాలో శిక్షణ పొందిన వారే. 1970 సెప్టెంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో సోషలిస్టు పార్టీల ఉమ్మడి అభ్యర్థి సాల్వెడార్ అలెండీ ఎన్నికైనాడు. అధికారంలోకి రావడంతోనే సోషలిస్టు ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపబూనుకున్నాడు. రాగి, బొగ్గు, ఇనుపగనులను జాతీయం చేశాడు. తద్వారా ఏడెనిమిది వందల కోట్ల రూపాయలు అమెరికన్ గుత్త కంపెనీలు నష్టపోయాయి. 2 కోట్ల 15 లక్షల ఎకరాల భూమిని సాగుదార్లకు పంచారు. నిరుద్యోగుల సంఖ్య 83 నుండి 38 శాతానికి దిగింది. ప్రతి బాలునికి 1/2 లీటరు పాలు ఉచితంగా సప్లై చేశారు.

దీనితో కక్షకట్టిన సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులు సైన్యాన్ని తిరుగుబాటుకి ప్రోత్సహించారు. రక్షణశాఖ మంత్రి పినోచట్ నాయకత్వంలో సైనిక తిరుగుబాటు జరిగింది. ఈ సందర్భంలో "ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రాణాలొడ్డి సంరక్షించి తీరుతానని' ప్రతినబూనిన 65 సంవత్సరాల వయస్సుగల అధ్యక్షుడు అలెండీ అలాగే పోరాడుతూ నేల కొరిగాడు. దేశంలో ఈ దురాగతం అమెరికన్ అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యక్ష ఆజ్ఞలతో జరిగిందన్న సత్యం ఆ తర్వాత లోకానికి తెలిసింది.

ఆఫ్రికా ఖండంలోని కాంగో దేశంలో వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన ప్యాట్రిస్ లుముంబా కాంగో నుండి వేరు చేయబడిన జైరే అనే దేశానికి ప్రధాని

అయ్యాడు. ఆఫ్రికా నవజాగృతికి చిహ్నంగా నిలిచిన గొప్ప దేశభక్తుడు. ఆయన్ని తొలగించేందుకు దేశాధ్యక్షుణ్ణి లొంగదీసుకొని, అతని ద్వారా కుట్రపన్ని 1961లో లుముంబాని పదవీచ్యుతుణ్ణి చేస్తున్నట్లు ప్రకటించారు. తర్వాత కొంత సేపటికే ఆయన హత్యగావించబడ్డాడు.

డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు 'ట్రిజిల్లో'ను హత్య చేయడానికి సి.ఐ.ఏ. పన్నిన కుట్రలను గూర్చి 'టైమ్' పత్రిక ప్రకటించింది. రెండుసార్లు విఫలమై, మూడవసారి 1961న జయప్రదమైంది. ట్రిజిల్లోకి వ్యతిరేకులైన మితవాద పక్షానికి చెందిన కుట్రదారులకి మూడు యం.ఐ. రైఫిల్స్‌ను, కొంత మందుగుండు సామాగ్రిని సరఫరా చేసింది సి.ఐ.ఏ.

[illegible] అనుకూలంగాలేని ప్రగతిశీలురైన దేశాధినేతలను హత్య చేయడమే కాకుండా జాతీయ విముక్తి కోసం పోరాడుతున్న ప్రజానాయకులు అనేకమంది కూడా హత్యలు చేయబడ్డారు. అందులో ప్రముఖుడు చేగువేరా. క్యూబా విప్లవంలో ప్రముఖపాత్ర నిర్వహించి, ఆ తర్వాత లాటిన్ అమెరికా దేశాల విముక్తికై పోరాడుతూ 1967లో బొలీవియాలో అమెరికన్ కిరాయి సైనికమూక చేతిలో హతుడైనాడు. నేడనేకదేశాల్లో తమ కీలుబొమ్మ ప్రభుత్వాల చేత ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, గౌతమాలా, ఎల్‌సాల్వడార్, థాయ్‌లాండ్, దక్షిణకొరియా–ఇలా అనేక దేశాల్లో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు సి.ఐ.ఏ. మూకల చేత హత్య గావించబడుతున్నారు. వేటాడబడుతున్నారు.

అలీనోద్యమ ఆరవ సమావేశానికి అధ్యక్షునిగా వుండి, సామ్రాజ్యవాదుల పక్కలో బల్లెమైన క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రోని అంతం చేయాలని ఇప్పటికి వందసార్లకుపైగా ప్రయత్నించారు. 'ఆపరేషన్ మంగూస్' పేర తయారయిన పథకంలో బుల్లెట్ ద్వారాగాని, స్లో పాయిజన్ ద్వారాగాని ఏ విధంగా వీలైతే ఆ విధంగా చంపాలని ఆదేశించారు. కాని నిరంతర జాగరూకతతో మృత్యువు నుండి తప్పించుకుంటూనే వున్నాడు. మాజీ అమెరికన్ అధ్యక్షుడు కెన్నెడీ ఆజ్ఞమేరకు తాను కాస్ట్రోని తుదముట్టించేందుకు పథకం తయారు చేశానని రిటైర్డు అమెరికన్ మేజర్ జనరల్ ఎడ్వర్డ్ లాండ్స్ డేల్ వెల్లడించాడు.

ఇంకా లిబియా అధ్యక్షుడు "కల్నల్ గడాఫీ"ని హత్య చేసేందుకు నిరంతరం కుట్రసాగుతూనే వున్నది. ఆయన ప్రయాణం చేసే విమానాన్ని పేల్చాలనుకున్న తరుణంలో ఆయన అందులో ప్రయాణం విరమించుకొన్న కారణంగా బ్రతికి బయటపడ్డాడు. అలాగే జాంబియా ప్రధాని 'కెన్నెత్‌కౌండా'ను హత్య చేసేందుకు కూడా కుట్రలు సాగుతూనే వున్నాయి. పైన పేర్కొన్న విధంగా అభ్యుదయగాములైన జాతీయ నాయకులను, దేశాధినేతలను హత్య చేయడంతోనే సి.ఐ.ఏ. సరిపుచ్చుకోవడం లేదు. తమ విధానాలతో ఏమాత్రంగానైనా విభేదించి, తమ ప్రయోజనాలకు నష్టం కలిగించేవారినైనా సరే, వారు చివరకు ప్రజాతంత్రవాదులు కాకపోయినా సరే, అభివృద్ధి నిరోధకులైనా సరే- అట్టివారిని కూడా హత్యలు చేయడానికి, వారిని అధికార భ్రష్టుల్ని చేయడానికి వెనుకాడటం లేదు.

దక్షిణవియత్నాంలో తన స్వంత కీలుబొమ్మ ప్రధాని అయిన ధియోమ్‌ను సైతం హత్యచేయడానికి సి.ఐ.ఏ. వెనుకాడలేదు. బర్మాకు చెందిన అంగ్‌సాన్, పాకిస్తాన్‌కి చెందిన లియాకత్ ఆలీఖాన్ మొదలగు వారు కూడా హత్యారాజకీయాలకు బలయిపోయారు. ఫ్రాన్సు అధ్యక్షుడు డీగాల్‌ని హత్య చేసేందుకు ఫ్రెంచి వేర్పాటు వాదులు జరిపిన కుట్రలో సి.ఐ.ఏ. భాగస్వామ్యం వుందని అమెరికన్ కాంగ్రెస్‌కు

వివరించబడినట్లు ట్రిబ్యూన్ పత్రిక తెలిపింది.

శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ సంస్థాపకుడు, ఆ తర్వాత దేశప్రధాని అయిన సాల్మన్ బండారు నాయకే 1959లో ప్రేరేపించబడిన బౌద్ధ సన్యాసుల చేత హత్యగావించబడ్డాడు. అదే విధంగా 1973లో బంగ్లాదేశ్ అధ్యక్షుడు, ఆ దేశ జాతీయ నాయకునిగా గౌరవించబడే "ముజిబుర్ రహ్మాన్‌ని కుటుంబ సమేతంగా హత్య చేశారు. ఇందులో సి.ఐ.ఏ. హస్తమున్నదనడంలో సందేహం లేదు. కార్లే అనబడే అమెరికా దౌత్యోద్యోగికి తిరుగుబాటుదార్లతో సంబంధాలున్నాయన్న విషయం విచారణలో వెల్లడైంది.

అంతేకాదు, స్వయంగా సి.ఐ.ఏ.ను ప్రోత్సహించి, వెన్నుతట్టి అనేక హత్యలకు కారకుడైన అమెరికన్ ప్రెసిడెంట్ 'జాన్‌కెన్నడీ' కూడా తన చావును తనే ఈ సి.ఐ.ఏ. చేతిలోనే కొనితెచ్చుకున్నాడు. భస్మాసుర హస్తానికి బలైపోయాడు. అతన్ని కాల్చి చంపినవ్యక్తి 'లియో ఆస్వాల్డ్‌'ని కూడా అక్కడికక్కడే కాల్చి చంపారు. విచారణలో సాక్ష్యం దొరక్కుండా చేయడానికి ఈ రెండో హత్య జరిగింది. సరిగ్గా ఇదే మాదిరిగానే శ్రీమతి గాంధీ హత్య కూడా జరిగింది. ఆమెను కాల్చి చంపిన దుండగుల్ని కూడా అక్కడికక్కడే కాల్చారు. ఏ హత్యలోనూ, సి.ఐ.ఏ. ప్రత్యక్షంగా పాల్గొనదు. ఆయా దేశాల్లోని ప్రతీఘాతశక్తుల్నో, విచ్ఛిన్నకర శక్తుల్నో, కొందరు వ్యక్తులనో ఎన్నుకొని వారిని ప్రోద్బలపరచడం ద్వారానో లేక లాలూచీ, పదవీ వ్యామోహం ద్వారా కొందర్ని లొంగదీసుకొనడం ద్వారానో వీరు ఈ కార్యాలు నెరవేరుస్తుంటారు. ఆయా దేశాల్లోని రాయబార కార్యాలయాల్లో ఉద్యోగులుగా తమ గూఢచారులను నియమించుకొనడం అందరికీ తెలిసిన విషయమే. గతంలో మనదేశంలో ఒక దౌత్యోద్యోగి 'ఖలిస్తాన్' ఉద్యమాన్ని బలపరుస్తూ మాట్లాడిన సంగతి గమనంలో వుంచుకోవాలి. ఇందిర హత్యలో సి.ఐ.ఏ. హస్తం వున్నట్లు నిర్ధారణ కాలేదు. ఇప్పుడు రాజీవ్ హత్య వివరాలు కూడా ఇంకా స్పష్టంగా తెలియవు. ఏమైనా ఇటీవల కాలంలో భారతదేశంలో టెర్రరిస్టుల హత్యాకాండ బాగా పెరిగిపోయింది. ఇందిరాగాంధీ హత్య తర్వాత అకాలీనాయకుడు హర్‌చంద్‌సింగ్ లాంగోవాల్, మాజీ సైనిక దళాధిపతి ఎ.ఎస్.వైద్యల హత్యలు జరిగాయి. ఇవిగాక అశాంతి, హత్యాకాండ సరేసరి. ఇప్పుడు రాజీవ్‌గాంధీ హత్య వాటికి పరాకాష్ఠ. దేశభద్రతకే సవాల్‌గా పరిణమిస్తున్న ఈ దుష్టశక్తులను ఎలా ఎదుర్కోవాలనేదే నేటి సమస్య.

✚ SKIN CLINIC ✚

(చర్మవ్యాధుల ఆస్పత్రి)

నేషనల్ ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా వైరా రోడ్–ఖమ్మం

డా॥ ఎ. దుర్గా ప్రసాద్

M.B.B.S. D.D. (UHS) FAIMS

చర్మ, సుఖ, కుష్ఠు వ్యాధుల నిపుణులు

సంప్రదించు వేళలు :

ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి

రాత్రి 8 గంటల వరకు

Consulting chambers

* Sri Raghavendra Hospital, Kamala Nagar, ECIL, Hyd. MON, WED & FRI 4-5p.m. Ph : 850414
* Manjary Nursing Home, Lalapet, Secbad - 17, MON, WED & FRI 5-6 p.m. Ph.852555
* SKIN & V.D.Clinic Mylar gadda, Secbad TUE & THU. 4-6 p.m.
* SKIN Clinic Opp. Ramachandra Theatre R.K.Nagar, Malkajgiri, Hyd. Daily 6p.m. to 7 p.m. Sunday 10 a.m. to 12 Noon Saturday Holiday
* Aswini Hospital Vishnupuri, Malkajgiri, Hyd. Daily 7 p.m. - 9 p.m. Sunday 7.30 a.m. to 9.00 a.m. Saturday Holiday * Ph : 852362.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

పద్మశ్రీ ప్లైవుడ్స్

గాంధీగంజ్ :: ఖమ్మం

మా వద్ద ప్లైవుడ్స్, గ్లాసు, అల్యూమినియం, థర్మాకోల్ నరసమైన ధరలకు లభించును.

ప్రొప్రయిటర్:

చంద్రశేఖర్ పారుపల్లి

నాడు అమ్మాయి వివాహం నేడు మనవరాలి కల్యాణం!



చిన్నమొత్తాలపొదుపుతోనే చిరకాల కోర్కెలు తీరే నదుపాయం, మార్గదర్శి.

మీ అవసరాలకు సకాలంలో ఆదుకొనే ఆసరాగా మీ పొదుపుమొత్తాల భద్రతకు కంటిరెప్పగా మార్గదర్శికి మరేదీ సాటిరాదు.

పదివేల రూపాయలు మొదలు అయిదు లక్షల రూపాయల వరకు మీ వివిధ అవసరాలకు తగువిధంగా మార్గదర్శిలో వేర్వేరు చిట్‌గ్రూపులు ఉన్నాయి.

మార్గదర్శికి **28** సంవత్సరాల దీర్ఘచరిత్ర ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో **148** కోట్ల రూపాయల బిజినెస్ టర్నోవరు, **98** కోట్ల రూపాయల ఆక్షన్ టర్నోవరు సాధించిన అగ్రగామి సంస్థ - మార్గదర్శి. వేనవేల చందాదారులకు మార్గదర్శి అంటే ఉండే చెక్కుచెదరని నమ్మకమే ఆ సంస్థను దేశం మొత్తంలో అగ్రస్థానంలో నిలబెట్టింది. వారి విశ్వాసం నుంచి పొందిన స్ఫూర్తితో, తనకింకా బాధ్యత పెరిగిందన్న స్పృహతో మార్గదర్శి **18** శాఖలుగా విస్తరిల్లి అంకితభావంతో మీ అందరికీ నిరంతరం సేవలందించడానికి నిబద్ధమై ఉంది. అన్నిటా అగ్రగామి మార్గదర్శితో అడుగులో అడుగువేసి నడవండి.

డబ్బుకోసమేనా మీ చింత ? మార్గదర్శి ఉన్నది మీ చెంత !

అప్పుడూ ఇప్పుడూ అదే ఆనందం. ఆనాడు మంగళవాద్యాల సందడిలో అమ్మాయి పెళ్లి జరిపించినప్పుడూ ఈ రోజు బాజాభజంత్రీలతో మనవరాలి కల్యాణం జరిపిస్తున్నప్పుడూ గుండెలనిండా అదే నిండు సంతృప్తి... కోరుకొన్నది నెరవేరిందన్న కొండంత సంతోషం! ఇదంతా మార్గదర్శి చలవేనన్నది సదా గుర్తుంటుంది.

తరాలు మారినా మా ఆశలు నెరవేర్చిన వరదాయిని మార్గదర్శి.
పురోగమించే కాలంతోపాటే మార్గదర్శితో మా అనుబంధమూ పెరుగుతున్నది. నెలనెలా

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్.

రిజిష్టర్డ్ మరియు సెంట్రల్ ఆఫీస్:
ఆబిడ్ సెంటర్, హైదరాబాద్ - 500 001

బ్రాంచీలు: • బషీర్‌బాగ్, హైదరాబాద్ • లక్డీకాపూల్, హైదరాబాద్ • చిక్కడపల్లి, హైదరాబాద్ • అమీర్‌పేట్, హైదరాబాద్ • దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ • కోఠి, హైదరాబాద్ • ఎమ్.జి. రోడ్, సికిందరాబాద్ • ఎ.ఎమ్.సి. కాంప్లెక్స్ విజయవాడ • బందర్ రోడ్, లబ్బీపేట, విజయవాడ • జగదాంబా జంక్షన్, విశాఖపట్నం • స్టేషన్ రోడ్, గుంటూరు • జె.పి.ఎన్. రోడ్, వరంగల్ • టి.నగర్, రాజమండ్రి • సుభాష్ రోడ్, కాకినాడ • నెహ్రూ రోడ్, కర్నూలు • వైరా రోడ్, ఖమ్మం • నరసింహరావ్ పేట్, ఏలూరు • ఆర్.ఆర్. స్ట్రీట్, నెల్లూరు. • కూకట్‌పల్లి, హైదరాబాద్. • గాజువాక, విశాఖపట్నం.



146

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సరం శుభాకాంక్షలు!
క్రాంతి
రెసిడెన్షియల్
కాలేజి
క్రాంతినగర్, ఇల్లెందురోడ్
ఖమ్మం
S.S.UDAY

నూతన సంవత్సర శుభాకాంక్షలు
హాయి గొలిపే...
మియామి హవాయి
మియామి కుషన్
6
నెలలు
ఫ్యాక్టరీ గ్యారంటీ
డిస్ట్రిబ్యూటర్స్:
ప్రాఫిట్ షూ కంపెనీ
హనుమాన్‌పేట
విజయవాడ
S.S.UDAY.


తలనొప్పిని తగ్గించే
పంటినొప్పిని పోగొట్టే
వళ్లునొప్పులను వదిలించే
ఫ్లూను నివారించే
అద్భుతశక్తిగల టాబ్లెట్
స్టాపెయిన్
ఇప్పుడు...ఎప్పుడూ మీవెంట ఉంచండి
నూతన సంవత్సర శుభాకాంక్షలతో
బి.ఆర్ & బి.ఎస్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్. విజయవాడ 10
వాక్స్‌మన్
నమ్మకమైన
మందులతయారీకిగుర్తు

Check List

Book Number	PV02C422	Date	28/6/22
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	NO		
Missing Pages	55,56 ,139,140		
Prepared By	Sandhya	Cutting By	Sandhya
Scanned By	Amrutha	Pages	147